తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 68, పేజీలు : 10+4 వెల : 8.00





అసోంలోని తేజ్‌పూర్‌లో శనివారం సుఖోయ్ యుద్ధవిమానంలో ప్రయాణించిన రాష్ట్రపతి ముర్ము

# సీమకు మళ్లిస్తాం

≫ పాటు మార్కెట్ లింకేజీ చేసి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, నారా లోకేష్ తెలిపారు. అనంతపురం జిల్లాలో అరటి రైతులు 45వేల టన్నులను ప్రతియేటా ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఎగుమతి చేసి రికార్డు సృష్టిస్తున్నారు. దీనికి కారణం టిడిపి ప్రభుత్వ హయాంలో అరటి రైతుల కోసం అప్పుడు సిఎం చంద్రబాబునాయుడు తీసుకున్నచర్యలే కారణం అన్నారు. అరటి రైతులను ప్రోత్సహించినట్లే చీనీ, పట్టు రైతులు ఇతర రైతులు పండించిన పంటలకు, పండ్లకు మంచి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం. వ్యవసాయానికి టెక్నాలజీని అనుసంధానం చేసే విషయంలో టిడిపి ప్రభుత్వం వచ్చాక ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. నేటి యువత బెంగుళూరు, హైదరాబాద్, ఇతర నగరాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల వైపు మొగ్గు చూపుతోంది. ఆ యువత కూడా వ్యవసాయం వైపు మొగ్గు చూపే విధంగా వ్యవసాయ రంగాన్ని ప్రక్షాళన చేసి అన్ని విధాలా రైతులకు మేలు కల్పించేందుకే చర్యలు తీసుకుంటాం. డీజిల్, పెట్రోల్ రేట్లు విపరీతంగా పెరిగాయి. వాటివల్లే ఎరువులు, క్రిమి సంహారక మందులు, ఇతర యంత్రాల ధరలు పెరిగాయని లోకేష్ అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించేందుకు చర్యలు తీసుకుని, ఎరువులు, క్రిమి సంహారక మందులు ఇతర వ్యవసాయ యంత్ర పరికరాల ధరలు తగ్గే విధంగా చర్యలు తీసుకుంటాం. బటన్ నొక్కితేనే సబ్సిడి ధరలతో ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పరికరాలు సబ్సిడి ధరలతో అందే విధంగా టిడిపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. రైతులకు పంటనష్టం జరిగితే ఆదుకునే విధంగా ఇన్స్యూరెన్స్ ప్రీమియర్‌లు మేమే కడతామని ప్రభుత్వం చెప్పింది కానీ ఆచరణలో చేతులెత్తేసిందన్నారు. పంట నష్టంకూడా రాజకీయ కోణంలో వైఎస్సార్సీ ప్రభుత్వం చూస్తూ వైఎస్సార్సీ రైతులకే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటోందని ఆయన ఆరోపించారు. చీనీ రైతులకు సంబంధించి ఇప్పటికీ మార్కెట్లలో మధ్య దళారి వ్యవస్థ ఉందని, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పూర్తిగా నిర్మూలిస్తామన్నారు.

**తలపాగ చుట్టి.. పంచె కడతా..:**

యువగళం పేరుతో పాదయాత్ర నిర్వహిస్తూ.. పాదయాత్రను పూర్తి చేసి రైతుల మనస్సును గెలిచిన తర్వాత టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. తాత ఎన్టీరామారావు తరహాలో తలపాగా చుట్టి పంచ కడతానని యువనేత నారా లోకేష్ వెల్లడించారు. విశ్రాంత ప్రొఫెసర్ రమేష్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా లోకేష్ మాట్లాడుతూ.. ఏదో ఫోజులు ఇవ్వాలని ఇప్పుడు తలపాగా చుట్టి, పంచెలు కట్టడం సరికాదని, రైతుల మనస్సు గెలిచిన తర్వాతనే తగిన విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల బాగుకోసం ప్రయత్నిస్తామన్నారు. ఇందులో భాగంగా ఈ ప్రభుత్వంపైన పోరాడుతున్నాని, ప్రజలు కూడా తగిన రీతిలో స్పందించి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా స్పందించాలన్నారు. పిల్లల ఆలోచనలను బట్టి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఏతల్లిదండ్రులకైనా ఉందని, తన కుమారుడు దేవాన్ష్ వ్యవసాయంపై మొగ్గు చూపితే తప్పక ప్రోత్సహిస్తానని లోకేష్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# అవినీతిపై కొరడా

≫ లేకుండా ప్రజల ఖాతాలకు పంపాం. మండల స్థాయి వరకు కూడా ఏసిబిని బలోపేతం చేయాలిఅవినీతి నిరోధం, దిశ, ఎస్ఈబి.. ఈ మూడు అంశాలకు సంబంధించి మండల స్థాయిల్లో స్టేషన్లో ఉండాలి, ఈ మూడు అంశాలను పర్యవేక్షించడానికి ప్రతి జిల్లా స్థాయిలో ఒక అధికారి ఉండాలి. దిశ మాదిరిగా అవినీతి నిరోధానికి ఒక యాప్‌ను పెట్టాలనే ఎసిబి యాప్ తీసుకుని వచ్చామన్నారు. నెలరోజుల్లోగా యాప్‌ను తయారు చేయాలి, కార్యచరణ కూడా సిద్ధం చేయాలి. దీని ద్వారా ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చు, తమ వద్దనున్న ఆడియో, వీడియో సహా పత్రాలను నేరుగా అప్‌లోడ్ చేయొచ్చు వీటిని నిర్ధారించడానికి అధునాతన ఫోరెన్సిక్ వ్యవస్థలు కూడా ఉండాలన్నారు. లంచాల కేసుల్లో అరెస్టయిన వారికి వేగంగా శిక్షలుకూడా పడాలన్నారు. ప్రస్తుతం ఉన్న చట్టాలను పరిశీలించి, మార్పులు, చేర్పులు ఉంటే చేసి సమర్థవంతంగా అమలు చేయాలి.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న గోరుముద్ద, సంపూర్ణ పోషణ వంటి కార్యక్రమాల్లో అవినీతికి, లంచాలకు తావు ఉండకూడదు.ఏ అవినీతి వ్యవహారంపైన ఏసిబి పర్యవేక్షణ చేపట్టాలి ప్రభుత్వ పథకాల్లో అవినీతిపైన వచ్చిన ఫిర్యాదులపైన ఎసిబి దృష్టి పెట్టాలి సంబంధిత శాఖలు ఆ ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను ఎసిబి పర్యవేక్షించాలి దీనికోసం వివిధ ప్రభుత్వ విభాగాలు, ఎసిబి మధ్య సినర్జీ ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలిఏసిబికి ఫిర్యాదు చేయాల్సిన నంబర్‌ను ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల్లో కూడా బాగా కనిపించేలా హోర్డింగ్స్ పెట్టాలి-యాప్ ద్వారా ఎలా ఫిర్యాదు చేయొచ్చుఅన్నదానిపై తగిన సూచనలు కూడా ఈ హోర్డింగ్‌లో ఉండాలి. దిశయాప్‌లు ఇంకా డౌన్‌లోడు కావాల్సి ఉంది.ఈ యాప్ కచ్చితం అందరు ఆడపిల్లల దగ్గర ఉండాలి.ఇంట్లో నుంచి బయటకు అడుగుపెట్టిన ప్రతి బాలిక, మహిళ చేతిలో సెల్‌ఫోన్ ఉంటే చాలు.ఆపద,అవసరత సమయాల్లో ఎస్ఓఎస్ బటన్ నొక్కినా ఫోన్‌ను 5 సార్లు అటు, ఇటు ఊపితే చాలు 10-15 నిముషాల్లో పోలీసులు ఉంటారు. ఎంత వేగంగా ఘటనా స్థలానికి చేరగలిగితే అంతే వేగంగా నేరాన్ని నివారించగలుగుతాం. దీని వల్ల మహిళలు, బాధితులకు భద్రత కల్పించే విషయంలో గొప్ప మార్పు వస్తుంది. మద్యం అక్రమ రవాణా, అక్రమ మద్యం తయారీలను ఉక్కుపాదంతో అణచివేయాలన్నారు. విద్యా సంస్థల మీద పూర్తిగా నిఘా పెట్టాలి. ఎక్కడ ఏం జరిగిన.. మనకు వెంటనే సమాచారం వచ్చేలా అందుకు తగ్గ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు.కేవలం డ్రగ్స్‌ను విక్రయిస్తున్న వారిపైనే కాకుండా.. మూలాల్లోకి పోయి.. ఆ వ్యవస్థలను కూకటి వేళ్లతో పెకలించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న మహిళా పోలీసుకు కూడా దిశ, ఎస్ఈబి, ఏసిబి ఈ మూడింటి కార్యకలాపాలపైన అవగాహన కల్పించాలని సిఎం జగన్ అన్నారు. యాప్స్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు, దిశ యాప్ డౌన్లోడ్ చేసుకున్న వారికి సలహాలు, సూచనలను నోటిఫికేషన్స్ రూపంలో పంపించాలని సిఎం జగన్ సూచించారు. దీనివల్ల ఘటన జరగ్గానే యాప్‌ను చురుగ్గా వాడుకునేలా సిద్దంగా ఉంటారని సీఎం జగన్ అనా న్నరు.నేర నిర్ధారణకు అత్యంత కీలకమైన ఫోరెన్సిక్ వ్యవస్థలను బలోపేతం చేయాలన్నారు. అవసరమైన వాటిని అందించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉంది. అధికారులకు స్పష్టం చేసిన సిఎం. ఏసిబికి యాప్ ద్వారా ఆడియో ఫిర్యాదు సైతం చేయొచ్చని పేర్కొన్నారు. అవినీతి చోటు చేసుకుంటున్న విభాగాలను క్లీన్ చేయాల్సిందేనని ఆయన అధికారులను ఆదేశించారు. నెలరోజుల్లోగా ఏసిబి యాప్ రూపకల్పన జరగనుందని, నేర నిర్ధారణకు ఫోరెన్సిక్ విభాగాన్ని బలోపేతం చేయాలన్నారు. అలాగే మండల స్థాయి వరకు ఏసిబి స్టేషన్లు ఉంటాయని చెప్పారు. ఇతర విభాగాల్లో అవినీతి ఫిర్యాదులపైన ఏసిబి పర్యవేక్షణ ఉంటుందని సిఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యవహారాలకు రాష్ట్రంలో చోటు ఉండరాదని తెలిపారు. ఇందుకోసం.. విద్యాసంస్థల పైన ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. చీకటి ప్రపంచంలో వ్యవహారాలను నిర్మూలించాలని తెలిపారు. ప్రతినెలా ఈ అంశాల్లో ప్రగతిని నివేదించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఈబికి ప్రత్యేక కాల్ సెంటర్ నెంబర్ ఉంటుందని సిఎం వైఎస్ జగన్ దిశ తరహాలో అవినీతి ఫిర్యాదులకు గాను ఎసిబి యాప్ తేవాలని ఆయన అధికారులకు సూచించారు. ఏసిబి, దిశ, ఎస్ఈబిలు కార్యకలాపాలు సహా సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులకు చెక్ పెట్టాలన్నారు. అందుకు వీటికి అత్యంత ప్రాధాన్యతనివా ్వలన్నారు. అవినీతి చోటు చేసుకుంటున్న విభాగాలను క్లీన్ చేయాల్సిందేనన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:08/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 679284
2nd Prize Rs.7000/- 30818
3rd Prize Rs.3500/-
05339 14626 41481 43891 48887
58406 58887 63647 64362 66549
4th Prize Rs.200/-
0903 4395 5271 5281 5297 5446 6493
7749 9203 9792
5th Prize Rs.100/-
0350 1041 1224 1603 4627 5088 5950
6195 9305 9774
6th Prize Rs.50/-
0093 1392 2849 5210 6592 7727 8959
0265 1715 3274 5303 6725 7728 8984
0375 1792 3553 5486 6834 7789 8990
0471 1847 3585 5571 6975 7869 9106
0523 1945 3729 5587 7093 7872 9185
0561 1992 3770 5763 7109 7879 9215
0633 2145 3942 5782 7153 7962 9488
0659 2208 4011 5825 7277 8430 9555
0953 2242 4454 6062 7282 8588 9563
0966 2262 4501 6114 7345 8623 9828
0981 2288 4838 6180 7399 8656
1075 2324 4840 6350 7540 8675
1203 2506 4867 6486 7567 8775
1229 2603 5082 6515 7595 8799
1234 2645 5175 6576 7724 8942

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 524537
2nd Prize Rs.7000/- 97990
3rd Prize Rs.3500/-
07555 20982 27546 30191 37084
42039 48511 70174 95458 95989
4th Prize Rs.200/-
0346 1225 1565 1874 3413 6598 7491
7785 9020 9758
5th Prize Rs.100/-
3401 3469 3924 4157 4620 5737 5770
7578 9035 9861
6th Prize Rs.50/-
0100 1083 2199 3671 5468 7082 9308
0228 1271 2201 3683 5654 7168 9435
0264 1335 2403 3792 5703 7221 9601
0423 1346 2420 3837 5724 7385 9615
0491 1349 2673 3935 6248 7386 9694
0517 1379 2983 4010 6295 7579 9721
0555 1398 3013 4061 6351 7674 9732
0583 1511 3107 4077 6370 8057 9750
0699 1524 3126 4426 6420 8177 9855
0712 1625 3190 4596 6430 8227 9888
0721 1626 3271 4668 6437 8459
0745 1629 3388 4869 6699 8558
0756 1654 3520 4920 6849 8685
0810 1915 3529 4949 6886 8902
0841 2189 3603 5437 6978 9184

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:08/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 146749
2nd Prize Rs.7000/- 88020
3rd Prize Rs.3500/-
18165 19812 28117 50730 55552
66938 68138 70560 87910 89962
4th Prize Rs.200/-
0500 0643 1468 1630 2387 4357 4471
6558 8512 8624
5th Prize Rs.100/-
0963 1435 2598 3302 3530 3653 5050
6188 6989 9803
6th Prize Rs.50/-
0042 2025 2975 4853 6351 7445 8691
0129 2027 2980 4946 6360 7738 8700
0179 2227 3166 4968 6458 7773 8957
0229 2253 3256 5058 6465 7861 9020
0348 2259 3326 5102 6546 7885 9121
0443 2275 3648 5141 6700 7928 9395
1037 2528 3763 5270 6725 8137 9406
1436 2619 3814 5429 6770 8168 9522
1443 2640 4025 5451 7017 8245 9556
1496 2665 4093 5453 7059 8274 9685
1581 2692 4098 5620 7247 8284
1748 2767 4229 5659 7279 8408
1909 2881 4496 5719 7332 8458
1938 2898 4781 5882 7337 8640
2014 2932 4823 6237 7419 8653

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 863891
2nd Prize Rs.7000/- 72286
3rd Prize Rs.3500/-
08207 26395 52755 61780 69500
71168 85454 88589 91861 94614
4th Prize Rs.200/-
3153 3501 4509 4929 5573 5768 6107
7890 8598 9599
5th Prize Rs.100/-
0381 0849 0987 1559 2034 4403 4550
7152 8526 9992
6th Prize Rs.50/-
0024 2100 4185 5668 6782 8150 9279
0328 2171 4197 5699 6785 8181 9311
0366 2236 4257 5725 6888 8239 9322
0393 2285 4603 5770 6914 8244 9611
0660 2330 4628 5947 6924 8293 9640
0699 2515 4919 6095 6930 8453 9711
0851 2535 5003 6112 6978 8462 9758
0880 2824 5243 6134 7030 8493 9887
1190 2915 5316 6151 7204 8726 9908
1332 3163 5362 6193 7214 8908 9958
1477 3212 5481 6349 7270 8983
1480 3482 5651 6406 7370 9047
1591 3918 5653 6581 7406 9171
1801 3961 5656 6724 7586 9266
2053 3990 5660 6737 7632 9277

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:08/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 621852
2nd Prize Rs.7000/- 49123
3rd Prize Rs.3500/-
04061 07486 23292 28896 30253
36950 42844 49149 72949 93105
4th Prize Rs.200/-
1784 2969 2978 3174 3253 3532 3795
8137 8434 8655
5th Prize Rs.100/-
0648 1156 2498 5171 5337 6608 6689
7408 7730 9808
6th Prize Rs.50/-
0248 1712 3182 4481 6157 7872 9088
0403 2046 3262 4629 6219 7981 9190
0491 2148 3337 4683 6222 7993 9231
0575 2153 3415 4733 6500 8184 9466
0619 2201 3541 4810 6605 8185 9491
0636 2417 3550 4911 6944 8335 9590
0643 2502 3558 5219 6988 8377 9756
0667 2534 3789 5311 7108 8515 9880
0748 2582 3839 5498 7201 8554 9958
0794 2635 3903 5578 7389 8576 9975
0876 2707 3924 5691 7446 8648
1273 2819 3971 5751 7481 8669
1398 2897 4040 5864 7516 8967
1664 2973 4338 5974 7693 8996
1709 3070 4381 6144 7803 9037

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 469573
2nd Prize Rs.7000/- 90980
3rd Prize Rs.3500/-
04835 21621 27954 29282 41535
42528 46551 53415 55528 90995
4th Prize Rs.200/-
0181 0742 0750 0881 2529 3844 4014
4050 6463 9662
5th Prize Rs.100/-
0717 1993 2961 3183 6294 7245 7559
7946 8866 9857
6th Prize Rs.50/-
0306 1860 3413 4512 5889 7791 9168
0309 1896 3449 4736 6066 7814 9207
0394 1920 3452 4776 6191 7971 9227
0417 2540 3507 4916 6477 8035 9336
0548 2591 3558 5104 6654 8100 9598
0559 2628 3581 5143 6674 8182 9683
0622 2805 3588 5197 6858 8232 9826
0791 2869 3612 5234 6879 8278 9905
0898 2972 3671 5456 6974 8346 9920
0987 2974 3681 5460 6983 8397 9987
0996 3025 4000 5695 7052 8422
1381 3162 4052 5717 7502 8441
1415 3226 4216 5779 7562 8769
1603 3242 4395 5861 7665 8800
1820 3397 4438 5875 7667 8922

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:08/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 355238
2nd Prize Rs.7000/- 78725
3rd Prize Rs.3500/-
02250 26109 37537 38002 65106
66836 74282 80175 91584 97274
4th Prize Rs.200/-
0099 1350 2098 3085 4303 5654 5982
7956 8829 9421
5th Prize Rs.100/-
2272 2597 2635 3937 5117 5421 5903
6069 6480 8211
6th Prize Rs.50/-
0095 1906 4060 5290 6798 8132 9158
0318 2289 4095 5291 6874 8340 9174
0365 2865 4172 5320 6928 8353 9248
0612 2911 4180 5490 7084 8416 9389
0639 2944 4304 5653 7308 8547 9610
0676 2980 4333 5947 7337 8555 9651
0708 3186 4364 6170 7379 8565 9696
1006 3253 4719 6247 7431 8573 9746
1126 3361 4860 6311 7454 8752 9894
1169 3435 4882 6333 7566 8916 9897
1254 3656 4911 6432 7567 8981
1581 3693 5086 6456 7611 9003
1640 3711 5123 6461 7768 9004
1784 3732 5154 6663 7931 9040
1902 3923 5180 6725 8092 9119

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 578475
2nd Prize Rs.7000/- 78626
3rd Prize Rs.3500/-
14548 16351 20983 21604 24737
25610 35588 80019 96981 98461
4th Prize Rs.200/-
1416 1719 2258 4450 5391 5704 7198
7837 9812 9916
5th Prize Rs.100/-
0612 0961 3009 4832 6373 6697 7129
8803 9235 9378
6th Prize Rs.50/-
0060 1624 3136 5193 6049 7776 8967
0068 1673 3191 5241 6117 7798 9042
0217 1910 3350 5291 6227 8036 9269
0258 1994 3512 5299 6240 8051 9339
0300 2431 3517 5367 6370 8105 9397
0362 2480 3615 5463 6435 8295 9451
0580 2537 3644 5491 6483 8340 9459
0696 2676 3746 5509 6760 8436 9547
0868 2773 3758 5575 6842 8553 9695
1043 2859 3866 5827 7015 8744 9807
1107 2966 3870 5854 7153 8765
1148 2991 3982 5861 7241 8776
1310 2997 4210 5880 7295 8852
1529 3119 5013 5945 7536 8893
1584 3131 5151 5971 7649 8901

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:08/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 662925
2nd Prize Rs.7000/- 35389
3rd Prize Rs.3500/-
03724 04208 09348 25086 42306
42603 56039 73685 81134 89618
4th Prize Rs.200/-
0878 1452 5519 6083 6474 7774 9227
9499 9637 9747
5th Prize Rs.100/-
0251 1106 1825 4355 4960 6166 6189
7457 9053 9579
6th Prize Rs.50/-
0100 1584 2762 4455 6237 7661 8983
0302 1683 2770 4545 6291 7685 9015
0346 1701 3093 4754 6340 7716 9156
0401 1832 3337 4856 6414 7747 9190
0510 1842 3366 4888 6421 7781 9247
0513 1862 3495 5129 6462 7786 9249
0552 1872 3683 5171 6486 7829 9441
0631 2011 3714 5184 6578 8328 9632
0668 2038 3737 5458 6954 8408 9690
0716 2182 3742 5496 6969 8451 9700
0919 2259 4159 5674 6972 8600
1092 2362 4195 5685 7081 8608
1151 2559 4343 5714 7177 8657
1243 2689 4382 5986 7344 8780
1483 2739 4433 5987 7604 8949

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 432637
2nd Prize Rs.7000/- 82541
3rd Prize Rs.3500/-
06330 12371 25206 26676 31152
45382 46321 52319 61720 86393
4th Prize Rs.200/-
1639 3113 4132 5086 5198 6493 7357
8100 8564 9181
5th Prize Rs.100/-
1586 1775 2029 3218 4003 5761 6097
6610 6943 7076
6th Prize Rs.50/-
0004 1472 2098 3983 5376 7548 8869
0091 1488 2294 4013 5392 7607 9049
0159 1513 2437 4088 5456 7610 9058
0361 1573 2535 4185 5527 7758 9472
0373 1576 2542 4407 5809 7782 9511
0445 1614 2805 4493 5951 7839 9553
0460 1657 2929 4587 6105 8027 9571
0545 1743 3087 4618 6338 8065 9667
0588 1766 3274 4740 6711 8288 9932
0657 1841 3423 5157 6751 8467 9970
0718 1890 3505 5165 6876 8489
0758 1917 3559 5177 6931 8493
0824 1980 3618 5295 6954 8771
0834 1993 3780 5326 7155 8782
1013 2073 3857 5341 7398 8797

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:08/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 173776
2nd Prize Rs.7000/- 48583
3rd Prize Rs.3500/-
12795 25849 35902 37650 43751
58897 63482 74229 81352 96336
4th Prize Rs.200/-
0006 1018 1660 2141 4623 4719 5210
6239 7939 8199
5th Prize Rs.100/-
0493 0760 0812 2306 4116 6157 7790
7850 8615 9369
6th Prize Rs.50/-
0027 1511 2989 4828 6087 7615 8923
0071 1943 3064 4844 6171 7631 9195
0181 1981 3377 4875 6344 7634 9239
0191 2113 3378 4936 6371 7666 9278
0193 2184 3444 4987 6373 7730 9351
0322 2237 3477 5013 6464 7752 9354
0445 2289 3478 5041 6532 7762 9424
0455 2304 3522 5145 6698 7779 9469
0467 2369 3919 5265 6984 7973 9541
0795 2468 4091 5291 7091 8024 9841
0867 2525 4180 5507 7396 8428
0891 2576 4270 5576 7485 8441
0927 2659 4312 5702 7527 8592
1073 2696 4655 5986 7541 8875
1353 2748 4670 6014 7589 8886

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 237493
2nd Prize Rs.7000/- 94638
3rd Prize Rs.3500/-
17847 23683 36897 41245 58858
63585 69446 74689 82367 99792
4th Prize Rs.200/-
1246 1793 4956 5139 5178 6018 6640
8146 8891 9790
5th Prize Rs.100/-
0568 0854 1742 1788 2722 2743 3088
4312 4628 5104
6th Prize Rs.50/-
0031 1973 3374 4508 6969 7852 9292
0115 1995 3400 4758 7016 7898 9293
0117 2035 3498 5097 7022 8042 9336
0219 2037 3504 5362 7143 8069 9469
0511 2128 3735 5544 7146 8113 9664
0628 2368 3856 5838 7167 8114 9727
0889 2484 3880 5911 7332 8152 9734
1074 2625 3883 5954 7351 8228 9878
1137 2719 3974 6118 7477 8258 9914
1432 2947 4131 6131 7529 8351 9943
1506 3006 4252 6203 7536 8650
1715 3179 4357 6334 7586 8812
1722 3220 4401 6383 7682 8826
1724 3230 4445 6680 7713 9210
1902 3330 4458 6743 7851 9241

## కిరణ్ కీలకం!

సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి కలుసుకునే అవకాశం ఉందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. కిరణ్‌కుమార్ భారతీయ జనతాపార్టీలో చేరిన సందర్భంలో సమైక్యాంధ్ర ఉద్యమ నేపథ్యంలో ఆయనతో సన్నిహితంగా ఉండి ఇప్పుడు టిడిపిలో కీలకంగా పనిచేస్తున్న కొందరు నేతలు బిజెపి తీర్థం పుచ్చుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# గ్రీన్ సిగ్నల్

≫ ఇటల రాజేందర్ స్వాగతం పలికారు. బేగంపేట్ నుంచి ఎస్పీజీ దళాల ప్రత్యేక కాన్వాయ్ పర్యవేక్షణలో మోడీ సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకున్నారు.

**రైల్వే స్కూల్లో చదివే విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన ప్రధాని**

వందే భారత్ ట్రైన్ ప్రారంభోత్సవం సందర్భంగా రైల్లో ప్రయాణించేందుకు ట్రైన్ ఎక్కిన రైల్వే స్కూల్ విద్యార్థులను ప్రధాని ఎంతో ఆత్మీయంగా పలకరించి వారితో ముచ్చటించారు. అదేవిదంగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయా రైల్వే స్టేషన్లలో ప్రజలు, బీజేపీ శ్రేణులు జాతీయ జెండాలతో ట్రైన్‌కు స్వాగతం పలికారు. మరికొందరు ట్రైన్ వద్ద సెల్ఫీలు దిగి ఆనందం వ్యక్త పరిచారు.

సికింద్రాబాద్ స్టేషన్‌ల్లో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధాని నరేంద్రమోడీ బిజేపీ కార్యాలయ సిబ్బందితో ఆప్యాయంగా పలకరించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తీసుకున్న చొరవతో ఆఫీస్ సిబ్బందిని కలిసేందుకు పీఎం కార్యాలయం అనుమతి నిచ్చింది. దీంతో స్టేషన్‌కు చేరుకున్న సిబ్బందితో మోడీ మాట్లాడారు. ఎలా ఉన్నారంటూ వారి యోగ క్షేమాలను అడిగారు. ఎన్నిఏళ్లుగా కార్యాలయంలో పనిచేస్తున్నారని వారిని అడిగారు. కార్యాలయంలో పనిచేస్తున్న డ్రైవర్, ఆఫీస్ స్వీపర్, ఆఫీస్ బాయ్, బంగారు శ్రుతి, ఆఫీస్ ఇంచార్జి కేవీఎస్ఎన్‌రాజు, ఉమాశంకర్‌తో పాటు అక్కడికి వచ్చి మరికొందరి సిబ్బందితో ఆప్యాయంగా ప్రధాని మాట్లాడారు. దేశప్రధానిని కలిసే అదృష్టం తమకు దక్కడం ఎంతో సంతోషాన్ని కల్గించిందని సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

# భారీగా ఐపిఎస్‌ల బదలీ

≫ పట్టణం లా అండ్ ఆర్డర్ డీసీపీగా,అక్కడ డీసీపీగా ఉన్న గరుడ్ సుమిత్ సునీల్ ఎస్ఐబీ ఎస్పీగా బదిలీ అయ్యారు.పాడేరు అదనపు ఎస్పీ తుహిన్ సిన్హా అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. కాకినాడ ఎస్పీని పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయమన్నారు. వెయిటింగ్‌లో ఉన్న కెవి మురళీ కృష్ణను అనకాపల్లి ఎస్పీగా బదిలీ చేసారు.అక్కడ ఎస్పీగా ఉన్న గౌతమిశాలిని విశాఖపట్టణం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండంట్‌గా బదిలీ చేసారు.డాక్టర్ అంబెద్కర్ కోనసీమ ఎస్పీ సిహెచ్ సుధీర్‌కుమార్‌రెడ్డిని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా నియమితులయ్యారు.వెయిటింగ్‌లో ఉన్న పి.శ్రీధర్‌ను కోనసీమ జిల్లా ఎస్పీగా బదిలీ చేసారు.విజయవాడ శాంతిభద్రతలు డిసిపి డి.మేరీ ప్రశాంతిని ఏలూరు ఎస్పీగా నియమితులయ్యారు.ఏలూరు ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మను విజయనగరం ఏపీఎస్పీ బెటాలియన్‌గా నియమించారు.వెయిటింగ్‌లో ఉన్న తిరుమలేశ్వర్‌రెడ్డిని నెల్లూరు జిల్లా ఎస్పీగా నియమితులయ్యారు,నెల్లూరు ఎస్పీ సీహెచ్ విజయరావు కాకినాడ ఏపీఎస్పీ బెటాలియన్‌గా నియమించారు.ఎసిబి ఎస్పీ ఆర్.గంగాధరరావు అన్నమయ్యజిల్లా ఎస్పీగా నియమితులయ్యారు.అక్కడి ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజును సిఐడి ఎస్పీగా నియమించారు.వెయిటింగ్‌లో ఉన్న కె.వి శ్రీనివాసరావును ఎస్పీ అనంతపురంగా నియమితులయ్యారు.అనంతపురం ఎస్పీ ఫక్కీరప్పను ఎస్పీ సిఐడిగా నియమితులయ్యారు.వెయిటింగ్‌లో ఉన్న ఎస్‌వి మాధవరెడ్డిని శ్రీ సత్యసాయి జిల్లా ఏస్పీగా నియమితులయ్యారు.అక్కడి ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్‌ను విజయవాడ రైల్వే ఏస్పీగా నియమించారు.రంపచోడవరం అదనపు ఏస్పీ ఆపరేషన్ జి.కృష్ణకాంత్‌ను ఎస్పీ కర్నూలుగా నియమించారు.అక్కడి ఎస్పీ సిద్దార్ధ కౌశల్‌ను ఆక్టోపస్ ఏస్పీగా నియమించారు.అనంతపురం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ అజిత వేజెండ్లను డిసిపి విజయవాడగా నియమించారు. చిత్తూరు ఎస్పీ(పరిపాలన) పి.జగదీష్‌ను అనంతపురం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్‌గా నియమించారు.పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) బిందు మాధవ్ గరికపాటిని గ్రేహౌండ్స్ ఎస్పీగా నియమితులయ్యారు,

**మరికొందరు ఐఎఎస్ అధికారులు బదిలీ**

రాష్ట్రంలో మరి కొంతమంది ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది.ఇటీవల 57 మందిని ప్రభుత్వం బదిలీ చేసిన నేపథ్యంలో కొత్తగా ఇందనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు ఇందన ట్రాన్స్‌కో సీఎండీగా అదనపు బాధ్యతలను అప్పగించింది.ఇప్పటి వరకు సర్వశిక్ష అభియాన్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్న ఎస్.శ్రీనివాసరావును బదిలీ చేసారు.ఆయన స్దానంలో బి.శ్రీనివాసరావును నియమించారు.ఐఎఎస్ అధికారి వెట్రిసెల్వి బదిలీ చేస్తూ ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం నిలిపివేసింది.ప్రసవ సెలవుపై వెళ్లిన నారపురెడ్డి మౌర్యను కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. నెల్లూరు మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న హరితను తిరుపతి మున్సిపల్ కమీషనర్‌గా బదిలీ చేసారు.ఆయన స్దానంలో వికాస్ మర్మత్ నియమితులయ్యారు.సిసిఎల్ఏ జాయింట్ సెక్రెటరీ (విజిలెన్స్) చామకూరి శ్రీధర్‌ను,బాపట్ల జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌ను ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించారు.



శనివారం హైదరాబాద్‌లో ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ తమిళిసై చిత్రంలో ఉన్నారు

# పేదలకు ఉచిత వైద్యం

≫యాడారు. కడప నగరంలో 4 అర్బన్ హెల్త్ సెంటర్లు మాత్రమే ఉండేవి. నూతనంగా 9 అర్బన్ హెల్త్ సెంటర్లను కడప నగరంలో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం 3 అర్బన్ హెల్త్ సెంటర్లను ఈ రోజు ప్రారంభం చేసినట్లు చెప్పారు. రూ.80లక్షల ఎప్రభుత్వ నిధులు కేటాయిస్తే మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి రూ.15లక్షల నుంచి రూ.16లక్షలు చొప్పున ఒక్కో అర్బన్ హెల్త్ సెంటర్‌లకు రూ.95 లక్షలతో నూతనంగా నిర్మాణాలు చేపట్టామన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్‌లో అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని 172 మెడిసిన్స్ అందుబాటులో ఉంటాయని 63 ల్యాబ్ టెస్టులు ఉచితంగా చేయడం జరుగుతోందని ఇక్కడ ఒక ఎంబీబీఎస్ డాక్టరు సుమారుగా 12 మంది పారా మెడికల్ సిబ్బంది అర్బన్ హెల్త్ సెంటర్‌లో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తారన్నారు. ఉచితంగా నెలకు సరిపడే మందులు ఇస్తారని తెలిపారు. ఉచితంగా రక్తపరీక్షలు నిర్వమిస్తారన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్లు ఉదయం 9 గంటల సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర డిప్యూటీ మేయర్లు నిత్యానందరెడ్డి, ముంతాజ్‌బేగం, కార్పొరేటర్లు అజమతుల్లాఖాన్, షఫీ, పాకా సురేష్, కె.బాబు, నాయకులు తోట క్రిష్ణ, జయచంద్రారెడ్డి, సుభాన్ బాషా, నిరంజన్‌రెడ్డి, రెడ్డిప్రసాద్, జమాల్ వలీ, రామచంద్రయ్య, కాంట్రాక్టర్లు బసవరాజు, సుదాకర్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కె.నాగరాజు, అదనపు డీఎంహెచ్‌వో ఉమామహేశ్వరరావు, కార్పొరేషన్ ఎస్ఈ రత్న రాజు, ఈఈ నారాయణ, డీఈలు రాజేష్, వేణుగోపాల్, ఏఈలు అంజనీ కుమార్, అబ్దుల్, వైద్యులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# సోము వీర్రాజు హుటాహుటిన ఢిల్లీకి

≫గజేంద్రసింగ్ షేకావత్‌ను కలుసుకున్నారు.బిజెపి నేతలు రాష్ట్రంలో కుటుంబ పార్టీలను అంగీకరించమని చెప్పినట్లు సమాచారం.పోలవరం విషయంలోను అవగాహనతో మాట్లాడాలని వారు పవన్‌కు సూచించినట్లు సమాచారం.పవన్,నాదెండ్ల తాము బిజెపితో కలిసి నడుస్తామని,ఈ క్రమంలో తమ లక్ష్యం సీఎం జగన్‌ను గద్దెదించడం తమ ఆశయమని, టిడిపితో కలిసి నడవాలని చెప్పినట్లు వారే మీడియాకు వెల్లడించారు.దీనిప బిజెపి అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ప్రధాని నరేంద్రమోడీ హైదారాబాద్‌లో కుటుంబ పార్టీలపై తమ వైఖరి వెల్లడించారు.ఏపీలో జనసేనతో తాము కలిసి నడుస్తామని కుటుంబ పార్టీలతో కలిసే పనిలేదని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పలు పర్యాయాలు స్పష్టం చేసారు.ఇటీవల గుంటూరు వచ్చిన బిజెపి మాజీ ఎంపీ యలమంచిలి సుజన చౌదరి తన బంధువు టిడిపి నేత ఆలపాటి రాజేంద్ర ఇంటికి వచ్చిన సందర్భంలో నర్మగర్భంగా టిడిపితో తమ పార్టీ కలిసి వెళ్లాలనే భావన వ్యక్తం చేసారు.ఆ సందర్భంలోను సోము వీ ర్రాజు కుటుంబ పార్టీలతో తమ పార్టీ కలిసి అడుగులు వేయదని తెల్చిచెప్పారు.ఈ క్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ చివరి (మాజీ)ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి నిన్న బిజెపిలో చేరారు.ఆయనకు పార్టీ జాతీయ కార్యదర్శి బాధ్యతను అప్పగించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.ఇప్పటికే ఆయనకు ఎపి,కర్ణాటక,తెలంగాణా బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.అంతేకాకుండా రాజంపేట ఎంపీగా నిలిపే ఆలోచనలో ఉందంటున్నారు.ఈ పరిణామాల మధ్య సోము వీర్రాజు ఢిల్లీ చేరుకున్నారు.ఆయన మూడు రోజులు అక్కడ పార్టీ జాతీయ అధ్యక్షుడితో పాటు అమిత్‌షాతో సహా అందరు కీలకనేతలతో మాట్లాడతారు.కిరణ్‌కుమార్‌రెడ్డి చేరికను సోము హర్షిస్తున్నారు.అందువలన పార్టీ కేంద్రనాయకత్వం ఇద్దరి సమన్వయంతో కొన్ని కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి కీలకాదేశాలు ఇచ్చే అవకాశం ఉంది.పార్టీ నాయకత్వంతో సోము రాష్ట్రంలో వైకాంగ్రెస్ పాలన,ఆ పార్టీ వైఖరిని గురించి అధిష్టానానికి తెలుపనున్నారు.ఇటీవల ఎంఎల్‌సీ ఎన్నికల్లో గెలవడానికి అవకాశం ఉన ్నప్పటికి బిజెపి ఎంఎల్‌సీ మాధవ్‌కు సహకరించని జనసేన నేత పవన్ తీరును వివరించే అవకాశం ఉందంటున్నారు.

## వారం - వర్జ్యం

9-4-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
తదియ ఉ.09-09; విశాఖ మ.01-43
వర్జ్యం సా.05-38 ల 07-12
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. సంతాన ప్రాప్తి. రుణాలు లభిస్తాయి.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభాలుంటాయి.

**మిథునం:** విద్యార్థులకు శ్రమ అధికం. రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. రుణాలు తీరుస్తారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు చేస్తారు.

**కన్య:** వాహన యోగం. సాహితీ సభల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** రుణాలతో ఇబ్బందులుంటాయి. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. శారీరక శ్రమ అధికం.

**మకరం:** వ్యాపారులకు సామాన్యం. విద్యార్థులకు శ్రమ అధికం.

**కుంభం:** స్త్రీల వల్ల సమస్యలు ఎదురయ్యే ఆస్కారం. ఉద్యోగులకు అధిక వత్తిడి.

**మీనం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఆచి తూచి మాట్లాడటం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

సాహితీ
గత వారం పుస్తకాలపై విహంగవీక్షణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, , RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 68, పేజీలు : 10+6వెల : 8.00


గంజాయి సాగును చట్టబద్ధం చేస్తున్న హిమాచల్ 13వ

10, 11 తేదీల్లో అమిత్‌షా అరుణాచల్ పర్యటన

# అవినీతిపై కొరడా



## ● అన్ని ప్రభుత్వ యంత్రాంగాల్లో అవినీతి నిరోధానికి కఠిన చర్యలు ● దిశ ఎస్ఇబికి అత్యంత ప్రాధాన్యత ● పారదర్శకంగా గోరుముద్ద, సంపూర్ణ పోషణ: సిఎం జగన్

**విజయవాడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త ప్రతినిధి** :రాష్ట్రంలో అన్ని యంత్రాంగాల్లో అవినీతిని పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు సిఎం జగన్ ఆదేశాలకనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంలో అవినీతి నిరోధకశాఖ అత్యంత అప్రమత్తంగా బాధ్యతగా వ్యవహరించాలని సిఎం జగన్ ఆ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఎసిబి, దిశ ఎస్ఈబి కార్యకలాపాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, అధికారులను ఆదేశించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలవైపు ఏకాగ్రతతో ముందుకు సాగాలన్నారు. అవినీతి నిరోధానికి ఏసిబిలో 14400 నెంబర్ పెట్టామన్నారు. ఈ నెంబర్‌ను మరింత విస్తృతంగా ప్రచారంలోకి తీసుకురావాలి.ఏసిబి విధులేంటి, ఎలా పనిచేస్తుందన్నది విస్తృతంగా తెలియాలన్నారు. అవినీతికి ఎక్కడ కూడా ఆస్కారం ఉండకూడదు. ఎక్కడ కూడా అవినీతి అన్నది కనిపించకూడదు. ఏసిబికి ఇది ప్రాథమిక విధి కావాలన్నారు. ఆడియో, వీడియో రికార్డింగ్ సాక్ష్యాలున్నా వాటిని ఎసిబి నెంబరు చేరవేసే ఏర్పాటు ఉండాలన్నారు. అందుకు తగినట్టుగా నెంబరు ఏర్పాటు చేసి, దాని విస్తృతంగా ప్రచారం చేయాలి. అవినీతి కేసులు ఎక్కువగా నమోదవుతున్న విభాగాల్లో మరింత దృష్టి పెట్టాలన్నారు. గ్రామ, వార్డుసచివాలయాలు అవినీతికి దూరంగా ఉన్నాయి. భవిష్యత్తులో కూడా ఈ వ్యవస్థలో అవినీతి వ్యవహారాలు కనిపించకూడదన్నారు.దీనికోసం అవసరమైన ఎస్ఓపిలు తయారు చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోకి సబ్ రిజిస్ట్రారు వ్యవస్థలు వస్తున్నాయి. సర్వేయర్లు వస్తున్నారు.భూముల పంపకాల వల్ల వచ్చే డివిజన్, సర్వే, రిజిస్ట్రేషన్ తదితరప్రక్రియలన్నీ సచివాలయాల్లోనే జరుగుతాయన్నారు. అలాంటి సందర్భాల్లో కూడా అవినీతికి ఆస్కారం ఉండకూడదన్నారు.

అవినీతి చోటు చేసుకుంటున్న వ్యవస్థలను క్లీన్ చేసుకుంటూ వెళ్లాలన్నారు. అవినీతి జరుగుతున్నట్టుగా ఆడియో రికార్డు ఉన్నా, దాన్ని పంపించినా సరే .. చర్యలు తీసుకునేటట్టుగా వ్యవస్థ ఉండాలి. రూ.1.35 లక్షల కోట్లు మూడేళ్లు కాకముందే డిబిటి పద్ధతుల్లో ప్రజలకు ఇచ్చాం ఎలాంటి మధ్యవర్తులు లేకుండా ఎక్కడా కూడా పైసా అవినీతి, వివక్షకు తావు లేకుండా ప్రజల ఖాతాలకు పంపాం.దేవుడి దయవల్ల ఎలాంటి అవినీతికి చోటు లేకుండా ఇవన్నీ చేస్తున్నాం. మండల స్థాయివరకు కూడా ఎసిబిని బలోపేతం చేయాలి. అవినీతి నిరోధం, దిశ, ఎస్ఇబి.. ఈ మూడు అంశాలకు సంబంధించి మండల స్థాయిల్లో స్టేషన్లు ఉండాలని సిఎం జగన్ ఆదేశించారు. రూ.1.35 లక్షల కోట్లు మూడేళ్లు కాకముందే డిబిటి పద్ధతుల్లో ప్రజలకు ఇచ్చాం ఎలాంటి మధ్యవర్తులు లేకుండా ఎక్కడ కూడా పైసా అవినీతి, వివక్షకు తావు ≫2



శనివారం సికింద్రాబాద్ స్టేషన్‌లో వందేభారత్ రైలును పచ్చజెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని

## సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్‌కు

# గ్రీన్ సిగ్నల్

### పచ్చజెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** సికింద్రాబాద్...తిరుపతి మధ్య నడవనున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను శనివారం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సికింద్రాబాద్ స్టేషన్‌ల్లో జెండా ఊపి ప్రారంభించారు. 10వ నెంబర్ ప్లాట్‌ఫాం వద్ద ఆయన ట్రేన్‌ను ప్రారంభించారు. అదేవిధంగా ప్రధాని సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనులకు, ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్‌లో భాగంగా 13 ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్లను ప్రారంభించారు. మొత్తం రూ.11వేలకోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని స్వీకారం చుట్టారు. బేగంపేట్ విమానాశ్రయం నుంచి సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకున్న ప్రధాని మొదట వందేభారత్ ట్రైన్ ఎక్కి అనంతరం జెండా ఊపి రైలును ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్, గవర్నర్ తమిళిసై సౌందరాజన్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఉదయం 11.30 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోడీకి గవర్నర్ తిమిళిసై, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బిజేపీ రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్,ఎంపీ డా.లక్ష్మణ్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సీఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్, ఎమ్మెల్యే ≫2

# ఇక కిరణ్ కీలకం!

## కర్ణాటక ఎన్నికలలో ప్రత్యేక బాధ్యతలు!

### ఢిల్లీలో అమిత్‌షా, నడ్డాతో భేటీ

### కిషన్ రెడ్డి ఇంట్లో సోము వీర్రాజుతో సమావేశం



శనివారం న్యూఢిల్లీలో అమిత్‌షాతో భేటీ అయిన కిరణ్

**విజయవాడ, ఏప్రిల్8, ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీలో చేరిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ(చివరి)ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మర్యాదపూర్వకంగా కలిసారు.భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా నివాసంలో అమిత్‌షాను కిరణ్‌కుమార్‌రెడ్డి కలుసుకున్నారు.అమిత్‌షాతో నల్లారి తాజా రాజకీయాలపై కొద్ది సేపు చర్చించారు.నడ్డా నివాసంలోనే పార్టీ సంస్థాగత వ్యవహారాల జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, కర్ణాటక మాజీ సిఎం యడ్యూరప్పను,కర్ణాటక ప్రస్తుత ముఖ్యమంత్రి బొమ్మైలను కిరణ్‌కుమార్‌రెడ్డి కలిసారు. అనుసరణగా జెపి నడ్డాఇంట్లోనే జరిగిన కర్ణాటక ఎన్నికలపై చర్చలోను కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కర్ణాటక ఎన్నికల్లో అనుసరించాల్సిన వైఖరి, అభ్యర్థుల ఖరారు, ఇతరంశాలపై ఈచర్చ సాగినట్లు సమాచారం. కర్ణాటక ఎన్నికలకు సంబంధించి కిరణ్‌కుమార్‌రెడ్డికి పలు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రధానంగా తెలుగు ఓటర్లను ఆకర్షించేందుకు బెంగుళూరు కేంద్రంగా కిరణ్‌కుమార్‌రెడ్డి సేవలు వినియోగించుకోవాలని భారతీయ జనతా పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. ప్రధాన మంత్రి తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటన ముగించుకుని ఢిల్లీకి చేరి,పార్టీ పార్లమెంటరీ బోర్డు భేటీలో పాల్గొంటారు.ఈ నేపథ్యంలో భేటీకి ముందు గాని, తరువాతగాని నరేంద్రమోడీని మాజీ ≫2

# రాష్ట్రంలో భారీగా ఐపిఎస్‌ల బదలీ

## ఏలూరు రేంజ్ డిఐజిగా అశోక్ కుమార్

### విశాఖ కమిషనర్‌గా త్రివిక్రమ వర్మ


**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీగా ఐపిఎస్ అధికారులను బదలీ చేసారు.ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎసిబి అదనపు డైరెక్టర్ జివిజి అశోక్‌కుమార్‌ను ఏలూరు రెంజ్ డిఐజిగా బదిలీ చేసారు. ఏలూరు డిఐజి జి.పాలరాజును గుంటూరు ఐటి దిశకు,ఏఐజీ,శాంతి భద్రతలు ఆర్ఎన్ అమ్మిరెడ్డిని అనంతపురం డిఐజిగా బదిలీ చేసారు.అనంతపురం డిఐజిను డిఐజి సెబ్‌కు బదిలీ చేసారు. దిశ డీఐజీ బి,రాజకుమారిని ఏపీఎస్పీ బెటాలియన్ డిఐజిగా,సర్వశ్రేష్ట త్రిపాఠి వెయింటింగ్ నుంచి డిఐజి పరిపాలన,పోలీసు ప్రధాన కార్యాలయానికి బదలీ అయ్యారు.కమాండెంట్ ఏపీఎస్పీ విశాఖపట్టణం బెటాలియన్ కోయ ప్రవీణ్ డిఐజీ గ్రేహౌండ్స్‌కు బదిలీ అయ్యారు. డిజి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శంఖబ్రత బాగ్చీ అదనపు డిజిపి,శాంతిభద్రతల విభాగం,అదనపు డిజిపి పర్సనల్ అండహ్ అడ్మిన్ అదనపు బాధ్యతలు అప్పగించారు. రవిశంక్ అయ్యాన్నార్ అదనపు డిజిపి శాంతిభద్రతల విభాగం డిజి విజిలెన్స్ అండ్ ఎన్‌పోర్సుమెంట్‌కు బదిలీ అయ్యారు.

అదనపు డిజిపి ప్రోవి జన్స్ అండ్ లాజిస్టిక్ అతుల్‌సింగ్ పోలీసు నియామక మండలి చైర్మన్‌గా,అదనపు డీజీపీ,ఏపీఎస్పీ బెటాలియన్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.పోలీసు నియామక మండలి చైర్మన్ మనీష్‌కుమార్ సిన్హా సెలవులో వెళ్ళారు.ఐజీ సిఐడిగా శాఖ పట్టణం పోలీసు కమీపనర్ సిహెచ్ శ్రీకాంత్ నియమితులయ్యారు.విశాఖ కమీషనర్‌గా గుంటూరు ఐజి సిఎం త్రివిక్రమవర్మ నియమితులయ్యారు.ఐజీ ట్రైనింగ్ సెంటర్ పి.వెంకట్రామిరెడ్డి ఎండీ,పోలీసు గృహ నిర్మాణసంస్థ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.విజయనగరం ఏపీఎస్పీ కమాండెంట్ విక్రాంత్‌పాటిల్ పార్వతీపురం మన్యంఎస్పీగా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆజిల్లా ఎస్పీగా ఉన్న వాసన్ విద్యాసాగర్ విశాఖ ≫2

# రాష్ట్ర వ్యాప్తంగా మిన్నంటిన నిరసన సెగ

## ఎపి జెఎసి మలిదశ ఉద్యమం షురూ

**సచివాలయం, మార్చి8, ప్రభాతవార్త:** ఎపి జెఎసి అమరావతి తన మలిదశ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఉద్యోగుల డిమాండ్లను సకాలంలో జీతాలు చెల్లించాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేశారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని ప్రధాన కూడళ్లలో శనివారం పోస్టర్లను విడుదల చేశారు. నల్ల కండువాలు ధరించి, ప్లకార్డులతో విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద ఆందోళన చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల 1వ తేదీన వేతనాలు, పెన్షన్లు ఇవ్వాలని కోరారు. 11 పీఆర్‌సీ ప్రతిపాదిత స్కెల్ అమలు చేయాలన్నారు. మలిదశ కార్యాచరణకు సంబంధించి బొప్పరాజు వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. ఏప్రిల్ 17, 20వ తేదీల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి మద్దతు కోరతామని తెలిపారు. ఏప్రిల్ 21న సెల్‌డౌన్ యధావిధిగా ఉంటుందని.. 27వ తేదీన కారుణ్యనియామకాలకు సంబంధించి కుటుంబాలను కలిసే కార్యక్రమం ఉంటుందన్నారు. మే 5వ తేదీన మరోసారి సమావేశమై మరోసారి చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.



## ఒక్క రోజులో 6155 కొత్త కేసులు

### విజృంభిస్తున్న కరోనా, మృతులు-11

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** భారత్‌లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 6155 కేసులునమోదుకాగా క్రియాశీల కేసులు ఇపుడు మొత్తం 31,194కి పెరిగాయని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. భారత్‌లో కొవిడ్‌కేసులు ఇపుడు మొత్తంగా 4,47,51, 259కిపెరిగాయి. మరణాలుకూడా 11 సంభవించడంతో మొత్తం మృతుల సంఖ్య 5,30, 954కి చేరింది. క్రియాశీలకేసులు మొత్తం 0.07శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.74శాతం కాగా మరణాలు 1.19 శాతంగా ఉన్నాయి. రోజువారి పాజిటివిటీరేటు 5.63శాతంగా ఉంది.గత 24 గంటల్లో 1963 వ్యాక్సిన్‌డోసులు వేసినట్లు తేలింది. దేశంలో ఇప్పటివరకూ 220.66 కోట్ల కరోనా టీకాలు వేసినట్లు బులిటెన్‌లో వివరించింది.



శనివారం సింగనమల ప్రాంతంలో పాదయాత్ర చేస్తున్న లోకేష్ తదితరులు

## గోదావరి జలాలు

# సీమకు మళ్లిస్తాం

### యువత వ్యవసాయంవైపు మళ్లే విధంగా చర్యలు

### బటన్ నొక్కగానే ట్రాక్టర్లు, ఇతర పరికరాలు అందజేస్తాం: లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త బ్యూరో:** పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసినరిబ్బన్ కటింగ్ చేసేది రాబోయే టిడిపి ప్రభుత్వమే. పోలవరం పూర్తి చేసే విషయంలో మూడు సార్లు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీలు ఇచ్చి చేతులు ఎత్తేశారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక పోలవరం పూర్తి చేసి అటు విశాఖకు, ఇటు రాయలసీమకు సాగునీరు, తాగునీరు ఇస్తామని గోదావరి జలాలను రాయలసీమకు తీసుకొస్తామని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం జమ్ములదిన్నెలో శనివారం సాయంత్రం జరిగిన రైతు ప్రతినిధులతో ఇష్టాఘోష్టి కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయానికి సంబంధించి విశ్రాంత ప్రొఫెసర్ రమేష్, ఇతర రైతు ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఇన్‌పుట్ సబ్సిడి అందే విధంగా చర్యలు తీసుకుంటాం. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. రైతులు పండించిన పంటకు గిట్టు బాటు ధర వచ్చే విధంగా ప్రాసెసింగ్ సెంటర్లతో ≫2

# పేదలకు ఉచిత వైద్యం

## కడప నగరంలో మూడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, నగర మేయర్ సురేష్‌బాబు



**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** గత టిడిపి పాలనలో వైద్య రంగాన్ని వ్యాపార పరంగా మార్చి వేశారని, జగన్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ప్రజానీకానికి, పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందిస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమశాఖామంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా, నగర మేయర్ కె.సురేష్‌బాబు అన్నారు. విద్య, వైద్యం, వ్యసాయ రంగాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వైద్య రంగంలో 40 వేల కాళీలను భర్తీ చేసినట్లు తెలిపారు. శనివారం కడప నగరపాలక సంస్థ ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కడప నగరంలో మోచంపేట, పక్కీరుపల్లె, మారుతీనగర్‌లలో నూతనంగా 3 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, నగరమేయర్ సురేష్‌బాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ 2వేల జనాభా ఉన్న ప్రతి గ్రామంలోనూ ఒక అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో హెల్త్ సెంటర్‌లో ఒక డాక్టర్ కూడా ఉండేవారు కాదని ప్రస్తుతం ఇద్దరు ఎంబీబీఎస్ డాక్టర్లను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక వైద్యుడు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ చికిత్స అందిస్తారని తెలిపారు. మరో వైద్యుడు సమీప ఆరోగ్య కేంద్రానికి రాలేని వారికి రోగుల ఇంటికివెళ్లి అక్కడే వైద్యం అందించడం జరుగుతుందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలోనే ఫ్యామిలీ పిజిషియన్ కాన్సెప్ట్‌ను సీఎం జగన్ ప్రవేశపెట్టారని కొని ≫2

## సోము వీర్రాజు హుటాహుటిన ఢిల్లీకి



**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సోము వీర్రాజు శనివారం ఢిల్లీ వెళ్లారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో వీర్రాజు ఢిల్లీపర్యటన ఆసక్తికరంగా మారింది.సోము వీర్రాజు ఢిల్లీలో మూడు రోజులుంటారు.నిజానికి శుక్రవారం ఢిల్లీ వెళ్లాల్సి వుంది.అయితే వీర్రాజు ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలదృష్ట్యా ఆయనవెళ్లలేదు. ఈరోజు ఢిల్లీ వెళ్లారు. ఇటీవల జనసేన నేతలు పవన్, నాదెండ్ల మనోహర్‌లు ఢిల్లీలో పర్యటించారు.వారు బిజెపి వ్యవహారాల ఇన్‌చార్జీ మురళీధరన్, జలశక్తివనరుల మంత్రి ≫2

ఇక్కడ రెండు ప్రశ్నాపత్రాలు కూడా పరీక్ష ప్రారంభం కంటే ముందుగా బయటికి రాలేదు. పరీక్షలు ప్రారంభమైన తరువాతనే బయటికి వచ్చాయి. అంటే కేవలం భద్రతా వైఫల్యం వల్లనే ప్రశ్నపత్రాలు, పరీక్షలు ప్రారంభమైన తరువాత బయటికొచ్చాయి. మొదటి రోజు ఉపాధ్యాయులు సెల్‌ఫోన్స్ తీసుకెళుతున్నారో లేదో చెక్ చేయకుండా లోపలికి పంపించడం వల్ల, అలాగే రెండోరోజు జరిగిన ఘటనలో పాఠశాలకు చుట్టుపక్కల ఎలాంటి పరిస్థితులున్నాయి.. వాటి ద్వారా ఎటువంటి పరిస్థితులు ఎదురవుతాయనే అంచనా అనేది పరీక్షల నిర్వహణలో ఉండే స్థానిక అధికారులకు అవగాహన లేకుండా పోయింది. దీంతో పరీక్షా కేంద్రం ఉన్న పాఠశాల పక్కనే ఉన్న చెట్టుపైకి ఎక్కిన నిందితుడు తనకు కావల్సిన ప్రశ్నపత్రాన్ని విద్యార్థి నుంచి బలవంతంగా లాక్కొని ఫోటో తీసుకొని ప్రశ్నపత్రాన్ని బయ





టికి తీసుకొచ్చాడు. గతంలో ఇటువంటిఘటనలు జరిగిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొనివిధుల్లో ఉన్న ఉన్నతాధికారులు వాటిపై స్థానికంగా ఉండే వారిని అప్రమత్తం చేయాల్సిన అవసరం లేదా? అనే ప్రశ్నాలు తలెత్తుతున్నాయి. టీఎస్‌పీఎస్సీ పరీక్షలకు సంబంధించిన పేపర్లు లీకేజీ కావడానికి కాన్ఫిడెన్షియల్‌గా ఉండాల్సిన యూజర్ నేమ్, పాస్‌వర్డ్ బహిర్గతంకావడంకారణమైతే 10వ తరగతి ప్రశ్నపత్రాలు బయటికి రావడానికి పరీక్షా కేంద్రాల దగ్గర, పరీక్షల నిర్వహణలో భద్రతా వైఫల్యాలు కారణాలుగాకన్పిస్తున్నాయి. వీటిని అనుభవాలుగా తీసుకొని భవిష్యత్‌లో జరగబోయే పోటీపరీక్షలను వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యార్థులు, నిరుద్యోగులు, తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# పేపర్ లీకేజీలతో విద్యార్థులు, నిరుద్యోగుల్లో టెన్షన్

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ కావడం, టెన్త్ వార్షిక పరీక్షల ప్రశ్నపత్రాలు పరీక్ష ప్రారంభమైన తరువాత బయటికి రావడంతో పోటీ పరీక్షలకు సిద్ధమైన నిరుద్యోగులు, వార్షిక పరీక్షల కోసం కష్టపడి చదివిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్రమైన టెన్షన్ పడుతున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, తిండి తిప్పలు మాని పోటీ పరీక్షలకు సిద్ధమైన నిరుద్యోగులు ఇప్పుడు వారురాసిన పరీక్షలు ముందే లీకైనట్టు తెలియడంతో ఎంతో నిరాశతో ఉన్నారు. ఇక 10వ తరగతి విద్యార్థులు అయితే వారి పరీక్షల కోసం రాత్రి, పగలు కష్టపడి భయంతో పరీక్షలు రాసిన విద్యార్థులకు వారు పరీక్షలు రాస్తుంటే ప్రశ్నపత్రాలు బయటికి రావడంతో ఇటు విద్యార్థులు, అటు వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కష్టపడి చదివిన వారికి కష్టపడకుండా ప్రశ్నలు తెలుసుకున్న వారికి ఒకేలాగా మార్కులు వస్తే తాము కష్టపడి చదివి ఏమీ ఉపయోగమని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. దేశంలోనే నంబర్ 1 పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా చెప్పుకునే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఇంటి దొంగలే పోటీ పరీక్షలకు సంబంధించిన పేపర్లను కాజేసి వాటి ద్వారా ఆదాయ మార్గాలను వెతుక్కోవడం చరిత్రలో మాయని మచ్చగా మారింది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలా కమిషన్‌లో పనిచేసే ఉద్యోగుల మూలంగా పేపర్ లీకేజీలు జరిగిన సంఘటనలు లేవని గతంలో పోటీ పరీక్షలకు హాజరైన వారు చెబుతున్నారు. టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు రాష్ట్రానికి అత్యున్నతమైన గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం నుంచి ఇతర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించినదాదాపు అన్ని పోటీపరీక్షల ప్రశ్నపత్రాలను దొంగిలించి ఆర్థికలబ్ధి పొందడమే కాకుండా స్వామికార్యం స్వకార్యం అన్నట్టు గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో ఎక్కువ మార్కులు సాధించి మెయిన్స్‌కు అర్హత సాధించారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ స్కామ్ తవ్వుతున్న కొద్దీ కొత్త విషయాలు బయటికొస్తున్నాయి. ఇప్పటివరకు టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ స్కామ్‌లో 17 మందిని అరెస్టు చేశారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా కమిషన్ కార్యదర్శి అయిన ఐఏఎస్ అధికారిని సైతం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)కు చెందిన అధికారులు ప్రశ్నించారు. చివరాఖరుకు రాష్ట్ర హైకోర్టు జడ్జితో సమానమైన హోదాలో ఉన్న కమిషన్ ఛైర్మన్ వాంగ్మూలం సైతం సిట్ అధికారులు విచారణలో భాగంగా తీసుకోవల్సిన పరిస్థితి ఏర్పడింది అంటే లీకేజీ వ్యవహారం ఎంతవరకు దారితీసిందో అర్థంచేసుకోవచ్చు. టీఎస్‌పీఎస్సీ గత ఏడాది ఏప్రిల్ 26న 503 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ నంబర్ 4ను జారీ చేసింది. అప్పటి నుంచి డిసెంబర్ డిసెంబర్ 28న 1365గ్రూప్-3 పోస్టులకు




జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 29 వరకు చూసుకుంటే ఒకే ఏడాది గ్రూప్-1, 2, 3, 4 తోపాటు వివిధ ప్రభుత్వ శాఖల్లోని పోస్టుల భర్తీ కోసం 22నోటిఫికేషన్లను 17,457 పోస్టుల కోసం జారీ చేసింది. ఇందులో గ్రూప్-1కి సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్షతోపాటు మరికొన్ని పరీక్షలను పూర్తిచేసింది. గత ఏడాదిలో టీఎస్‌పీఎస్సీ జారీచేసి ఇప్పటి వరకు నిర్వహించిన దాదాపు అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను కమిషన్ కార్యదర్శి పీఏగా వ్యవహరించిన ప్రవీణ్ దొంగిలించినట్టు సిట్ విచారణలో వెల్లడవుతోంది. సిట్ విచారణలో భాగంగా ఎన్నో విషయాలు బయటికి వస్తున్నాయి. మొదట ఒక్క ప్రశ్నపత్రం మాత్రమే హ్యాక్ చేశారని భావించి విచారించాలని పోలీసు కేసు నమోదు చేసిన టీఎస్‌పీఎస్సీ.. ఆ తరువాత తవ్వినకొద్దీ విషయాలు బయటికొస్తున్నాయి. కమిషన్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిలోనే 26 మంది గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రాయడం, అందులో 8మంది మెయిన్స్‌కు అర్హత సాధించడం అందులో ఇద్దరికి 100కిపైగా మార్కులు రావడం ఇది గతంలో ఎప్పుడు ఏ కమిషన్ కార్యాలయంలోనూ జరగలేదు. కమిషన్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు పోటీ పరీక్షలకు హాజరవుతున్నారంటే ఇంకా ఆ కమిషన్‌కు సాంటిటీ ఏముంటుంది, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి నమ్మకం ఎలా కలుగుతుంది. ఇంతమంది పరీక్ష రాస్తున్నారంటే కమిషన్‌లో ఉన్న ఉన్నతాధికారులకు గానీ కమిషన్ సభ్యులకు గానీ అనుమానం రాలేదంటే లోపం ఎక్కడుందని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఇంటిలోనే దొంగలను పెట్టుకొని ఎక్కడో వెతికి ప్రయోజనం ఏముంటుందని నిరుద్యోగులు వాపోతున్నారు. ఎంతో కష్టపడి సంవత్సరాలుగా పోటీ పరీక్షలకు సిద్ధమైన వారు ఇప్పుడు పరీక్షలను రద్దు చేయడంతో వారు తీవ్రఆందోళనలో ఉన్నారు. మళ్లీ పరీక్షలు రాయాలని, అప్పుడు కూడా ఇలా జరగదనే గ్యారంటీ ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కాన్ఫిడెన్షియల్‌గా ఉండాల్సిన పోటీ పరీక్షల ప్రశ్నపత్రాల వ్యవహారం బయటికెలా వెళ్లింది. వాటికి సంబంధించిన కాన్ఫిడెన్షియల్ పాస్‌వర్డ్, యూజర్‌నేమ్‌లు ఇతరులకు చెప్పాల్సిన పనేంటి అనేప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాన్ఫిడెన్షియల్‌గా ఉండాల్సిన యూజర్ ఐడీ, పాస్ వర్డ్ బయటికి వెళ్లడంవల్లనేప్రశ్నాపత్రాలు బయటికి వచ్చాయని సిట్‌విచారణలో వెల్లడైనట్టు అధికారులు చెబుతున్నారు. సిట్‌విచారణలో కుట్ర కోణంఉందా.. లేకపోతే కేవలం ఆర్థికంగా లబ్ధిపొందడం అలాగే ఉద్యోగాలు సంపాదించడం ఇవే ప్రధాన కారణాలా? అనే అంశంపై ఇంకా లోతుగా విచారణ చేపడుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన విచారణలో ప్రశ్నాపత్రాలను లీకేజ్ చేసిన నిందితులు ఆర్థికంగా లబ్ధి పొందడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా జరిగినట్టు తెలుస్తోంది. కుట్రకోణం ఏమైనా ఉందా? అనే అంశంపై కూడా సిట్ అధికారులు విచారిస్తున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈ నెల3నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. వాటి కోసం రాష్ట్రవ్యాప్తంగా 4,96,620 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎస్ఎస్‌సీవిద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం కోసం అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 2652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఈ నెల3న జరిగినతెలుగు ప్రశ్నపత్రం పరీక్ష ప్రారంభమైన 7నిమిషాలకే అంటే ఉదయం 9.37గంటలకే వాట్సాప్ ద్వారా బయటికి వచ్చింది. తాండూర్‌లోని ఒక ప్రభుత్వ పాఠశాలలోని పరీక్షా కేంద్రంలోని ఇన్విజిలేటర్ తన ఫోన్ ద్వారా ప్రశ్నపత్రాన్ని ఫోటో తీసి మరో పరీక్షా కేంద్రంలోని ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తికి వాట్సాప్ ద్వారా పంపించాడు. ఇదిఅంతా కూడా పోలీసు విచారణలో తేలింది. ఘటనపై జిల్లాకలెక్టర్ స్వయంగా విచారణ జరిపించి సాయంత్రం నలుగురిని సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. మరుసటి రోజు అంటే ఏప్రిల్ 4న హిందీ ప్రశ్నపత్రం కూడా ఉదయం 9.50 గంటలకు బయటికి వచ్చింది. ఇది ఎలా జరిగిందంటే హన్మకొండ జిల్లాలోని కమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి అంతస్తులో పరీక్ష రాస్తున్నవిద్యార్థి నుంచి చెట్టుపైకి ఎక్కిన ఒక వ్యక్తి బలవంతంగా ప్రశ్నపత్రం లాక్కొని ఫోటో తీసుకొని తిరిగి విద్యార్థికి ఇచ్చాడు. ఆ నిందితుడు తనకు తెలిసిన ఒక మాజీ జర్నలిస్టుకి వాట్సాప్ చేశాడు. ఆ మాజీ జర్నలిస్టు తనకు తెలిసిన మీడియా మిత్రులకు, కొందరు బ్యూరో చీఫ్‌లకు, రాజకీయ నాయకులకు కూడా హిందీ ప్రశ్నపత్రాన్ని వాట్సాప్ ద్వారా పంపించాడు. ఇది కూడా పోలీస్ కేసు నమోదు అయిన తరువాత పోలీసు విచారణలో బయటికొచ్చింది. ఈ ఘటన జరిగిన తరువాత హిందీ ప్రశ్నపత్రం బయటికి వెళ్లిన రూమ్‌లో ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వహిస్తున్న గణితం ఉపాధ్యాయురాలు సబియా మదాహత్‌ను సర్వీస్ నుంచి తొలగిస్తున్నట్టు డీఈవో ఉత్తర్వులిచ్చారు. మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ఆర్డర్స్ ఇచ్చారు. అలాగే తెలుగు ప్రశ్నపత్రం బయటికి రావడానికి కారణమైన ఇద్దరు ఉపాధ్యాయులను కూడా సర్వీస్ నుంచి తొలగిస్తున్నట్టు డీఈవో ఉత్తర్వులు ఇచ్చారు. ●

# పేర్లతో రణం!

అరుణాచల్‌ప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

మన ఇంటిలో ఉన్న వస్తువులను ఎవరైనా వచ్చి తమవే అన్నా, వాటికి వారు ఏవో కొత్త పేర్లు పెట్టుకున్నా, ఎవరికైనా ఎలా ఉంటుంది! చైనా వ్యవహారం చూస్తుంటే భారత్‌కు కూడా ఇప్పుడు అలాగే ఉంది. అరుణాచల్‌ప్రదేశ్ విషయంలో చైనా తాడుతెగేదాకా లాగుతోందని ఇటీవల ఆ దేశం చర్యలను చూస్తే స్పష్టమవుతుంది. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం. భారత్ రాజ్యాంగం ప్రకారమే అక్కడ ఎన్నికలు జరుగుతున్నాయి. అక్కడి ప్రజలు భారత ప్రభుత్వానికే పన్నులు చెల్లిస్తున్నారు. ప్రభుత్వంకూడా ఇతర రాష్ట్రాల మాదిరిగానే అరుణాచల్‌కు కేటాయింపులు జరుపుతోంది. మరి ఈ చైనా జోక్యం ఏమిటి? కారణం చైనా సరిహద్దులో అరుణాచల్ ఉండడమే. ఈ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు తమవేనని ఒక సారి, మొత్తం రాష్ట్రమే చైనాలో అంతర్భాగమని మరో సారి ఆదేశం వాదిస్తోంది. ఇప్పుడు ఇంకొంచెం శ్రుతి మించి అరుణాచల్‌లోని 11 ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టి, వాటిని తమ మ్యాప్‌లో చూపడంతో అంతర్జాతీయంగా ఈవిషయం మళ్లీ వివాదాస్పదమవుతోంది. రాష్ట్రంలోని రెండు భూభాగాలు, రెండు జనావాసాలు, ఐదు పర్వతప్రాంతాలు, రెండునదులకు మొత్తం 11 ప్రాంతాలకు సొంత పేర్లు పెడుతూ చైనా పౌర వ్యవహారాల మంత్రిత్వశాఖ గతవారం ఆ జాబితాను విడుదల చేసింది. చైనా తెంపరితనానికి ఇదిపరాకాష్ట. చైనా అధికార వార్తా సంస్థ అయిన గ్లోబల్ టైమ్స్ గత సోమవారం హఠాత్తుగా ఈ జాబితాను విడుదలచేస్తూ ఇకనుంచి ఆ ప్రాంతాలను చైనా పేర్లతో పిలవడం జరుగుతుందని తెలిపింది. నిజానికి చైనా ఇలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలా రెండుసార్లు పేర్ల మార్పిడికి పాల్పడింది. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో అప్పట్లో కొంత వెనక్కి తగ్గి, ఇప్పుడు మరికొన్ని కొత్త పేర్లను ప్రకటించింది. అసలు అరుణాచల్‌ప్రదేశ్ పేరునే 'జాంగ్నాన్' గా మార్చేసింది. చైనా తన అధికార ప్రకటనలలో 'జాంగ్నాన్' అనే పిలుస్తూంటుంది. 1987లో అసోంను విభజించి అరుణాచల్‌ను ఏర్పాటు చేసినప్పటి నుంచి చైనా దుందుడుకు చర్యలు మరింత పెరిగాయి. ఈ రాష్ట్రంపై తనపట్టును ఎలాగైనా పెంచుకోవాలని తహతహలాడుతున్న చైనా అందుకే అరుణాచల్ ప్రాంతాలకు తమ పేర్లు పెట్టుకుంటోంది. దాదాపు రెండు వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనా ఇప్పటికే ఆక్రమించినట్లు ఆధారాలున్నాయి. దానికితోడు కొత్తగా ఈ పేర్ల మార్పిడి కొత్తసమస్యలు సృష్టిస్తోంది. చైనా దురాక్రమణవాదం ఈనాటిది కాకపోయినా, ఇటీవల మరింతగా పెరగడమే ఆందోళనకరమైన అంశం. అరుణాచల్‌ను దక్షిణ టిబెట్‌గా పరిగణిస్తూ, దానిపై సర్వహక్కులు తమవేనని చైనా ప్రకటించడం, దానిని భారత్ సమర్థవంతంగా తిప్పికొట్టడం గతంలో చాలా సార్లే జరిగాయి.


అరుణాచల్ మ్యాప్

బౌద్ధమతగురువు దలైలామా భారత్‌లో ఉంటూ టిబెట్‌లో తన కార్యకలాపాలను సాగిస్తుండడంతో దానిపై మరింత ఆగ్రహించి చైనా తనదుందుడుకు చర్యలను పెంచింది. 2017లో ఆరు ప్రదేశాలకు చైనా తన పేర్లుపెట్టి, అరుణాచల్‌లోని ఆ ప్రాంతాలపై తమదే అధికారమని చైనా ప్రభుత్వం ప్రకటించింది. అమెరికా, మరికొన్ని దేశాల మద్దతుతో భారత్ చైనా ప్రయత్నాలను అప్పట్లో గట్టిగానే వ్యతిరేకించింది. అయినా రెండేళ్ల క్రితం మళ్లీ 15 ప్రాంతాలకు చైనా భాషలో డ్రాగన్ ప్రభుత్వం పేర్లు పెట్టింది. ఇప్పుడు మరో 11 ప్రాంతాలకు మళ్లీ తన పేర్లు పెట్టుకుంది. ఇలా మొత్తం అరుణాచల్ ప్రాంతాలన్నీ తమవే అని చెప్పుకొనడానికి చైనా వ్యర్థ ప్రయత్నాలు చేస్తోంది. భారత్ ఇరుగుపొరుగు దేశాలన్నిటిని తన అధీనంలోకి తెచ్చుకొని, తద్వారా భారత్‌పై పెత్తనం చెలాయించాలనే చైనా దురాక్రమణవాదానికి ఈ పేర్లమార్పిడి మరింత ఊతమిస్తుందనే చెప్పాలి. చైనా రూపొందించిన కొత్త సరిహద్దు చట్టంపట్ల భారత్ ఇప్పటికే తన నిరసనను ప్రకటించింది కానీ అది చైనా దుందుడుకు చర్యలను నిరోధించలేకపోతున్నదనే చెప్పాలి. ఈ కొత్త చట్టం పరిధిలోకి అరుణాచల్‌ను తీసుకురావడానికి చైనా గట్టిగా ప్రయత్నిస్తోంది. చైనా అప్పుడప్పుడు తనవిగా ప్రకటించిన ఇతర దేశాల భూభాగాలను స్వాధీనం చేసుకొనడానికి ఈ కొత్త చట్టం చైనా ప్రభుత్వానికి అధికారం ఇస్తోంది. చైనా తన ఇష్టం వచ్చినట్లుగా అందుకే చొరబాట్లకు పాల్పడుతోంది. కొద్ది నెలల క్రితం తవాంగ్ సెక్టార్‌లోని ఒక సైనిక పోస్టును చైనా దురాక్రమించుకొని సరిహద్దులను మార్చివేయడానికి ప్రయత్నించింది. అంతేగాక చైనా, భారత్ సరిహద్దు ప్రాంతంలో కొన్ని శాశ్వత నిర్మాణాలు చేపట్టి క్రమంగా ముందుకు కదులుతోంది. భారత్ సార్వభౌమాధికారాన్ని పట్టించుకోకుండా చైనా పాల్పడుతున్న ఈ దుందుడుకు చర్యలను అంతర్జాతీయ సమాజం అనేకసార్లు ఖండించింది. కానీ డ్రాగన్ మాత్రం తన దుర్మార్గబాటలోనే సాగుతోంది. చైనా అంతర్గతంగా ఏ దేశానికి ఏపేరు పెట్టుకున్నా, ఏ దేశంలోని ఏ ప్రాంతానికి ఏ పేరు పెట్టుకున్నా వచ్చిన నష్టమేమీలేదు. కానీ తాను పేరు పెట్టుకున్న ప్రాంతాలన్నీ తమవే అనడమే హాస్యాస్పదంగా ఉంది. గతంలో లడఖ్‌లోని డెమ్‌చోక్ ప్రాంతం తమదే అని ప్రకటిస్తూ దానికి పరిగాన్ అని పేరు పెట్టినప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించి ఐక్యరాజ్య సమితి దృష్టికి తీసుకు వెళ్లింది. అమెరికా, సమితి చేసిన కృషితో చైనా అప్పట్లో కొంతవెనక్కి తగ్గింది. చైనా తెంపరితనాన్ని నిలువరించడంలో భారత్ విఫలమైతే అది చాలా ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తుంది. త్వరలో జరిగే షాంఘై సహకార సంస్థ సదస్సులో భారత్ దీనిపై గట్టి చర్యలు తీసుకొనకపోతే మరిన్ని ప్రమాదాలను స్వాగతించినట్లవుతుంది. కేంద్ర నాయకత్వం పటిష్టమైన వ్యూహాన్ని రూపొందించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●

# రష్యా పొరుగుదేశాలకు 'నాటో' భరోసా!

బెల్జియం

**గన్ని మోహన్**

ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు దిగి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా ఇపుడు ఉక్రెయిన్ లాంటి దండయాత్రల భయాలు తమకు కూడా భవిష్యత్తులో ఎదురవుతాయన్న ముందస్తు వ్యూహంతో కొన్ని యూరోపియన్ చిన్నదేశాలు నాటో కూటమిలో చేరేందుకు ఉత్సాహం చూపిస్తున్నాయి. ఉక్రెయిన్ రష్యా వివాదం నాటో కూటమిలో చేరిక నుంచే ప్రారంభం కావడంతో ఇతరత్రా చిన్నదేశాలు కూడా ఇపుడు నాటో కూటమిలో చేరడం ద్వారా తమ సైనిక మద్దతును పెంచుకోవచ్చని భావిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఈ వారం సుదీర్ఘకాలంగా నాటోలో చేరేందుకు యత్నిస్తున్న చిన్నదేశం ఫిన్‌ల్యాండ్ ఎట్టకేలకు నాటోలో చేరగలిగింది. ఫిన్‌ల్యాండ్‌ను నాటో కూటమిలోకి స్వాగతిస్తున్నట్లు నాటో ఛీఫ్ స్టోల్టెన్‌బర్గ్ ప్రకటించడంతో ఇపుడు ఫిన్‌ల్యాండ్‌కు నాటో కూటమిలో సభ్యత్వం లభించినట్లయింది. మరో చిన్న దేశం స్వీడన్ కూడా నాటోలో చేరిక కోసం దరఖాస్తు చేసింది. గడచిన 200 ఏళ్లుగా ఇతర పాశ్చాత్య సైనిక కూటమిలో చేరని స్వీడన్ ఇపుడు ఉక్రెయన్ రష్యా యుద్ధంతో నాటోలో చేరేందుకు దరఖాస్తు చేసింది. ఈ దరఖాస్తును టర్కీ, హంగరీ దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. నాటోలో చేరాలన్న దేశం పట్ల కూటమిలోని ఏ ఒక్కదేశం అభ్యంతరం చెప్పినా ఆ దేశం నాటోలో చేరడం వాయిదాపడుతూ వస్తుంటుంది. ఇప్పటికి అలా పలు పర్యాయాలు ఈ రెండు దేశాల చేరిక వాయిదా పడింది. ఇపుడు ఫిన్‌ల్యాండ్‌కు లైన్‌క్లియరవడంతో ఇక స్వీడన్ వంతు వచ్చింది. ఫిన్‌ల్యాండ్ చేరికతో ఇపుడు నాటోకూటమిలో సభ్యదేశాల సంఖ్య 31కి పెరిగింది. రెండోప్రపంచ యుద్ధంలో సోవియట్ సేనల చేతిలో ఓటమి చెందినప్పటినుంచి ఫిన్‌ల్యాండ్ తటస్థవైఖరితోనే కొనసాగింది. అయితే ఉక్రెయిన్‌పై దండయాత్రతో రష్యానుంచి ఎప్పటికైనా ముప్పుతప్పదన్న భావనతో ఇపుడు ఆదేశం నాటో కూటమిలో చేరింది. 1949 నాల్గవ తేదీ నాటో ఆవిర్భావం జరిగింది. 74వ వార్షికోత్సవం రోజున ఫిన్‌ల్యాండ్ నాటోలో చేరడాన్ని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు స్వాగతించాయి. ఫిన్‌ల్యాండ్‌తోపాటు ఇపుడు ఉత్తర యూరోప్‌లోని దేశాలుసైతం నాటోలో చేరికకు ఉత్సాహం చూపుతున్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అవుతున్న ఫిన్‌ల్యాండ్‌లో సంకీర్ణ కూటమి కూడా నాటో నైతిక మద్దతుతో సరిహద్దును అంగుళం కూడా పోనివ్వకుండా కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేసింది. రష్యాతో ఫిన్‌ల్యాండ్‌కు 1340 కిలో మీటర్ల సరిహద్దు ఉంది. ఎప్పటికైనా మళ్లీ తమపైకి దాడికి రావచ్చన్న భావనతో నాటోలో చేరాలనే దృఢ సంకల్పానికి వచ్చింది. ఫిన్‌ల్యాండ్ పార్లమెంటు కూడా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. 1939 ఆ తర్వాత 1940ప్రాంతాల్లో ఫిన్‌ల్యాండ్‌కు తక్కువ సైనిక బలగం ఉందని గుర్తించి రష్యా దాడికి దిగింది.


నాటో

వింటర్‌వార్‌గా చెప్పుకునే ఈ యుద్ధంలో కొంతభూభాగం కోల్పోయినా ఫిన్నిష్ బలగాలు రష్యాసేనలను తిప్పి కొట్టాయి. అప్పటి నుంచి సైనిక బలగాలను పెంచుకుంటున్న ఫిన్‌ల్యాండ్‌కు ఇపుడు 2.80 లక్షలమంది సైనిక బలగం ఉంది. ఇపుడు నాటోలో చేరడంద్వారా 5.5 మిలియన్ల జనాభా ఉన్న ఈ చిన్నదేశం అన్ని రంగాల్లోను రక్షణ వ్యవస్థను పెంచుకున్నట్లయింది. అంతేకాకుండా 1995నుంచి యూరోపియన్ యూనియన్ సభ్యదేశంగా కూడా ఉంది. నాటో కూటమి విస్తరణను ముందు నుంచీ వ్యతిరేకిస్తున్న రష్యా ఇపుడు ఆ కూటమి చర్యలను తీవ్రంగా ప్రతిఘటిస్తామని చెపుతోంది. సైనిక చర్య, లేదా దౌత్యపరం గాను, మిలిటరీ, టెక్నికల్ ఇతర అన్ని మార్గాల్లోనూ ప్రతీకారం తీర్చుకుంటామని చెపుతోంది. నాటోలోనికి ఫిన్‌ల్యాండ్‌ను ఆహ్వానించడం వల్ల తమ దేశ సరిహద్దు చుట్టూ నాటో కూటమి విస్తరించేందుకు కుట్రలు చేస్తోందని, ఎంతమాత్రం ఆమోదించబోమని చేసిన రష్యా హెచ్చరికలను కూడా నాటో లక్ష్య పెట్టలేదు. భూగోళంపై ఎదురవుతున్న యుద్ధ సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థ (నాటో) విస్తరణ ప్రణాళికలు అమలు చేయాల్సిందేనని వాదిస్తోంది. ఫిన్‌ల్యాండ్ చేరడం వల్ల నాటో తన ఆయుధ సామగ్రి, స్థావరాలను, వైమానిక, నావికా స్థావరాలను కూడా ఆ సరిహద్దుల్లో మొహరించి తమకు యుద్ధ హెచ్చరికలను జారీచేసే ప్రమాదం ఉందని చెపుతోంది. రష్యాకు ఇప్పటికీ ఫిన్‌ల్యాండ్‌తో సరిహద్దు వివాదాలున్నాయి. ఇపుడు ఉక్రెయిన్‌పై దాడికి పూనుకున్నట్లే రష్యా ఫిన్‌ల్యాండపైకి వస్తే భద్రతకోసం ఆ దేశం కోరిన పక్షంలో భారీ సైనిక బలగాలు, ఆయుధ సామగ్రిని తరలిస్తామని చెప్పడం ద్వారా నాటో చీఫ్ ఇపుడు రష్యాకు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చినట్లయింది. నాటో సభ్యత్వం వల్ల ఫిన్‌ల్యాండ్ భద్రతకు కూటమి ఇనుపచట్రం లాంటి రక్షణ వ్యవస్థను కల్పించినట్లయిందని, అలాగే ఇక స్వీడన్‌ను కూడా అడ్డంకులన్నింటినీ అధిగమించి కూటమిలో చేర్చుకునేందుకు త్వరలోనే ముహూర్తం ఖరారవుతుందని చీఫ్ చేసిన వ్యాఖ్యలు ఇపుడు రష్యా యుద్ధవిస్తరణకు కొంత బ్రేకులు వేసినట్లయింది. అయితే నాటో కూటమిలో చేరాలన్న ఉక్రెయిన్ కాంక్ష ఇప్పటికీ అనిశ్చిత స్థితిలోనే ఉంది. అసలు ఈ నాటో సభ్యత్వం ప్రతిపాదనే ఇపుడు రష్యా ఆగ్రహానికి కారణం అయిందన్న వాదన కూడా ఉంది. ఇపుడు ఫిన్‌ల్యాడ్ చేరిక ద్వారా నాటో విస్తరణకు మార్గం మరింత సులువయింది. ఇప్పటికే నాటో ఉనికిని మరింత విస్తరిస్తామని, మరిన్ని కసరత్తులు చేస్తామని, నార్డిక్ ప్రాంతంలో తమ ఉనికి, పట్టు, స్థావరాలను మరింతగా పెంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని చీఫ్ చేసిన వ్యాఖ్యలు ఇపుడు నాటో సైనిక కూటమి మరింత విస్తరణ దిశగా ముందుకు పోతున్నదని నిస్సందేహంగా చెప్పగలం. ●

# కాలం చెల్లిన మార్గంలో మావోయిస్టులు!



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

తాజాగా జార్ఖండ్ రాష్ట్రంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు కీలక మావోయిస్టులు మరణించారు. వీరిలో ఇద్దరిపై రూ.25 లక్షల చొప్పున, మరో ఇద్దరిపై రూ.5 లక్షల చొప్పున రివార్డు ఉందని ఆ రాష్ట్ర డిజిపి అజయ్ కుమార్ సింగ్ చెప్పారు. ఈ సందర్భంగా రెండు ఎ.కె 47 తుపాకులు, రెండు నాటు తుపాకులు, మరికొన్ని ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో మరి కొందరు మావోయిస్టులు గాయపడి ఉంటారని కూడా చెప్పారు. ఏప్రిల్ ఒకటిన మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో లక్షరూపాయల రివార్డుగల ఓ మావోయిస్టు మరణించాడని పోలీసు అధికారులు ప్రకటించారు. మరుసటి రోజు ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో సముంద్ అలియాస్ సుమన్ సింగ్ సంజయ్ కుమార్ ఊసిండీ, పరాశరం ధన్‌గుల్ అనే కీలక మావోయిస్టులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వీరు పలు ప్రాంతాల్లో వాహనాలు దగ్ధం, పోలీసు ఇన్‌ఫార్మర్ల పేర అమాయకులను హత్య చేశారని తెలుస్తోంది. అలాగే పోలీసులే లక్ష్యంగా ఏర్పాటు చేసిన పెద్దమందు పాతరను పోలీసులు నారాయణ్‌పూర్ జిల్లాలో నిర్వీర్యం చేశారు. దాంతో ప్రమాదంతప్పింది. ఇది కేవలం మూడు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో మావోయిస్టులు హల్‌చల్, వారు ఎదుర్కొన్న ఎదురు దెబ్బలు. అంతేగాక ఇంకా ఎంతో నెత్తురు నేలపాలైంది. వీటిని పరిశీలిస్తే ఇవి కాలానుగుణమైన కార్యక్రమాలేనా? అన్న ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. కాదు, కానేకాదు అన్న సమాధానం స్పష్టాతిస్పష్టంగా కనిపిస్తోంది. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజల సాధికారతను కాపాడుతూ వారి సంక్షేమం, అభివృద్ధికి పాటుపడాలి. అది వారి ధర్మం, లక్ష్యం. మావోయిస్టుల కార్యాచరణ, ఆలోచన ఇందుకు పూర్తి భిన్నంగా కొనసాగడం విషాదం. దశాబ్దాలుగా ఇదే వ్యవహారం కొనసాగిస్తే అదెలా ఆమోదయోగ్యమవుతుంది? వారి చర్యలపై ప్రశ్నాచిహ్నాలు తప్పక తలెత్తుతాయి. తలెత్తాలి కూడా. వారి హింసాకాండ, ఆయుధాల ప్రదర్శన కారణంగా చాలా మంది మౌనం వహించడం, నోరు మెదపకపోవడమంటే సమాజం మద్దతు తమకుందని మావోయిస్టులు తమకు తాము భావించుకుని చెలరేగిపోతే అదెలా సబబు అనిపించుకుంటుంది? ఓపక్క ప్రపంచం కుంచించుకుపోయి చిన్న దవుతుంటే, సాంకేతిక పరిజ్ఞానం విశ్వరూపంతో సరి హద్దులు చెరిగిపోతుంటే డిజిటల్ టెక్నాలజీ పల్లెలకు సైతం పాకి, ఇంటర్‌నెట్ సౌకర్యం ఇంటింటికి అందు తూ ఉంటే కొత్త తరాలు తమ ఆకాంక్షల కనుగుణంగా తమ జీవితాలను పండించుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటే, అటు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ఇటు గుజరాత్ నుంచి ఈశాన్య రాష్ట్రాల వరకు దేశమంతా ఓ సరికొత్త జోష్‌తో, గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని వీక్షిస్తూ, ఆస్వాదిస్తూ అనుభవిస్తూ తమశక్తి సామర్థ్యాల మేరకు ఎదుగుతూ దేశ పురోభివృద్ధిలో తాము ఓ సమిధలా మారుతున్న వైనం స్పష్టంగా కనిపిస్తున్న వేళ మావోయిస్టుల ఈ నిరర్థక హింసాకాండ, హత్యాకాండ, కాలం చెల్లిన మార్గంలో రక్తం చిందించడం నిందనీయం. ప్రపంచమంతా ప్రజాస్వామ్యం ఇరుసుపై తిరుగుతోంది. ప్రజల చుట్టూనే సమస్తం కొనసాగుతోంది. దీన్ని తమ సౌకర్యార్థం విస్మరించి ఇది పెట్టుబడి దారుల ప్రపంచం, సామ్రాజ్యవాద శక్తులువిజృంభిస్తున్న సందర్భం అంటూ వారి నివారణ పేర, వారిని నిలువరించే మిషతో ఇలా ఆయుధాలు పట్టి అరణ్యాలలో తిరిగితే ప్రయోజనం ఉంటుందా? ఫలితం వస్తుందా? ఇది కోటి రూకల ప్రశ్న. ఫలితం శూన్యమని చరిత్ర చర్విత చరణంగా చాటిచెబుతూనే ఉంది. చివరకు మావో ఏ చైనాలో భూతలస్వర్గం సృష్టిస్తానని, కష్టజీవుల నియంతృత్వ పాలనలో సమసమాజం ఏర్పడుతుందని నమ్మి పోరాడారో ఆ చైనా ఇప్పుడు ఎలా ఉంది? మావో ఆలోచనల్ని ఆయన మరణం తరువాత పూర్తిగా పక్కన పెట్టి, సంపద సృష్టికీలకం అన్న ఏకైక సూత్రంతో మావో అనుచరులు ముందడుగు వేశారు. వారిలో



డెంగ్ జియావో పింగ్ ప్రాతఃస్మరణీయుడు. గత 45 ఏళ్లలో చైనా రూపురేఖలు సమూలంగా మారిపోయాయి. ఈ అద్భుతం ఎలా జరిగింది? మావో సిద్ధాంతాలు, మార్క్స్ సూత్రాల వల్ల మాత్రం కాదని భారత మావోయిస్టులకూ తెలుసు. అయినా ఇక్కడ ఆ కాలం చెల్లిన మార్గంలోనే ప్రయాణించ బూనుకోవడంలో ఏమైనా అర్థం ఉందా? ఇది ప్రజలను వంచించడం కాదా? వారి ఆకాంక్షల్ని అభివృద్ధిని కాలరాయడమవదా? అందరూ నిశితంగా ఆలోచించవలసిన అంశమిది. కేవలం తమ మనో కామనను సంతృప్తి పరుచుకోవడానికి, తాము పట్టిన కుందేలుకు మూడేకాళ్లు అంటూ వాదిస్తూ పిడివాదంతో వాస్తవాలను పరిణామక్రమాన్ని, అత్యద్భుతంగా విరబూసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని, శ్రమశక్తిని ప్రత్యామ్నాయంగా యంత్రశక్తి, కృత్రిమ మేధాశక్తి పెద్దఎత్తున ఆవిర్భవించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ముతకరీతిలో వ్యవహారాలు నడవడం, శాస్త్రీయమంటూ అశాస్త్రీయంగా ఆలోచించడం, వింతైన పోకడ తప్ప, ప్రజోపయోగ పోరాటమవదు. శ్రమ దోపిడీ నిర్వచనం సంపూర్ణంగా కనుమరుగైన సందర్భంలో దానిపేరసాయుధ పోరాటమంటూ దండకారణ్యంలో సైన్యం ఏర్పాటునకు సిద్ధపడటం ఏమైన విజ్ఞత అనిపించుకుంటుందా? మానవ వనరులు, ఇతర వనరులు పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి వారి కొత్త తరాల్లో సమకాలీన జ్ఞానవృద్ధికి వెచ్చిం చడంలో అర్థం ఉంటుంది కాని, తమ రాజ్యకాంక్ష రాజ్యాధికార దాహం లాలసకోసం కోట్లాది మంది ప్రజలను పణంగా పెట్టడం 21వ శతాబ్దంలో క్షమించరాని నేరమే అవుతుంది తప్ప గొప్ప త్యాగం అనిపిం చుకోదు. ప్రపంచమంతా ఇప్పుడు భారతదేశం వైపు చూస్తోంది. అగ్రరాజ్యాలు సైతం సాధించ లేని ఆర్థిక ప్రగతిని దేశం సాధిస్తోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, ఎగుమతులు పెరుగుతున్నాయి. సేవలరంగంలో నెంబర్ వన్‌గా నిలిచాం. ఆవిష్కరణల్లో స్టార్టప్ సంస్కృతిలో అగ్రభాగాన ఉన్నాం. దేశవ్యాప్తంగా టెలి కమ్యూనికేషన్స్, రోడ్లు, రవాణా అనూహ్యరీతిలో అభివృద్ధిని సాధించాయి. వందేభారత్ రైళ్లు ఇందుకు తాజా నిదర్శనం. పల్లెల్లోనూ ప్రగతి ఫలాలు కనిపిస్తున్నాయి. చివరకు ఆదివాసీ గూడాల్లోనూ ఆ ఛాయలు అగుపిస్తున్నాయి. ఆశించినంత జరగ లేదన్న అసంతృప్తి ఉండటం వేరు, అసలేం జరగడం లేదని వాపోవడం వేరు. మావోలు అలా వాపోతూ ఆయుధాలు పట్ట మంటున్నారు. పిండికొద్దిరొట్టె అన్న మాట అభివృద్ధికి అతికినట్టు సరిపోతుంది. మరింత వేగంగా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే మరింత సంపద సృష్టి అవసరం. అటువైపే అడుగులు బలంగా పడుతున్నాయి. అందుకే చైనా స్థాయికి చేరు కోవాలన్న స్పర్థ అన్ని రంగాల్లో కనిపిస్తోంది. ఇవి ఉత్తమాటలు కాదు. ఆచరణలో గణాంకాల రూపంలో కనిపిస్తున్న వాస్తవాలు. చివరికిప్పుడు డాలర్‌కు ప్రత్యామ్నాయం రూపాయి కాబోతుందన్న మాట బలంగా నిపుణులనోట వినబడుతోంది. అంటే ఏమిటి అర్థం? సంపద పెరుగుతోందనేగా? అగ్రరాజ్యమైన బ్రిటన్‌కు చెందిన 72 ఉపగ్రహాలను ఇటీవలి ఇస్రో అంతరిక్షంలోకి ప్రవేశ పెట్టి ఘనతను సాధించడమేగాక పెద్దమొత్తంలో వేలకోట్ల ఆదా యం ఆర్జించింది. ఇది కేవలం మచ్చుకు ఒక విషయం మాత్రమే. ఈ గ్రోత్, పంథా మావోయిస్టులకు నచ్చడం లేదు. తమ సిద్ధాం తాల ప్రకారం జరగాలంటున్నారు. వారి సిద్ధాంతాలను అటు చైనా, రష్యా, కాంబోడియా, వియత్నాం తూర్పు యూరప్‌దేశాలు, తాజాగా నేపాల్ మావోలు సైతం పక్కన పెట్టారన్న విషయం మరిచి ఇంకా వందయాభై ఏళ్ల వెనక్కి వెళ్లి మార్క్స్ కాలపు సూత్రాలు, సిద్ధాంతాలు, సమీకరణాలనే ఆదర్శంగా తీసుకుని ఆయుధాలతో రెచ్చిపోయి, అడవులను ఎర్రబార్చి, వనరులను ధ్వంసం చేసి, పాత వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించి దాని స్థానంలో నూతన వ్యవస్థ సమసమాజాన్ని ఏర్పాటు చేస్తామని పదేపదే కలవరిస్తూ కల్లోలం సృష్టించడం నిజంగా దురదృష్టకరం. ఆ విప్లవాల యుగం గతించిందని తెలిసినా పునఃప్రతిష్టిస్తామని వీరంగం వేయడం మహావిషాదం. ఇది డిజిటల్ విప్లవాల కాలం. కృత్రిమ మేథశాసిస్తున్న సందర్భం. పొలాల్లో కార్ఖానాల్లోనూ ఇదే దర్శనమవుతోంది. చివరికి మావోయిస్టుల చేతుల్లో ఆధునిక కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు కనిపిస్తాయి. అయినా సుత్తి కొడవలి, ఎర్రజెండా ఎర్రకోటపై ఎగరేస్తామని పంతం పట్టి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టడం ఏరకంగానూ ప్రసాంగికం కాదు. కాబట్టి మావోలు ఆత్మపరిశీలన, ఆత్మవిమర్శ చేసుకుని సరైన మార్గంలో పేదలను నడిపిస్తారని విశ్వసిద్ధాం. ●

# రెండవరోజు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో అనురాధ



విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు వివరిస్తూ ప్రజల అభిప్రనాయాలూ సేకరిస్తూ ప్రతి ఇంటికి స్వయంగా వెళ్తున్నామని జిల్లా మహిళా అధ్యక్షురాలు ఈర్ల అనురాధ అన్నారు. మండలంలోని ఏ భీమవరం గ్రామంలో రెండవ రోజు గృహసారధుల సారథ్యంలో ఈ కార్యక్రమంలో గృహ సారథులు, కన్వీనర్లుతో కలిసి ఆమె పాల్గొన్నారు. అనంతరం గృహస్థులు మద్దతుతో వారి ఇంటికి స్టిక్కర్ అతికించారు. వైసీపీ ప్రభుత్వం పట్ల నమ్మకం ఉన్న వారిని మరో సారి మద్దతుకోరి సెల్ ఫోన్ లకు స్టికర్ అతికించి కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వచ్చే ఏడాది నుంచి ఈ-పాఠశాలలు..

## ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలతో విద్య రంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తోందని రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన శనివారం సోషల్ మీడియా వేదికగా పలు అంశాలపై స్పందించారు స్మార్ట్ ఫోనలో ట్యాబ్‌లలో ఈ-కంటెంట్ అందిస్తున్న ప్రభుత్వం ఇక నుంచి ఈ-పాఠశాలలను ప్రవేశపెట్టనుందన్నారు. అందులో భాగంగా ఎస్ఈఆర్టీ ద్వారా 4వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఈ-కంటెంట్ ను అందించనుందని చెప్పారు. ఈ కొత్త విధానం వచ్చే ఏడాది నుంచి అమలు కానుందని తెలిపారు. 2024-25లో సిలబస్ మార్పు అనంతరం పదో తరగతికి కూడా ఈ విధానం అందుబాటులోకి రానుందని చెప్పారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ పనితీరుపై ఎవరిని కదిపినా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అంటూ జం నినాదాలు చేస్తున్నారని వెల్లడించారు. కోవిడ్ కేసులు 400 శాతం పెరగడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా విస్తరిస్తున్న కోవిడ్-19 మహమ్మారితో ప్రజలు అప్రమత్తంగా లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్ష చేయించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేసిన 20లక్షల బూస్టర్ డోసులు రాష్ట్రానికి తక్షణమే కేటాయించాలని కేంద్రమంత్రి మాండవియాను విజయసాయిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కోళ్ల షెడ్డు అగ్నిప్రమాదానికి గురైన బాధితులను పరామర్శించిన డిప్యూటీ సీఎం బూడి





విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

దేవరాపల్లి మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన కోళ్ల ఫారం రైతు గోకాడ ప్రసాద్ కోళ్ల షెడ్డు గురువారం మధ్యాహ్నం సమయంలో అగ్నిప్రమాదనికి గురై పూర్తి దగ్ధమైంది. ఈ ఘటనలో 10 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిలిందని సదరు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారిని ఓదార్చారు.

## గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం

# జగనన్నతోనే సాధ్యం అంటున్న ముత్తంశెట్టి

విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

7వ వార్డులో ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశాఖ కలెక్టర్ మల్లికార్జునరావు ముఖ్య అతిథిగా 3వ విడత వైఎస్సార్ ఆసరా కార్య క్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటిగా 7వ వార్డు స్వాతంత్ర్య నగర్ లో లక్ష్మీదేవి ఆలయం నుంచి వరదనీటి కాలువ నిర్మాణం చేయుట కోసం గడప గడపకు మన ప్రభుత్వం అంచనా విలువ రూ. 19,98 లక్షలు తో ముత్తంశెట్టి చేతులు మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. డ్వాక్రా సంఘం వారు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్ర పటంతో ఉన్న నవరత్నాలు రంగవల్లిక ముగ్గును తిలకించిన భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుని ఆకర్షణీయంగా





ఆకట్టుకుందని కితాబు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజన్న కలలు కన్న స్వరాజ్యం జగనన్న తోనే సాధ్యం అనేలా నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన ఉందని దానికి నిదర్శనమే గ్రామాల్లో విద్య ఆరోగ్యం స్వయం ఉపాధి ఇలా పలు సంక్షేమ పథకాలు అమలు అని గత ప్రభుత్వాలు మహిళలను కేవలం ఓటు బ్యాంకు గానే చూశాయి గాని వారికి ఏకోనాన ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదని రాజ్యాంగ లో రాసిన విధంగా మహిళలకు చట్టసభల్లో స్థానిక సంస్థలులో నామినేటే పదవుల్లో రిజర్వేషన్లు కల్పించి పెద్దపీట వేసారని అంతేకాక వైఎస్సార్ ఆసరా జగనన్న యేయూత జగనన్న తోడు లాంటి పథకాలు అందించి మహిళలు కూడా స్వాతంత్రంగా ఎదిగేలా చేసి మహిళా సాధికారత జగనన్న తోనే సాధ్యం అనేలా చేసి చూపిన ఎకైక ముఖ్యమంత్రి వైఎస్ జగనో మ్మహన్‌రెడ్డి అని డ్వాక్రా రుణాలను మాఫీ చేసిన ఘనత అయనదే అని మహిళలు అంతా ఏకమై రాబోయే 2024 ఎన్నికల్లో కాబోయే ముఖ్యమంత్రి జగనన్న నే గెలిపించాలని కోరారు. అనంతరం 5, 6, 7, 8 వార్డులో ఉన్న స్వయ సహాయక సంఘాలలో 13,935మంది లబ్ధిదారులకు గానూ 10 కోట్ల 62 కోట్లు రూపాయలు చెకు ను ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జునరావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మీ, ప్రభుత్వ అధికారులు వార్డు కార్పొరేటర్‌లు వార్డు ప్రెసిడెంట్‌లు ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు, కార యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కరోనాతో జాగ్రత్త: కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడి

విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి మళ్లీ వేగంగా పెరిగిపోతుండడంతో కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ శుక్రవారం రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులు, ముఖ్య కార ్యదర్శులు, అదనపు, ముఖ్య కార్యదర్శులతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. తాజా పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రాలన్నీ అప్రమత్తంగా వ్యవహరించాలని, కోవిడ్-19 మేనేజ్‌మెంట్ కోసం సన్నద్ధం కావాలని సూచించారు. కరోనా లక్షణాలు ఎక్కడ అధికంగా వ్యాప్తలో ఉన్నాయో ఎప్పటికప్పుడు గుర్తించాలని చెప్పారు. ఎమర్జెన్సీ హాట్ స్పాట్లలో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కరోనా నిర్ధారణ పరీక్షలతో పాటు వ్యాక్సినేషన్ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. అసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. నిర్ధారణ పరీక్షల్లో పాజిటివ్ గా తేలిన నమూనాల జినోమ్ సీక్వెన్సింగ్‌ను పెంచాలని కోరారు. కోవడ్-19 వా ్యపి ్త నియంత్రణ చర్యలపై నియంత్రణ చర్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. ప్రజా చైతన్యం ద్వారానే వైరస్ నియంత్రణ సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.



### కేంద్రం, రాష్ట్రాలు కలిసి పని చేయాలి


గతంలో కరోనా వ్యాప్తి ఉధృతంగా ఉన్న సమయంలో కేంద్రం రాష్ట్రాలు కలిసికట్టుగా పనిచేశామని చక్కని ఫలితాలు సాధించాయని మాండవీయ గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అదే తరహాలో సమన్వయంతో పనిచేయాలన్నారు. పరస్పరం సహకరించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆరోగ్య శాఖ సన్నద్ధతపై ఈనెల 8, 9న జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించాలని రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులకు పిలుపునిచ్చారు. 10, 11న ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలపై మాక్‌డ్రిల్స్ నిర్వహించాలన్నారు. కొత్త వేరియంట్లతో సంబంధం లేకుండా వైరస్ నియంత్రణకు ఐదు అంచెల వ్యూహాన్ని అమలుచేయాలని వివరించారు. టెస్ట్-ట్రాక్-ట్రీట్-వ్యాక్సినేట్‌తో పాటు కోవిడ్-19 మిగతా7లో

# వందేభారత్ ట్రైన్ ప్రారంభించిన ప్రధానికి కృతజ్ఞతలు

విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త


హైదరాబాద్, తిరుపతి వందే భారత్ ట్రైన్ ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి విజయసాయిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న అంశం, వైకాపా ఎంపీలు, పార్లమెంట్‌లో పలుమార్లు ప్రస్తావించిన డిమాండ్ ఎట్టకేలకు సాకారమైందని అన్నారు. వందే భారత్ ట్రైన్ సదుపాయం అందుబాటులోకి రావడంతో హైదరాబాద్-తిరుపతి పట్టణాల మధ్య 12 గంటల ప్రయాణం 8.5 గంటల్లో ముగుస్తుందని తద్వారా పర్యాటకులు లాభపడతారని అలాగే ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని ఆయన తెలిపారు.





# ఇప్పుడు నడుస్తున్నది ప్రాతినిధ్య ప్రజాస్వామ్యమే, కేవలం ఎలక్టరల్ డెమొక్రసీ కాదు

## ఎంపీ విజయసాయిరెడ్డి



(ప్రభాతవార్త, విశాఖపట్నం)

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26 నుంచి దేశంలో అమలవుతున్నది ప్రాతినిధ్య (పార్లమెంటరీ) ప్రజాస్వామ్యమా? లేక ఎన్నికల (ఎలక్టరల్) ప్రజాస్వామ్యమా? అనే చర్చ ఈ మధ్య మీడియాలో యూనివర్శిటీలు వంటి ఉన్నత విద్యా సంస్థల్లో మొద లైంది. ప్రజా సంక్షేమం కోరుకునే పబ్లిక్ ఇంటెలెక్చ్యువల్స్ ఇండియాలో ప్రజాతంత్ర వ్యవస్థ నాణ్యతపై తర్జన భర్జనలు పడుతున్నారు. వాస్తవానికి నిర్ణీత సమయంలో ఎప్పటికప్పుడు ఎన్నికలు లేకుండా ఏ ప్రజాస్వామ్యమైనా మనజాలదు. అలా అని కేవలం ఎన్నికల నిర్వహణతోనే ప్రభుత్వాధినేతల నియామకంతో ప్రజాస్వామ్య ప్రక్రియ పూర్తి కాదు. భారతదేశంలో గత 71 ఏళ్లుగా నడుస్తున్న ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాణాలు నచ్చని విద్యావేత్తలు, బుద్ధిజీవులు కొందరు మారుతున్న పరిస్థితులపై అసంతృప్తి చెందుతున్నారు. నిరాశా నిస్పృహలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో వారు భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పలచన చేసి మాట్లాడడం దురదృష్టకరం ఎందుకంటే, ఉన్నంతలో సాఫీగా జరుగుతున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల ద్వారానే కేంద్రంలో, రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారుతున్నాయి. లేదా తిరిగి ఎన్నికై అధికారంలో కొనసాగుతున్నాయి. 1952 నుంచి 1971 వరకు వరుసగా జరిగిన ఐదు పార్లమెంట్ ఎన్నికల్లో ఒకే పార్టీ (భారత జాతీయ కాంగ్రెస్) గెలిచిన మాట నిజమే. అయితే మొదటి సాధారణ ఎన్నికల నుంచి పాతికేళ్ల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల ద్వారానే 1977లో కేంద్రంలో మొదటిసారి కొత్త పార్టీ (జనతా పార్టీ) అధికారంలోకి వచ్చింది. శాంతి యుతంగానే రెండు జాతీయ పక్షాల మధ్య అధికార బదిలీ జరిగింది. ఇదే తరహాలో 1980, తర్వాత 1989, 1991, 1996, 1998లో నాటి పాలక పక్షాలు ఓడిపోయాయి. ప్రతిపక్షాలు అధికారంలోకివచ్చాయి. అనంతరం 1999 సెప్టెంబర్- అక్టోబర్ మాసాల్లో జరిగిన పార్లమెంట్ మధ్యంతర ఎన్నికల్లో మాత్రం నాటి ఎన్డీఏ ప్రభుత్వానికి నాయకత్వం బీజేపీ (ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి) బలం కొద్దిగా పెంచుకుని మరోసారి అధికారంలోకి వచ్చింది.

### 21వ శతాబ్దంలోనూ కొనసాగుతున్న ఆనవాయితీ

రాజకీయ సుస్థిరత 1990ల్లో కొరవడినా గాని ఎన్నికల ద్వారానే హస్తినలో ప్రభుత్వాలు మారాయ. మధ్యంతర ఎన్నికలు ఎక్కువసార్లు (1991, 1998, 1999) జరిగిన 20వ శతాబ్దం చివరి పదేళ్లలో దేశం రాజకయ సంక్షోభాలు తట్టుకుని నిలబడగలిగింది. 21వ శతాబ్దం మొదటి పాతికేళ్లు పూర్తవుతున్న తరుణంలో మళ్లీ ఇండియాలో ప్రాతినిధ్య, ఉదారవాద ప్రజాస్వామ్యం నాణ్యతపై మళ్లీ బుద్ధిజీవులు చర్చిస్తున్నారు. 2004 నుంచి 2019 వరకు జరిగిన నాలుగు లోక్‌సభ ఎన్నికల తర్వాత రెండుసార్లు త్రిశంకు సభలు ఏర్పడ్డాయి. చివరి రెండుసార్లు ఒక జాతీయపక్షం సంపూర్ణ మెజారిటీ సాధించింది. అయినా, రెండు కూటముల పేరిట నడిచిన కేంద్ర ప్రభుత్వాఉ ఈ నాలుగు సందర్భాల్లో దేశ రాజకీయ సుస్థిరతకు ఎలాంటి ఆటంకం కలిగించలేదు. భారతదేశంలో రాజ్యాంగ బద్ధ ప్రజాస్వామ్యం కేవలం అధికార బదిలీకి దారితీసే ఎన్నికలకే పరిమితం కావడం లేదు. వివిధ సందర్భాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు లేదా చేస్తున్న కొత్త చట్టాలు, పాత శాసనాలకు సవరణల సమయంలో దేశవ్యాప్తంగా ఆయా విషయాలపై విస్తృత చర్చ జరుగుతూనే ఉంది. ప్రజాస్వామ్యం అంటే ప్రజలు ఐదేళ్లకోసారి కేంద్ర, రాష్ర చట్టసభల ఎన్నికల్లో ఓట్లేసి ఊరుకోవడం కాదనేది మనం ఆచరణలో చూస్తునే ఉన్నాం. ఈ అనుభవాల దృష్ట్యా దేశంలో అమలవుతున్న ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని ఎన్నికల ప్రజాస్వామ్యం అని గానిలేదా ఎన్నికల ద్వారా సాగే నియంతృత్వ విధానం (ఎలక్టరల్ ఆటోక్రసీ) అని ఇటీవల కొందరు మేధావులు ముద్ర వేసి, పలుచన చేసి మాట్లాడడం సబబు కాదు. ఇండియాలో ఉదారవాద (లిబరల్) పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నాణ్యత ప్రమాణాలు, మిగతా7లో

# భారీగా ఐపీఎస్‌ల బదిలీలు









**విశాఖ సిటీ పోలీస్ కమిషనర్‌గా త్రివిక్రమ్ వర్మ**

**అనకాపల్లి జిల్లా ఎస్పీగా కేవీ మురళీ**

**అల్లూరి జిల్లా ఎస్పీగా తుహిన్ సిన్హా**

**విశాఖ లా అండ్ ఆర్డర్ డీసీపీగా విద్యాసాగర్ నాయుడు**

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

రాష్ట్రంలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు జరిగాయి. అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది వ్యవధి ఉండనగా ప్రభుత్వం బదిలీలు భారీగా జరగడం చర్చనీయాంశంతో పాటు సంచలనంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన 39 మంది ఐపీఎస్ బదిలీల్లో భాగంగా విశాఖ సిటీ పోలీస్ కమిషనర్‌గా గుంటూరు రేంజ్ ఐజీగా పనిచేస్తున్న 2005 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన సీఎం త్రివిక్రమ్ వర్మ, విశాఖ సిటీ లా అండ్ ఆర్డర్ డీసీపీగా వాసన విద్యాసాగర్ నాయుడు, అల్లూరు జిల్లా పాడేరు అదనపు ఏస్పీగా పనిచేస్తున్న 2017 బ్యాబ్‌కు చెందిన తుహిన్ సిన్హాను ఆల్లూరి జిల్లా ఎసీ ్పగాను, వెయింటింగ్‌లలో ఉన్న కేవీ మురళి కృష్ణను అనకాపల్లి ఏస్పీగా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి కే.ఎస్.జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపోతే విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్‌గా గత సంవత్సర కాలంగా సేవలు అందిస్తున్న 2002 బ్యాచ్‌కి చెందిన సిహెచ్.శ్రీకాంత్‌ను ఐజీగా సిఐడి విభాగానికి బదిలీ చేశారు. అలాగే విశాఖ సిటీ లా అండ్ ఆర్డర్ డిసిపి 2017 బ్యాచ్‌కు చెందిన సుమిత్ గరుడ సునీల్‌ను ఎస్పీగా ఎస్ఐబి విభాగానికి బదిలీ చేశారు. అనకాపల్లి ఏస్పీగా పనిచేస్తున్న 2017 బ్యాచ్‌కి చెందిన గౌతిమి శాలిని విశాఖపట్నం ఏపీఎస్పీ 16 బెటాలియన్ కమాండెంట్‌గా బదిలీ చేశారు. అల్లూరి జిల్లా రంప చోడవరం అదనపు ఏస్పీగా పనిచేస్తున్న 2012 బ్యాచ్‌కి చెందిన జి.కృష్ణకాంత్‌ను కర్నూలు ఏస్పీగా బదిలీ చేశారు.

### త్రివిక్రమ్ వర్మకు విశాఖతో పరిచయమే:

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఐపీఎస్‌ల బదిలీలలో భాగంగా విశాఖ నగర పోలీస్ కమిషనర్‌గా నియమితులైన త్రివిక్రమ వర్మకు విశాఖ నగరం తెలిసిందే.. ఆయన ఇక్కడ కొన్నాళ్ళు శాంతి భద్రతల డిసీపీగానూ అలాగే ఇంచార్జ్ సీపీ గాను పని చేసిన అనుభవం ఉంది. అలాగే లా అండ్ ఆర్డర్ డీసీపీగా నియమించబడిన విద్యాసాగర్ నాయుడు కూడా పక్కనే ఉన్న మన్నం పార్వతీపురం జిల్లా ఎస్పీగా పని చేయడంతో విశాఖ కోసం తెలిసే ఉంటుంది.

# పోలీసులకు నేరస్తుడి ఝలక్..!

- పోలీస్ స్టేషన్ నుండి నిందితుడి పరారీ
- గంజాయి కేసులో ఇద్దరిని పట్టుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు
- తదుపరి దర్యాప్తు నిమిత్తం ఫోర్త్ టౌన్ పోలీసులకు అప్పగింత
- బహిర్భూమికి వెళ్ళొస్తానని పరారైన వైనం
- అన్నీ చోట్ల గాలింపు... కానరాని నిందితుడి ఆచూకీ

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

గంజాయి కేసులో పట్టుబడిన ఓ నేరస్తుడు పోలీసులకు ఝలక్ ఇచ్చాడు. కొన్ని గంటల్లో జైలుకు వెళ్లాల్సిన నేరస్తుడు పోలీసులను మభ్యపెట్టి పోలీస్ స్టేషన్ నుండి జంప్ అయ్యాడు. ఈ సంఘటన విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్లో శనివారం ఉదయం జరిగింది. నేరస్తుల పట్ల పోలీసులు ఎంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారన్నది మరోసారి తేటతెల్లం అయ్యింది.

### అసలేం జరిగిందంటే...

విశాఖ నగరంలో గంజాయి విక్రయాలు, రవాణాపై నిరంతరం దృష్టి సారించి టాస్క్‌ఫోర్స్ పోలీసులకు రైల్వేస్టేషన్ ప్రాంతంలో ఇద్దరు యువకులు నాలుగు కేజీల లిక్విడ్ గంజాయి కలిగి ఉన్నట్టు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా పెట్టి గురువారం అనకాపల్లి జిల్లా రావికమతం మండలం, చిన్న పాచిల గ్రామానికి చెందిన పుప్పు నూకరాజు (27) చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సియాదుల సత్తిబాబు (24) అనే నిందితులను అదుపులోకి తీసుకు న్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం వారిని ఫోర్త్ టౌన్ పోలీసులకు అప్పగించారు. ఇదిలా ఉండగా శనివారం ఉదయం గంజాయి నిందితుల్లో ఒకరైన సత్తిబాబు బహిర్భూమికి వెళ్ళిస్తానని పోలీసులను నమ్మించాడు. నిందితులిద్దరికి కలిపి బేడీలు వేయడంతో సెంట్రీ నిర్వహించే సిబ్బంది వారిద్దరిని కలిపి మిగతా7లో



# అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీగా తుహిన్ సిన్హా నియామకం

## కాకినాడ జిల్లా ఎస్పీగా ఎస్.సతీష్‌కుమార్ బదిలీ

## అల్లూరి జిల్లా ఎస్పీగా 10న బాధ్యతలు తుహిన్ సిన్హా స్వీకరణ

పాడేరు, ఏప్రిల్ 8,ప్రభాతవార్త





అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్‌గా(ఎస్పీ)గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్.సతీష్‌కుమార్‌ను కాకినాడ జిల్లా ఎస్పీగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.అల్లూరి జిల్లా పాడేరు ఎఎస్‌పి(పరిపాలన)గా బాధ్యతలు నిర్వహిస్తున్న తుహిన్ సిన్హా 2017 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీగా పదోన్నతి కల్పిస్తూ అల్లూరి జిల్లా ఎస్పీగా నియమించారు.రాష్ట్రంలో నూతన జిల్లాల అవిర్భావంతో ఏర్పడిన అల్లూరిసీతారామరాజు జిల్లా ఏప్రిల్ నెల 4వ తేదీన పరిపాలన ప్రారంభం అయింది.ఇందులో భాగంగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లా మొదటి జిల్లా ఎస్పీగా ఎస్.సతీష్‌కుమార్‌ను ప్రభుత్వం నియమించింది.జిల్లా ఎస్పీగా ఏడాది పాటు భాధ్యతలు నిర్వహించిన ఎస్పీ సతీష్‌కుమార్ పలు కార్యక్రమాలు చేపడుతూ మావోయిస్టుల ప్రభావం తగ్గిస్తూ అలాగే జిల్లాలో శాంతి భద్రతలు ఎక్కడా లోపించకుండా పరిపాలనా పరంగా అందరి మన్ననలు పొందారు.అయితే అల్లూరి జిల్లాలో మంచి పాలన అందిస్తున్న శాంతి భద్రతలు లోపించకుండా చక్కటి పాలన అందించిన ఎస్పీ సతీష్‌కుమార్‌ను ఏడాది లోనే బదిలీ చేసారు.ఎన్నికల వరకైనా ఉంటారని భావిస్తున్న సమయంలో ప్రభుత్వం అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌ను బదిలీ చేసారు.అల్లూరి జిల్లా ఎస్పీగా నియమితులైన తుహిన్ సిన్హా పాడేరు అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించి సుమారు ఏడు నెలలు కావస్తుంది.పాడేరు ఎఎస్పీగా ఉన్నా కేవలం పరిపాలనా పరమైన బాధ్యతలు మాత్రమే నిర్వహిస్తూ వచ్చారు.అయితే ప్రభుత్వం తుహిన్ సిన్హాకు ఎస్పీగా బదిలీ చేస్తూ వేరే ప్రాంతానికి బదిలీ చేయకుండా అల్లూరి జిల్లా ఎస్పీగా నియమించారు.ప్రస్తుతం ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న సతీష్‌కుమార్ కూడా గతంలో ఎఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తూ ఉండగా కొత్త జిల్లా ఏర్పాటుతో అల్లూరి జిల్లా ఎస్పీగా నియమించారు.అల్లూరి జిల్లాలో పరిదిలో మరి కొంత మంది ఉన్నతధికారులను ఎఎస్పీ,డిఎస్‌పి స్థాయి అధికారుల బదిలీలు ఉండవచ్చని తెలుస్తోంది.అల్లూరి జిల్లాలో రానున్న ఏడాదిలో సార్వత్రిక ఎన్నికలు రానున్న దృష్ట్యా పోలీస్ శాఖలో బదిలీలు జరగనున్నాయని తెలుస్తోంది.అల్లూరి జిల్లా ఎస్పీగా తుహిన్ సిన్హా ఈనెల 10వ తేదీన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించే అవకాశాలు ఉన్నాయి.

# పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా వి.అభిషేక్ - 10న బాధ్యతల స్వీకరణ

## అదేరోజు రిలీవ్ కానున్న బదిలీపై వెళుతున్న పిఒ రోణంకి గోపాలకృష్ణ ?

పాడేరు, ఏప్రిల్ 8,ప్రభాతవార్త





అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా నియమితులైన పాడేరు సబ్‌కలెక్టర్ వి.అభిషేక్ ఈనెల 10వ తేదీన ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. పాడేరు సబ్‌కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఐఎఎస్ అధికారి అభిషేక్ పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా ప్రభుత్వం నియమించినవిషయం తెలిసిందే.పాడేరు పిఒగా బాధ్యతలు చేపట్టనున్న సబ్‌కలెక్టర్ 2019 సంవత్సరంలో 79వ ఐఎఎస్ ర్యాంక్ సాధించి శిక్షణ అనంతరం పాడేరు సబ్‌కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించడంతో 2021 సంవత్సరం జూలై 5వ తేదీన బాధ్యతలు చేపట్టారు.సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత రెవెన్యూ శాఖలో భూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ మంచిపాలన అందిస్తూ పలు ప్రసంశలు అందుకున్నారు.దీంతో సబ్‌కలెక్టర్ పనితీరును బాగుండటంతో అలాగే సుమారు 22 నెలలు గిరిజన ప్రాంతంలో గిరిజనుల సమస్యలపై అవగాహన ఉన్న అభిషేక్‌ను పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా ప్రభుత్వం నియమించింది.దీంతో పాడేరు ఐటిడిఎ 61వ ప్రాజెక్టు అధికారిగా ఈనెల 10వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు.పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న గోపాలకృష్ణ రోణంకిని సర్వే సెటిల్‌మెంట్స్,ల్యాండ్‌రికార్డ్సు శాఖ అడిషనల్ డైరెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసారు.బదిలీ వెళ్లనున్న పిఒ గోపాలకృష్ణ రోణంకి ఈనెల 10వ తేదీన పాడేరు వచ్చి పిఒగా రిలీవ్ అయి తన బాధ్యతలను నూతన పిఒ అభిషేక్ అప్పగించనున్నారు. పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా 2021 జూన్ 16వ తేదీన బాధ్యతలు చేపట్టిన రోణంకి గోపాలకృష్ణ ఐఎఎస్ అధికారి 22 నెలలుగా పిఒగా బాధ్యతలు చేపట్టారు, రోణంకి గోపాలకృష్ణ ఐఎఎస్ 2016 సివిల్ సర్వీసు పరీక్షల్లో 3వ ర్యాంకు సాదించిన వ్యక్తి 11 సంవత్సరాలు సుధీర్ఘ కృషి ఫలితంగా నాల్గవ పర్యాయంలో ఐఎఎస్ లో విజయం సాధించారు.రోణంకి గోపాలకృష్ణ శ్రీకాకుళం జిల్లా పారసంబ గ్రామానికి చెందిన వ్యక్తి ,విజయనగరం మహరాజ కళాశాలలో విద్యాభ్యాసం చేసారు.ఉపాధ్యాయుడు వృత్తిలో ఉంటూ ఐఎఎస్ అయ్యారు. తల్లిదండ్రులు అప్పారావు,రుక్మిణమ్మలు ఉపాధ్యాయుడుగా వృత్తిలో ఉంటూ ఐఎఎస్ కావాలనే పట్టుదలతో ఐఎఎస్‌గా విజయం సాధించారు.గుడూరు సబ్‌కలెక్టర్‌గా పనిచేస్తూ పాడేరు ప్రాజెక్టు అధికారిగా బదిలీ అయ్యారు.పిఒగా గిరిజనాభివృద్ధికి గోపాలకృష్ణ కృషి చేసినా గిరిజనుల్లో అంత ప్రభావం చూపించలేదు.

### పాడేరు సబ్‌కలెక్టర్లకే పిఒగా బాధ్యతలు

గత కొంత కాలంగా పాడేరు సబ్‌కలెక్టర్లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న సబ్‌కలెక్టర్లనే పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికార్లుగా ప్రభుత్వం నియమిస్తూ నియిమిస్తూ వస్తూఉంది.పాడేరు సబ్‌కలెక్టర్‌గా గతంలో పనిచేసిన లోతేటి శివశంకర్‌ను పాడేరు ఇన్‌చార్జి పిఒగా గతంలో ప్రభుత్వం నియమించింది.పాడేరు సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న డికె బాలాజీని పాడేరు ఐటిడిఎ పిఒగా ప్రభుత్వం నియమించింది. పాడేరు సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వెంకటేశ్వర్ సలిజామలను పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా ప్రభుత్వం నియమించింది.అలాగే ప్రస్తుత పాడేరు సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న వి.అభిషేక్‌ను పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులుగా బాధ్యతలు నిర్వహించిన పిఒలకు నగర మున్సిపల్ కమిషనర్లుగా ప్రభుత్వం నియమిస్తూ ఇక్కడ నుంచి బదిలీ పై వెళ్లి వారంతా జిల్లా కలెక్టర్లు బాధ్యతలు చేపట్టారు.

# వ్యవసాయ కూలీల ఆటోను ఢీకొన్న ట్రాలీ ఆటో

## 16 మందికి గాయాలు-ముగ్గురి పరిస్థితి విషమం

## 108లో భద్రాచలం తరలింపు

చింతూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త



చింతూరు శబరి వంతెనపై రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో 16మంది గాయపడగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది.మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను 108 వాహనంలో భద్రాచలం తరలించారు.ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చింతూరు మండలం చెందిన 15 మంది వ్యవసాయ కూలీలు ఏపి05టిసి5930 నెంబరుగల మూడు చక్రాల ఆటోలో కూనవరం మిర్చి కోతలకు వెళ్లి తిరిగి వస్తుండగా చింతూరు సమీపంలో శబరినది వంతెనపై కూలీలు ప్రయాణిస్తున్న ఆటోకు ఎదురుగా వచ్చిన కెఎ 33.8277 నెంబరుగల ట్రాలీ ఆటో ఢీకొంది.ఈ ఘటనలో మూడు చక్రాల ఆటోలో ప్రయాణిస్తున్న 15 మందితో పాటు ట్రాలీలో ప్రయాణిస్తున్న ఒకరు గాయపడ్డారు.ప్రమాదం జరిగిన సమాచారం తెలిసిన వెంటనే క్షతగాత్రులను108లో చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మూడు చక్రాల ఆటో డ్రైవర్ సూర్యాకుల రమేష్‌తో పాటు ఆటోలో ఉన్న మరో యువకుడు కొట్ల హర్షవర్ధన్,ట్రాలీ ఆటోలో ఉన్న వెంకటేశ్‌కు తీవ్ర గాయాలు కావటంతో, పరిస్థితి విషమంగా ఉండటంతో ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించారు.



మరో 13 మంది లో కుర్సం కుమారి,సూర్యాకుల పోతమ్మ,మడకం నాగమణి,మడకం.అచ్చమ్మ,సూర్యాకుల వరలక్ష్మి, సక్కని సుధా,మడకం రాములమ్మ,రవ్వ క్రిష్ణమ్మ,మడకం సుబ్బా రావు, పటాబోతుల రమణమ్మ,ఎర్రం మహేలక్ష్మి,పెనబోయిన ఇందిర,సోడె భద్రమ్మ లు చింతూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.క్షతగాత్రులు అంతా స్థానికులు కావటంతో ఆసుపత్రి మొత్తం క్షతగాత్రులు, వారి బంధువులతో నిండిపోయింది. ఏరియా ఆసుపత్రి వైద్యులు క్షతగాత్రులను పర్యవేక్షించి పరిస్థితిని బట్టి వైద్యసేవలు అందించున్నారు.

### క్షతగాత్రులను చూడటానికి వస్తూ ద్విచక్రవాహనానికి ప్రమాదం

### ఇద్దరు యువకుల పరిస్థితి విషమం



చింతూరు శబరి వంతెనపై ప్రమాదం జరిగి గాయపడ్డ వారిని చూడటానికి వెళ్తున్న నేపధ్యంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరు యువకులు ఎర్రం యోహాన్, దిలీప్ అనే యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో యోహాన్ అనే యువకుని పరిస్థితి విషమంగా ఉండటంతో భద్రాచలం తరలించారు.

# 10 తేదీ నుంచి సదరమ్ ఆన్‌లైన్ అప్లికేషన్‌కు అవకాశం : ఎంపిడిఓ కోసు బాపన్నదొర

రాజవొమ్మంగి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

ఏప్రిల్ 10 తేదీ నుండి సదరమ్ ఆన్‌లైన్‌లో అప్లికేషన్ పెట్టుకునే అవకాశం ప్రారంభమవుతుందని రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు ఈస్లాట్‌లను బుక్ చేసుకోవచ్చునని అన్నారు. సదరమ్ సర్టిఫికెట్లు లేని వారి ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని యంపిడిఓ తెలియజేస్నున్నారు.

# మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమానికి 67వ వార్డు గణేష్‌నగర్ ప్రాంతంలో శనివారం ముఖ్య అతిధిగా హాజరయిన గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రారంభించారు. ప్రతీ ఇంటికి



వెళ్లి ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ఎన్.సూర్యనారాయణ, గణేష్, గృహసారధులు, కన్వీనర్లు, వాలంటీర్లు, వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిని కలిసిన ఇంటక్ నాయకులు

గాజువాక, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



హైదరాబాద్‌లో తెలంగానా పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని శనివారం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ పై పార్లమెంట్‌లో మాట్లాడాలని గత రెండేళ్లగా సాగుతున్న ఉక్కు ఉద్యమానికి మద్దతుగా నిలవాలని స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించాలని స్టీల్ ఇంటక్ నాయకులు మంత్రి రాజశేఖర్, నీరుకొండ రామచంద్రరావు, మురళీ కోరారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బంగారు బాతు గుడ్డు లాంటి విశాఖ ఉక్కు పరిరక్షణకు కాంగ్రేస్ పార్టీ పూర్తిగా మద్దతుగా నిలుస్తాదని ఇది కాంగ్రేస్ పార్టీ సృష్టించిన ప్రజా సంపద అని దీన్ని కాపాడవల్సిన బాధ్యత కాంగ్రేస్ పార్టీ తీసుకుంటుందని అన్నారు. రాహూల్ గాంధీ ఇప్పటికే ఈ ఉద్యమానికి మద్దతుగా నిలిచారని నేను కూడా ప్లాంట్‌కు వస్తానని అన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంకు శ్రీకారం చుట్టిన 87వ వార్డు నాయకులు

గాజువాక, ఏప్రిల్8, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు పరిధి వైసీపీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఎరుకుల వీధి సచివాలయం పరిధిలో గల తెలుకుల వీధి ఇంటింటికి జగనన్నే మా నమ్మకం కార్యక్రమం శనివారం జరిగింది. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆదేశాల మేరకు గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి సూచనల మేరకుజగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధితో పాటూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద ప్రజల మన్ననలు పొందుతున్నారని ఈ సంక్షేమ పథకాలు అమలు ఓర్వలేని ఎల్లో మీడియా చంద్రబాబునాయుడు తదితరులు ఎన్నో కుట్రలు దుష్ప్రచారాలు చేశారన్నారు.కార్యక్రమంలో బొడ్డ గోవింద్, ప్రగడ వేణుబాబు, ఎన్నెటి రమణ, సీహెచ్‌వి రమణ, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, ఆడారి శ్రీను, ద్వారపూడి రామారెడ్డి, సారిపిల్లి గణపతి, సీహెచ్ గంగరాజు, గెద్దాడ నాగరాజు, సారిపిల్లి పార్వతి, ప్రగడ గోవిందరాజులు, బొడ్డ సూరిబాబు, దాకా సత్తిబాబు, దాక వరప్రసాద్, ప్రగడ రాము, బండ తాత, దుగ్గపు శ్రీనివాస్, వాలంటీర్లు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు

గాజువాక, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలందరి నమ్మకం, ధైర్యం జగనన్న ఒక్కడే కంటికి రెప్పలా ప్రజల భవిష్యత్తుకి భద్రత అందిస్తూ ప్రజల ప్రేమాభిమానాన్ని పొందుతున్నారు అని గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి అన్నారు. 75వ వార్డు సీతానగరంలో శనివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు మీ గడపగడపకు చేరుతున్నాయన్నారు. 100 గడపలను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటికి పరిష్కారాల కోసం సంభందిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, గంట్యాడ గురుమూర్తి, గొందేశి వెంకటరమణారెడ్డి, పిట్టారెడ్డి, ములకపల్లి వెంకటేశ్, టేకేటి శ్రీను, కనితి వెంకటరావు, మార్టుపూడి ప్రదీప్‌చంద్ర, కనితి శివ, మార్టుపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు సెంటర్ నిర్వాహకులు బికె బాబ్జీ బ్రెయిన్‌డెడ్‌తో మృతి

## నేడు పాడేరులో అంత్యక్రియలు

పాడేరు, ఏప్రిల్ 8,ప్రభాతవార్త



బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక సంస్థ ఓం శాంతి పాడేరు సెంటర్ నిర్వాహకులు డివి సత్యనారాయణ(బికె బాబ్జీ) గత కొంతకాలంగా అనారోగ్యంతో బ్రెయిన్‌డెడ్ కారణంగా హైదరాబాద్ స్టార్ ఆస్పత్రిలో వెంటిలేషన్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు.దీంతో బాబ్జీ మృతదేహాన్ని పాడేరు టిటిడి కళ్యాణమండపంలో ఉన్న ఓంశాంతి సెంటర్‌కు హైదారాబద్ నుంచి ప్రత్యేక అంబులెన్స్ లో శనివారం పాడేరుకు తరలించారు.మృతి చెందిన డివి సత్యనారాయణ (బాబ్జీ) బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక సంస్థ ఓం శాంతి పాడేరు సెంటర్ నిర్వాహకులుగా వ్యవహరిస్తూ ఉన్నారు.తాడేపల్లిగూడెంకు చెందిన బాబ్జీ పార్వతీపురం వద్ద బోయిల్డ్ రైస్ మిల్ వ్యాపారం చేస్తూ 2003లో జ్ఞానసాగర్ అకాడమీ ఫర్ వాల్యూ ఎడ్యూకేషన్ మరియుఏ మెడిటేషన్ అనే ఎన్జీఒ ద్వారా గిరిజనప్రాంతాల్లో అనాధ,సెమీ అనాఈథ పిల్లలు, మధ్యలోనే చదువు మానేసిన ఆడపిల్లలను తసుకుని వారిక ఉచితంగా భోజన.వసతి కల్పిస్తూ చదువుతో



పాటు విపత్తి విద్యలు నేర్పించి వారిని వారి కళ్లపైనిల్చోనేలా శిక్షణలు ఇస్తూ సేవలు అందించారు.35 సంవత్సరాలుగా బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం యొక్క అధ్యాత్మిక జ్ఞాన ,రాజయోగ జ్ఞాన మార్గ ంఅనుసరిస్తూ అనేక మందికి రాజయోగమెడిటేషన్ తరగతులు నిర్వహించే కేంద్రాలకు విజయనగరం జిల్లా,పశ్చిమగోదావరి జిల్లా,అల్లూరి జిల్లా అనేక స్థానాల్లో స్థాపన చేసి సనాతన ధర్మ సంరక్షణార్ధం సేవలు అందిస్తూ వస్తున్నారు.2008 సంవత్సరంలో పాడేరు గిరిజన ప్రాంతం హుకుంపేట మండల కేంద్రంలో జ్ఞానసాగర్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ స్థాపన చేసి ఎంతో మంది గిరిజన ఆడపిల్లలకు విలువలతో కూడిన శిక్షణతో పాటు విద్యనందించారు.తన మనస్సు, తనువు,ధినము సర్వస్వాన్ని ఈశ్వరీయ సేవార్ధం సమర్పించి అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందారు.ఈయన పార్ధివాదేహాన్ని పాడేరు టిటిడి ఓంశాంతి సెంటర్‌లో సందర్శనార్ధం ఉంచారు.ఈనెల 9వ తేదీ(ఆదివారం) ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు నిర్వహించ నున్నామని బ్రహ్మకుమారీస్ నిర్వా హాకులు రజనీదీది, విజయ, లక్ష్మి,కేధర్‌గౌరీ,సునీత,యనతి,శారద,చంద్ర తదితరులు పేర్కొన్నారు.

# వినియెగదారుల హక్కులను పరిరక్షించే హాల్ మార్క్యునిక్ ఐడెంటిఫికేషన్

ఆరిలోవ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

ఏప్రిల్ 1వ తేదీ నుండి హాల్ మార్క్యునిక్ ఐడెంటిఫికేషన్ లేని బంగారు ఆభరణాల అమ్మకాలను అనుమించడకూడదని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ తీసుకున్న నిర్ణయం వల్ల మార్కెట్‌లో బంగారం విక్రయించే విదానాన్ని సమూలంగా మార్చడమే కాకుండా తగిన సంస్కరణను దారితీస్తోందని చైర్మన్ ఎంపి అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంస్కరల యొక్క అతి పెద్ద ప్రయోజనం ఏమిటంటే వినియోగదారులను స్వచ్ఛమైన బంగారాన్ని పొందేలా చూడటం, కష్టమర్ల హక్కులు పూర్తిగా రక్షించడం జరుగుతందన్నారు. స్వచ్ఛతను నిరూపించే పరీక్ష చేయబడటమే కాకుండా హాల్ మార్కి ంగ్ ప్రతీ అభరణంపై హాల్ మార్క్యునిక్ ఐటెంటిఫికేషన్‌ను ముద్రించడం జరుగుతుందన్నారు. అలాగే దీని వల్ల అక్రమ బంగార వ్యాపారాన్ని అరికట్టవచ్చునని, అంతేకాకుండా ప్రభుత్వానికి జిఎస్టీ ద్వారా ఆదాయాన్ని కూడా పెంచుతుందన్నారు. బంగారం వ్యాపార పారదర్శకంగా జరగడానికి పెద్దపీట వేస్తే బంగారం అక్రమ వ్యాపారాన్ని , బంగారం స్మగ్లింగ్‌ను అణచివేయవచ్చునన్నారు.

# 10వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు

ఆరిలోవ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



స్థానిక పదో వార్డులో 23వ సచివాలయంలో యువ నాయకులు, వార్డు కన్వీనర్ కంటుబోతు తులసీరావు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ కార్పొరేటర్, వార్డు ఇంచార్జు జగుపల్లి అప్పలరాజు హాజరయ్యారు. అనంతరం ప్రతి గడపకు వెళ్ళి జగనన్న అందజేస్తున్న పథకాలను వివరించారు. గత ప్రభుత్వం వైఫల్యాలను, ప్రజల పట్ల చంద్రబాబు ప్రవర్తించిన వ్యవహారశైలిని తెలియజేశారు. అనంతరం ఇంటి యజమాని అనుమతితో వారి డోర్‌కు జగనన్నే మా నమ్మకం స్టికర్‌ను అంటించారు.

# సింహాద్రినాథుని దర్శనానికి పోటెత్తిన భక్తులు

సింహచలం, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మి నృంహ స్వామివారి దర్శనానికి శనివారం భక్తులు పోటెత్తారు. శనివారం కావడంతో భక్తులు రద్దీ ఎక్కువ అయ్యింది. సింహగిరిపై ద్విచక్ర వాహనాలు, కార్లు ఎక్కువగా రావడంతో సింహగిరిపై అంతా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రించారు. అన్నదానము వద్ద భక్తులు బారులు తేరారు.

# సింహాచలం క్షేత్రపురోహిత సంఘం పోస్టర్ ఆవిష్కరణ

పెందుర్తి ప్రభాతవార్త



మహాపుణ్యక్షేత్రం సింహచలంలో నూతనంగా ఏర్పాటు అయిన సింహచలం పురోహిత సంఘం పోస్టర్ 98 వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పేరి. శ్రావణ్ కుమార్, సభ్యులు మార్యద పూర్వకంగా కార్పోరేటర్‌ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పారు. సెక్రటరి రామచంద్రమూర్తి కార్యదర్శి రామజోగరావు, సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్రప్రభుత్వాల నిరంకుశ విధానాలపై నిరసన

## సిపిఐ రాష్ట్ర సహాయకార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి

పాయకరావుపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్రప్రభుత్వాల నిరంకుశ విధానాలపై నిరసనగా ఈనెల 14 అంభేధ్కర్ జయంతి రోజు నుంచి పాదయాత్ర కార్యక్రమాలు చేపట్ట నున్నట్లు సిపిఐ రాష్ట్రసహాయకార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి అన్నారు. స్థానిక పాండురంగ దేవస్థానం కళ్యాణమండపంలో అనకాపల్లి జిల్లా కార్యవర్గం అలాగే జిల్లాసమితి సమావేశం జరిగింది. సమావేశం అనంతరం సత్యనారాయణమూర్తి విలేకరులతో మాట్లాడుతూ నరేంద్రమోడీ హటావో దేశ్‌బచావో అనేపేరుతో కేంద్రప్రభుత్వ విధానాలకు నిరసనగా అదేవిధంగా రాష్ట్రప్రభుత్వవిధానాలకు దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు అంభేధ్కర్ జయంతి ఏప్రిల్ 14 నుంచి చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. నెలరోజుల పాటు దేశవ్యాప్తంగా చేపట్టనున్న ఈ ఆందోళన కార్యక్రమాల్లో కేంద్రరాష్ట్రప్రభుత్వాలఅనుసరిస్తున్న ప్రజావ్యతిరేకవిధానాలను ప్రజలకు పాదయాత్రలో కరపత్రాలు పలుసమావేశాలు ద్వారా తెలియచెప్పనున్నట్లు ఆయన అన్నారు. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో పరిపాలన విధానంపై విసుగెత్తిన ప్రజలు ప్రత్యామ్నాయపార్టీలవైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. దేశరాష్ట్రప్రజలకు అన్నివిధాలా ఉపయోగపడే పార్టీలను ప్రజలు గుర్తించి ఆపార్టీలకు అండగా నిలిచే సమయం ఆసన్నమైందని అన్నారు. అదేవిధంగా వాకపాడులో గిరిజన మహిళపై పోలీసులు అత్యాచార్యతనానికి పాల్పడితే నిందుతులను కఠినశిక్షలు పడకుండా ప్రభుత్వం వ్యవహరించిందని ప్రభుత్వతీరును తప్పుపట్టారు. ఒకపోలీస్ తప్పుచేస్తే మరోపోలీసు ఉన్నతాధికారి విచారణ చేయడం ఎంతవరకూ సమంజసమని దొంగే దొంగను విచారణ చేసినట్లుగా విచారణ సాగిందని ప్రభుత్వవిధానాన్ని తప్పుపట్టారు. ఇలాంటి అఘాయిత్యాలు జరిగినప్పుడు ప్రభుత్వం ఒకప్రత్యేక విచారణభాగం ఏర్పాటుచేసి విచారణ నిర్వహించాలని లేకపోతే ఉన్నంతలో సిట్టింగ్‌జడ్జితో విచారణ నిర్వహించాలని అన్నారు. వాకపాడులో గిరిజన మహిళకు జరిగిన అన్యాయం రాష్ట్రంలో ఏమహిళకు జరగకూడదని ప్రభుత్వం అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని మరోసారి ప్రభుత్వం హైకోర్టుకు అప్పీల్‌కు వెళ్ళి గిరిజన మహిళకు న్యాయంచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి బాలేపల్లివెంకటరమణ, సహాయకార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, రాజాన దొరబాబు, రావుజగ్గారావు, బందులసుబ్బలక్ష్మి, పాయకరావుపేట, నక్కపల్లి మండల కార్యదర్శులు వెలుగులఅర్జునరావు, చీడిపల్లి అజయ్‌పార్ధ ఫణి తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచలం దేవస్థానం రమణాశ్రమం చైర్మన్‌కు రమణమహార్షి చిత్రపటం అందజేసిన శివరామకృష్ణ

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



తమిళనాడు అరుణాచలం దేవస్థానం రమణాశ్రమం ప్రెసిడెంటు ఆనందరమణకు పాయకరావుపేట, తుని ప్రాంతాలకు చెందిన శ్రీసరస్వతీ విద్యాసేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు, భగవాన్ శ్రీరమణమహార్షి శిష్యులు నిత్యాన్నదాత గొర్రెలశివరామకృష్ణ ఆశ్రమం తరపున రమణమహార్షి చిత్రపటం(షీల్డు) బహూకరించారు. అరుణాచలం పుణ్యక్షేత్రం వెళ్ళిన శివరామకృష్ణను దేవస్థానం ప్రెసిడెంట్ ఆనందరమణ సాధరంగా స్వాగతించారు. భక్తునికి అందాల్సిన సేవలను మర్యాద పూర్వకంగా సమకూర్చారు. వినయవిదేయలు కలగలసిన తేజోవంతులుగా మృదుస్వభావి మితభాషి అయిన ఆనందరమణను కలుసుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఆయన దర్శనభాగ్యం అదృష్టంగా భావిస్తున్నట్లు శివరామకృష్ణ చెప్పారు. ఎటువంటి హోదా హంగూ ఆర్భాటం లేకుండా ఉన్న ఆనందరమణ తాను చేసిన సేవలకు సంభందించిన వివరాలను పుస్తకాలను చూసి సంతశించినట్లు తెలిపారు. ఆయన ఫోన్‌నెంబర్ అడిగితే పర్సనల్ ఇమెయిల్ ఇవ్వడం ఆయనకు ఉన్న సహృదయంగా తెలిపారు. రమణాశ్రమంలో తనకు తనతోపాటు వచ్చిన రమణమహార్షిశిష్యులు నూకేష్‌కు వసతిసౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. ఇక్కడ రమణ ఆశ్రమం ప్రాంగణంలో ఒక అవ్వ వైర్లతో బ్యాకులు అల్లడం చూడటం జరిగిందని బ్యాగు ఖరీదు ఎంతఅని అడిగితే ఎంతో కొంత తోచినంత ఇవ్వమని చెప్పడం ఆశ్చర్యం వేసిందన్నారు. ఆమె దానగుణంపట్ల అబ్బురపడిన తాను పాయకరావుపేట, తుని ప్రాంతాలకు సేవలు అందిస్తున్న రెడ్డిసంక్షేమ సేవాసంఘం అధ్యక్షులు రెడ్డిచే కొంతసొమ్ము సంభందిత ప్రక్రియద్వారా ఆమెకు అందించడం జరిగిందన్నారు. రమణాశ్రమం తర్శించేందుకు దేశవ్యాప్తంగా రమణమహార్షి శిష్యులతో పాటుగా అరుణాచలేశ్వరుని భక్తులు విశేషంగా దర్శించి తరిస్థారని అరుణాచలం గిరి ప్రదక్షిణలు చేయడం వలన అంతా మంచే జరుగుతుందని శివరామకృష్ణ తెలియజేశారు.

# నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిన చింతూరు రహదారులు

## ఆటోల్లో పరిమితికి మించిన ప్రయాణం- పర్యావేక్షణా లోపం-ప్రమాదాల మయం

చింతూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త



చింతూరుతో పాటు పరిసర ప్రాంతాల రహదారులన్ని నిత్యం రక్తమోడుతున్నాయి.ఆటోలో పరిమితికి మించిన ప్రయాణాలతో పాటు ఓవర్‌లోడ్-హైస్పీడ్ ప్రమాదాలను కొనితెచ్చి పెడుతుండగా పర్యావేక్షించాల్సిన అధికారులు మనకెందుకులే అని చూసి చూడనట్టు వ్యవహారించటంతో పరిస్థితి దారుణంగా మారింది.శనివారం చింతూరు శబరి వంతెనపై జరిగిన ప్రమాదమే దీనికి ప్రత్యక్ష ఉధాహరణ.మూడు చక్రాల ఆటోలో 4ఇన్ ఆల్ అని రాసి ఉంటుంది.అది ఎక్కడా అమలు జరగటం లేదు.కనీసం 15 నుంచి 25 మంది వరకు మూడు చక్రాలా ఆటోలో క్యారీ చేస్తున్నారంటె పరిస్థితి ఎంత ప్రమాద కరమో ఆటోచించండి. చట్టి జంక్షన్ వద్ద యంవిఐ చెక్‌పోస్టు ఉంది.చెక్ పోస్టు మీదుగా నిత్యం ఆటోలు ఇలా 15 నుంచి 25 మంది వరకు ప్యాసింజర్లను ఎక్కించుకొని పోతుంటె అక్కడ పనిచేస్తున్న అధికారులకు కనిపించటం లేదా?వారి సిసి కెమెరాలు చూపించటం లేదా? అనే అనుమానం కలుగుతుంది. శనివారం చింతూరు శబరి వంతెనపై ప్రమాదానికి గురైన ఆటో, కూడా యంవిఐ చట్టి చెక్‌పోస్టు మీదుగా వచ్చిందే.అందులో 16 మంది ఉన్నారు.చింతూరు మీదుగా కూనవరం మిర్చి ,పొగాకు కోతలకు వెళ్ళే ఆటోల్లో తెల్లవారుజామున నాలుగు గంటల నుండి 7గం॥వరకు ఇలా ఓవర్ లోడ్‌తో ఆటోలు ప్రయాణిస్తుంటాయి. మళ్ళి మధ్యాహ్నం 12గంటల నుంచి తిరుగు ప్రయాణం.ఇది ఒక్క చింతూరు రోడ్డులోనే కాదు. నెల్లిపాక- చింతూరు, కూనవరం-చింతూరు,కూనవరం-నెల్లిపాక రూట్లలో ఇలా ఆటోలు నిత్య కృత్యం.రోజు చింతూరు యంవిఐ పరిధిలో ఉన్న నాలుగు మండలాల్లో ఎక్కడో ఒకచోట ఆటోలు బోల్తా



పడటం,దెబ్బలు తగలటం,ప్రాణాలు పోవటం పరిపాటిగా మారింది.అలాగే ద్విచక్రవాహనాలు సైతం మద్యం మత్తు,ఒవర్ స్పీడుతో ప్రమాదాలు జరుగుతున్నాయి.వాటిని నియంత్రించాల్సిన అధికారులు కాస్త గట్టిగా ప్రయత్నం చేయగలిగితె కొంతలో కొంతైనా మార్పు చూడవచ్చు.మన ప్రాంతంలో జరుగుతున్న ప్రమాదాల శాతం తెలుసుకోవాలంటె చింతూరు ఏరియా ఆసుపత్రితో పాటు, కూనవరం, వి.ఆర్.పురం, నెల్లిపాక, గౌరిదేవిపేట, లక్ష్మిపురం పిహెచ్‌సిలో నమోదవుతున్న ప్రమాదాల కేసులను పరిశీలిస్తె పరిస్థితి అర్ధం అవుతుంది. ఎవరిదైనా ప్రాణమే కదా!. పిల్లలకు వాహనాలు ఇచ్చేటప్పుడు తల్లిదండ్రులు భయం చెప్పాలి.పెద్దలు హద్దులు దాటేటప్పుడు వెనుక ఉన్న కుటుంబం గురించి ఆలోచించాలి?.ఇలా భాధ్యతలు గుర్తు చేసుకుంటు ముందుకు సాగాలి తప్పా, మన నిర్లక్ష్యం ఖరీదు నిండుప్రాణం కాకుండా ఉండాలని కోరుకోవాలి.ఆటో నిండా జనాలు లేకుంటె గిట్టుబాటు కాదు అనేది ఆటోవాడి భాధ.మరి ప్రమాదం జరిగితె అందరికి నష్టమే.సమస్య పరిష్కారం అవ్వలంటె కొందరికి కష్టమైన,నష్టమైనా మంచి జరగాలని ఆలోచించాలి.కొందరికి భాధ కలిగించినా,కొందరిపై వత్తి అని భావించినా వాస్తవంగా ప్రమాదాల నివారణకు కాసింతైన చర్యలు ఉండాలి అనేది వాస్తవం.ఆ విధంగా అధికారులు సైతం ప్రమాదాల నివారణకు కాస్త చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ.. చింతూరు నుంచి ప్రభాతవార్త ఈ కథనం.

# వాకపల్లి మహిళలపై కోర్టు ఇచ్చిన తీర్పుకు ఉద్యమించాలి

## ఆంధ్రా-ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పిలుపు

పాడేరు,ఏప్రిల్ 8,ప్రభాతవార్త

వాకపల్లి మహిళలపై పోలీసులు జరిపిన అత్యాచార కేసులో కోర్టు వారిని నిర్దోషులుగా ప్రకటిస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఉద్యమించాలని బారతకమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆంధ్రా-ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ శనివారం విలేకరులకు పంపిన ప్రకటనలో పిలుపు నిచ్చారు.వాకపల్లిలో 11 మంది ఆదివాసీ మహిళలపై పోలీసుల సామూహిక అత్యాచారం జరిగి 16 సంవత్సరాలు కావస్తుందన్నారు.ఈ కేసుపై ఆంధ్రప్రదేశ్లోనూ ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పులో ఈ ఘటనపై నియమించిన విచారణ కమీషన్ అధికారులలో ఒకరు చనిపోయారని మరోకరు సరైన విచారణ నివేధికను ఇవ్వలేకపోయారని కనుక అత్యాచారానికి పాల్పడిన పోలీసులు నిర్ధోషులని ప్రకటించిందన్నారు.ఈ తీర్పు ద్వారా రాజ్యం తన వర్గ స్వభావాన్ని బహిర్గత పరుచుకుందని కార్యదర్శి గణేష్ ఆరోపించారు.ఈ వ్యవస్థలో నిరుపేదలైన ఆదివాసీలకు ముఖ్యంగా మహిళలకు న్యాయం జరగదని మరోసారి రుజువైయిందని మావోయిస్టు ఎఓబి స్పెషల్ జోనల్కమిటీ కార్యదర్శి గణేష్ పేర్కోన్నారు.గత 16 సంవత్సరాలుగా ఆదివాసీ మహిళలు న్యాయం కోసం అలుపెరగని పోరాటాన్ని కొనసాగించారని ఆయన అన్నారు.11 మంది మహిళలు ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా ఎన్నో బాధలను అనుభవిం చారన్నారు. ఈ న్యాయ పోరాటంలో మొత్తం సమూహం.హక్కుల సంఘాలు,మహిళా సంఘాలు,ప్రజా స్వామిక వాధులు,మేదావులు,సామాజిక కార్యకర్తలు,నిజమైన ప్రజా పక్షపాతులు పాల్గొన్నారన్నారు.కానీ ప్రభుత్వం న్యాయవ్యవస్థ,పోలీస్ వ్యవస్థ కలిసి జరిపిన విచారణ ఇచ్చి తీర్పు వారి పోరాటాన్ని అపహస్యం చేస్తూ అత్యంత బాధ్యతారాహిత్యంగా,నిర్లక్ష్యంగా వ్యవహరించి చివరకు తమ వర్గ స్వాభావాన్ని చాటుకుంటూ అత్యాచారం చేసిన పోలీసులను నిర్ధోషులుగా ప్రకటిస్తూ తీర్పు నిచ్చారని ఆంధ్రా-ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ ఆరోపించారు.నిర్ధోషులుగా ప్రకటిస్తూ కోర్టు ఇచ్చిన తీర్పులో చూపిన కారణాలు విచారణ చేపట్టిన అధికారులు సరైన నివేధిక ఇవ్వలేదనే సాకును చూపి అత్యాచారానికి పాల్పడ్డ పోలీసులు నిర్ధోషులని ప్రకటించడం అత్యంత హాస్యాస్పదమైందన్నారు.విచారణ నివేధిక రాకపోతే మళ్లీ విచారణచేపట్టడానికి కోర్టు ఎందుకు ప్రభుత్వాన్ని ఆదేశించలేదని మావోయిస్టు కార్యదర్శి గణేష్ ప్రశ్నించారు.ఎందుకంటే అత్యాచారానికి గురైయింది ఆదివాసీ మహిళలు కనుక అత్యాచారానికి పాల్పడింది బడా భూ స్వాముల,కార్పోరేట్ సంస్థల పాలక వర్గాల ప్రయోజనాలకు కాపలాదారులైన పోలీసులు కనక అని మావోయిస్టు గణేష్ ఆరోపించారు.వాకపల్లి తీర్పుపైపోలీసులు తమ వీర విజయంగా సంబరాలు చేసుకుంటున్నారని గణేష్ ఆరోపించారు.ఈ వ్యవస్థలో ఆదివాసీలకూ దళితులకూ,మత మైనార్టీలకు పీడిత వర్గాలకు న్యాయం జరగదని ఎన్నో సార్లు రుజువైనట్లుగానే తీర్పు కూడా మరో సారి దాన్నే చాటి చెప్పిందన్నారు.వాకపల్లి అత్యాచారం కేసులో కోర్టు ఇచ్చిన అత్యంత బాధ్యతారాహిత్యమైన వర్గ పితృస్వామిక స్వభావంతో ఇచ్చిన ఈ తీర్పుఉ ప్రజలు ఖండించాలని గణేష్ పిలుపు నిచ్చారు.న్యాయం కోసం పోరాడుతున్న ఆదివాసీ మహిళలు అండగా ఉండాలని ఆంధ్రా-ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పిలుపు నిచ్చారు.

# పది రోజులుగా తల్లీకొడుకుల అదృశ్యం

## పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబీకులు



కొయ్యూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండలంలోని బాలారం గ్రామానికి చెందిన మహిళ గుదె లోవతల్లి(45), ఆమె చిన్నకుమారుడు గుదె వీరవెంకటసత్యనారాయణ(13) గత పదిరోజులుగా అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ఈమేరకు అదృశ్యమైన మహిళ భర్త గుదెసత్తిబాబు, ఆమె పెద్దకుమారుడు గుదె దుర్గామహేష్ తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. గతకొన్నిరోజులుగా లోవతల్లి భర్త సత్తిబాబు చెరుకుకొట్టు పనినిమిత్తం వేరేగ్రామంవెళ్లాడు. పెద్దకుమారుడు దుర్గామహేష్ కూడా గ్రామంలో లేడు. ఈ క్రమంలో గ్రామంలోనే ఉంటున్న లోవతల్లి, చిన్నకుమారుడు వీరవెంకట సత్యనారాయణ గతనెల30వ తేదీన బంధువుల ఇంటికని చెప్పి ఇంటినుండి బయలుదేరివెళ్లి మరలా ఇంటికి సకాలంలో తిరిగిరాకపోవడంతో విషయం ఫోన్ద్వారా తెలుసుకున్న భర్త సత్తిబాబు, పెద్దకుమారుడు దుర్గామహేష్ తమకు తెలిసిన అన్నిగ్రామాల్లోని బంధువుల ఇళ్లవద్ద ఆరా తీసినప్పటికీ తల్లీకొడుకు ఆచూకీ తెలియకపోవడంతో చివరికి చేసేదిలేక శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

# బంగారు భవిష్యత్తు.. జగనన్నకే సాధ్యం

## మళ్లీ సిఎంగా ఆశీర్వదించండి -ఎంపిసి చైర్మన్ జైతిరాజులమ్మ

కొయ్యూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు రావాలంటే అది ఒక్క సిఎంజగన్కే సాధ్యమని, ప్రతీఒక్కరూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరలా జగన్నే ఆశీర్వదించి సిఎం చేయాలని చింతపల్లి ఎంపిసిచైర్మన్ జైతిరాజులమ్మ కోరారు. ఈనెల7నుండి 20వరకు నిర్వహిస్తున్న 'జగనన్నే మాభవిష్యత్..మా నమ్మకం నువ్వే జగనన్నా' కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని నల్లగొండ, కొప్పుకొండ గ్రామాల్లో స్థానికవైసిపినేతలు కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆధ్వర్యంవహించిన ఎంపిసిచైర్మన్ జైతిరాజులమ్మ రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు. ప్రతీఇంట్లో 15నిమిషాలచొప్పున కూర్చుని ప్రజలతో వైసిపిప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని, గత టిడిపిప్రభుత్వం చేసిన చెడును ప్రజలకు వివరించారు. అలాగే గడపగడపలో మా నమ్మకం నువ్వేజగన్ స్టిక్కర్ను అంటించి, అందులోని 8296082960 నెంబర్కు మిస్డ్కాల్ ఇచ్చి, పాలనకు సంభంధించి అభిప్రాయాలను తెలియజేసి, పలుసూచనలు,సలహాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జంపా రాజకుమారి, ఎంపిసి డైరెక్టర్ అచ్యుత్, రావణాపల్లి సచివాలయకన్వీనర్లు నాగేంద్ర, సాగర్, గృహసారధి నాగమణి, మాజీసర్పంచ్ గోకిరిసత్యవతి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# చేతిలో సెల్ ఉన్నా.. ఉపయోగం సున్నా

## తరచూ నిలిచిపోతున్న బిఎస్ఎన్ఎల్ సెల్ సంకేతాలు

కొయ్యూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

చేతిలో సెల్ ఉన్నాసరే, వాటి ఉపయోగం మాత్రం సున్నా'గానే కనిపిస్తోంది. దీనికి కారణం మండలకేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ సెల్టవర్ నుండి సంకేతాలు మూడురోజులుగా నిలిచిపోవడమే. మండలకేంద్రంలోని శింగవరం బిఎస్ఎన్ఎల్ సెల్టవర్పై మండలకేంద్రమైన కొయ్యూరు, రాజేంద్రపాలెం, శింగవరం, సూరేంద్రపాలెం గ్రామాల సెల్వినియోగదారులేకాక చుట్టుప్రక్కల గ్రామాల సెల్వినియోగదారులు ఆధారపడి ఉన్నారు. అయితే ఈ సెల్టవర్ వద్ద ఇప్పటికీ జనరేటర్ సదుపాయంలేదు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడల్లా సెల్సంకేతాల్లో అంతరాయం కలుగుతూనే ఉంటుంది. అయినప్పటికీ ఇప్పటికీ బిఎస్ఎన్ఎల్ అధికారులు టవర్వద్ద జనరేటర్ సదుపాయం కల్పించలేదు. ఇదిలా ఉండగా గతకొన్నిరోజులుగా బిఎస్ఎన్ఎల్ సెల్టవర్ సిగ్నల్స్ తరచూ నిలిచిపోతుండటంతో వినియోగదారుల సమాచార రాకపోకలకు అసౌకర్యం కలుగుతోంది. మరలా గతమూడురోజులుగా సిగ్నల్స్ నిలిచిపోయినాసరే పట్టించుకుని, పునరుద్ధరించే బిఎస్ఎన్ఎల్ అధికారే కరువయ్యాడు. ఎట్టకేలకు శనివారం సాయంత్రం సిగ్నల్స్ వచ్చినప్పటికీ బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ తరచూ నిలిచిపోతుండటంతో చాలామంది వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ నుండి జియోకు మారిపోతున్నారు.

# అంగన్వాడీ పోస్టులకు ఎంపికైన వారికి

# ధృవపత్రాలను అందజేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ

రాజవొమ్మంగి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలో రెండు అంగన్వాడీ పోస్టులకు ఎంపికైనవారికి ధ్రువపత్రాలను శనివారం ఎల్లవరంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమక్షంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్బాస్కర్లు అందజేసారు. శరభవరం అంగన్వాడీ హెల్పరుగా బొర్రా చెల్లయ్యమ్మ, సింగంపల్లి మినీ అంగన్వడీ కేంద్రం వర్కరు కోసూరి రాజకుమారిలు ఎంపిక కావడం జరిగిందని సిడిపిఓ దేవమణి తెలిపారు. విధులు పట్ల భాద్యతగా పనిచేయాలని అనంత సత్యఉదయ్ బాస్కర్ అన్నారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ దేవమణి, తంటికొండ సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, వైస్యంపిపి సప్పా సత్యచంద్రరాణి, వైసిపి నేతలు బొడ్డు వెంకటరమణ, కనిగిరి దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకటరమణ, పప్పుల పైడమ్మ, ముర్ల లక్ష్మి పాల్గొన్నారు.

# సారా బట్టీపై పోలీసుల దాడులు

## : 600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



రాజవొమ్మంగి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ చీడిపాలెం అటవీప్రాంతంలో శనివారం జెడ్డంగి ఎస్ఐ కె.షరీప్ ఆద్వర్యంలో సారాబట్టీపై దాడులను చేసారు. 600 లీటర్ల బెల్లం ఊటను ద్వంసం చేసారు. ఈ కార్యక్రమంలో షరీప్, కానిస్టేబుల్లు ప్రసాద్రెడ్డి రామకృష్ణ, హోంగార్డు చిన్నారావు పాల్గొన్నారు.

# కరోనాతో జాగ్రత్త : కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడి

5వ పేజీ తరువాయి

నియంత్రణ చర్యల పటిష్ట అమలుతో సత్ఫలితాలు లభిస్తాయని వెల్లడించారు. అర్హులైన వారందరికీ కరోనా టీకాలు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా వృద్ధులు, అనారోగ్యంతో భాదపడేవారిపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని సూచించారు. కోవిడ్-19 బాధితులకు ఆసుపత్రుల్లో సరిపడా పడకలుసిద్ధంగా ఉండేలా ఔషధాలు లభ్యమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమీక్షా సమావేశంలో పుదుచ్చేరి సీఎం ఎన్ రంగస్వామి, తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి టి హరీష్రావుతో పాటు వివిధ రాష్ట్రాల ఆరోగ్య మంత్రులు పాల్గొన్నారు.

### 6వేల మార్కు దాటిన కోవిడ్ కేసులు

దేశంలో కరోనా కేసులు మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా శుక్రవారం 203రోజుల తర్వాత 24గంటల వ్యవధిలో కొత్తగా 6,050 కేసులు నమోదయ్యాయి అదే సమయంలో యాక్టివ్ కేసులు 28,030కు చేరుకున్నట్లు శుక్రవారం కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. గత ఏడాది సెప్టెంబర్ 16న 6,298కేసులు వెలుగులోకి వచ్చినట్లు పేర్కొంది. మొత్తం కేసులు 4,47కోట్లకు చేరాయి. దీంతోపాటు మరో 14మరణాలు నమోదు కావడంతో మొత్తం మరణాలు 5,30,943కు చేరాయి. రోజువారీ పాజిటివిటీ రేట్ 3.39 కోట్లకు చేరాయి. దీంతోపాటు మరో 14మరణాలు నమోదు కావడంతో మొత్తం మరణాలు 5,30,943కు చేరాయి. రోజువారీ పాజిటివిటీ రేట్ 3.39శాతం కాగా, మొత్తం కేసుల్లో యాక్టివ్ కేసులు 0 .06శాతంగా ఉంది.

### ప్రతి 10 లక్షల జనాభాకు 100 టెస్టులు

ఎక్స్బీబీ 1.5తో పాటు బీక్యూ.1, బీఏ.2.75, సీహెచ్ 1.1, ఎక్స్బీబీ , ఎక్స్బీఎఫ్, ఎక్స్బీబీ 1.16వేరియంట్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నిశితంగా పరిశీలిస్తోందని కేంద్ర ఆరోగ్య శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఒమిక్రాన్ దాని ఉపవేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని వెల్లడించింది. ఇతర వేరియంట్ల ప్రభావం బాగా తగ్గిందని పేర్కొంది. ఎక్స్బీబీ 1.16అనే వేరియంట్ వ్యాప్తి ఫిబ్రవరిలో 21.6శాతం ఉండగా మార్చిలో 35.8శాతానికి చేరిందని వివరించి. అయితే వైరస్ వ్యాప్తి పెరిగినప్పటికి ఆసుపత్రుల్లో చేరికలు మరణాలు పెద్దగా నమోదు కాలేదని స్పష్టం చేసింది. దేశంలో ప్రతి 10లక్ష జనాభాకు సగటున 100కరోనా నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలియజేసింది. నిర్ధారణ పరీక్ష ల సంఖ్య పెంచాలని కోరారు. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, కర్ణాటక, హిమాచల్ప్రదేశ్, తమిళనాడు, హరియాణాలో కరోనా వైరస్ వ్యాప్తి అధికంగా ఉన్నట్లు పేర్కొంది.

# ఇప్పుడు నడుస్తున్నది ప్రాతినిధ్య ప్రజాస్వామ్యమే, కేవలం ఎలక్టరల్ డెమొక్రసీ కాదు

5వ పేజీ తరువాయి

పెంచుకోవడం అనేది నిరంతర ప్రక్రియ. దేశ సుదీర్ఘ చరిత్రలో భారత రాజ్యాంగం వచ్చాక గడచిన కాలం చాలా స్వల్పమనే విషయం పౌరులందరికీ తెలుసు. కొన్ని తాత్కాలిక ఆటుపోట్లను చూసే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని గగ్గోలు పెట్టడం అభిలషణీయం కాదు.

# పోలీసులకు నేరస్తుడి ఝలక్..!

5వ పేజీ తరువాయి

బహిర్భూమికి పంపారు. కొద్దీ సేపటికి ప్రధాన నిందితుడు నూకరాజు చేతితో కలిపి ఉన్న బేడీల లింకన తప్పించి సత్తిబాబు పరారయ్యాడు. అయితే పారిపోతున్న నిందితుడు సత్తిబాబును స్థానికులు పట్టుకునేందుకు ప్రయత్ని ంచినా వదిలించుకుని పరారయ్యాడు. ఈమేరకు నిందితుడిని పట్టుకొనేందుకు పోలీసులు అప్రమత్తమయ్యారు. అన్నిచోట్ల గాలింపు చర్యలు చేపట్టారు. బస్సు రైల్వే స్టేషన్లలో వెతికినప్పటికి నిందితుడి ఆచూకీ లభ్యంకాలేదు. ఇదిలా ఉండగా నిందితుడు తప్పించుకునేముందు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కొన్ని గంటల తర్వాత నిందితుడి ఆచూకీ లభ్యమైనప్పటికీ ప్రయోజనం లేకపోయింది. పోలీసులు అక్కడికి వెళ్లే సరికి నిందితుడు పరారైనట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా నిర్లక్ష్యం కారణంగా గంజాయి కేసులో ఓ నిందితుడు పోలీస్ స్టేషన్ నుండి తప్పించుకోవడం పోలీసుల వైఫల్యాన్ని ఎత్తి చూపిస్తుంది.

# మా భవిష్యత్తు నువ్వే జగనన్న

అరిలోవ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డులో వార్డు అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ చొక్కర శేఖర్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి వారితో 82960 82960 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇప్పించి కరపత్రాలు అందజేశారు. ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మర్రిపాలెంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయితీ మర్రిపాలెం గ్రామంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో మొట్టమొదటిగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ప్రారంబించారు. మహిళలు భారీ ఎత్తున ఎమ్మెల్యేకు పూలమాలలను వేసి హారతులను ఇచ్చి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిపై గతప్రభుత్వానికి నేటి ప్రభుత్వానికి వివరిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పాలనపై అభిప్రాయాలను తెలుసుకుని సంక్షేమ పథకాలపై నమోదు చేసారు.నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఇంటింటా ఎమ్మెల్యే అంటించారు. జగన్నన ప్రభుత్వాన్ని మరలా కావాలని అందరూ ఎమ్మెల్యేకు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్పిటిసి వడుగుల జ్యోతి, దాట్ల వెంకటేష్రాజు, వైస్ యంపిపిలు సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ,భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, తొంటా ఆదిరాజు, ఆగూరి శుభలక్ష్మి, మిరియాల గణిలక్ష్మి, సవిరాల చంద్రుడు, వైసిపినేతలు బొడ్డు వెంకటరమణ, గణజాల తాతారావు, అంకం రవి, సింగిరెడ్డి రవి, కనిగిరి దుర్గాప్రసాద్, తోలాటి దుర్గాప్రసాద్, అధికారి సత్యనారాయణ, చోడి శ్రీను మాష్టారు,అనుపోజు రాజా, నెల్లిపూడి ప్రసాద్, వైబోయిన తాతబ్బాయి, మడకం శివరామకృష్ణ, మడకం కమలాదేవి, తుమ్మల వెంకట్రావు, కతనపల్లి రఘుపతి, పిప్పల వెంకటరమణ, గుర్రం కృష్ణ, అడ్డాల రాంబాబు, గుర్రం అప్పన్న, చిక్కాల శ్రీనివాస్, మడకం చిన్నాలుదొర పాల్గొన్నారు.

# ఘనంగా అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు

అనకాపల్లి, ఏప్రిల్ 8,ప్రభాతవార్త



ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ జన్మదినం సందర్భంగా అనకాపల్లి మండలం వెంకుపాలెంగ్రామంలో ఉన్న దయా చిల్డ్రన్స్హోమ్ చిన్న పిల్లల ఆశ్రమంలోఅల్లు అర్జున్ ఫ్రాన్సిస్టంట్ మాస్టర్ బద్రిటీం సభు ్యలు, గొంతిన శివ శంకర్ ఆధ్వర్యంలో సుమారు వందమంది పిల్లలకు అన్నదానకార్యక్రమం నిర్వహించారు. ముందుగాఅల్లు అర్జున్ జన్మదినం సందర్భంగా కేక్ కట్చేఏసి శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అల్లుఅర్జున్ జన్మదినం సందర్భంగా గత వారంరోజులు నుంచి అనకాపల్లి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలునిర్వహించామని చెప్పారు. అందులో భాగంగా శనివారం వెంకుపాలెంగ్రామంలో ఉన్న అనాధాశ్రమంలో పిల్లల మధ్య కేక్కటింగ్చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం చాలాసంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్టంట్ మాస్టర్బద్రిటీం సభ్యులు, కుమార్, గంగాధర్, సత్తిబాబు, అనకాపల్లి నియోజకవర్గం అల్లుర్జున్, మెగా ఫ్యాన్స్ పాల్గొన్నారు.

# ఘనంగా ఊంజల సేవ

అనకాపల్లి, ఏప్రిల్ 8,ప్రభాతవార్త



అనకాపల్లి గవరపాలెంలో శ్రీకామాక్షి దేవి ఆలయంలో ప్రతి నెల మొదటి శుక్రవారం నిర్వహించే ఊంజల సేవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ ఊంజల సేవకు ముఖ్యఅతిధిగా విశాఖజిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు నాగులకొండ సూర్యఆచారి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణకార్పొరేషన్ డైరెక్టర్ కోటిపల్లిశ్రీదేవి,పట్టణం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కోటిపల్లి జోజిబాబు, ప్రధానకార్యదర్శి కొమ్మోజుగోవిందరాజు,కోశాధికారి పొన్నాడ వెంకటసత్య నరసింహాచారి, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘంపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రస హృదయాలను మీటిన చిత్రగీతికలు

జగదాంబ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



నటరత్న కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో తారలెంతగా మెరిసెనో... శ్రీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి రసహృదయాలను కట్టిపడే సింది. సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు భయ్యాశ్రీనివాస్ సాత్విక పాడిన అబ్బముసురేసింది, రాము లయ పాడిన నీవులేక నేనులేను, అభినయ్, శైలజ పాడినఅందం హిందోళం, అమ్మాజీరావు,రేణుక పాడిననామది నిన్ను పిలిచింది, మహమ్మద్ఖాన్, గీతపాడిన చినుకుచినుకు అందెలతో, సుధర్ శెలజ పాడిన ఇందిరమందిర సుందర, సూర్యప్రభ పాడిన ఇది మల్లెల వేళయని వంటిసినీ గీతాలు రాగరంజకంగా ఆలపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.ముందుగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్, ఎస్.ఫణిస్వామి జ్యోతిని వెలిగించి సినీ సంగీతవిభావరిని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో షోషల్ మీడియా స్టేట్ అధ్యక్షుడు సన్మూర్తి, కళాకారుల సంఘం ప్రధానకార్యదర్శి చెన్నా తిరుమలరావు, ప్రతినిధులు వెంకటేష్ మాస్టర్, ఎంవిఆర్ నాగేవ్వరరావు, చింతాప్రభాకర్,ఛాయాగ్రహకులు బుర్రాశ్రీనివాస్, పబ్లిసిటి ఇన్చార్జి జెఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

# దొంగలను కనిపెట్టాం.. పట్టుకొంటాం!

## విశాఖలో చైన్ స్నాచింగ్స్ చేసింది అంతరాష్ట్ర ముఠానేత -మహారాష్ట్రలోని దొంగల వేట జరుగుతుంది -థానే దగ్గర కళ్యాణ్ గ్రామానికి చెందిన వారిగా గుర్తింపు - దొంగలు తప్పించుకొన్నారు.. ప్రాపర్టీ రికవరీ జరుగుతుంది : క్రైమ్స్ డీసీపీ గంధం నాగన్న



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో జరిగిన చైన్ స్నాచింగ్స్ సంబంధించిన దొంగలను కనిపెట్టినట్లు క్రైమ్స్ డీసీపీ గంధం నాగన్న తెలిపారు. శనివారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో జరిగిన మూడు చైన్ స్నాచింగ్స్ చేసింది మహారాష్ట్రకు చెందిన ముఠా పనేనని స్పష్టం చేశారు. ప్రత్యేక పోలీసు బృందాలు మహారాష్ట్రలో దొంగల వేటలో నిమగ్నమై ఉన్నట్టు తెలిపారు. దొంగతనాలకు పాల్పడిన నేరస్తులు మహారాష్ట్రలోని తానే దగ్గర కళ్యాణ్ గ్రామానికి చెందిన వారిగా గుర్తించినట్టు తెలిపారు. వీళ్ళందరూ ఒకే రైలులో వేర్వేరు బోగీలలో విశాఖ చేరుకొన్నట్టు దర్యాప్తులో తేలిందన్నారు. జిల్లా పరిషత్ దగ్గరలో ఓ లాడ్జిలో బసకు దిగి రెక్కీ నిర్వహించి ముందుగా బైకు దొంగలించి దాని ద్వారానే చైన్ స్నాచింగ్స్ చేసినట్టు గుర్తించినట్టు తెలిపారు. మహారాష్ట్రలోని తానే దగ్గరున్న కళ్యాణ్ అనే గ్రామం మొత్తం దొంగలేనని, స్థానిక పోలీసుల సహాయంతో దొంగలను పట్టుకొనే ప్రయత్నం చేయగా తప్పించుకొన్నట్టు తెలిపారు. చోరీ సొత్తు స్వాధీనం చేసుకొనే పనిలో ఉన్నామని త్వరలోనే నిందితులను పట్టుకొని తీరుతామని తెలిపారు.

### ఎక్కడెక్కడ చైన్ స్నాచింగ్స్ జరిగాయంటే...

విశాఖ నగరంలో ఒకే రోజు మూడు చోట్ల చైన్ స్నాచర్లు రెచ్చిపోయిన సంగతి తెలిసిందే. ఈ నెల 3న నారాయణరావు అనే వ్యక్తి తన అపాచీ బైక్ను తన స్నేహితుడికి ఇవ్వగా, ఆయన జీవీఎంసీ కార్యాలయం సమీపంలోని తన ఇంటి ముందు పార్కింగ్ చేశారు. మరుసటి రోజు గుర్తుతెలియని ముగ్గురు యువకులు వచ్చి పార్కింగ్ చేసి వున్న బైక్ను దొంగిలించారు. వారిలో ఒకరు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం జంక్షన్లో దిగిపోగా, మిగిలిన ఇద్దరు ముఖానికి మాస్కులు వేసుకుని అక్కయ్యపాలెం వైపు వెళ్లారు. అక్కడ మహారాణిపార్లర్ సమీపంలో 80 ఫీట్ రోడ్డులో నడుచుకుంటూ వెళుతున్న శ్రీనివాస నగర్కు చెందిన సూరిశెట్టి రత్నవతి(61) మెడలోని నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలను తెంచు కుపోయారు. అక్కడి నుంచి తిరిగి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం జంక్షన్కు వెళ్లారు. అక్కడ తమ స్నేహితుడు కనిపించకపోవడంతో తిరిగి అంబేద్కర్ సర్కిల్ మీదుగా రైల్వేస్టేషన్ వెనుక జ్ఞానాపురం బీఆర్టీఎస్ రోడ్డులోకి వెళ్లారు. అక్కడ నడిచి వెళుతున్న మహిళ మెడలోని రెండున్నర తులాల బంగారు ఆభరణాలను తెంచుకుపోయారు. అక్కడి నుంచి టూటౌన్ పరిధిలోని సరస్వతి పార్క్ వద్దకు వచ్చిన నిందితులు నడిచివెళుతున్న మరొక మహిళ మెడలోని రెండు తులాల ఆభరణాలను తెంచుకుపోయారు. ఏడున్నర గంటల సమయంలో జీవీఎంసీ కార్యాలయం సమీపంలో బైక్ను రోడ్డుపైనే వదిలేసి పరారైపోయారు. రెండు గంటల వ్యవధిలో మూడుచోట్ల చైన్స్నాచింగ్లు జరగడం పోలీసులకు ఛాలెంజ్గా మారింది. మొత్తానికి విశాఖ పోలీసులు దొంగలెవరో కనిపెట్టగలిగారు. నేరస్తులు అంతరాష్ట్ర దొంగలు కావడంతో వారిని గుర్తించడం పక్కన పెడితే పట్టుకోవడమే కష్టంగా మారింది. ఏదిఏమైనా మన పోలీసులు దొంగలను ఎలాగైనా పట్టుకొని తీరుతామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# దొంగ చిక్కాడు

## -42 స్మార్ట్ ఫోన్లు, బైకు, ఆపిల్ ఐ పాడ్ స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో స్మార్ట్ ఫోన్లు, పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగిలించిన నేరస్తుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్స్ డీసీపీ నాగన్న తెలిపారు. పెందుర్తి మండలం, పినగాడి గ్రామానికి చెందిన అంగటి భాను(27) అనే మహిళ ఫిబ్రవరి ఉదయం 10గం.కు కాన్వెంట్ జంక్షన్, ఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద తన ద్విచక్ర వాహనం పార్క్ చేసి, కూరగాయల బజార్కి వెళ్లి తిరిగి వచ్చి చూసుకునే సరికి ద్విచక్ర వాహనం కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హార్బర్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ అవతారం సిబ్బందితో ఒక టీమ్గా ఏర్పాటు చేసి నిందితుడు విజయనగరం జిల్లాకు చెందిన గుంటా వెలియాగా గుర్తించారు. అందిన సమాచారం మేరకు ఈ నెల ఒకటవ తేదీన నిందితుడ్ని కాన్వెంట్ జంక్షన్లో అదుపులోకి తీసుకొని ద్విచక్ర వాహనం, 42 స్మార్ట్ మొబైల్ ఫోన్స్, ఆపిల్ ఐ పాడ్, 5కే పాడ్ ఫోన్లను స్వాధీనం చేసుకొన్నారు. నేరస్తుడు చెడు అలవాటులకు బానిసై, అప్పుల పాలయ్యి, చెడు అలవాట్లను మానుకోలేక, జల్సాలకు అలవాటు పడి డబ్బులు లేక పోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశ్యంతో దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించారు. ముందుగా తాళాలను తీసివున్న ద్విచక్ర వాహనాలను గుర్తించి, దొంగతనం చేయాలని నిర్ణయించి పార్కింగ్లో వున్న ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసి వాటిని అతనికి తెలిసిన వారి వద్ద తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులతో జల్సా చేస్తున్నట్లు దర్యాప్తులో తేల్చారు.

# డిఫెన్స్ సివిలియన్స్ పిల్లలకు పాత ఫీజు విధానాన్నే కొనసాగించాలని వినతి

జగదాంబ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



ఈస్ట్రన్ నేవల్కమాండ్లో పనిచేస్తున్న భారతీయ మజ్దూర్సంఘ్ అనుబంధ యూనియన్ ఐఎన్సి మజ్దూర్ సంఘ్ నాయకులు రాజ్యసభ సభ్యుడు జివిఎల్నర్సింహారావుకు లాసన్స్బే కాలనీలో గల బిజెపి కార్యాలయంలో కలిసి వినతిపత్రంను సమర్పించారు. విశాఖపట్నంలో గల నావెల్ చిల్డ్రన్ స్కూల్లో డిఫెన్స్ సివిలియన్స్ పిల్లలకు ఫీజ్ మార్పుదలను వ్యతిరేకిస్తూ పాత ఫీజ్విధానాన్నే కొనసాగించాలని కోరుతూ ఆ విషయాన్ని ఎఫ్ఒసిఎన్సితో మాట్లాడాలని కోరడం జరిగింది.సుమారు 100 మందదికి పైగా ఫీజ్ మార్పువల్ల ఇబ్బంది కలుగుతుందన్నారు. అంతేకాకుండా దేశం మొత్తంమీద ఎన్నేఎన్సిఎసష్లు ఉన్నప్పటికి ఎక్కడా ఇటువంటి మార్పు చేయలేదని ,కానీ విశఖపట్నంలో మాత్రమే మార్పు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు దేముడునాయుడు, ప్రెసిడెంట్ పి.విద్యాసాగర్, అసిస్టెంట్ సెక్రటరీ ఎఎన్ఆర్తోపాటుయూనియన్ సభ్యులు,ఎన్సిఎస్లో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జగన్రెడ్డి ప్రభుత్వం మునిగిపోతున్న నావ

## మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్




అనకాపల్లి, ఏప్రిల్ 8,ప్రభాతవార్త


సొంత పార్టీ మంత్రులు,ఎమ్మెల్యేలు నాయకులు, కార్యకర్తలు చివరికి సలహాదారులతోసహా జగన్రెడ్డిపై నమ్మకం పోయిందని, ఆ విషయం తేటతెల్లమైన తర్వాతేనన్ను నమ్మండి అని గడపగడపకు వెళ్ళి ఎమ్మెల్యేలను ప్రతి గ్రామం తిరగాలని బ్రతిమాలుకుంటున్నాడని తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బుద్దనాగజగదీష్ జగన్రెడ్డిపై విరుచుకుపడ్డారు. సొంతకుటుంబ సభ్యులైన తల్లి,చెల్లి, జగన్రెడ్డిపై నమ్మకం లేక తెలంగాణలో స్థిరపడడానికి సిద్దమై సొంత పార్టీని పెట్టుకుని రాజకీయం కొనసాగిస్తున్నారు. 2019 ఎన్నికల్లో డ్రామాలుచేసి విశాఖ విమానాశ్రయంలో కోడికత్తి నాటకమాడి అమాయకుడైన శ్రీనును నాలుగు సంవత్సరాలుగా జోల్లో మగ్గుతున్నాడని ఇప్పటికి ఆ కేసుకు ముఖ్యమంత్రి హోదాలో హాజరుకావాలని ఎనిబిఎ కోర్టు ఆదేశాలు జారీ చేసిందని,జగన్రెడ్డి ఎత్తులు, కుయుక్తులు, జుత్తులుమారె మనిషి అనిజగన్రెడ్డిపై నాగజగదీష్ ధ్వజమెత్తారు. ఆంధ్ర కెపాల గుడివాడ అమర్నాధ్ పిచ్చి పరాకాష్టకు చేరిందనిచంద్రబాబునాయుడు 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉత్తరాంధ్రకిఏంచేశారని ప్రశ్నించడం చూస్తుంటే ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్న నీవు ప్రశ్నించడం దెయ్యాలు వేదాలు వళ్లించినట్టుగా ఉందన్నారు. గత 4 సంవత్సరాలుగా విశాఖపట్నంలో ఒక అభివృద్ధి పనిచేసి ఉద్యోగాలుగాని, సంపద సృష్టిగాని, ఒక్క రుజువైనా ఉందా అనిఅమర్నాధ్ని ప్రశ్నించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇదివిశాఖపరిపాలనారాజధాని అవుతుందని చెప్పి, విశాఖనగరంలోఉన్నఅత్యంత విలువైన భూములను జిల్లాకలెక్టర్కార్యాలయం 2.94ఎకరాలు, ప్రభుత్వ ఐటిఐ కాలేజి 17.33 ఎకరాలు, పాలిటెక్నిక్ కాలేజి కప్పరాడ 23.55 ఎకరాలు, రరెవెన్యూ క్వార్టర్స్ రేసపువానిపాలెం 3ఎకరాలు డైరీ ఫారం చినగదిలి 30 ఎకరాలు సీతమ్మధార తహశీల్దార్ ఆఫీస్ 1.00 ఎకరం యాకార్డ్ యూనివర్సిటి ఎండాడ 101.43 ఎకరాలు సెటికల్చర్ బక్కన్నపాలెం 4.00ఎకరాలు, వికలాంగుల శిక్షణాకేంద్ర బక్కన్నపాలెం 10.00 ఎకరాలు, వందల ఎకరాల ప్రభుత్వ భూములను తాకట్టుఎట్టి వేల కోట్లుఅప్పులు తెచ్చి దూబరాచేస్తు దోచుకుంటున్నారని, 32 వేల కోట్లు విలువగల గంగవరం పోర్టును 646 కోట్లకు ఎందుకు అమ్మివేశాలరో పరిశ్రమల మంత్రి అమర్నాధ్ ప్రజలకు జవాబు చెప్పే ధైర్యం నీకుందాఅని నాగగదీస ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఎడమకాలువ, బాబుజగజ్జీవన్రామ్సృజల స్రవంతికి ప్రాజెక్టు మీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి ఉత్తరాంధ్ర ప్రజలను ఉత్తరాంధ్ర మంత్రులనునోరు మెదపుకుండాచంద్రబాబునాయుడు పేరుచెప్పుపకుని బతికేస్తున్నారని ముఖ్యమంత్రి తప్ప, ఉత్తరాంధ్ర ప్రజల కోసం నిధులుఅడిగేదమ్మువైర్యము మీకుందా అని నాగజగదీష్ ప్రశ్నించారు. సమావేశంలో నడిపల్లి గణేశ్వరరావు కుప్పిలి జగన్, బోడివెంకటరావు, కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రెండు పంచాయతీల్లో నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోదరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో శనివారం కిర్రాబు పంచాయతీ బొడ్లగొంది గ్రామంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, గడుఓకుర్తి పంచాయతీ దోనెలపాలెం గ్రామంలో మండల



సచివాలయ కన్వీనర్ కొంగర మురళీకృష్ణలు లాంచనంగా మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలను ప్రారంబించారు. బొడ్లగొంది గ్రామంలో 62 గృహాలను సందర్శించారు. నాలుగేళ్ళ పాలనపై ప్రజాభిప్రాయ సేకరణ నమోదు చేసారు. స్టిక్కర్లను అతికించారు. ఈకార్యక్రమాల్లో యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచులు సవిరాల చంద్రుడు, బూసరి సత్యనారాయణ, మండల కోఆప్షన్సభ్యులు అడపా కామేశ్వరరావు, తోట దుర్గాప్రసాద్, మైలబోయిన ప్రసాద్, కిర్రాబు సచివాలయ కన్వీనర్ తమరపు అనంతలక్ష్మి, గృహ సారథులు టి.రాజబాబు, ఎ.అమ్మాజీ, వలంటీరు సిహెచ్ బేబీరాణి,పెద్దలు తమరపు సన్యాసయ్య, పొత్తూరి చిన్నారావు, భారీగా మహిళలు పాల్గొన్నారు.

## స్నేహ భావాన్ని పెంపొందించేవి క్రీడలే



### మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు అవంతి

పీఎం పాలెం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

స్నేహ భావాన్ని పెంపొందించేవి క్రీడలేనని మధురవాడకు చెందిన యువత ప్రతీఒక్కరు సామాజిక స్ఫూర్తితో చెడు మార్గంలో వెళ్లకుండా క్రీడా స్ఫూర్తిని చాటడం శుభపరిణామమని మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా మధురవాడ యువ, బైపిల్లి ప్రసాద్ పర్యవేక్షణలో ఏప్రిల్ 15నుంచి 23 వరకు జరగనున్న మధురవాడ ప్రీమియర్ లీగ్ ఎం.పి.ఎల్. క్రికెట్ మ్యాచ్లకు సంబంధించి శుక్రవారం సాయంత్రం క్రికెట్ స్టేడియం బి.మైదానంలో ట్రోఫీ, జెర్సీల ఆవిష్కరణ, మధురవాడ పరిసర ప్రాంత మాజీ క్రికెటర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్మన్ పిల్లా సుజాత సత్యనారాయణ, సి.హెచ్. వివేకానంద, ఏసీపీ దిశ, కనకమహాలక్ష్మి ట్రస్ట్ బోర్డు మెంబర్ వంకాయల మారుతి ప్రసాద్, 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక పాల్గొని సంయుక్తంగా ప్రారంభించారు. ఈనెల 15, నుండి 23 వరకు జరిగే ఈక్రికెట్ పోటీలలో స్థానిక 5,6,7,8 వార్డుల నుండి సుమారు 8క్రికెట్ జట్లు (ఎం.డి. వి.రాక్ స్టార్స్, బి.వి.పి.బుల్స్, ఎండాడ హెచ్‌సిఎలెవేన్స్, చంద్రంపాలెం ఎస్ అండ్ డి టైగర్స్, కొమ్మాది లయన్స్, పరదేశి పాలెం క్రికెట్ ఆర్మీ, పి.ఎం.పి లెజెండ్స్, పి.కె.పి.రాయల్ (స్ట్రైకర్స్) పోటీ పడుతున్నాయని మధురవాడ ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు మీడియాకు తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్మన్ పిల్లా సుజాత సత్యనారాయణ, సి.హెచ్.వివేకానంద, ఏసీపీ దిశ, 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక మాట్లాడుతూ క్రీడల వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వత కలుగుతుందని అన్నారు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందితే ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే సమాజంలో మంచి పేరు తెచ్చుకునే అవకాశం ఉంటుందని, పసి వయస్సు నుండి క్రీడల మీద దృష్టి పెడితే బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసినట్లేనని, ఈతరం యువత క్రీడల పట్లమక్కువ చూపడం ఎంతో విశేషమన్నారు. ఆరోగ్యవంతమైన ఆటలతో యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడం శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రతినిధులను అభినందించారు. కనకమహాలక్ష్మి ట్రస్ట్ బోర్డు మెంబర్ వంకాయల మారుతి ప్రసాద్, సింహాచలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ముదుండి రాజేశ్వరి, మాజీ కార్పొరేటర్ జగుపిల్లి అప్పలరాజు, 6వ వార్డు టిడిపి అధ్యక్షులు దాసరి శ్రీను, నక్కాశీధర్, సీనియర్ నాయకులు వాంద్రాశి రవి, పిల్లా రమణబాబు, పోతిన ప్రసాద్, జనసేన 6వ వార్డు మహిళా నాయకురాలు పోతిన అనురాధ, నాగోతి ఆదినారాయణ (భాష), పోతిన ఎల్లాజీ, వి.శ్యామల, రాజంనాయుడు పాల్గొన్నారు.

## సీతంలో ఘనంగా ముగిసిన హ్యాకథాన్-2023

మాధవధార, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



సీతం ఇంజినీరింగ్ కళాశాలలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న హ్యాకథాన్ ముగింపు కార్యక్రమం జరిగింది. సీతం కళాశాల, బ్రెయిన్ ఓ విజన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న శిక్షణ, స్మార్ట్ విజయనగరం శీర్షికపై హ్యాకథాన్ జరుగుతున్న విషయం విధితమే. ఈ కార్యక్రమంలో దాదాపు 250 విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు బృందాలుగా ఏర్పడి, ఒక్కొక్క బృందం విద్యార్థులు సమూహాలలో పాల్గొన్నారు. ప్రతి సమూహం విజయనగరంలో ఒక వ్యాపారాన్ని ఎంచుకుంది. దాని కోసం ఒక ఇంటరాక్టివ్ వెబ్‌సైట్‌ను రూపొందించింది. ఈ అభ్యాసం వారికి వెబ్ డెవలప్‌మెంట్ ఎండ్-టు-ఎండ్ అనుభవం యొక్క సంగ్రహావలోకనం ఇచ్చింది. బ్రెయిన్ ఓ విజన్ బృందం, సి.ఇ.ఓ.గణేష్ నాగ్ నేతృత్వంలో వెబ్ డెవలప్‌మెంట్‌లో విద్యార్థులకు తక్కువ-కోడ్/నో- కోడ్ పద్ధతుల్లో శిక్షణ ఇచ్చారు. బ్రెయిన్ ఓ విజన్ ఎగ్జిక్యూటివ్స్ ద్వారా 5, 6వ తేదీల్లో రెండు రోజుల పాటు శిక్షణ కొనసాగింది. విద్యార్థులు తాము అభివృద్ధి చేసిన ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడంలో భాగంగా ఏప్రిల్ 7న 24 గంటల పాటు పగలు, రాత్రి మొత్తం కళాశాలలో ఉండి పూర్తి చేశారు. ఈ శాశ్వత అనుభవం విద్యార్థులకు నిజ జీవితంలో డెడ్ లైన్‌ల రుచిని అందించింది. కోడింగ్ కార్యకలాపంతో పాటు విద్యార్థులు టగ్ ఆఫ్ వార్, క్యాంప్ ఫైర్, డ్యాన్స్‌లు, టంగ్, ట్విస్టర్, డైలాగ్ డెలివరీ, ఇతర ఒత్తిడిని తగ్గించే కార్యకలాపాలు వంటి అనేక వినోద కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముగింపు రోజున విజయం సాధించిన విద్యార్థులకు రూ.20వేలు ధన బహుమతి, యోగ్యత సర్టిఫికెట్ అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో చైర్మెన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ డా.కేసలి అప్పారావు, బోధి జాడే లిమిటెడ్, కెనడా నుంచి హుయిజాంగ్ యాంగ్, సీనియర్ డైరెక్టర్, సొల్యూషన్స్ ఆర్కిటెక్చర్, క్రోగర్ టెక్నాలజీ, క్రోగర్ ఇంక్, సిన్సినాటి, ఓహియో, అమెరికా నుంచి మజ్జి శ్రీనివాసరావు మొదలైన వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సత్య విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీ లక్ష్మి ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ చురుకైన సృజనాత్మక చర్చలు, సమకాలీన ఆలోచనలు విద్యార్థులలో తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి చాల మంది విద్యార్థులు పాల్గొని విన్నూతనమైన ఆలోచనలతో రావడం సంతోషంగా ఉన్న దని అన్నారు. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపుగా 250 మందికి పైగా యువ ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనపరిచారు. ఇది విద్యార్థులలో నూతన ఉత్సాహం ఇస్తుందని అయన పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి మాట్లాడుతూ ప్రతి ఏటా సీతం టెక్నికల్ ఫెస్ట్‌లో అనేక జిల్లాల నుండి విద్యార్థులు పాల్గొని వారి ఆలోచనలను మరింత మెరుగు పర్చుకున్నారని, ఇది యువ ఇంజనీర్లలో ఉత్సాహం, ఆవిష్కరణల కోసం తపనకు సూచిక అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా సి.ఎస్.ఇ. విభాగాధిపతి డా.జి.వేణుమాధవ రావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు డెంటల్ చెక్అప్

మాధవధార, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

బాలభాను విద్యాలయంలో కాన్ఫిడెన్షల్ కేర్ డా.ప్రభాస్ డెంటల్ హాస్పిటల్ వారిచే బాలభాను విద్యార్థులకు 400 మంది విద్యార్థులకు డెంటల్ చెక్ అప్ చేశారు. ఈ కార్యక్రమానికి డా.డి.ప్రభాకర్ ఎండీఎస్ డా.విజి సాహితీ రాజ్ బిడిఎస్, ప్రిన్సిపల్ ఎస్వి శుభశ్రీ వైస్ ప్రిన్సిపల్ టి.మనోరమణి వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ రమణరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతం కళాశాల ఇ.ఇ.ఇ విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం

మాధవధార, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఇ.ఇ.ఇ విభాగం ఆధ్వర్యంలో ఎలెక్ట్రికల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ అనే అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాన్స్‌కో విద్యుత్ సౌధలో ఎ.డి.ఈగా విధులు నిర్వహిస్తున్న శ్రీ.ఆర్.రవీందర్ పాల్గొన్నారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎలక్ట్రికల్ విభాగంలో ఉద్యోగావకాశాలు తెలిపారు. కరెంటు అనేది జీవితంలో ముఖ్యంగా మారిందని చెప్పారు. దేశం మొత్తంగా చాల ఉద్యోగావకాశాలు ఎలక్ట్రికల్ విద్యార్థులకు ఉన్నాయి. ఐతే వాటిని పరిపూర్ణంగా విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. త్వరలో భారీగా ఏపీ.ఈ.పి.డి.సి.ఎల్, ఏపీ.ఇ.పి.డి.సి.ఎల్, జెన్ కో, ట్రాన్స్‌కో మొదలైన ఉద్యోగాలు తీయనున్నట్లు తెలిపారు. కావున చదువుపైన మరింత ఏకాగ్రతతో దృష్టి పెట్టి విద్యుత్ సేవలను దేశానికి అంకితం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సందేహాలకు జవాబులు ఇచ్చారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు, ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి, ఎలక్ట్రికల్ విభాగాధిపతి వై.సంతోష్, ఎలక్ట్రికల్ విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం


మాడుగుల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



మాడుగుల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల మాడుగుల మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని మాడుగుల ఐసిడిఎస్ ప్రాజెక్టు సిహెచ్ శ్రీదేవి తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ మాడుగుల మండలం తాటిపర్తి పంచాయితీ గరికబంద అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త పోస్టు ఖాళీగా ఉందని ఈ పోస్టుకు ఎస్టీ మహిళ అభ్యర్థిని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే మాడుగుల గడబూరు, గరికబంద, చీడికాడ మండలం ఖండివరం అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఆయా పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆయా పోస్టులకు స్థానికులై 21 నుంచి 35సం.ల లోపు వయసుగల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉన్నారు. కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల పదవ తేదీ నుంచి 17వ తేదీ లోగా మాడుగుల ఐసిడిఎస్ కార్యాలయానికి తమ దరఖాస్తులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యా అర్హత, ఆధార్ కార్డు, స్థానిక నివాస పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఓఎస్డి

మాడుగుల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



మాడుగుల గ్రామంలో సుమారు రెండున్నర కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఓఎస్డీఎం పోలి నాయుడు శనివారం పరిశీలించారు. డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మాడుగుల ఆర్ అండ్ బి బంగ్లా వద్ద సుమారు కోటిన్నర రూపాయలతో నిర్మిస్తున్న పంచాయితీరాజ్ అతిథి గృహాన్ని ఆయన ఎంపీపీ రామ ధర్మజతో కలిసి పరిశీలించారు. అతిథి గృహానికి శనివారం స్లాబ్ కార్యక్రమం పూర్తయింది. ఈ సందర్భంగా పంచాయితీరాజ్ అధికారులు కాంట్రాక్టర్‌తో ఓఎస్డీ మాట్లాడారు. పనుల నాణ్యతలో రాజీ పడవద్దు అని సూచించారు. అనంతరం అర్జున్ కాలనీ, కోటవీధి కాలనీలో కోటి రూపాయలు లక్షల రూపాయలతో జరుగుతున్న కాలువలు రహదారుల నిర్మాణ పనులను కూడా ఓఎస్డి పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపం గ్రామ సచివాలయాలు

### గడప వద్దకే పాలన అందిస్తున్న సీఎం జగన్



చోడవరం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

చోడవరం మండలం అడ్డూరు గ్రామంలో నూతన సచివాలయం భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వం విప్ శ్రీకరణం ధర్మశ్రీ శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపంగా జగనన్న ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాలు నిలుస్తున్నాయని అన్నారు. సీఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా పారదర్శకంగా, ప్రతిష్టాత్మకంగా గ్రామ స్థాయిలోనే ప్రజలకు సేవలందిస్తున్నారు. ప్రజా అవసరాల నిమిత్తం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా వ్యయ, ప్రయాసలు లేకుండా చేశారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను అందచేస్తున్నారన్నారు. గ్రామ సచివాలయాలకు కోట్లాది రూపాయలుతో శాశ్వత కార్యాలయ భవనాలను నిర్మించి పల్లెల మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు. వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు అందరితో పాటు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ సీనియర్ నాయకులు లెక్కల మృతి



మాడుగుల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

దేవరాపల్లి మండలం వారాడ సంతపాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్, వైసీపీ సీనియర్ నాయకులు లెక్కల గౌరీ నాయుడు (80) శనివారం కన్నుమూశారు. దీంతో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు లెక్కల గౌరీ నాయుడు ఇంటికి చేరుకుని పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి ఓదార్చారు.

## కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు: ప్రభుత్వ విప్ శ్రీకరణం ధర్మశ్రీ

చోడవరం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



మా నమ్మకం నువ్వే జగన్.. జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని శనివారం చోడవరం మండలం అడ్లూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ వాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో ఇంటింటికీ వెళ్లారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో కుల, మతాలకు అతీతంగా ప్రభుత్వం అమలు చేస్తున్నారు. సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలిపారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి ప్రస్తుతమున్న ఈ ప్రభుత్వానికి గల తేడాను గమనించాలని ప్రజలకు సూచించారు. నాడు-నేడు పేరిట నిర్వహిస్తున్న స్కూల్స్‌ను చూడండి ఏవిధంగా అభివృద్ధి చెందాయో అన్నది మీకు తెలుస్తుంది. అలానే చిన్నారులకు ఆధునిక సాంకేతికతతో కూడిన విద్య, విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఉన్నామని, అదే విధంగా మధ్యాహ్న భోజన పథకం అమలులో భాగంగా పోషకాహారం అందిస్తున్నామని, అలానే ధనవంతుల పిల్లలతో సమానంగా పేద బిడ్డలు చదువుకునేందుకు వీలుంగా సౌకర్యాలు కల్పించామని వారికి బుక్స్, షూ, యూనిఫాం అందించామని ప్రతిపక్షాలు మమ్మల్ని నిలువరించేందుకు ప్రయత్నిస్తున్నారనీ మండిపడ్డారు. ప్రజాశీర్వాదంతోనే మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం చేపడుతున్నామని ఇది కూడా విజయవంతం అవుతుందన్నారు. ఈ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాల గురించి ధర్మశ్రీ ఆరా తీయగా ప్రతి ఒక్కరు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇన్ని ప్రజా సంక్షేమ కార్యక్ర మాలు అమలు చేస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి మద్దతుగా 8296082960 అనే ఫోన్ నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇప్పించారు. సందర్శించిన ప్రతి కుటుంబం వద్ద కూడా మా నమ్మకం నువ్వే జగన్ డోర్ స్టిక్కర్లు అంటించారు. సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## అన్నవరంలో జగనన్నే మా నమ్మక, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం



వి.ఆర్.పురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

రేఖపల్లి సచివాలయం పరిధిలోని అన్నవరం గ్రామంలో శనివారం వైసిపి నాయకులు, జగ నన్నే మా నమ్మకం, జగనన్నే మా భవిషత్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయ కులు గడప గడపకు వెళ్ళి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రాలతో కూడిన స్టిక్కర్లను అతికించారు. వైసిపి ప్రభుత్వ అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి వివరించారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు నిర్వీరామంగా కొనసాగాలంటే, వచ్చే ఎన్నికల్లో తిరిగి జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిక్కాల బాలు, చీమల కాంతారావు, మాచర్ల గంగయ్య, మామిడి బాలాజి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## పోలవరం ముంపులో చొప్పల్లి గ్రామాన్ని 41.15 కాంటూరులో చేర్చాలి

విఆర్ పురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



పోలవరం ప్రాజక్ట్ కారణంగా ముంపుకు గురవుతున్న చొప్పల్లి గ్రామాన్ని 41.15 కాంటూరు పరిధిలో చేర్చాలని, చొప్పల్లి ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. శనివారం సిపిఎం, టిడిపి నాయకులు చొప్పల్లి గ్రామాన్ని సందర్శించారు. రచ్చబండ వద్ద గ్రామస్తులతో సమావేశమయ్యారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా, గ్రామస్తులు గత ఏడాది వచ్చిన గోదావరి వరదలకు గ్రామం పూర్తిగా మునిగిపోయి, 3 నెలల పాటు తామంతా అడవిలో గుడారాలు వేసుకొని, బిక్కు బిక్కుమంటూ చీకట్లలో కాలం వెళ్ళదీశామని గుర్తు చేశారు. అటువంటి తమ గ్రామాన్ని అధికారులు ఇంత వరకు ముంపు జాబితాలో చేర్చి, సర్వే నిర్వహించలేదని నాయకుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే చొప్పల్లి గ్రామాన్ని మొదటి కాంటూరులో చేర్చి, సర్వే చేసి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి, నష్ట పరిహారం, పునరావాసం కల్పించాలని, అందుకోసం తమ పక్షాన పోరాడాలని వారు సిపిఎం, టిడిపి నాయకులను కోరారు. ఈ సమావేశంలో చొప్పలి గ్రామ ప్రజలు, సిపిఎం, నాయకులు పూనెం సత్యనారాయణ, సోయం చిన్నబాబు, కుంజా నాగిరెడ్డి, వడ్లాది రమేష్, కారం సుందరామయ్య, టిడిపి నాయకులు బీరకా సూర్యప్రకాష్ రావు, బురకా కన్నారావు, బురకా సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిసి సెల్ ఉపాధ్యక్షుడు గోవింద్ మాస్టర్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి సంబరం జరుపుకున్న తెదేపా శ్రేణులు



చింతపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

తెదేపా నాయకుడు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలుపర్తి గోవింద్ మాస్టర్ జన్మదిన వేడుకలు చింతపల్లి లోనూ, అదేవి ధంగా ఏజెన్సీ అన్నవరం గ్రామాలలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. చింతపల్లిలో స్థానిక గ్రామకమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ నాయ కుడు గోసరెడ్డి సోమేశ్వరరావు ఏర్పాటు చేసిన కేక్‌ను మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు పార్టీ శ్రేణులతో కలిసి కట్ చేశారు. అదే విధంగా అన్నవరం గ్రామంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ భీమన్న ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో ఆ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చింతపల్లిలో పూర్ణ చంద్రబాబు, అన్న వరంలో బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు గంగ రాజులు మాట్లాడుతూ తెదేపాలో చురుకైన నేతగా కార్య కర్తలందరిని కలుపుకు పోయే వ్యక్తి గోవింద్ మాస్టర్ అన్నారు. అటువంటి మంచి మనసున్న గోవింద్ మాస్టర్ జన్మదిన వేడుకలు చింతపల్లిలో నిర్వ హించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆ పార్టీ నాయకులు దొరబాబు, ముక్కలి కళ్యాణి, షేక్ ఖాసిం వల్లి, పాంగి రాము, సరమండ శ్రీధర్, వెంకట్, యూనిట్ ఇన్‌చార్జి రమణ, తమ్మంగుల ఎంపీ టీసీ సభ్యుడు అప్పారావు, కేసుబాబు, వి.సోమయ్య, రాము, మల్లేశ్వరరావు, కృష్ణారావు, రవి, రాజు, మోహన్, దేవయ్య పాల్గొన్నారు.

## నిర్భాగ్య పిల్లల పాలిట వరం మిషన్ వాత్సల్య పథకం

అరకులోయ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



దేశంలో నిస్సయ స్థితిలో ఉన్న పిల్లల పాలిట వరం మిషన్ వాత్సల్య పథకమని అల్లూరి సీతా రామరాజు జిల్లా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సీఆర్పీఎఫ్) కన్వీనర్ డా.బాకా లవకుశ అన్నారు. మండలంలోని లోతేరు పంచాయితీ కేంద్రంలో శనివారం జరిగిన వారపు సంతలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక (సిఆర్పీఎఫ్) ఆధ్వర్యంలో ఇటీవల ప్రవేశ పెట్టిన మిషన్ వాత్సల్య పథకంపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తల్లి కాని, తండ్రి కాని లేని, లేదా విడాకులు తీసుకున్న 18 సంవత్సర లోపు ఉన్న అనాధ, నిర్భాగ్య పిల్లలను ఆదుకోవడానికి, వారి భవిష్యత్‌కు ఈ పథకం ద్వారా ఆర్థిక మేలు ఎంతో మేలు జరగనుందని అన్నారు. అనాథలు, నిస్సహాయ స్థితిలో ఉన్న బాలబాలికలకు ఆరోగ్యంతో పాటు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మిషన్ వాత్సల్య పథకాన్ని నూతనంగా ప్రవేశపెట్టిందని చెప్పారు. ఈ పథకం కింద అర్హులైన వారికి ప్రతినెలా రూ.4వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకంలో చేరాలనుకొనేవారు గ్రామీణ ప్రాంత వాసులకు వార్షికా దాయం 72 వేలు, పట్టణ ప్రాంతల వాసులకు 96 వేలు మించరాదన్నారు. అర్హులైన బాలబాలికలు ఈ పథకానికి వినియోగించుకోవాలని కోరారు. ముఖ్య అతిథిగా హజరైన లోతేరు పంచాయితీ సర్పంచ్ గుబ్బాయి కళావతి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఈ పథకం నిర్భాగ్యులైన ప్రతి బాలబాలకు వర్తించేలా వాలంటీర్లు పని చేయలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది ఏప్రిల్ 15లోగా సంబంధిత కార్యాలయాల్లో సమర్పించాలన్నారు. దగ్గరరలో ఉన్న అంగన్వాడీ కేంద్రా లతో పాటు ఐ సిడిఎస్ సిడిపిఒ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. గుబ్బాయి శ్రీరామ్, వైస్ సర్పంచ్, ఆశ వర్కర్లు, అంగన్వాడీ ఆయలు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాలన్నింటికీ గ్రామాలన్నింటికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి



### - ఆదివాసి మహాసభ డిమాండ్

మోతుగూడెం/చింతూరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల గురవుతున్న మండలాల్లోని అన్ని గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని ఆదివాసి మహాసభ నాయకుడు డిమాండ్ చేశారు. ఎవరు చింతల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానంగా పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న పాత తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో తెలంగాణ రాష్ట్రం నుండి కలిపినటువంటి గ్రామాలన్నిటికీ ఆర్ అండ్ ఆర్ నష్టపరిహారం ఇవ్వాలని అలాగే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్ తెగలలో బొంతు ఒరియా బోయవాల్మీకి కులాలను కలుపుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసినటువంటి తీర్మానం జీవో 52ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టం ప్రకారంగా ఏప్రిల్ 14న గ్రామసభలు జరుపుతారు కావున ఈ గ్రామ సభలలో పోలవరం ముంపు గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని తీర్మానించాలని, జీవో ఎంఎస్:2 52ను రద్దు చేయాలని తీర్మానించాలని, జీవో ఎంఎస్:3 పునరుద్ధించాలని తీర్మానించాలని డిమాండ్ చేశారు.ఆదివాసి మహాసభ లీగల్ అడ్వైజర్ ఏ సూర్యనారాయణ, ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు సున్నం వెంకటరమణ జే.నరేష్ ఎం.రాజు ఇళ్ళ చిన్నారెడ్డి ఆత్రం నవీన్ కుమార్ ధర్ముల లక్ష్మీనారాయణ మురళి తమ్మయ్య, తీగల రవి మీడియం కొండయ్య పి.దుర్గారావు కన్నారావు తదితరులు హాజరైనారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన పరవాడ డిఎస్పి

యలమంచిలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో 10వ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన పరవాడ డీఎస్పీ శ్రీనివాసరావు యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ యలమంచిలి పట్టణంలో సెంట్ మేరీస్ స్కూల్ కోర్టు పేట, బాలికోన్నత పాఠశాల, చైతన్య పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన పరవాడ డిఎస్పి శ్రీనివాసరావు పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు సిబ్బంది బందోబస్తును పరిశీలించారు. పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద ప్రధాన ద్వారం వద్ద, కేంద్రాల వద్ద కఠినంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి సూచన చేశారు. పరవాడ డిఎస్పితో పాటు యలమంచిలి సిఐ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం



యలమంచిలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

యలమంచిలి మండలం బయ్యవరం సచివాలయంలో శనివారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎంపీపీ, వైఎస్సార్సీపి పంచాయితీరాజ్ వింగ్ జోనల్ ఇన్‌చార్జ్ బోధపు గోవింద్ ప్రారంభించి ప్రతి ఇంటికి తిరుగుతూ గత ప్రభుత్వానికి జగనన్న ప్రభుత్వం గురించి ఐదు ప్రశ్నలు అడిగి నాటికి నేటికి తేడాను వివరించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ ప్రభుత్వంలో అవినీతి ఆస్కారం లేకుండా ప్రజలకు లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను నేరుగా చేరే విధంగా గ్రామ వాలంటీర్ సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని గతంలో ఏ పథకం కావలసిన అవినీతిమయంగా ఉండేదని నేడు అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగానే లబ్ధిదారులకు చేకూరుతున్నాయని వివరించారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ఆర్సిపి అధికారంలోకి రావాలంటే మీరు అందరూ కచ్చితంగా ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివ యలమంచిలి స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ సీనియర్ వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు సచివాలయ కన్వీనర్లు గురవాసారథులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భారీ మొత్తంలో గంజాయి స్వాధీనం

యలమంచిలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం రేగుపాలెం జంక్షన్ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి లారీలో భారీ ఎత్తున అక్రమంగా తరలిస్తున్న గంజాయి లారీని నార్కోటెక్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గం జాయి లారీతో పాటు లారీ డ్రైవర్ను అదుపులోకి తీసు కున్నారు. శుక్రవారం రాత్రి యలమంచిలి జాతీయ రహదారి రేగుపాలెం వ్యవసాయ చెక్ పోస్ట్ సమీపంలో అనకాపల్లి నుంచి తునివైపు వెళుతున్న మార్గంలో బస్సును ఢీకొని అనంతరం లారీ టైరు పంచర్ కావడంతో లారీని రోడ్డు పక్కకు నిలుపుదల చేశారు. ఈ లారీని అధికారులు తనిఖీ చేయగా అందులో భారీ మొత్తంలో గంజాయిని కనుగొన్నారు. పట్టుబడిన లారీలో లారీలో సుమారు 580 ప్యాకెట్లు 1000 కేజీలు ఉంటుందని అంచనా. పట్టుబడిన గంజాయి విలువ లక్షల్లో ఉంటుంది. స్థానిక పోలీస్ ఉన్నత అధికారులను సంప్రదించగా అది మా పరిధిలో కాదని నార్కోటిక్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని వారేపూర్తి వివరాలు చెబుతారని అంటున్నారు పూర్తి వివరాలు తెలియ రావాల్సి ఉంది.

## మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం



యలమంచిలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీలో 12వ వార్డు గాంధీనగరంలో శనివారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా పాల్గొన్నారు. వైస్ చైర్మన్ గుప్తా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించి ముఖ్య మంత్రిగా మరల గెలిపించుకోవాలని ప్రతి ఒక్కరికి తెలిపారు. నాడు ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలు నేడు జగన్మోహన్ రెడ్డి అంది స్తున్న పథకాలకు మధ్య తేడాను ప్రజలకు వివరిస్తున్నారు. నాడు ఏ పథకం పొందాలన్నా అవినీతి మయంగా ఉండేదని నేడు సచివాలయాలు వాలంటీర్లు వ్యవస్థ ద్వారా ప్రతి లబ్ధిదారులకు పథకాలు అం దేటట్లు వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రతి కుటుంబానికి దగ్గర ఆ ఇంటి యజమాని అను మతితో జగనన్న స్టిక్కర్ను అతికించారు. కో-ఆప్షన్ నెంబర్ సయ్యద్ బీబీ, వైసిపి నాయకులు త్రినాధ్, సచివాలయ కన్వీనర్ దొడ్డి వెంకటేష్, డి.ఎస్.ఎన్‌రాజు, సతీష్, గృహసారథులు పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న.. మా నమ్మకం నువ్వే జగనన్న...

గొలుగొండ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



మా నమ్మకం నువ్వే జగనన్న ముఖ్యమంత్రి ప్రారంభించిన కార్యక్రమాన్ని మండలంలో గడపగడపకు కార్యక్రమం కొనసాగుతుంది. పుత్తడి గైరంపేటలో సర్పంచ్ పత్తి రమణ, గొలుగొండలో సర్పంచ్ కసిపల్లి అప్పారావు, రావణపల్లిలో పిఎసిఎస్ అధ్యక్షులు చలపతి పెద్దిరాజు ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. వీరితో పాటు గ్రామ వాలంటీర్లు గృహ సారథులు ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్‌ను గృహాలకు అందిస్తున్నారు. ప్రజా సంక్షేమం, ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బలోపేతం అవ్వాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాలన తీరు, సంక్షేమ పథకాల అమలులో అర్హత ఒక్కటే కొలమానంగా అందరికీ అందిస్తున్నారని తెలియజేస్తూ ఈ కార్యక్రమం మొదటిరోజు కొనసాగించారు. ఆయా పంచాయితీల సర్పంచులతో పాటు గృహ సారథులు గ్రామ వాలంటీర్లు ముఖ్యనాయకులు పాల్గొన్నారు. ఏఎల్ పురంలో సర్పంచ్‌లో చుల సుజాత, ఎంపీపీ గజ్జల మణికుమారి, మండల సచివాలయ కన్వీనర్ కొరుప్రోలు పాణి శాంతారాం, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కలు సత్యనారాయణ, జడ్పిటిసి స్వర్ణ వెంకటగిరి బాబు, పిఏసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, కోమిర సర్పంచ్ అల్లురాజు, పాత కృష్ణదేవిపేట సర్పంచ్ పందిరి సత్య నాయుడు, నాగాపురం సర్పంచ్ యలమంచిలి రఘు రామచంద్ర రావు రోబో టు ఆయా పంచాయితీ సర్పంచ్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఇంటింటికి నిర్వహిస్తున్నారు.




## అక్రమంగా తరలిస్తున్న టేకు కలప స్వాధీనం

గొలుగొండ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న టేక్ దుంగలను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కేడీపేట రేంజ్ పరిధి ఏఎల్ పురంలో ట్రాక్టర్‌పై తరలిస్తున్న టేకు దొంగలను డిఆర్ఓ రాజేష్ స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ పరిశీలిస్తున్నట్టు గుర్తించిన అధికారులు తరలిస్తున్న వ్యక్తి కొరుప్రోలు శ్రీనివాస రావు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కట్టుబడి కల్పన డిపోకి తరలించామని అన్నారు. కలప ఎక్కడినుంచి తెస్తున్నది విచారిస్తున్నామని సిబ్బంది తెలిపారు.

## పబ్లిక్ హెల్త్ కేర్ కౌన్సిల్, నేషనల్ అవార్డు అందుకున్న జంగం జోషి

ఆనందపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



ఆనందపురం మండలం వేముల గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి జోనల్ అధ్యక్షులు జంగం జోషి పబ్లిక్ హెల్త్ కేర్ కౌన్సిల్ నేషనల్ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు యూని వర్సిటీలో జరిగిన పబ్లిక్ హెల్త్ కేర్ నేషనల్ హెల్త్ అవార్డుల వార్షికోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా శ్రీలంక అంబాసిడర్ డాక్టర్ దేశప్రియ (సన్ ఫ్లో ఫౌండేషన్) వి.ప్రకాష్ రావు, చైర్మన్ నీటిపారుదుల శాఖ తెలంగాణ, ప్రొఫెసర్ డా.పి.ఎస్.సాగర్, డైరెక్టర్ ఆఫ్ జనరల్, పబ్లిక్ హెల్త్ కౌన్సిల్ యునైటెడ్ నేషన్ కన్సల్టెంట్, డా.నిహాల్ మయూర్‌లు పాల్గొన్నారు. ట్రెడిషనల్ మెడిసిన్ అనగా (హాక్యు ప్రెజర్, ఆక్యు పంచర్, యోగా, మొ)లో మోడ్రన్ మెడిసిన్‌కు ప్రత్యామ్నాయంగా వ్యాధులను గుర్తించి వైద్యం చేసే విధానంలో శిక్షణ పొందిన వారు, మందులు ఉపయోగించకుండా సెల్ఫ్‌గా చిన్న చిన్న వ్యాధులను నయం చేసుకునే విధానాన్ని, ప్రజల్లో అవగాహన కలిగిస్తున్న వారిలో జంగం జోషి (ఆర్ఎంపి జోనల్ అధ్యక్షులు) ఉన్నారు. ప్రముఖుల చేతితో ఈ అవార్డు అందుకున్నారు. ఎం.కృష్ణ, నారాయణరావు, వరలక్ష్మి, కృష్ణ, సుగుణేశ్వరి, పాల్గొన్నారు.

# మహిళలందరూ సీఎం జగన్‌కు రుణపడి ఉండాలి

## – విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ



శృంగవరపుకోట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : మహిళలందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు రుణపడి ఉండాలని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. శనివారం ఎస్.కోట ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా సంబరాల్లో మంత్రి బొత్స ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి బొత్స మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సీఎం జగన్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసే సమయంలో తాము అధికారంలోకి వస్తే 2019నాటికి డ్వాక్రా సంఘాలకు ఎంత రుణాలు ఉంటే అంత మొత్తాన్ని నాలుగు విడతల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారని అదేవిధంగా అధికారంలోకి వచ్చాక మూడు విడతలకు సంబంధించిన డబ్బులను అక్కా చెల్లెమ్మల ఖాతాలకు ప్రభుత్వం జమ చేసిందని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో సీఎం జగన్ 98శాతం అమలు చేశారని తెలిపారు. ఈరోజు విద్య, వైద్య రంగాల అభివృద్ధి కోసం సీఎం జగన్ ప్రతీ యేటా బడ్జెట్‌లో వేలాది కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారని పేదల సంక్షేమం కోసం సీఎం జగన్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. పల్లె ప్రజల ఆరోగ్యం కోసం ఈరోజు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం సీఎం జగన్ ప్రారంభించారని ఈకార్యక్రమం ద్వారా పల్లె ప్రజలకు నిరంతరం వైద్య సేవలను అందిస్తామని డాక్టర్ కోసం పట్టణాలకు పరుగులు తీయాల్సిన పనిలేదన్నారు. చంద్రబాబు అదికారంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప పేదప్రజలను ఏనాడూ పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. మరి మనకు మంచి భవిష్యత్తు కావాలంటే రానున్న ఎన్నికల్లో వైసీపీపార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని అందుకు మీఅందరూ ఆశీస్సులు కావాలని సీఎం జగనన్నే మనకు భరోసా అని మంత్రి బొత్స తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనువాసరావు మాట్లాడుతూ ప్రతీ ఇంటి అక్కచెల్లమ్మలకు అండగా ఉండేందుకు మహిళాభ్యుదయం కోసం సీఎం జగన్ ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేశారని అలాగే రాజకీయంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో రిజర్వేషన్లు కల్పించి ఉన్నత పదవుల్లో ఈరోజు మహిళలను కూర్చోపెట్టిన ఘనత ఒక్క సీఎం జగన్‌కే దక్కిందని తెలిపారు. ఈరోజు మగవారితో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం కావాలంటే అది వైసీపీ పార్టీ తోనే సాధ్యమని అందువల్ల రానున్న ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమం కింద పలువురు విద్యార్ధులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, మాజీ ఎమ్మెల్యే శోభాహైమావతి, కలెక్టర్ సూర్యకుమారి, జీసీసీ చైర్మన్ శోభాస్వాతిరాణి, డీసీసీబీ చైర్మన్ వి.చినరామునాయుడు, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, నియోజకవర్గంలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్‌ఎంపీపీలు, సర్పంచ్, ఎంపీటీసీలు, ఎఎంసి చైర్మన్, వైసీపీ నేతలు, సచివాలయం సిబ్బంది, గృహసారధులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# బంగారమ్మ కాలనీలో 'మా నమ్మకం నువ్వే జగన్'



సాలూరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : సాలూరు పట్టణంలో ఉన్న బంగారమ్మ కాలనీ, రామకాలనీలో వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగపండు అప్పలనాయుడు ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో నిర్వహించగా డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పాల్గొన్నారు. శనివారం ఉదయం సచివాలయ వాలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లతో కలిసి డిప్యూటీ సీఎం కాలనీలో ఉన్న ప్రతి ఇంటివద్దకు వెళ్లి సీఎం జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవని ఆరా తీశారు. ముఖ్యమంత్రి జగన్‌కు మళ్లీ మద్దతు ఇస్తారా వంటి వివరాలను ప్రజలను అడిగి తెలుసుకొని నమోదు చేశారు. అంతేకాకుండా మళ్లీ జగన్మోహన్ రెడ్డి ఆశీర్వదించాలని కోరారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ గిరి రఘు, పాలవలస మధుసూదన్‌రావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

# 'జగనన్నే మా భవిష్యత్' : ప్రచారంలో ఎమ్మెల్యే



బాడంగి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్మోహన్‌రెడ్డి మద్దతుగా నిలవాలని స్థానిక శాసనసభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు కోరారు. శనివారం మండలంలో ముగడ సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గత ప్రభుత్వానికి వైసీపీ ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలను వివరించే కరపత్రాలను పంపిణీ చేసి, గోడ స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పెద్దింటి రామారావు, మండల జేసిఎస్ కన్వీనర్ మరిపి శంకరరావు, సచివాలయ కన్వీనర్ యమల శివప్రసాద్, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శంబంగి



పార్వతీపురం, మే 8 ప్రభాతవార్త : స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శనివారం పార్వతిపురం ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులు పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావుని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ప్రతి సంవత్సరం ఎమ్మెల్యే చేతుల మీదుగా రంజాన్ తోఫా ఇవ్వడం జరుగుతుంది. అలాగే ఈ సంవత్సరం కూడా రంజాన్ తోఫా ఇస్తానని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది. అలాగే షాదీ ఖానా కూడా ఏర్పాటు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు అందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, వైసీపీ సీనియర్ నాయకులు సఫీ, జలాల్, ఇతర పెద్దలు పాల్గొన్నారు.

# జనం నచ్చేలా... జనం మెచ్చేలా జగన్‌పాలన



గరివిడి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : జనం నచ్చేలా... నం మెచ్చేలా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని డిసీసీబీ డైరెక్టర్ కొండపాలెం సచివాలయం వైకాపా కన్వీనర్ శివుకు కాంతారావు అన్నారు. కొండపాలెం మేజర్ (గరివిడి) పంచాయతీ, నాలుగో ప్రాదేశిక నియోజకవర్గం, 15వ వార్డులో జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి పాదయాత్రంగా వలంటీర్ కుచ్చర్లపాటి చైతన్య, ఇతర సచివాలయ ప్రతినిధులతో కలిసి వెళ్ళిన కాంతారావు జగన్ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. జగన్‌పాలనపై నిష్పక్షపాత సర్వే, ప్రజాభిప్రాయాన్ని ఈ సందర్భంగా ఆయన తెలుసుకున్నారు. కాగా కొండపాలెం -4 ప్రాదేశిక సంభ్యులు బొంపల్లి పద్మావతి, వాల్లెశ్రీను, బొంపల్లి వెకంటరావు ఇతర వైకాపా నాయకులు కొండపాలెం పరిధిలో జగనన్న మాభవిష్యత్ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో గృహసారథులు జంపాన రామరాజు, ములగాపు సతీష్, లక్కోజు రమణి, వలంటీర్ చైతన్య పాల్గొన్నారు. జగనన్న మా భవిష్యత్‌కి కొండపాలెంలో సానుకూల స్పందన లబించింది. సంక్షేమ పథకాలు తమ ఇంటి తలుపు తట్టి అందుతున్నాయని లబ్దిదారులు పేర్కొన్నాడంతో గృహసారథులు ఆనందం వ్యక్తం చేశారు.

# నగర సుందరీకరణే ధ్యేయం

## – అభివృద్ధి పనులను ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



విజయనగరం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : నగరంలో వివిధ డివిజన్లలో 52.90 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. నగరంలో పూర్తయిన అభివృద్ధి పనుల ప్రారంభ వారోత్సవాలలో భాగంగా శనివారం 22వ డివిజన్లోని బొద్దు వారి జంక్షన్, 23వ డివిజన్ పరిధిలోని బొండాడ వీధి, 32వ డివిజన్ తోట పాలెం, శిరిడి కాలనీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను ప్రారంభించి ప్రజా వినియోగంలోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు మాట్లాడుతూ నగరంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి వాటిని ప్రారంభోత్సవాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నగర సుందరీకరణే ధ్యేయంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నిర్లక్ష్యానికి గురైన నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న ఆయన ఆశయానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వార్డు పర్యటనలు, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికుల నుండి వచ్చిన వినతులను స్వీకరించి అవి పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తున్నామన్నారు. 22వ డివిజన్ కార్పొరేటర్ భవిరెడ్డి సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తూ ఉంటే, స్థానికంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నగరాభివృద్ధే ద్యేయంగా పాటుపడుతున్నారన్నారు. దీనివల్ల నగరం అభివృద్ధి చెందుతూ కొత్త అందాలను సంతరించుకుంటుందని అన్నారు. శంకుస్థాపనలు చేయడమే కాకుండా ఆయా పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవాలను కూడా చేయడం గర్వంగా ఉందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనా విషయమై ఏ వినతి వచ్చినా వెంటనే పరిష్కరిస్తూ సమస్యలు లేని ప్రాంతాలుగా తీర్చిదిద్దే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, జోనల్ ఇంఛార్జి బోడసింగి ఈశ్వరరావు, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామేశ్వరపు రామారావు, కేదారిశెట్టి వెంకన్న బాబు, డివిజన్ అధ్యక్షులు ఊడి సంతోష్, మాజీ కౌన్సిలర్ జాడె తులసిరావు, ఆకుల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి గిరిజన సంఘాల యత్నం

## – 120 మంది పోలీసులతో మోహరింపు

## – రోడ్డుపైనే నినాదాలు చేసి వెనుదిరిగిన గిరిజనులు





వీరఘట్టం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : వాల్మీకి, బోయలను ఎస్‌టి కులాలలో చేర్చేందుకు తీర్మానించిన వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా శనివారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండలంలోని వండువ గ్రామంలోని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి ఇంటిని ముట్టడించేందుకు విశ్వప్రయత్నం చేశారు. అయితే భారీగా పోలీసులు మోహరింపుతో మెయిన్‌రోడ్డుపైనే అడ్డుకున్నారు. దీంతో గిరిజన సంఘ నేతలు రోడ్డుపైనే ఎమ్మెల్యే కళావతికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బడ్జెట్ సమావేశంలో వాల్మీకి, బోయలను ఎస్‌టి కులాలలో చేర్చేందుకు తీర్మానం చేసి కేంద్రానికి ప్రతిపాదించేటప్పుడు అక్కడే ఉన్న ఎమ్మెల్యే కళావతి ఎందుకు అడ్డు తగలలేదని వారు ప్రశ్నించారు. గిరిజన ఎమ్మెల్యేనని చెప్పుకుంటున్న కళావతి ఎస్‌టిల పక్కన కొమ్ము కాసుకుంటూ కేవలం సిఎం జగన్మోహన్‌రెడ్డి ఏమంటే అదేరీతిగా తలవూపి తందాన తానంటూ వ్యవహరించడం గిరిజనులను మోసం చేయడం కాదా అంటూ వారు ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరించడం సమంజసం కాదని, దశల వారీగా తమ పోరాటాన్ని ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. తక్షణమే ఎస్‌టి కులం నుంచి వాల్మీకి, బోయలను తీర్మానం చేసిన దానిని వెనక్కి తీసుకోవాలన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కూడా ఇదే తరహాలో వ్యవహరిస్తే అప్పట్లో 16 నెలలుగా 45 మండలాల్లో జీపుయాత్రను చేపట్టామని వారు గుర్తు చేశారు. గిరిజనులను దగా చేస్తే దగా పడక మానరనీ వారు హెచ్చరించారు. రాయలసీమలో బిసి ఎలుగా ఉన్న వారిని ఏకంగా ఎస్టీలోకి చేర్చే పెద్ద కుట్ర వైకాపా ప్రభుత్వం చేస్తుందని, దీన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వారు అన్నారు. గిరిజనులకు వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే కళావతి తక్షణమే రాజీనామా చేయాలని, రాయలసీమ కుట్ర రాజకీయాల్లో ఇరుక్కోవద్దంటూ నినాదాలు చేశారు. ఉదయం 6 గంటల నుంచే వండువ జంక్షన్, ఎమ్మెల్యే ఇంటి వద్ద పెద్దఎత్తున పోలీసులు మోహరించారు. గిరిజన సంఘ నేతలను అడ్డుకున్నారు. డిఎస్‌పి జివి.కృష్ణారావు, సిఐ కళాధర్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. మెమోరాండం ఇచ్చి వెళ్లండి అంటూ పోలీసులు చెప్పినా మెమోరాండం ఏమీ లేదంటూ సంఘ నేతలు స్పష్టం చేసినప్పటికీ పోలీసులు అనుమతించలేదు. ఈ కార్యక్రమంలో గిరిజన నేతలు బిడ్డిక అప్పారావు, ఎం.తిరుపతిరావు, ఎం.లక్ష్మణరావు, కొండగొర్రి భాస్కరరావు, ఆరిక గంగాధర్, జీలకర్ర సుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన ఆసరా సంబరాలు



మెరకముడిదాం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా డ్వాక్రా అక్కాచెల్లమ్మలకు మూడోవిడత ఆసరా చెక్కులను రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అధిక సంఖ్యలో లబ్దిదారులు, నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో మెరకముడిదాం రావంతో ఆసరా సంబరాలు అంబరాన్ని అంటినట్లయింది. కిక్కిరిసిన జన సందోహం మధ్య మంత్రి బొత్స మాట్లాడుతూ నూటికి నూరు శాతం మా పార్టీ మ్యానోఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చడం జరిగిందని, నవరత్నాలు పేదలు జీవితాల్లో వెలుగును నింపాయని అన్నారు. ప్రతి ఒక్క పేదవాడు ఈ రోజు ఆనందంగా ఉన్నాడంటే మన ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే అని అన్నారు. ప్రతిపక్షాలు దుష్ప్రచారంతో గద్దెనెక్కాలని బావిస్తున్నామని ప్రతి ఒక్క లబ్దిదారుడు ఈ విషయాన్ని గమనించాలని, ఎన్నికల్లో మరోసారి గుణపాఠం చెప్పాలని కార్యకర్తల నుద్దేశించి అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందితేనే వచ్చే సార్వత్రిక ఎన్నికలల్లో ఓటేయండని సాక్షాత్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంటున్నారంటే ప్రజలు అర్థం చేసుకోవాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్, మాజీ జడ్పీటీసీ కోట్ల విశ్వేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు తాడ్డి వేణుగోపాలరావు, మండల అధ్యక్షులు తాడ్డి కృష్ణవేణి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ శిరువూరి రమణరాజు, వైఎస్సార్‌సిపి నాయకులు కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, బూర్లె నరేష్‌కుమార్, తాడ్డి చంద్రశేఖర్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
ఆదివారం, 09 ఏప్రిల్ 2023

# మద్యనిషేదంపై మడమ తిప్పిన సీఎం జగన్

## – టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు వనజాక్షి విమర్శ



నెల్లిమర్ల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అమ్మకం చేస్తున్న కల్తీ మద్యంతో మహిళల మాంగల్యాలు తెగిపోతున్నాయని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల ముందు మద్య నిషేదం చేస్తామని, బెల్ట్ షాపులు ఎత్తివేస్తామని ప్రగల్బాలు పలికిన జగన్ అధికారంలోనికి వచ్చిన తర్వాత మరింత పెంచి ప్రజల చెవుల్లో పూలు పెట్టారని ఆమె ఆరోపించారు. ఏనాడూ జనాలకు తెలియని నకలీ, కల్తీ బ్రాండ్‌లను అమ్మకం చేసి ప్రజలతో, ప్రధానంగా మందుబాబుల జీవితాలతో ఆటలాడుతున్నారని మండిపడ్డారు. నాసిరకం మద్యం గ్రామాల్లో ఏరులై పారుతున్నదని వనజాక్షి విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం జిల్లా కార్యదర్శి లెంక హైమావతి, నగర పంచాయతీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ కార్యదర్శి చీకటి సుహాసిని, నియోజక వర్గ కమిటి ప్రధాన కార్యదర్శి కోట్ల సునీత, నగరపంచాయితీ మహిళా కమిటి అధ్యక్షురాలు రెడ్డి సంతోషి కుమారి, కౌన్సిలర్లు నరవ రామలక్ష్మి, మండల ముడిమంచి లక్ష్మి, మహిళా కమిటి అధ్యక్షురాలు ఎడ్ల లక్ష్మి, పార్టీ నాయకురాళ్లు ఈపు మీనాక్షి, కాళ్ల సత్యవతి, పొడుగు కృష్ణవేణి, మద్దు ఆదిలక్ష్మి, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బోయ వాల్మీలకు ఎస్‌టిలో కలపొద్దు

## ఎమ్మెల్యే పుష్పశ్రీవాణికి వినతి



కురుపాం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : బోయ, వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దంటూ గిరిజన జేఏసీ నాయకులు నిరసిస్తూ చినమే రంగిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. శనివారం చినమేరంగిలో ర్యాలీ అనంతరం ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. అసెంబ్లీలో బోయ ,వాల్మీకీలను ఎస్టీల్లో చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు మండంగి రమణ, కురుపాం టిడిపి ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరి, టిడిపి సీనియర్ నాయకులు బిడ్డిక పద్మావతి, వెంపటాపు భారతి, మండంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఏ విధమైన సంఘటనలు జరగకుండా సిఐ సత్యనారాయణ, ఎస్‌ఐల ముందు జాగ్రత్తలు తీసుకున్నారు.

# జగన్ పాలనలో అంతా అభివృద్ధి



దత్తిరాజేరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : జగన్ పరిపాలనలో నాలుగేళ్లంతా సంక్షేమం, అభివృద్ధి జరిగిందని జెసిఎస్ కన్వీనర్ మహాదేవ ఫణీంద్ర అన్నారు. మండలంలో పాచలవలస గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని సచివాలయం కన్వీనర్ గృహ సారథలు వాలంటీర్లు కలిపి ఇంటింటికి వెళ్లి. ఐదు ప్రశ్నలతో కూడిన ప్రజల అభిప్రాయాలను సేకరించి ప్రతి గడప దగ్గర కుటుంబతో మాట్లాడి స్టిక్కర్. ఫోన్ స్టిక్కర్ అతికించారు. జగన్మోహన్ రెడ్డి చేసిన పనులు మీకు ఇష్టమా కాదా తెలియజేయాలని ప్రజలను అడిగారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజల ద్వారా తెలుసుకుంటున్నారు. ప్రతి కుటుంబాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదుకుంటూ కులమత బేధాలు లేకుండా అందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ముఖ్యంగా మహిళలకు డ్వాక్రా రుణమాఫీ సున్నా వడ్డీ, ఆశ్రా, చేయూత, అమ్మఒడి వంటి మహిళలకు అధిక ప్రాధాన్యతనిచ్చి ఆదుకుంటున్న జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకుడు, సమళ వెంకటప్పలనాయుడు. పాలూరు అప్పారావు జిల్లాటెలికం. మెంబరు. చిరంజీవి. సింహాచలం. గృహ సారథులు వాలంటరీలు పాల్గొన్నారు.

# మంత్రి బొత్స సమక్షంలోనే వర్గవిభేధాలు



శృంగవరపుకోట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ఎస్.కోట వైసీపీపార్టీలో వర్గవిభేధాలు తారాస్థాయికి చేరుకున్నాయి. శనివారం ఎస్.కోటలోని జరిగిన వైఎస్సార్ ఆసరా సంబరాల్లో పాల్గొన్న మంత్రి బొత్స సమక్షంలోనే ఈవర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి. సమావేశంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు ప్రసంగిస్తున్న సమయంలో ఎమ్మెల్సీ రఘురాజు వర్గీయులు లేచి నువ్వు మాకు నీతులు చెప్పనవసరంలేదంటూ ఎమ్మెల్యే కడుబండి ప్రసంగానికి అడ్డుతగిలారు. ఇక సమావేశం అనంతరం మంత్రి బొత్స కాన్వాయ్ వద్దకు ఎమ్మెల్యే కడుబండి వర్గీయులు వెళ్లి పార్టీలో మాకు విలువ లేకుండా పోతుందని, పార్టీ కోసం కష్ట పడుతున్నామని ఎమ్మెల్సీ వర్గీయులకే పనులు జరుగుతున్నాయని మంత్రి బొత్స దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంత్రి బొత్స ఎమ్మెల్యే కడుబండి వర్గీయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ ఇలాంటి విషయాలు మాట్లాడతారా ఇది సమయమేనా ఏదైనా సమస్యలు ఉంటే విజయనగరం వచ్చి మాట్లాడండి ఇక్కడ ఏం జరుగుతుందో అంతా నాకు తెలుసు మీరేం నాకు చెప్పవలసిన పనిలేదంటూ మంత్రి బొత్స మండిపడ్డారు. ఇప్పటివరకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లమధ్య చోటుచేసుకున్న వర్గవిభేధాలు గురించి చాటుమాటున చూసాం విన్నాం. మరి ఇప్పుడు మంత్రి బొత్స సమక్షంలోనే వీరిద్దరి మధ్య వర్గ విభేదాలు బహిరంగంగానే చోటుచేసుకున్నాయంటే మరి ముున్ముందు ఎస్.కోట వైసీపీలో ఈ వర్గవిభేదాలు ఏస్థాయికి చేరుకుంటాయో వేచి చూడాల్సిందే.

# వాటేన్ ఐడియా..! జీవితాన్నే మార్చేస్తుందా..?

## – ఇది పికె ఐడియానా..

## – ఇంకెవరి బుర్రలోనైనా పుట్టిందా..

## – మొత్తానికి పెద్ద ప్లానే..

విజయనగరం, ఏప్రిల్ 8 (ప్రభాత వార్త) : రాష్ట్రంలో ప్రభుత్వం తరపున సర్వే జరుగుతోంది.. మా నమ్మకం నువ్వే జగన్.. ఈ పేరిట వాలంటీర్లు ఇంటింటికీ వచ్చి అడుగుతున్న ప్రశ్నలు.. రేపు ఎన్నికల్లో మీరు ఎవరికి ఓటు వెయ్యబోతున్నారు.. అన్నట్టు వినిపిస్తున్నాయి. వాస్తవానికి ఇది ప్రభుత్వం తరపున ప్రజల ఖర్చుతో జరుగుతున్న సర్వే.. కాని పార్టీకి అనుకూలంగా జరుగుతున్న ప్రీ పోల్ సర్వేలా ఉందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. కొందరైతే బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారు. ఔను మరి.. ఆ సర్వేలో ప్రశ్నలు అలా ఉన్నాయి. జగనన్న ప్రభుత్వం పథకాలు అందుతున్నాయా.. అకౌంట్లలో సొమ్ములు పడిపోతున్నాయా.. వంటి నాలుగు ప్రశ్నల తర్వాత అసలు ప్రశ్న.. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్న ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నారా.. ఇంతకీ మీరు జగనన్నకి ఓటు వేస్తున్నారా లేదా.. అని అడిగినట్టేగా.. ఈ ప్రశ్నకు జనం మొహాలు తెల్లబోతున్నాయి. ఏం చెప్పాలో... చెబితే ఏమవుతుందో అని ఒకరి మొహాలు ఒకరు చూసుకునే పరిస్థితులు.. పైగా ఫోన్ నంబర్ అడిగి మరీ ప్రశ్నలు సంధిస్తున్నారు. మళ్లీ జగనన్న ప్రభుత్వం రావాలని అనుకోవడం లేదని చెబితే ఇంకేమైనా ఉందా.. పథకాలకు కత్తెర పడిపోదా.. మొత్తానికి ఈ సర్వే వెనక సర్కార్ పరిస్థితి ఎలా ఉందన్న ఆరాతో పాటు అనుకూలంగా చెప్పకపోతే జాగ్రత్త సుమా అనే హెచ్చరిక పరోక్షంగా ఉన్నట్టేనని జనం చెవులు కొరుక్కుంటున్నారు!




కొసమెరుపు : ఈ తతంగం అంతా పూర్తయ్యాక జగన్ బొమ్మ ఉన్న స్టిక్కర్ బయటికి తీసి మీ ఇంటికి అంటించమంటారా అని అడుగుతున్నారు. మళ్లీ ఇరకాటమే.. వద్దంటే ఏం జరిగిద్దోనని.. ఇప్పటికే కరెంటు పోతూ ఉక్కిరిబిక్కిరి.. ఇప్పుడు ఫ్యానుతో ఇదో రకం కిరికిరి..!

## జనసేన ప్రజా చైతన్యయాత్ర



రామభద్రపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : జనసేన ప్రజాచైతన్య యాత్రలో భాగంగా 2వ రోజు మండలంలోని మిర్తివలస గ్రామంలో, వైసీపీ విముక్తి ఆంధ్ర ప్రదేశ్ దిశగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మిర్తివలస జనసైనికులు, బొబ్బిలి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ గిరడ అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ సర్కార్‌లో యువతకు నిలువునా మోసం

### – టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సంధ్యారాణి



సాలూరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : జగన్మోహన్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ అని సీఎం అయిన తరువాత మాట తప్పారని, అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని నిరుద్యోగ యువతను నిలువునా మోసం చేశారని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురు జి.సంధ్యా రాణి విమర్శించారు. శనివారం ఉదయం ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేవని , కొత్తగా రాష్ట్రానికి పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ప్రభుత్వం నుండి సహకారం లేక యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన చెందారు. అంతేకాకుండా ఉపాధి, ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి చెప్పారన్నారు. అలాగే సీఎంఐఇ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 ఏప్రిల్ నాటికి 4.0 శాతం ఉన్న నిరుద్యోగిత శాతం 2022 డిసెంబర్ నాటికి 7.7 శాతానికి పెరిగిందని స్పష్టం చేశారు.

## మద్యం నిషేధం ఎక్కడ!



వంగర, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : అధికారం వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌లో మద్యం నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి, ఎన్నికల్లో గెలిచిన ముఖ్యమంత్రి జగన్ నేడు గల్లిగల్లికి మద్యం షాపులు వెలుస్తున్నాయని టీడీపీ పార్టీ రాజాం నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షురాలు గంట పద్మ విమర్శలు గుప్పించారు. శనివారం ఆమె మెట్ట మగ్గూరు గ్రామంలో విలేకర్లతో మాట్లాడారు. గ్రామ,గ్రామాన బెల్టుషాపులు లేని గ్రామాలు రాష్ట్రంలో లేవని, మద్యాంధ్రప్రదేశ్‌గా ఈ రాష్ట్రాన్ని తీర్చిదిద్దారని ఆమె మండి పడ్డారు. రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిసారించకుండా మద్యం షాపులు పైనే దృష్టి సారిస్తున్నారని ఆమె తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి మహిళకు మోసం చేసే తీరు ఇది కాదానని ఆమె ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఈ రాష్ట్రంలో మహిళలకు ఆర్థిక ఆదుకుంటానని అధికారంలోకి వచ్చిన వెంటనే మద్య పానం నిషేధం చేస్తానని పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఏమైయాయో చెప్పాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు. మాట తప్పను మడం తిప్పను అని చెప్పిన జగన్ రెడ్డి అసెంబ్లీలో మాట తప్పారని విరుచుకుపడ్డారు.

## భూదేవి పేటలో ఉత్సాహంగా 'గడపగడపకు'



గజపతినగరం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : మండలంలోని పాత బగ్గాం సచివాలయ పరిధిలో గల భూదేవిపేట గ్రామంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం చేపట్టారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహంగా సాగింది. ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ తమకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రభుత్వం పనితీరు ఎంతో బాగుందని సమాధానం ఇవ్వడంతో ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ఇంకా సమస్యలు ఏమైనా ఉంటే ,తన దృష్టికి తీసుకు రావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు ,ఎంపీపీ జ్ఞాన దీపిక మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, జేసిఎస్ చైర్మన్ కనకల సుబ్రహ్మణ్యం, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, వైకాపా నాయకులు మండల సురేష్, బెల్లాన త్రినాధలు రావు, గేదెల జగదీశ్వరరావు, వ్యవసాయ సలహామండలి చైర్మన్, సామంతుల పైడిరాజు, మాజీ ఎ.ఎం.సి చైర్మన్ పల్లి సంజీవరావు పాల్గొన్నారు.

## రాజాంలో భూ బకాసురులు!



రాజాం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : భూమిరేట్లకు రెక్కలు రావడంతో రాజాం పట్టణంలో భూ బకాసురులు రాజ్యమేలుతున్నారు. ఈ ప్రాంతమంతా ఈ మధ్యకాలంలోనే అభివృద్ధి చెందుతూ వస్తోంది కాబట్టి ఈ ప్రాంతంపై రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల కన్ను పడింది. రాజాంలో స్మశానవాటిక భూముల నుంచి మొదలుకొని దేవుడు మాన్యాలు, చెరువులు, ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు ఆ ప్రాంతం రాత్రికి రాత్రే కబ్జా చేస్తున్నారు. ఇలా కబ్జా చేసిన భూములను తప్పుడు సర్వే సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించి బేరానికి పెడుతున్నారు. ఇదంతా చూస్తున్న రెవెన్యూ యంత్రంగానీ, మున్సిపల్ అధికారులు గానీ, దేవాదాయ శాఖాధికారులు గానీ వీరిపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. తక్షణమే పైఅధికారులు స్పందించి భూ కబ్జాదారులపై ఉక్కుపాదం మోపాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

# ఎస్.కోట వైసీపీలో ముదురుతున్న విభేదాలు

## – ఎమ్మెల్యే కడుబండిపై అసమ్మతి సెగ, పిర్యాదుల వెల్లువ – కడుబండికి టిక్కెట్ ఇస్తే ఓటమి తప్పదు



శృంగవరపుకోట, ఏప్రిల్ 8 (ప్రభాత వార్త) : ఎస్.కోట నియోజకవర్గ వైసీపీ పార్టీకి సంబంధించి ఎమ్మెల్యే కడుబండిపై మరో అసమ్మతి సెగ తారాస్థాయికి చేరుకుంది. గత రెండేళ్లుగా ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజుల మధ్య వర్గ విభేదాలు పోటు చేసు కున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే జిల్లాలో వీరిద్దరి మధ్య వర్గ విభేదాలకు స్వస్తి పలికారు. కానీ బయట ప్రచారానికి వీరిద్దరూ ఒక్కటే. పార్టీ సమావేశాలలో కలిసిపోవడం, మాట్లాడుకోవడం అన్నీ జరుగుతున్నాయి. మరి లోలోపల వీరిద్దరి మధ్య వర్గ విభేదాలు ఉన్నాయా లేదా అనే విషయం వాళ్లిద్దరికే తెలియాల్సి ఉంది. అయితే వీరిద్దరి మధ్య వర్గ విభేదాలు ఇప్పటివరకు వ్యక్తిగతంగా లేదా పార్టీ పరంగా ఉన్నాయో లేదో అనే విషయాన్ని పక్కన పెడితే.. మరి ఇప్పుడు నియోజకవర్గంలోనే ఎమ్మెల్యే కడుబండిపై మరో అసమ్మతి సెగ చాపకింద నీరులా తయారైంది. ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండిపై అసమ్మతి సెగ బహిర్గతమైంది. ఎమ్మెల్యే కడుబండి సొంత పార్టీ నేతలను, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని, పార్టీ సమా వేశాలకు పిలవడం లేదని, కక్ష సాదింపులు, వేధింపులకు గురిచేస్తున్నారని, ఆయన కొంతమందికే కాపుగాస్తున్నారని అసమ్మతి నేతల నుంచి వాదనలు గట్టిగానే వినిపిస్తున్నాయి.

అంతేకాకుండా గత నెలరోజుల క్రితం లక్కవరపుకోటలోని పార్టీ సీనియర్ నేతలు కూరకుల సూర్యారావు(సూరితాత) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడుబండిపై నియోజకవర్గ స్థాయిలో సుమారు రెండు వేల మంది అసమ్మతి నేతలు, కార్యకర్తలతో అసమ్మతి సభ ఏర్పాటు చేశారు. ఇక ఎమ్మెల్యేతో తాడోపేడో తేల్చుకుందామని అసమ్మతి నేతలు, కార్యకర్తలు తీర్మానించుకున్నారు. అయితే ఈ విషయం తెలుసుకున్న ఉత్తరాంధ్ర వైసీపీ కన్వీనర్, టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి వెంటనే ఎమ్మెల్సీ రఘురాజును పంపించి అసమ్మతి సభను నిలిపివేశారు. అప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఇలాంటి గొడవలు వల్ల పార్టీకి, ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రభావం పడి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఎమ్మెల్సీ ఎన్నికల తరువాత ఈ విషయంపై చర్చించుకుందామని, అంతవరకు ఎలాంటి వివాదాలు, సభలు నిర్వహించవద్దని వై.వి.సుబ్బారెడ్డి ఆదేశించినట్లు అప్పటి సమాచారం. మరి ఎమ్మెల్సీ ఎన్నికలలు జరిగిపోయాయి. ఇంకా ఈ విషయంపై వై.వి.సుబ్బారెడ్డి అసమ్మతి నేతలు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయకపోవడంతో నియోజకవర్గంలోని అసమ్మతి నేతలందరూ శుక్రవారం విశాఖలోని వై.వి.సుబ్బారెడ్డిని కలుసుకున్నట్లు సమాచారం.

**ఎమ్మెల్యే కడుబండిపై పిర్యాదుల వెల్లువ :**

ఎమ్మెల్యే కడుబండి నియోజకవర్గంలో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలను పట్టించుకో వడం లేదని, ఎటువంటి సమాచారం లేకుండా సమావేశాలు, సభలు నిర్వహిస్తు న్నారని, భూఆక్రమణలకు, సెటిల్మెంట్‌లకు పాల్పడుతున్నారని, మళ్లీ కడుబండికి టిక్కెట్ ఇస్తే ఓటమి తప్పదని వై.వి.సుబ్బారెడ్డికి వివరించినట్లు తెలుస్తోంది. ఆయనతో కలిసి పనిచేయడం కష్టమని, నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడుబండికు పూర్తిగా వ్యతిరేకత ఉందని పలువురు అసమ్మతి నేతలు వై.వి.సుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్ళారని సమాచారం. ఈ విషయాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి కూడా తీసుకెళ్ళినట్లు తెలుస్తుంది. మొత్తం మీద ఎమ్మెల్యే కడుబండిపై అసమ్మతి నేతలు వై.వి.సుబ్బారెడ్డికి గట్టిగానే ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. ఏది ఏమైనా ఎమ్మెల్యే కడుబండిపై ఎస్.కోట నియోజకవర్గంలో రోజురోజుకు అసమ్మతి సెగ పెరుగుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇక ఎన్నికల సమయం దగ్గర పడుతుంది. మరి మున్ముందు ఈ అసమ్మతి సెగ ఏ స్థాయికి చేరుకుంటుందో వేచి చూడాల్సిందే.


यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India | आंध्रा Andhra | कार्पोरेशन Corporation

# యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## అసెట్ రికవరీ బ్రాంచి

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792/82, మొబైల్ : 93245 17291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

## స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన / చార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **తేది. 26-04-2023**న **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి, ఋణగ్రహీత / హామీదారులకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ అస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.

**(1) ఋణగ్రహీత పేరు : మెసర్స్ శ్రీ అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్,** ప్రొప్రయిటర్ శ్రీ ద్వారంపూడి సాయిష్ రెడ్డి, కుబేర్ మానుఫ్యాక్చరింగ్, ఎస్ నెం. 90/1, 93/1, రాంపురం, పెందుర్తి, విశాఖపట్నం. **(2) శ్రీమతి లక్ష్మీ భాయి ద్వారంపూడి,** భర్త లేటు సత్యనారాయణ రెడ్డి, ఫ్లాట్ నెం. 102, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి అపార్ట్‌మెంట్, వాయుపుత్ర లేఅవుట్, బక్కన్నపాలెం, మధురవాడ, విశాఖపట్నం

**తేది. 31-03-2021 నాటికి బకాయి మొత్తం : రూ॥ 1,51,82,755.49 పై॥లు (అక్షరములా ఒక కోటి యాభై ఒక్క లక్షల ఎనభై రెండు వేల ఏడు వందల యాభై ఐదు రూపాయల నలభై తొమ్మిది పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు**

**స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం. 1 :** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, జరజపుపేట, తాజ్‌బాబ్‌నగర్ లేఅవుట్, ఎస్ నెం. 94/34పి, 94/36పి, 94/37పి, ఫ్లాట్ నెం. 533, 543, 535, 536, 538, 539, 540, 541, 546, 547, 548, రావిచెట్టు వీధి, వార్డు నెం. 1, బ్లాక్ నెం. 1 కలిగిన 1222.21 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి.

**రిజర్వుధర : రూ॥ 33,00,000/- (అక్షరములా ముప్పై మూడు లక్షలు మాత్రమే)**
**ధరావత్తు : రూ॥ 3,30,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై వేలు మాత్రమే)**
**బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 40,000/- (అక్షరములా నలభై వేలు మాత్రమే)**

**ఆస్తి నెం. 2 :** విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, జరజపుపేట, తాజ్‌బాబ్‌నగర్ లేఅవుట్, ఎస్ నెం. 94/34పి, 94/38పి, 94/39పి, ప్లాట్ నెం. 543, 544, 545, 553, 554, 555, 559, 560, 572, రావిచెట్టు వీధి, వార్డు నెం. 1, బ్లాక్ నెం. 1 కలిగిన 1111.11 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి.

**రిజర్వుధర : రూ॥ 30,00,000/- (అక్షరములా ముప్పై లక్షలు మాత్రమే)**
**ధరావత్తు : రూ॥ 3,00,000/- (అక్షరములా మూడు లక్షలు మాత్రమే)**
**బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 40,000/- (అక్షరములా నలభై వేలు మాత్రమే)**

**(2) ఋణగ్రహీత పేరు : (1) మెసర్స్ Arar స్టీల్స్,** ప్రొప్రయిటర్ : **శ్రీ కొల్లి రాజేష్, కుమారి చిన్నారి శ్రీరమ్య, శ్రీ వట్టికూటి పార్థసారథి,** డి.నెం. 45-58-18-1/10, ఫ్లాట్ నెం.302, రాజేశ్వరి ప్లాజా, నరసింహనగర్, విశాఖపట్నం-530016, **పార్టనర్ : శ్రీ కొల్లి రాజేష్,** డి.నెం.8-3-8, ఫ్లాట్ నెం.4, సాయిరామకృష్ణ ఎన్‌క్లేవ్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017, **పార్టనర్ : కుమారి శ్రీరమ్య,** డి.నెం.8-3-8, ఫ్లాట్ నెం.4, సాయిరామకృష్ణ ఎన్‌క్లేవ్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017, **పార్టనర్ : శ్రీ వట్టికూటి పార్థసారథి,** డి.నెం. 10-58/5, జి-5, డిఎస్ఆర్ మెరైన్, విశాలాక్షినగర్, విశాఖపట్నం-530040

**తేది. 28-02-2023 నాటికి బకాయి మొత్తం : రూ॥ 3,81,48,280.44 పై॥లు (అక్షరములా మూడు కోట్ల ఎనభై ఒక్క లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల ఎనభై రూపాయల నలభై పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు**

**స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.1 :** విశాఖపట్నం, వాల్తేరు వార్డు, ప్రకాష్‌రావుపేట, టి.యస్ నెం. 1147 & 1148, డోర్ నెం. 29-2-16/1 కలిగిన 400 చ॥గ॥ల విస్తీర్ణం (డాక్యుమెంట్ ప్రకారం) 288.12 చ॥గ॥లు (రోడ్డు విస్తరణ ప్రాంతాన్ని తీసివేసిన తరువాత భౌతిక ధృవీకరణ ప్రకారం) వట్టికూటి కమర్షియల్ కాంప్లెక్స్, స్టిల్ట్ ఫ్లోర్, గ్రౌండ్ ఫ్లోర్ మరియు 2 పై అంతస్తులు.

**రిజర్వుధర : రూ॥ 3,03,00,000/- (అక్షరములా మూడు కోట్ల మూడు లక్షలు మాత్రమే)**
**ధరావత్తు : రూ॥ 30,30,000/- (అక్షరములా ముప్పై లక్షల ముప్పై వేలు మాత్రమే)**
**బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 3,00,000/- (అక్షరములా మూడు లక్షలు మాత్రమే)**

**ఆస్తి నెం.2 : గిఫ్టు డీడ్ దస్తావేజు నెం. 2896/2014, తేది. 18-06-2014 & సవరించిన దస్తావేజు నెం. 3219/2014, తేది. 02-07-2014,** విజయగరం-535001, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, ఎమ్‌సి వార్డు నెం.8, సంతపేట సౌత్ వార్డు భాగం, ఎస్ నెం. 1044, పి.డబ్ల్యు మార్కెట్ (ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మార్కెట్) డి.నెం.8-2-33సి-సిఎమ్ఆర్-అనియన్స్, గ్రౌండ్‌ఫ్లోర్‌లో 875 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి కమర్షియల్ భవనం శ్రీమతి చిన్నారి శ్రీరమ్య గారికి చెందినది. దస్తావేజు & భౌతిక పరిశీలన ప్రకారం భూమి విస్తీర్ణం 107.76 చ॥గ॥లు.

**రిజర్వుధర : రూ॥ 54,00,000/- (అక్షరములా యాభై నాలుగు లక్షలు మాత్రమే)**
**ధరావత్తు : రూ॥ 5,40,000/- (అక్షరములా ఐదు లక్షల నలభై వేలు మాత్రమే)**
**బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 54,000/- (అక్షరములా యాభై నాలుగు వేలు మాత్రమే)**

**(3) ఋణగ్రహీత పేరు : (1) మెసర్స్ 4 ఎస్ ఫర్నూనర్స్ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్,** ఫ్లాట్ నెం. 401, భరత్ టవర్స్, 5వ లైను, ద్వారకానగర్, విశాఖపట్నం. **(2) శ్రీ ముకెళ్ళ అశోక్ కుమార్ దొర,** తండ్రి శివప్రసాద్ దొర, ఫ్లాట్ నెం. 159, రోడ్డు నెం. 6ఎ, శ్రీ వెంకట దుర్గానిలయం, తిరుముల నగర్, వడ్లపూడి, దువ్వాడ, విశాఖపట్నం-46. **(3) శ్రీ పాటి శివసత్యనారాయణ,** డోర్ నెం. 49-26-3, సాయి సుందర్ రెసిడెన్సీ, మధురానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016

**తేది. 31-03-2023 నాటికి బకాయి మొత్తం : రూ॥ 2,84,12,197/- (అక్షరములా రెండు కోట్ల ఎనభై నాలుగు లక్షల పన్నెండు వేల నూట తొంభై ఏడు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు**

**స్థిరాస్తి వివరములు :**

| స్థిరాస్తి వివరములు | రిజర్వుధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
|---|---|
| (1) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, ఎస్.నెం. 96/28, 96/34 మరియు 96/35లలో ప్లాట్ నెం. 526 కలిగిన 213.55 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : లే అవుట్ రోడ్డు, పడమర : ఖాళీ ప్రదేశం, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 527. | **రిజర్వుధర : రూ॥ 4,90,500/-** (అక్షరములా నాలుగు లక్షల తొంబై వేల ఐదు వందలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 49,050/-** (అక్షరములా నలభై తొమ్మిది వేల యాభై వేలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 5,000/-** (అక్షరములా ఐదు వేలు మాత్రమే) |
| (2) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, ఎస్.నెం. 96/29, 96/33 మరియు 96/34లలో ప్లాట్ నెం. 527 కలిగిన 213.55 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : లే అవుట్ రోడ్డు, పడమర : ఖాళీ ప్రదేశం, ఉత్తరం : ప్లాట్ నెం. 526, దక్షిణం : ప్లాట్ నెం. 528. | **రిజర్వుధర : రూ॥ 4,90,500/-** (అక్షరములా నాలుగు లక్షల తొంబై వేల ఐదు వందలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 49,050/-** (అక్షరములా నలభై తొమ్మిది వేల యాభై వేలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 5,000/-** (అక్షరములా ఐదు వేలు మాత్రమే) |
| (3) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, ఎస్.నెం. 96/29, 96/32, 96/33, 96/35 మరియు 96/38లలోని ప్లాట్ నెం. 528 (తూర్పు వైపున) కలిగిన 528.55 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : లే అవుట్ రోడ్డు, పడమర : ప్లాట్ నెం. 528 (పడమర వైపు) స్థలం, ఉత్తరం : ప్లాట్ నెం. 527, దక్షిణం : ఇతరుల భూమి. | **రిజర్వుధర : రూ॥ 12,13,500/-** (అక్షరములా పన్నెండు లక్షల పదమూడు వేల ఐదు వందల రూపాయల మాత్రమే) **ధరావత్తు : రూ॥ 1,21,350/-** (అక్షరములా ఒక లక్షా ఇరవై ఒక్క వేల మూడు వందల యాభై మాత్రమే) **బిడ్ పెంపుదల : 15,000/-** (అక్షరములా పదిహేను వేల రూపాయలు మాత్రమే) |
| (4) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, ఎస్.నెం. 96/29, 96/32, 96/33, 96/35 మరియు 96/38లలో ప్లాట్ నెం. 528 (పడమర వైపు) 255.55 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం. 528 (దక్షిణం వైపు) 71.52 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : లే అవుట్ రోడ్డు, పడమర : ప్లాట్ నెం. 524, ఉత్తరం : ప్లాట్ నెం. 527 మరియు ఖాళీ స్థలం, దక్షిణం : ఇతరుల భూమి. | **రిజర్వుధర : రూ॥ 7,51,000/-** (అక్షరములా ఏడు లక్షల యాభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 75,100/-** (అక్షరములా డెబ్బై ఐదు వేల ఒక్క వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 10,000/-** (అక్షరములా పది వేల రూపాయలు మాత్రమే) |
| (5) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, ఎస్.నెం. 96/5లో ప్లాట్ నెం. 500 కలిగిన 342.27 చ॥గ॥లు స్థలం. **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 499, పడమర : ప్లాట్ నెం. 501, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 509. | **రిజర్వుధర : రూ॥ 7,86,000/-** (అక్షరములా ఏడు లక్షల ఎనభై ఆరు వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 78,600/-** (అక్షరములా డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 10,000/-** (అక్షరములా పది వేల రూపాయలు మాత్రమే) |
| (6) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, ఎస్.నెం. 96/6లో ప్లాట్ నెం. 509 కలిగిన 258.80 చ॥గ॥లు స్థలం. **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 510, పడమర : ప్లాట్ నెం. 508, ఉత్తరం : ప్లాట్ నెం. 500, దక్షిణం : లే అవుట్ రోడ్డు. | **రిజర్వుధర : రూ॥ 5,94,000/-** (అక్షరములా ఐదు లక్షల తొంబై నాలుగు వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 59,400/-** (అక్షరములా యాభై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 10,000/-** (అక్షరములా పది వేల రూపాయలు మాత్రమే) |
| (7) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, ఎస్.నెం. 96/6లో ప్లాట్ నెం. 461 కలిగిన 111.11 చ॥గ॥లు స్థలం. **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 462, పడమర : ప్లాట్ నెం. 460, ఉత్తరం : ప్లాట్ నెం. 448, దక్షిణం : లే అవుట్ రోడ్డు. | **రిజర్వుధర : రూ॥ 2,55,000/-** (అక్షరములా రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 25,550/-** (అక్షరములా ఇరవై ఐదు వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 5,000/-** (అక్షరములా ఐదు వేల రూపాయలు మాత్రమే) |
| (8) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, ఎస్.నెం. 96/12లో ప్లాట్ నెం. 463 కలిగిన 127.55 చ॥గ॥లు స్థలం. **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 464, పడమర : ప్లాట్ నెం. 462, ఉత్తరం : ప్లాట్ నెం. 446, దక్షిణం : లే అవుట్ రోడ్డు. | **రిజర్వుధర : రూ॥ 2,93,000/-** (అక్షరములా రెండు లక్షల తొంబై మూడు వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 29,300/-** (అక్షరములా ఇరవై తొమ్మిది వేల మూడు వందల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 5,000/-** (అక్షరములా ఐదు వేల రూపాయలు మాత్రమే) |
| (9) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, ఎస్.నెం. 96/14లో ప్లాట్ నెం. 464 కలిగిన 104.77 చ॥గ॥లు స్థలం. హద్దులు : తూర్పు : లే అవుట్ రోడ్డు, పడమర : ప్లాట్ నెం. 463, ఉత్తరం : ప్లాట్ నెం. 445, దక్షిణం : లే అవుట్ రోడ్డు. | **రిజర్వుధర : రూ॥ 2,41,000/-** (అక్షరములా రెండు లక్షల నలభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 24,100/-** (అక్షరములా ఇరవై నాలుగు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 5,000/-** (అక్షరములా ఐదు వేల రూపాయలు మాత్రమే) |

**(4) ఋణగ్రహీత పేరు : (1) మెసర్స్ హారిక ఇంజనీర్స్, ప్రొప్రైటర్ శ్రీ కల్లేపల్లి సూర్యప్రకాష్,** ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, సాయి సుబుధి అపార్ట్‌మెంట్స్, బక్కన్నపాలెం, పి.యమ్.పాలెం, విశాఖపట్నం-530041. **(2) శ్రీ కల్లేపల్లి సూర్యప్రకాష్,** తండ్రి వెంకటనూకరాజు, ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, సాయి సుబుధి అపార్ట్‌మెంట్స్, బక్కన్నపాలెం, పి.యమ్.పాలెం, విశాఖపట్నం-530041. **(3) శ్రీ యెల్లా సుబ్బారావు,** తండ్రి రాధాకృష్ణ, ఫ్లాట్ నెం.ఇ-8, సాయిప్రియా గార్డెన్స్, క్రాంతి క్లాసిక్, చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం-530048.

**తేది. 31-03-2023 నాటికి బకాయి మొత్తం : రూ॥ 1,09,51,077.33 పై॥లు (అక్షరములా ఒక కోటి తొమ్మిది లక్షల యాభై ఒక్క వేల డెబ్బై ఏడు రూపాయల ముప్పై మూడు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు నిమిత్తం.**

**స్థిరాస్తి వివరములు :** విజయనగరం జిల్లా మరియు నెల్లిమర్ల ఎస్ఆర్ఒ, నెల్లిమర్ల మండలం & నెల్లిమర్ల మున్సిపాలిటీ, జరజపుపేట, తాజ్‌బాబానగర్ లే అవుట్ లో సర్వే నెంబర్లు 85/21P,96/1P,94/28,94/12P, 96/2P, ప్లాట్ నెంబర్లు 374,375,498,420,462, 598,599, 601,597,600 కలిగిన మొత్తం 1086.77 చదరపు గజాల నివాసం స్థలం **శ్రీ కల్లేపల్లి సూర్యప్రకాష్** గారికి చెందినది.

| S.No | Plot Nos. & extent | East | South | West | North |
|---|---|---|---|---|---|
| 1 | Plot No.374 of 111 Sq.yds | Plot No.375 | Layout Road | Plot No.373 | Plot No.363 |
| 2 | Plot No.375 of 116 Sq.yds | Open Site | Layout Road | Plot No.374 | Plot No.362 |
| 3 | Plot No.498 of 102 Sq.yds | Layout Road | Layout Road | Plot No.497 | Plot No.483 |
| 4 | Plot No.420 of 111.11 Sq.yds | Plot No.421 | Layout Road | Plot No.419 | Plot No.401 |
| 5 | Plot No.462 of 111.11 Sq.yds | Plot No.463 | Layout Road | Plot No.461 | Plot No.447 |
| 6 | Plot No.598 of 140 Sq.yds | Plot No.597 | Plot No.599 & 600 | Layout Road | Layout Road |
| 7 | Plot No.599 of 62.22 Sq.yds | Plot No.600 | Layout Road | Layout Road | Plot No.598 |
| 8 | Plot No.601 of 111.11 Sq.yds | Plot No.602 | Layout Road | Plot No.600 | Plot No.597 |
| 9 | Plot No.597 of 111.11 Sq.yds | Plot No.596 | Plot No.601 | Plot No.598 | Layout Road |
| 10 | Plot No.600 of 111.11 Sq.yds | Plot No.601 | Layout Road | Plot No.599 | Plot No.598 |

**రిజర్వుధర : రూ॥ 29,35,000/- (అక్షరములా ఇరవై తొమ్మిది లక్షల ముప్పై ఐదు వేలు మాత్రమే)**
**ధరావత్తు : రూ॥ 2,93,500/- (అక్షరములా రెండు లక్షల తొంబై మూడు వేల ఐదు వందలు మాత్రమే)**
**బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 30,000/- (అక్షరములా ముప్పై వేలు మాత్రమే)**

(2) విజయనగరం జిల్లా మరియు నెల్లిమర్ల ఎస్ఆర్ఒ, నెల్లిమర్ల మండలం & నెల్లిమర్ల మున్సిపాలిటీ, జరజాపుపేట, తాజ్‌బాబానగర్ లే అవుట్ లో సర్వే నెంబర్లు 96/14P, 96/6P, 96/18P, 96/19P, 96/20P, 96/21P, 96/22P, ప్లాట్ నెంబర్లు 465,510,563,564,565,566,581 కలిగిన మొత్తం 838.98 చదరపు గజాల నివాసం స్థలం **శ్రీ కల్లేపల్లి సూర్యప్రకాష్** గారికి చెందినది.

| S.No. | Plot Nos. & extent | East | South | West | North |
|---|---|---|---|---|---|
| 1 | Plot No.465 of 101.44 Sq.yds | Layout Road | Plot No.482 | Plot No.466 | Layout Road |
| 2 | Plot No.510 of 153.33Sq.yds | Layout Road | Layout Road | Plot No.509 | Plot No.499 |
| 3 | Plot No.563 of 111.11 Sq.yds | Plot No.562 | Plot No.566 | Plot No.564 | Layout Road |
| 4 | Plot No.564 of 66.66 Sq.yds | Plot No.563 | Plot No.565 | Layout Road | Layout Road |
| 5 | Plot No.565 of 102.22 Sq.yds | Plot No.566 | Layout Road | Layout Road | Plot No.564 |
| 6 | Plot No.566 of 111.11 Sq.yds | Plot No.567 | Layout Road | Plot No.565 | Plot No.563 |
| 7 | Plot No.581 of 193.11 Sq.yds | Plot No.582 | Layout Road | Layout Road | Plot No.580 |

**రిజర్వుధర : రూ॥ 22,66,000/- (అక్షరములా ఇరవై రెండు లక్షల అరవై ఆరు వేల రూపాయలు మాత్రమే)**
**ధరావత్తు : రూ॥ 2,26,600/- (అక్షరములా రెండు లక్షల ఇరవై ఆరు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)**
**బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 20,000/- (అక్షరములా ఇరవై వేలు మాత్రమే)**

(3) జీవియమ్‌సి, విశాఖపట్నం, మధురవాడ సబ్ రిజిస్ట్రేసన్ డిస్ట్రిక్ట్, మధురవాడ, బక్కన్నపాలెం గ్రామం, షిప్‌యార్డు లేఅవుట్‌లో సర్వే నెంబర్లు 73/1,2,3,74/1,75/1 to 9, ప్లాట్ నెంబరు 28, కలిగిన మొత్తం 137.77 చదరపు గజాల నివాసం స్థలం **శ్రీ కల్లేపల్లి సూర్యప్రకాష్** గారికి చెందినది. హద్దులు : తూర్పు : 40 అడుగుల వైడ్ రోడ్, పడమర : ప్లాట్ నెం. 28 యొక్క మిగిలిన స్థలం, ఉత్తరం : ప్లాట్ నెం. 28 యొక్క మిగిలిన స్థలం, దక్షిణం : ప్లాట్ నెంబర్లు 29, 30 & 31.

**రిజర్వుధర : రూ॥ 40,50,000/- (అక్షరములా నలభై లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)**
**ధరావత్తు : రూ॥ 4,05,000/- (అక్షరములా నాలుగు లక్షల ఐదు వేల రూపాయలు మాత్రమే)**
**బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 40,000/- (అక్షరములా నలభై వేలు మాత్రమే)**

**(5) ఋణగ్రహీత పేరు : (1) మెసర్స్ ఎస్ఎస్.మెరైన్, ప్రొప్రైటర్ : యొడవిల్లి వెంకట రామకృష్ణ సాయిదేవ్,** డోర్ నెం. 32-22-8, గ్రౌండ్‌ఫ్లోర్, అచ్యయ్యమ్మపేట వీధి, మనోరమ థియేటర్, అల్లిపురం, విశాఖపట్నం-530004. **(2) శ్రీ యొడవిల్లి వెంకట రామకృష్ణ సాయిదేవ్,** తండ్రి వైవి శర్మ, డోర్ నెం.13-88, న్యూ వాటర్ ట్యాంక్ ఎదురుగా, క్రాంతినగర్, సెక్టర్-2, ఆరిలోవ, విశాఖపట్నం-530040. **(3) శ్రీమతి యొడవిల్లి వెంకట లక్ష్మీ శేషాకుమారి,** భర్త. వైవిఆర్‌కె సాయిదేవ్, డోర్ నెం.13-88, న్యూ వాటర్ ట్యాంక్ ఎదురుగా, క్రాంతినగర్, సెక్టర్-2, ఆరిలోవ, విశాఖపట్నం-530040.

**తేది. 28-02-2023 నాటికి బకాయి మొత్తం : రూ॥ 57,61,742/- (అక్షరములా యాభై ఏడు లక్షల అరవై ఒక్క వేల ఏడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు నిమిత్తం.**

| స్థిరాస్తి వివరములు | రిజర్వుధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
|---|---|
| (1) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, జరజపుపేట గ్రామం, ఎస్.నెం. 94/5 పార్టు లలో ప్లాట్ నెం. 432 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 431, పడమర : ప్లాట్ నెం. 433, ఉత్తరం : లేఅవుట్ రోడ్, దక్షిణం : ప్లాట్ నెం. 435. | **రిజర్వుధర : రూ॥ 2,70,000/-** (అక్షరములా రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 27,000/-** (అక్షరములా ఇరవై ఏడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 5,000/-** (అక్షరములా ఐదు వేలు మాత్రమే) |
| (2) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, జరజపుపేట గ్రామం, ఎస్.నెం. 94/5 పార్టు లలో ప్లాట్ నెం. 433 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 432, పడమర : లే అవుట్ రోడ్, ఉత్తరం : లేఅవుట్ రోడ్, దక్షిణం : ప్లాట్ నెం. 434. | **రిజర్వుధర : రూ॥ 2,70,000/-** (అక్షరములా రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 27,000/-** (అక్షరములా ఇరవై ఏడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 5,000/-** (అక్షరములా ఐదు వేలు మాత్రమే) |
| (3) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, జరజపుపేట గ్రామం, ఎస్.నెం. 94/5 & 94/10 పార్టు లలో ప్లాట్ నెం. 434 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 435, పడమర : లే అవుట్ రోడ్, ఉత్తరం : ప్లాట్ నెం. 433, దక్షిణం : లేఅవుట్ రోడ్, | **రిజర్వుధర : రూ॥ 2,70,000/-** (అక్షరములా రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 27,000/-** (అక్షరములా ఇరవై ఏడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 5,000/-** (అక్షరములా ఐదు వేలు మాత్రమే) |
| (4) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, జరజపుపేట గ్రామం, ఎస్.నెం. 94/5 & 94/10 పార్టు లలో ప్లాట్ నెం. 435 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 436, పడమర : ప్లాట్ నెం. 434, ఉత్తరం : ప్లాట్ నెం. 432, దక్షిణం : లేఅవుట్ రోడ్, | **రిజర్వుధర : రూ॥ 2,70,000/-** (అక్షరములా రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 27,000/-** (అక్షరములా ఇరవై ఏడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 5,000/-** (అక్షరములా ఐదు వేలు మాత్రమే) |
| (5) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, జరజపుపేట గ్రామం, ఎస్.నెం. 94/8 పార్టు లో ప్లాట్ నెం. 459 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 460, పడమర : ప్లాట్ నెం. 458, ఉత్తరం : ప్లాట్ నెం. 450, దక్షిణం : లేఅవుట్ రోడ్. | **రిజర్వుధర : రూ॥ 2,70,000/-** (అక్షరములా రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 27,000/-** (అక్షరములా ఇరవై ఏడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 5,000/-** (అక్షరములా ఐదు వేలు మాత్రమే) |
| (6) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, జరజపుపేట గ్రామం, ఎస్.నెం. 94/8 పార్టు లో ప్లాట్ నెం. 460 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 461, పడమర : ప్లాట్ నెం. 459, ఉత్తరం : ప్లాట్ నెం. 449, దక్షిణం : లేఅవుట్ రోడ్. | **రిజర్వుధర : రూ॥ 2,70,000/-** (అక్షరములా రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 27,000/-** (అక్షరములా ఇరవై ఏడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 5,000/-** (అక్షరములా ఐదు వేలు మాత్రమే) |
| (7) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, జరజపుపేట గ్రామం, ఎస్.నెం. 96/1 పార్టు లో ప్లాట్ నెం. 484 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 483, పడమర : ప్లాట్ నెం. 485, ఉత్తరం : లేఅవుట్ రోడ్, దక్షిణం : ప్లాట్ నెం. 497. | **రిజర్వుధర : రూ॥ 4,83,000/-** (అక్షరములా నాలుగు లక్షల ఎనభై మూడు వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 48,300/-** (అక్షరములా నలభై ఎనిమిది వేల మూడు వందల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 5,000/-** (అక్షరములా ఐదు వేల రూపాయలు మాత్రమే) |
| (8) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, జరజపుపేట గ్రామం, ఎస్.నెం. 96/1 పార్టు లో ప్లాట్ నెం. 485 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 484, పడమర : ప్లాట్ నెం. 486, ఉత్తరం : లేఅవుట్ రోడ్, దక్షిణం : ప్లాట్ నెం. 496. | **రిజర్వుధర : రూ॥ 2,70,000/-** (అక్షరములా రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 27,000/-** (అక్షరములా ఇరవై ఏడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 5,000/-** (అక్షరములా ఐదు వేలు మాత్రమే) |
| (9) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, జరజపుపేట గ్రామం, ఎస్.నెం. 96/1 పార్టు లో ప్లాట్ నెం. 496 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ప్లాట్ నెం. 497, పడమర : ప్లాట్ నెం. 495, ఉత్తరం : ప్లాట్ నెం. 485, దక్షిణం : లేఅవుట్ రోడ్. | **రిజర్వుధర : రూ॥ 2,70,000/-** (అక్షరములా రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 27,000/-** (అక్షరములా ఇరవై ఏడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 5,000/-** (అక్షరములా ఐదు వేలు మాత్రమే) |

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : www.mstcecommerce.com
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది. 05-04-2023
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

## కలవలపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నబాబురాజు

విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



రాంబిల్లి మండలం పెదకలవలపల్లి సచివాలయం పెద్ద కలవలపల్లి గ్రామంలో ఎలమంచిలి శాసన సభ్యులు యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు), యువ నాయకులు యు.సుకుమార్ వర్మ (తేజ) శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పరిపాలనలో సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు వచ్చిన లబ్ధి గూర్చి వివరిస్తూ ఇంకా మీకు అర్హత వుండి ఏమైన పథకాలు రాలేదా అని అడిగి తెలుసుకుని ప్రభుత్వ అధికారులను తక్షణమే వారి సమస్యలను పరిష్కరించవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే కన్నబాబు రాజు సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగ్స్ ను చిరుకానుకగా వాలంటీర్లకు తేజ చేతుల మీదుగా అందజేయడం అయినది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండల ప్రజాప్రతినిధులు గ్రామ నాయకులు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.



## సంపూర్ణ ఆరోగ్యానికి యోగ అవసరం

### జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు

విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



యోగ సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఎంజిఎం పార్కులో జి-20 సదస్సు సందర్భంగా భారతీయ యోగా విద్యనూ దేశ విదేశీయులకు పరిచయం కొరకు సాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జి-20 సదస్సు ప్రతి 20 సంవత్సరాలుకు ఒకసారి జరుగుతుందని అది మన విశాఖ నగరంలో జరగడం మనకు గర్వకారణమన్నారు. అతిధులుగా భారతీయ సాంస్కృతిలో భాగంగా యోగా సాధనతో స్వాగతం పలకడానికి ఈ యోగ కార యక్రమం నిర్వహిస్తున్నామని ఇది నగరంలో ఎంజిఎం పార్కు సెంట్రల్ పార్కు సాగర్ నగర్లో నిర్వహించామనా న్నరు నిత్యం యోగా సాధనతో యవ్వనంగా వుండటంతో పాటూ అన్ని ఆరోగ్య సమస్యలు కుదుట పడతాయని ప్రతి భంగిమలోనూ ప్రతి అవయవం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ప్రాచీన సంస్కృతిని భారత దేశ ప్రజలు ఎప్పుడూ విశ్వసించరాని వెలకట్టలేని ఈ సంస్కృతి సంప్రదాయాలను పాటించడం ద్వారా ఆరోగ్యం ఏకాగ్రత చురుకు దనం ఉండడంతో పాటు వృద్దాప్యం దరిచేరాదని తెలిపారు ఇటువంటి యోగ సాధన ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రతీ స్కూలు విద్యార్థులకు యోగా తరగతి తప్పని సరిగా వ్యాయం ఉపాధ్యాయునకు నేర్పాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎస్ఎస్ వర్మ, వై శ్రీనివాసరావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణరాజు, ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి బి సురేష్, డిసి (రెవెన్యూ) ఫణిరాం, కార్యదర్శి నల్ల నయ్య, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ పి వాసుదేవరెడ్డి జెడి (అమృత్) విజయ భారతి, పి (యుసిడి) కె వి పాపునాయుడు, డిపిఓ చక్రవర్త, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, బొడ్డేపల్లి రాము, సింహాచలం, మల్లయ్య నాయుడు, పర్యవేక్షక ఇంజనీర్లు, ఇతర జీవీఎంసీ అధికారులు యోగా ఉపాధ్యాయులు, విద్యార్థులు వాకర్సు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 9న బ్రాండిక్స్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాల నిర్వహణ

విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ సంస్థ సామాజిక భాద్యతా కార్యక్రమాల్లో బ్రాండిక్స్ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్విఘ్నంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలతో పాటు స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను నిర్వహించడానికి నిర్ణయించినట్లు బ్రాండిక్స్ ఇండియా భారతీయ భాగస్వామి దొరస్వామి తెలిపారు. గత ఆరేళ్లగా నిర్విఘ్నంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలతో పాటు స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను నిర్వహించడానికి నిర్ణయించినట్లు బ్రాండిక్స్ ఇండియా భారతీయ భాగస్వామి దొరస్వామి తెలిపారు. గత ఆరేళ్లగా నిర్విఘ్నంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్యశిబిరాలకు అనూహ్యమైన స్పందన లభించిందని ఇప్పటి వరకూ నిర్వహించిన 103 కంటి వైద్య శిబిరాల ద్వారా వేలాది మందికి ఉచిత కంటి వైద్య సంబంధిత సేవలను అందించడం జరిగింది. ఏప్రిల్ 9నుంచి జరగనున్న 104వ ఉచిత కంటి వైద్య శిబిరంతో పాటు... సమాంతరంగా ఉచిత రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న 18 నుంచి 60 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు రక్తదానం చేయ్యొచ్చు ఒకసారి రక్తం ఇచ్చిన తర్వాత మూడు నెలల తర్వాత రక్తాన్ని రెండవసారి ఇవ్వొచ్చని అన్నారు. రక్తదానం ప్రాణంతో సమానమని, అన్ని దానాల్లో కంటే మిన్న అయిన రక్తదానం స్వచ్ఛందంగా చేసే వారికి ఇదొక మంచి అవకాశం అని దొరస్వామి వివరించారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం. 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు): 1. M/s శ్రీజ మెటల్ శాండ్ ఎల్ఎల్‌పి, 15-7-8, బాలాజీ కాస్టిల్, ఫ్లాట్ నెం. 503, 5వ అంతస్తు, ఎయు ఉమెన్స్ హాస్టల్ ఎదురుగా, జిల్లా పరిషత్ జంక్షన్, కృష్ణా నగర్, విశాఖపట్నం-530002. 2. శ్రీ పిల్లా వెంకట రమణ బాబు, తండ్రి: సూర్య జనార్ధనరావు, డి.నెం. 15-12-34/1, నిదమాన్ దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (పార్ట్‌నర్), 3. శ్రీ పిల్లా సూర్య జనార్ధనరావు, తండ్రి: లేటు పడమటయ్య నాయుడు, డి.నెం. 15-12-34/2, నిదమాన్ దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (పార్ట్‌నర్), 4. శ్రీ పిల్లా వీర శివ కిషోర్, తండ్రి: పిల్లా సూర్య జనార్ధనారావు, డి.నెం. 15-12-34/2, నిదమాన్ దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (పార్ట్‌నర్), 5. శ్రీమతి కర్రి లలితా శివ జ్యోతి, భర్త: అప్పారావు, ఫ్లాట్ నెం. 310, శోభా పావని అపార్ట్‌మెంట్స్, 1-9-1114 నుండి 1117, దుర్గాభాయి దేశ్‌ముక్ హాస్పిటల్ ఎదురుగా, విద్యానగర్, హైదరాబాద్-500044 (పార్ట్‌నర్), 6. శ్రీమతి పిల్లా పద్మ పైడిరాజు, భర్త: జయకృష్ణ, డి.నెం. 11-4-7/4, దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు ఎదురుగా, వాల్తేరు మెయిన్ రోడ్డు, విశాఖపట్నం (పార్ట్‌నర్), 7. శ్రీమతి పిల్లా రామలక్ష్మి, భర్త: శ్రీ పిల్లా వెంకట రమణ బాబు, తండ్రి: సూర్య జనార్ధనరావు, డి.నెం. 15-12-34/1, నిదమాన్ దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (హామీదారు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తేది.28.02.2023 నాటికి బకాయి రూ.13,69,01,685.88 పై. (అక్షరాల పదమూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల ఒక వెయ్యి ఆరు వందల ఎనభై ఐదు రూపాయలు మరియు ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 26.04.2023న విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.**

**ఇ-వేలం తేది & సమయం: 26-04-2023, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు**

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

**స్థిరాస్తుల వివరములు**

ఆస్తి నెం-1: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, వాల్తేరు, లయన్స్ క్లబ్ ఎదురుగా, వాల్తేరు వార్డు, బ్లాక్ నెం. 53, టి.ఎస్. నెం. 1187P, ఫ్లాట్ నెం.2, డి. నెం. 11-4-7/4(1) నందు మొత్తం 176 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 58.66 చ॥గ॥లు స్థలంతో 2వ అంతస్తులో 750 చ॥అ॥ ప్లింత్ ఏరియా ఉన్న కమర్షియల్ ఫ్లాట్ నెం. 2ఎ. ఫ్లాట్‌కు హద్దులు: ఉత్తరం: ఓపెన్ స్పేస్, దక్షిణం: ఓపెన్ స్పేస్, తూర్పు: ఓపెన్ స్పేస్, పడమర: వరండా. స్థలానికి హద్దులు: ఉత్తరం: అమ్మకందారుని ఆస్తి, దక్షిణం: శ్రీ కె.పి. పాత్రుడు యొక్క ఫ్లాట్ నెం. 3, తూర్పు: ఎమ్.ఎ. మురళీ మరియు ఎమ్.ఎ. రాజ్ కుమార్ ఆస్తి, పడమర: వాల్తేరు మెయిన్ రోడ్డు.

రిజర్వు ధర: రూ. 55,00,000/- ధరావత్తు: రూ. 5,50,000/- బిడ్ పెంపుదల: రూ. 50,000/-

ఆస్తి నెం-2: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి, గవరపాలెం, శతకంపట్టు, 21వ వార్డు, ఎస్.నెం.466 భాగం, డి.నెం. 18-1-35 నందు మొత్తం 62.66 చ॥గ॥ విస్తీర్ణంలో 77.70 చ॥మీ॥ నిర్మాణపు ఏరియాతో 4 అంతస్తులు కలిగిన ఆర్‌సిసి బిల్డింగ్ (జిఎఫ్+3 అంతస్తులు). హద్దులు: ఉత్తరం: శతకంపట్టు రోడ్డు, దక్షిణం: 5 అ॥ వెడల్పు రోడ్డు, తూర్పు: పీల నూకరాజు ఇంటి ఉమ్మడి గోడ, పడమర: రివాజు గంత.

రిజర్వు ధర: రూ. 37,00,000/- ధరావత్తు: రూ. 3,70,000/- బిడ్ పెంపుదల: రూ. 30,000/-

ఆస్తి నెం-3: విశాఖపట్నం, బి.ఎస్. లేఅవుట్, సాయి శ్రీ రెసిడెన్సీ, బ్లాక్ నెం. 2, ఎస్. నెం. 2/1 భాగం, ఎల్.పి. నెం. 16/90, ఫ్లాట్ నెం.33 నందు మొత్తం 333.33 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు వాటా 54 చ॥గ॥లు స్థలంతో నిర్మాణపు ఏరియా 1200 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని) గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. జిఎఫ్-1. ఫ్లాట్‌కు హద్దులు: ఉత్తరం: ఓపెన్ స్పేస్, దక్షిణం: ఓపెన్ స్పేస్ మరియు కారు పార్కింగ్ స్పేస్, తూర్పు: ఓపెన్ స్పేస్, పడమర: ఓపెన్ స్పేస్. స్థలానికి హద్దులు: ఉత్తరం: కొంతమేర ఫ్లాట్ నెం. 24 వరకు మరియు కొంతమేర ఫ్లాట్ నెం. 25 వరకు, దక్షిణం: ఉడా లే-అవుట్ ప్రకారం 30 అ॥ వెడల్పు రోడ్డు, తూర్పు: ఉడా లే-అవుట్ ప్రకారం ఫ్లాట్ నెం. 34, పడమర: ఫ్లాట్ నెం. 32

రిజర్వు ధర: రూ. 48,60,000/- ధరావత్తు: రూ. 4,86,000/- బిడ్ పెంపుదల: రూ. 50,000/-

ఆస్తి నెం-4: విశాఖపట్నం జిల్లా, చోడవరం సబ్-జిల్లా, రావికమతం మండలం, గొంప గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ఎస్. నెం. 1 నందు ఎ. 6.25 సెంట్లు లేదా 31460 చ॥గ॥ విస్తీర్ణంలోని ఫ్యాక్టరీ భూమి. హద్దులు: ఉత్తరం: రస్తా, దక్షిణం: ఖాళీ భూమి, తూర్పు: సర్వే నెం. 4 లోని గోర్జ మరియు మెట్ట భూమి, పడమర: ఖాళీ భూమి.

రిజర్వు ధర: రూ. 1,53,00,000/- ధరావత్తు: రూ. 15,30,000/- బిడ్ పెంపుదల: రూ. 1,50,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 05.04.2023, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## వైద్యానికి ఎంత ఖర్చుఅయినా భరిస్తాం

### -అవసరమైతే సీఎంను కల్పిస్తాను

### -వికలాంగ బాలుని కుటుంబానికి మంత్రి అమర్ భరోసా

అనకాపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



ప్రజల సమస్యలను విని..విననట్టు వెళ్ళిపోతారు కొంతమంది నాయకులు, ప్రజల కష్టాన్ని చూసి చెలించిపోయే నాయకులు కొందరు ఉంటారు. ప్రజల కష్టాన్ని చూసి చెలించిపోయారు. దానిని పరిష్కరించాలన్న ధ్యాస చాలా కొద్ది మంది నాయకుల్లో ఉంటుంది. అటువంటి కోవకు చెందిన మంత్రి అమర్నాథ్ శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఒక బాలుడి ఆరోగ్య సమస్య చూసి చలించిపోయి వైద్యానికి ఎంత ఖర్చైనా అందిస్తామని భరోసా ఇచ్చి తన ధాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. గడపగడపుకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన తుమ్మపలలో పర్యటించారు. ఈసమయంలో ఒక టిఫిన్ కోట్టు వద్ద ఆయన ఆగి, దాని నిర్వాహకులను పలకరించారు. పలు సంవత్సరాలుగా తమ గోడు వినే అధికారిగాని ప్రతినిధిగాని వస్తే తమ సమస్యను చెప్పుకుందామని వేయికళ్లతో ఎదురుచూస్తున్న ఆ కుటుంబానికి మంత్రి అమర్నాథ్ రాక ఒకింత ఊరట కలిగించింది. ఈ కుటుంబంలోని ఎనిమిదేళ్ల బాలుడు చేతన్ ప్రణవ్ గత రెండు సంవత్సరాల నుంచి కాళ్లు చేతులు చచ్చుబడిపోయాయి..కూర్చున్న చోట నుంచి లేవలేడు వైద్యం చేయించడానికి విశాఖ ,హైదరాబాద్ లో డాక్టర్ల దగ్గరికి తీసుకెళ్తే వివిధ పరీక్షల నిర్వహించి ఈ వ్యాధికి చికిత్స లేదని డాక్టర్లు చేతులెత్తేశారు శరీరంలోని మల్టిపుల్ జీన్స్ దెబ్బతిన్నాయని డాక్టర్లు చెప్పడంతో చేతన్ తల్లిదండ్రులు దిగాలు పడిపోయారు. అప్పటి నుంచి చేతన్ తల్లిదండ్రులు మానసికంగా కుమిలిపోతున్నారు. అప్పటి నుంచి చేతన్ తల్లిదండ్రులు మానసికంగా కుమిలిపోతున్నారు. ఇదే సమయంలో మంత్రి అమర్నాథ్ శనివారం ఆ కుటుంబానిన పరామర్శించారు. చేతన్ సమస్యను అతని తండ్రి రాము మంత్రి అమర్నాథ్ కు వివరించారు. కొద్ది నెలల కిందట చేతన్‌ని ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చూపించగా, చేతన్‌కు ఆర్ జీన్స్ దెబ్బతిన్నాయని ఒక్కో జీన్ నయం చేయడానికి 25 లక్షల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పారని రాము మంత్రి అమర్నాథ్‌కు వివరించారు. బాలుని పరిస్థితిని చూసి మంత్రి అమర్నాథ్ తీవ్రంగా చలించిపోయారు. వెంటనే సంబంధిత డాక్టర్ను సంప్రదించి ముందుగా ఒకజీన్ నయం చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో వివరాలు తీసుకు రమ్మని కోరారు. దీనికి అయ్యే ఖర్చు ప్రభుత్వం భరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తదుపరి వైద్యానికి కూడా ఆర్థిక సహాయం అందేలా చేస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకువెళ్లి చేతన్ వ్యాధి నయం చేయించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అమర్నాథ్ హామీ ఇవ్వడంతో ఆ కుటుంబ సభ్యులలో చేతన్ భవిష్యత్తుపై కొత్త ఆశలు చిగురించాయి.

## అంధబాలికల ఆశ్రమ పాఠశాలకు సిసి కెమెరాలు అందజేత

### -మధుర స్మృతులు పంచుకున్న పూర్వవిద్యార్థులు

### : ముఖ్యఅతిధి డిసిపి ఆనందరెడ్డి

జగదాంబ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



కృషి పట్టుదల క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని డిసిపి ఆనందరెడ్డి అన్నారు. శనివారం సాగర్‌నగర్ సమీపంలోని అంధబాలికల ఆశ్రమ పాఠశాలలో రైల్వేకాలనీ ప్రభుత్వ పాఠశాలలో 1971-72, 1972-73 సంవత్సరం చదివిన పూర్వ విద్యార్థులు 50 సంవత్సరాలు తరా ్వత కలుసుకున్న సందర్భంగా వారంతా అంధబాలికల పాఠశాలకు సిసికెమెరాలు అందచేసే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సిసి కెమెరాలు ప్రారంభించారు. స్నేహితులతో కలిసి సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. స్నేహితులతో గత జ్ఞాపకాలను జ్ఞప్తికి తెచ్చుకున్నారు. భవిష్యత్‌లో స్నేహితులునిర్వహించే సేవా కార్యక్రమాలలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మృతిచెందిన డేవిడ్‌రాజ్, ఇతర స్నేహితులు జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జివిబికె ప్రసాదరావు, బూర్లరమేష్, దత్తిప్రసాదరావులను జ్ఞప్తికి తెచ్చుకున్నారు. భవిష్యత్‌లో స్నేహితులు నిర్వహించే సేవా కార్యక్రమాల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మృతిచెందిన డేవిడ్‌రాజ్, ఇతర స్నేహితులు జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జివిబికె ప్రసాదరావు, బూర్ల రమేష్,దత్తిప్రసాదరావు,హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పూజ్యశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి 110వ జయంతోత్సవం

జగదాంబ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



శ్రీగీతా ప్రచార సమితిలో ఈనెల 9వ తేదీ ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు శ్రీగీతాప్రచార సమితి భవనం గురుదేవులు పూజ్యశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామివారి 110వ జయంతిఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు గీతా ప్రచారసమితి ప్రతినిధి, ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రసాధు పరిషత్ అధ్యఓఉడు శ్రీశ్రీశ్రీ శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ హాజరౌతారని తెలిపారు. పదిగంటల నుండి భగవద్గీత పారాయణ, విద్యాప్రకాశానందగిరిస్వామి వారి జీవిత చరిత్ర, ముఖ్యఅతిధి సందేశం, హారతి, మహా ప్రసాదం, గీతా సభ్యులు, భక్తులు యావన్మంది విచ్చేసి గురుదేవులకు వందనాలు సమర్పించి శ్రీకృష్ణపరమాత్మ ఆశీస్సులు పొంది వెళ్ళాల్సిందిగా కోరారు.

## ప్రతి పూర్వ విద్యార్థి కళాశాల అభ్యున్నతికి కృషిచేయాలి

### -ఎవిఎన్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



జగదాంబ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

నగరంలో ఎవిఎన్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం, కార్యవర్గ సమావేశం జరిగింది. కళాశాల కరస్పాండెంట్ ఎవి అదీప్‌భానోజీ రావు పర్యవేక్షణలో అజ్జరపు సర్వేశ్వరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో భారతదేశ నలుమూలల నుంచి సుమారు 350 మంది 1953 బ్యాచ్ విద్యార్దుల నుండి నేటితరం పూర్వ విద్యార్థుల వరకు హాజరయ్యారు. ఈ సమావేశంలో కరస్పాండెంట్ ఎవిఅదీప్‌భానోజీరావు పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పూర్వవిద్యార్థుల సంఘంను మరింత బలపరిచి, కళాశాలను మరింత పటిష్టరాల్సిందిగా కోరారు. సంఘం అధ్యక్షుడు అజ్జరపు సర్వేశ్వరరావు మాట్లాడుతూ కళాశాలకు కావాల్సిన సహాయ హకారాలు అందిస్తామని, కళాశాల అభ్యున్నతికి ప్రతి పూర్వ విద్యార్థి కృషిచేయాలని అభ్యర్థించారు. కళాశల ప్రిన్సిపల్ ఎం.సింహా ద్రినాయుడు మాట్లాడుతూ తాను ఇక్కడే విద్యార్థిగా చదువుకుని, ఇక్కడే ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, ఎయుమాజీ ఉపకులపతి జిఎస్ఎన్‌రాజు, ఎయు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్, పూర్వవిద్యార్థుల సంఘం మాజీ అధ్యక్షుడు మాజీ ఆడిర్‌టి జడ్జిమాకేనా శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థుల సంఘం ఉపాధ్యక్షుడు అకు ్కనాయుడు, డాక్టర్ గోపిచంద్, కెజిహెచ్ సూపరింటెండెంట డాక్ట్ అశోక్, ఇమంది శంకరరావు, ఎవిఎన్ హైస్కూల్ పూర్వవిద్యార్థుల సంఘ అధ్యఓఉడు పార్థసారథి, ఎయు ఫిజిక్స్ ఆచార్యులుప్రొఫెసర్ ఎస్.శ్రీనివాసరావు, ప్రొఫెసర్ వివిజె గోపాలకృష్ణ, కళాశాల లెక్చరర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వినియోగదారులకు చేరువులో...

ఆరిలోవ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

వినియోగదారులకు చేరువలో తంజాపూరు నుంచి ప్రేరణ పొందిన మెజెస్టిక్ తంజాపూరు కలెక్షన్ ఆవిష్కరించినట్లు ఆ సంస్థ మీడియా విభాగం ఓ ప్రకటనలో తెలిపారు. ఆభరణాల బ్రాండ్ అయిన రిలయన్స్ జ్యువెల్స్ దాని గ్రాండ్ అక్షయ త ృతీయ కలెక్షన్ లాంచ్ చేసి మంత్ర ముగ్దులను చేసి దేవాలయాలు, రాజదర్బార్ హాళ్లు, బొమ్మె బొమ్మలు కళాత్మక పూంపుహార్ షిప్‌ల నుంచి ప్రేరణ పొందిన అద్భుతమైనత ఆభరణాల సేకరణగా తెలిపారు. ఈ మెగా లాంచ్ షాంగ్రిలా బెంగళూరులో జరిగిందన్నారు. డిజైనర్ మోనికా జైసింగ్ సాహాకారంతో ఈ సేకరణను రన్‌వేపై ప్రదర్శించారన్నారు. మన సంస్కృతి, వారసత్వం ఉట్టిపడే విదంగా వైవిధ్యమైన స్ఫూర్తిని పొందిందన్నారు.

## జీవీఎంసీ 84వ వార్డులో మా నమ్మకం నువ్వు జగనన్న

విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



జీవీఎంసీ 84వ వార్డులో 10వ సచివాలయం పరిధిలోని పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కొరుకొండ రాఘవ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ చేసే మంచి కార్యక్రమలు తెలియపర్చడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజల కొరకుల్లో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ సహకారంతో కోట్నివీధి పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూడి సూరిబాబు, వాసు, సురేష్ మాస్టర్, గృహ సారధిలు వాలంటీర్సు తదితరులు పాల్గొన్నారు.

## తోటి విద్యార్థి కోసం బ్లడ్ క్యాంప్ నిర్వహణ



అగనంపూడి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

అగనంపూడి కొత్తూరు గ్రామ విద్యార్థి కోసిరెడ్డి గుణశేఖర్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు తోటి విద్యార్థి 65 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, దేవన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నేటి యువత తన తోటి విద్యార్థి కోసం రక్తదానం చేయడం చెప్పుకోదగ్గ విషయం అని కొనియాడారు. కొసిరెడ్డి గుణశేఖర్ మరణం తీరని లోటుని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లపు ప్రసాదు, గొలగాని శ్రీనివాసు, తమ్మిన చైతన్య, అప్పలరాజు, అధిక సంఖ్యలో యువకులు తదితరులు పాల్గొన్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**అసెట్ రికవరీ బ్రాంచి**

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792/82, మొబైల్ : 93245 17291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

**స్థిరాస్థుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తి/ చరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తనఖాపెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగ స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు : (1) మెసర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస స్టీల్ ట్రేడర్స్, డి.నెం. 7-10-31, పంతులుగారి మేడ, గాజువాక, విశాఖపట్నం-530026. హామీదారు (లు) / తనఖాదారు (లు) : (2) శ్రీమతి పెద్దపూడి యామిని సౌమ్య, భర్త శ్రీ సుధాకర్, ఫ్లాట్ నెం. 506, తపతి బ్లాక్, ఓషన్ గ్రీన్ అపార్ట్‌మెంట్స్, సైమన్ నగర్, ఉడా కాలనీ, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046. (3) శ్రీ పెద్దపూడి హర్షిత్ భాస్కర్, తండ్రి శ్రీ సుధాకర్, ఫ్లాట్ నెం. 506, తపతి బ్లాక్, ఓషన్ గ్రీన్ అపార్ట్‌మెంట్స్, సైమన్ నగర్, ఉడా కాలనీ, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046. (4) శ్రీ పెద్దపూడి కొండలరావు, ఫ్లాట్ నెం. 506, తపతి బ్లాక్, ఓషన్ గ్రీన్ అపార్ట్‌మెంట్స్, సైమన్ నగర్, ఉడా కాలనీ, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046.(5) శ్రీమతి పెద్దపూడి అంజనావతి, ఫ్లాట్ నెం. 506, తపతి బ్లాక్, ఓషన్ గ్రీన్ అపార్ట్‌మెంట్స్, సైమన్ నగర్, ఉడా కాలనీ, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046. నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తేది.28-02-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 40,66,375.14 పై॥ (అక్షరముల నలభై లక్షల అరవై ఆరు వేల మూడు వందల డెబ్బై ఐదు రూపాయల పద్నాలుగు పైసలు మాత్రమే) దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిలో తేది.26.04.2023 న ఆన్‌లైన్ ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలంగా నోటీసు జారీచేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.

| స్థిరాస్థి వివరములు | రిజర్వుధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
| --- | --- |
| క్రయదస్తావేజు నెం. 2234/2013, తేది. 10-07-2013 : విశాఖపట్నం, అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, సబ్బవరం సబ్ డిస్ట్రిక్ట్, సబ్బవరం మండలం, గొల్లలపాలెం పంచాయితీ, గొల్లలపాలెం రెవెన్యూ గ్రామం, వుడా అప్రూవ్డ్ ఎల్.పి.నెం. 14/2008 (ఆర్‌సి నెం.10700/07/ఎల్1) సర్వే నెం. 8/2, 8/4, 8/5, 8/6, 8/7, 8/8, 8/9 & 8/10, ప్లాట్ నెం. 21 శ్రీమతి పెద్దపూడి యామిని సౌమ్య గారికి చెందినది. | రిజర్వుధర : రూ॥ 20,40,000/- (అక్షరముల ఇరవై లక్షల నలభై వేలు మాత్రమే) ధరావత్తు : రూ॥ 2,04,000/- (అక్షరముల రెండు లక్షల నాలుగు వేలు మాత్రమే) బిడ్ పెంపుదల : 20,000/- (అక్షరముల ఇరవై వేలు మాత్రమే) |

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : www.mstcecommerce.com
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది. 06-04-2023
ప్రదేశం : విశాఖపట్నం
అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి



**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**అసెట్ రికవరీ బ్రాంచి**

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792/82, మొబైల్ : 93245 17291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

**స్థిరాస్థుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తి/ చరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తనఖాపెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగ స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు : (1) మెసర్స్ శ్రీజ మెటల్ శాండ్ ఎల్ ఎల్‌పి, 15-7-8, బాలాజీ కాస్టల్, ఫ్లాట్ నెం. 503, 5వ అంతస్తు, ఎయు ఉమెన్స్ హాస్టల్ ఎదురుగా, జిల్లా పరిషత్ జంక్షన్, కృష్ణానగర్, విశాఖపట్నం-530002. (2) శ్రీ పిల్లా వెంకట రమణబాబు, తండ్రి సూర్య జనార్ధనరావు, డోర్ నెం. 15-12-34/1, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (డిజిగ్నేటడ్ పార్ట్‌నర్) (3) శ్రీ పిల్లా సూర్య జనార్ధనరావు, తండ్రి లేటు పడమటయ్య నాయుడు, డోర్ నెం. 15-12-34/2, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (పార్ట్‌నర్) (4) శ్రీ పిల్లా వీర శివకిషోర్, తండ్రి సూర్య జనార్ధనరావు, డోర్ నెం. 15-12-34/2, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (పార్ట్‌నర్), (5) శ్రీమతి కర్రి లలిత శివజ్యోతి, భర్త అప్పారావు, ఫ్లాట్ నెం. 310, శోభ పావని అపార్ట్‌మెంట్స్, 1-9-1114 నుండి 1117, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఎదురుగా, విద్యానగర్, హైదరాబాద్-500044 (పార్ట్‌నర్) (6) శ్రీమతి పిల్లా పద్మ పైడిరాజు, భర్త జయకృష్ణ, డోర్ నెం. 11-4-7/4, దస్‌పల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు ఎదురుగా, వాల్తేర్ మెయిన్ రోడ్, విశాఖపట్నం (పార్ట్‌నర్) (7) శ్రీమతి పిల్లా రామ లక్ష్మి, భర్త పిల్లా వెంకటరమణబాబు, డోర్ నెం. 15-12-34/1, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (హామీదారు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తేది.28-02-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 13,69,01,685.88 పై॥ (అక్షరముల పదమూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల ఒక వెయ్యి ఆరు వందల ఎనభై ఐదు రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిలో తేది.26.04.2023 న ఆన్‌లైన్ ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలంగా నోటీసు జారీచేయడమైనది.

స్థిరాస్థి వివరములు : (1) విశాఖపట్నం, జీవియమ్‌సి, వాల్తేరు, లయన్స్ క్లబ్ ఎదురుగా, వాల్తేరు వార్డు, టి.యస్ నెం. 1187పి, బ్లాక్ నెం. 53, ప్లాట్ నెం. 2, డోర్ నెం. 11-4-7/4 (1) కలిగిన మొత్తం 176 చ॥గ॥లలో 58.66 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు భాగంతో 2వ అంతస్తులో ప్లింత్ ఏరియా 750 చ॥అ॥లతో కూడిన కమర్షియల్ ఫ్లాట్ నెం.2ఎ. ఆస్తికి హద్దులు (ఫ్లాట్) : ఉత్తరం : ఖాళీ ప్రదేశం, దక్షిణం : ఖాళీ ప్రదేశం, తూర్పు : ఖాళీ ప్రదేశం, పడమర : కారిడార్. ఆస్తికి హద్దులు (స్థలం) : ఉత్తరం : అమ్మకందారు నిలుపుకున్న ఆస్తి, దక్షిణం : శ్రీ కె.పి.పాత్రుడుకు చెందిన ప్లాట్ నెం.ఆ, తూర్పు : ఎమ్.ఎ.మురళీ & ఎమ్.ఎ.రాజ్‌కుమార్ గారికి చెందిన ఆస్తి, పడమర : వాల్తేర్ మెయిన్ రోడ్.

రిజర్వుధర : రూ॥ 55,00,000/- (అక్షరముల యాభై ఐదు లక్షలు మాత్రమే) ధరావత్తు : రూ॥ 5,50,000/- (అక్షరముల ఐదు లక్షల యాభై వేలు మాత్రమే) బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 50,000/- (యాభై వేలు మాత్రమే)

(2) విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి, గవరపాలెం, సతకంపట్టు, 21వ వార్డు, ఎస్.నెం. 466, డి.నెం. 18-1-35 కలిగిన 62.66 చ॥గ॥లలో మొత్తం బిల్టప్ ఏరియా 77.70 చ॥మీ॥లతో కూడిన నాలుగు అంతస్తుల (జి.ఎఫ్+3 అంతస్తులు) ఆర్‌సిసి భవనం. ఆస్తికి హద్దులు : ఉత్తరం : సతకంపట్టు రోడ్, దక్షిణం : 5 అడుగుల వెడల్పు రోడ్, తూర్పు : పీల నూకరాజు గారి యొక్క ప్రహరీ గోడతో కూడిన ఇల్లు, పడమర : రివాజుగంత.

రిజర్వుధర : రూ॥ 37,00,000/- (అక్షరముల ముప్పై ఏడు లక్షలు మాత్రమే) ధరావత్తు : రూ॥ 3,70,000/- (అక్షరముల మూడు లక్షల డెబ్బై వేలు మాత్రమే) బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 30,000/- (అక్షరముల ముప్పై వేలు మాత్రమే)

(3) విశాఖపట్నం, బి.యస్. లేఅవుట్, ఎస్ నెం. 2/1పార్టు, బ్లాక్ నెం. 2, ఎల్.పి.నెం. 16/90, ప్లాట్ నెం. 33 కలిగిన మొత్తం 333.33 చ॥గ॥లలో గ్రౌండ్ ఫ్లోర్ 54 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా మరియు బిల్టప్ ఏరియా 1200 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో కలిపి) తో కూడిన ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1. ఆస్తికి హద్దులు (ఫ్లాట్) : ఉత్తరం : ఖాళీ ప్రదేశం, దక్షిణం : ఖాళీ ప్రదేశం మరియు కారు పార్కింగ్ ప్రదేశం, తూర్పు : ఖాళీ ప్రదేశం, పడమర : ఖాళీ ప్రదేశం. ఆస్తికి హద్దులు (స్థలం) : ఉత్తరం : ప్లాట్ నెం.24 కొంత భాగం మరియు ప్లాట్ నెం. 25 కొంత భాగం, దక్షిణం : వుడా లే అవుట్ ప్రకారం 30 అ॥ల వెడల్పు రోడ్, తూర్పు : వుడా లేఅవుట్ ప్రకారం ప్లాట్ నెం. 34, పడమర : ప్లాట్ నెం. 32.

రిజర్వుధర : రూ॥ 48,60,000/- (అక్షరముల నలభై ఎనిమిది లక్షల అరవై వేలు మాత్రమే) ధరావత్తు : రూ॥ 4,86,000/- (అక్షరముల నాలుగు లక్షల ఎనభై ఆరు వేలు మాత్రమే) బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 50,000/- (యాభై వేలు మాత్రమే)

(4) విశాఖపట్నం జిల్లా, చోడవరం సబ్ డిస్ట్రిక్ట్, రావికమతం మండలం, గొంప గ్రామం & గ్రామ పంచాయితీలో ఎస్ నెం. 1 కలిగిన ఎకరా 6.25 సెంట్లు లేదా 31460 చ॥గ॥ల ఫ్యాక్టరీ భూమి. ఆస్తికి హద్దులు (స్థలం) : ఉత్తరం : రాస్తా, దక్షిణం : ఖాళీ భూమి, తూర్పు : గోర్జ మరియు సర్వే నెం.4 లో మెట్ట భూమి, పడమర : ఖాళీ భూమి.

రిజర్వుధర : రూ॥ 1,53,00,000/- (అక్షరముల ఒక కోటి యాభై మూడు లక్షలు మాత్రమే) ధరావత్తు : రూ॥ 15,30,000/- (అక్షరముల పదిహేను లక్షల ముప్పై వేలు మాత్రమే) బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 1,50,000/- (అక్షరముల ఒక లక్ష యాభై వేలు మాత్రమే)

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : www.mstcecommerce.com
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది. 05-04-2023
ప్రదేశం : విశాఖపట్నం
అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

## కృష్ణదేవిపేట ఎస్ఐగా ఉపేంద్ర బాధ్యతలు



గొలుగొండ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

మండలంలో కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఉపేంద్ర శనివారం బాధ్యతలు చేపట్టారు. అచ్చుతాపురం నుండి బదిలీపై కృష్ణదేవిపేటకి వచ్చినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణ చోడవరం బదిలీపై వెళ్లారని అన్నారు. స్థానిక పరిస్థితులపై అవగాహన చేసుకొని శాంతి భద్రతలను పర్యవేక్షిస్తామని అన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్



దేవీపట్నం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

ఇందుకూరు పంచాయితీ ఎం.రావిలంక గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడప గడపకు వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్ల అంటించారు. అనంతరం జగనన్న సంక్షేమ పథకాలు కోసం వివరించి అలాగే వాళ్ళకున్న ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీకు ఎటువంటి సమస్యలు ఉన్న సంబంధించిన అధికారులతో నేరుగా మాట్లాడతావని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళి, మండల సచివాలయం కన్వీనర్ కందుల బాబ్జి, సర్పంచ్, లక్ష్మణ్, కారం కృష్ణ, వైఎస్ ఎంపీపీ గారపాటి మురళి, గండి పోచమ్మ చైర్మన్ కట్ట సత్యనారాయణ, కార్యకర్తలు, రఘు పోతు, రాఘవ, వాలంటరీ రాజు, వీరబాబు పాల్గొన్నారు.

## లోడగలవానిపాలెంలో జగనన్నే మా భవిష్యత్తు



ఆనందపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

లోడగలవానిపాలెం గ్రామ పంచాయితీలో ఎస్సీ కాలనీలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మాజీ సర్పంచ్ లోడగల రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. జగనన్న సంక్షేమ పథకాలు గడప గడపకి తిరిగి సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, ఎంపీటీసీ రౌతు శ్యామల వెంకట్రావు, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ పాండ్రంకి అప్పారావు, వైఎస్ఆర్సిపి, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## సొంత్యాంలో కుటుంబ డాక్టర్ విధాన కార్యక్రమం



ఆనందపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

ఆనందపురం మండలం శోంత్యాం గ్రామంలో కుటుంబ డాక్టర్ విధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా.షేక్ షాహనజ్ సాధియా ఆధ్వర్యంలో 2వ శనివారం ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ లెంక లావణ్య రాంబాబు అధ్యక్షత వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ పల్లె ప్రజలకు వైద్యం మరింత చేరువ చేయాలనే తలంపుతో ప్రభుత్వ అమలు చేస్తుంది. 14 రకాల పరీక్షలు, 67 రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సుమారుగా 69 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బాలింతలు, మధుమేహం, రక్తపోటు ఉన్నవారికి పరీక్షలు జరిపారు. గర్భిణులకు ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. తదుపరి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ఇంటి వద్ద చికిత్స పొందుతున్న రోగులు వద్దకు వెళ్లి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారు తీసుకుంటున్న చికిత్స, వాడుతున్న మందులు వివరాలు అడిగి తెలుసుకుని సూచనలు సలహాలు అందజేశారు. అంగన్వాడీ, స్కూల్ తనిఖీలు చేసి పిల్లలు ఆరోగ్య క్షేమం అడిగి తెలుసుకున్నారు. సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడే మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతిరోజూ మందులు సక్రమంగా వాడాలని కోరారు. ఉప సర్పంచ్ గొంతుని సోమినాయుడు, ఆరోగ్య పర్యవేక్షకులు టి.కళ్యాణమ్మ, పి.సన్యాసిరావు సిహెచ్ఓ ఇందు, ఆరోగ్య కార్యకర్తలు గొర్లి సత్యవతి, జి.రమేష్, డీఈవో జ్ఞానేశ్వరరావు, ఆశ కార్యకర్తలు బూస అన్నపూర్ణ, బొద్దపు శివశంకరి, ఉల్లి భారతి పైలెట్ తాతబాబు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శంకరంబాడి సుందరాచారి వర్ధంతి



భీమునిపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

ఒకటవ వార్డు జి.వి.ఎం.సి. ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర గీతమైన మా తెలుగు తల్లికి మల్లెపూదండ రచయిత శంకరంబాడి సుందరాచారి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సుందరాచారి, 1914 ఆగష్టు 10న తిరుపతిలో జన్మించారని అతని మాతృభాష తమిళమని మదన పల్లెలో బిసెంట్ థియోసాఫికల్ కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు చదివారని చిన్నతనం నుండే ఆయన స్వతంత్ర భావాలు కలిగి ఉండేవారని విద్యార్థులకు తెలిపారు. శంకరంబాడి సుందరాచారిని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రసన్న కవి అని గౌరవించిందని ఆయనను భావకవి అనీ కూడా అనేవారని, సుందరకవి అన్నది ఆయన మరోపేరని పాఠశాల అసెంబ్లీలో తెలియజేశారు. 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తిరుపతి పట్టణం తిరుచానూరు రోడ్డులోని అన్నపూర్ణేశ్వరి సర్కిల్‌లో సుందరాచారి జ్ఞాపకార్థం, ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పిందని, తిరుమల తిరుపతి దేవస్థానం ఆయన పట్ల కృతజ్ఞతాసూచకంగా విగ్రహం దగ్గర ధ్వనివర్ధకం ద్వారా నిరంతరం మా తెలుగు తల్లికీ పాట నిరంతరంగా ధ్వనించే ఏర్పాటు చేసిందని చెప్పారు. శంకరంబాడి సుందరాచారి గొప్ప కవి అని పద్య కవిత్వం ఆయనకు ప్రీతిపాత్రమైన కవితా ప్రక్రియని పద్యాలలోనూ తేటగీతి ఆయన ఎంతో ఇష్టపడ్డ ఛందస్సని తేటగీతిలో ఎన్నో పద్యాలు వ్రాసారని నా పేరు కూడా (శంకరంబాడి సుందరాచారి) తేటగీతిలో ఇమిడిందని అందుకనే నాకది బాగా ఇష్టం అనేవారని విద్యార్థులకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతమైన మా తెలుగు తల్లికి కూడా తేటగీతిలో రాసిందేనని, ఈ పద్యం ఆయన రచనలలో మణిపూస వంటిదని రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని రమ్యంగా వర్ణించిన నాలుగు పద్యాలవని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించి గౌరవించిందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిన్నింటి నాగమణి పాల్గొన్నారు.

## టి.నగరపాలెంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం



భీమునిపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

భీమిలి మండలం, టి.నగరపాలెంలో శనివారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంను భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఆయన ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్స్ అంటించారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొట్నూరు ఛాయా గౌతమి, నీలిమ, పొట్నూరు చంద్రశేఖర్, సన్యాసిరావు, జడ్పిటిసి గాడు వెంకటప్పుడు, గాడు వెంకటనారాయణ, ఎ.ఎమ్.సి. చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, గాడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దివీస్‌చే టి.నగరపాలెంకు మహర్థశ కల్పించిన అవంతి



భీమునిపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

భీమిలి మండలం, టి.నగరపాలెంలో కేవలం దివీస్ సహకారంతో ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు మహర్థశ కల్పించారు. అవంతి టి.నగరపాలెం సొంత గ్రామంగా భావించి అభివృద్ధికి దివీస్ సహకారం పొందారు. ఒక పంచాయితీకి దివీస్ రూ.6 కోట్ల వరకు అభివృద్ధి పనులు కల్పించారు. దివీస్ పరంగా గోస్తనీ తీరంలో రూ.40 లక్షలతో నిర్మించిన కళ్యాణమండపంను ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ప్రారంభించారు. అంతే కాకుండా రూ.28 లక్షలతో జిమ్ము, కాలువలు, సోలార్ దీపాలకు దివీస్‌చే మంజూరు చేయించారు. టి.నగరపాలెంలో విద్యావంతులైన 30 మందికి దివీస్‌లో ఉద్యోగాలు కల్పించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ టి.నగరపాలెంలో 30 మంది యువకులకు ఉద్యోగం కల్పించామని చెప్పారు. గోస్తనిపై నాలుగు కోట్లతో దివీస్ నిర్మించే వంతెనకు సాంకేతికపరమైన ఇబ్బందులు తొలగించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొట్నూరి ఛాయ గౌతమి, నీలిమ, పొట్నూరు చంద్రశేఖర్, సన్యాసిరావు, జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, ఎ.ఎం.సి. చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, దాట్ల పెదబాబు, గాడు శ్రీను, గాడు వెంకటనారాయణ, సమ్మిడి శ్రీను, కోటిరెడ్డి, ఎంపీడీఓ వెంకటరమణ, దివీస్ ప్రతినిధులు వరహాలు రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం



విశాఖపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయం కొరకు విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్, విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాన్ని విజయనిర్మల ఆదేశాల మేరకు జీవీఎంసీ 19వ వార్డు సురాడ వెంకటలక్ష్మి దాస్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నాలుగు గంటలకు 19వ వార్డు అన్ని సచివాలయం సంబంధించి మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం పెద జాలారి పేట గాంధీ సెంటర్ వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తరాంధ్ర జెసి, ఎస్, కన్వీనర్ హర్షవర్ధన్ రెడ్డి, అక్రమాని వెంకట్రావు, జేసీఎస్ మండల కన్వీనర్ గరికిన నర్సింగ్‌రావు, పోలవరపు అప్పారావు, యాత కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖపట్నం జిల్లా జగనన్న సేవా ట్రస్ట్ అధ్యక్షులు, పోలవరపు త్రివేణి, 19వ వార్డు 97 సచివాలయం కన్వీనర్ ముఖ్య నాయకులు సచివాలయం కన్వీనర్స్, గృహ సారధులు, వాలంటీర్స్ పాలొన్నారు.

## గడప గడపకూ మా నమ్మకం నువ్వే జగన్

### ప్రజల నుంచి అనూహ్య స్పందన : పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

గడపగడపకూ మా నమ్మకం నువ్వే జగన్ నినాదాన్ని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చాలా చురుగ్గా తీసుకెళ్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందిన ప్రతి వ్యక్తిని కలుస్తూ వారి అభిప్రాయాలను స్వీకరిస్తున్నారు. పాడేరు మండలం వంజపర్తి, మెట్టూరు, గుంజుగెడ్డ, బందలు వంట్ల మామిడి, 12 వ మైలు, ఇటుకల గొంది, చింతాడ, మలకపాలెం, పూలబంద, కుమ్మరి తోం గ్రామాలలో జగనన్న మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 280 గడపలను సందర్శించారు. పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరుగుతూ ప్రభుత్వ పాలన పైనా, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పైనా ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. వారి అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను వారి గృహాలకు అతికించారు. పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లా డుతూ జగనన్న సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సాహం చూపుతున్నాయని సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు ఆ నినాదాన్ని ఇంటింటా వినిపిం చడంలో విజయం సాధిస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, స్థానిక సర్పంచ్ పాంగి రాంబాబు, వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ మినుముల సరస్వతి, ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, సర్పంచ్‌లు గెమ్మిలి అప్పలకొండ బాబు, కిల్లు పరమేశ్వరి గబ్బాడ చిట్టిబాబు, ఎంపీటీసీలు చిప్పాడ మీనా, గుంటూరు నరసింహమూర్తి, సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, వేమల గోపి, మినుముల కన్నాపాత్రుడు, మోద బాబురావు, పాంగి ఈశ్వరరావు దాసురు గంగరాజు, పామర్తి కొండమ్మ, కృష్ణ, పాంగి నవీన్, పాంగి చిట్టిబాబు మోదపల్లి సర్పంచ్ కొర్రా మంగమ్మ పాల్గొన్నారు.

## సమాజంలో శాంతిని నెలకొల్పడానికే రన్ ఫర్ జీసస్



పాడేరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

నేటి సమాజంలో శాంతిని, క్రైస్తవుల ఐక్యతను నెల కొల్పడానికే రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని క్రైస్తవ పెద్దలు అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆరాధన టీవీ ఛానల్ పిలుపుతో ప్రతి ఏటా ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముందు రోజున శనివారం ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాల్లో, రాష్ట్రాల్లో, ప్రాంతాల్లో జరుగు తోందని తెలిపారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం జరిగింది. ర్యాలీని స్థానిక ఎస్ఐ రంజిత్ ప్రారంభించారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి ప్రారంభమైన రన్ ఫర్ జీసస్ ర్యాలీ సినిమా హాల్ సెంటర్, పాత బస్ స్టాండ్ అంబేద్కర్ సెంటర్, మెయిన్ బజార్, సాయి బాబా టెంపుల్ మీదుగా కోర్టు దగ్గరలోని అగాపే చర్చి వరకు కొనసాగింది. పట్టణంలోని ఆయా ముఖ్య కూడళ్లలో ఆగి ఏసుక్రీస్తు మరణము, పునరుత్థానమును గూర్చి పాస్టర్లు ప్రసంగిస్తూ పాటలు పాడుతూ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ డా.దైవకృప చిక్కాల, అల్లూరి జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ ఫౌండర్ లక్మన్ రావు, అధ్యక్ష కార్యదర్శులు పాస్టర్ ఫ్రెడ్రిక్, పాస్టర్ డేవిడ్, పాస్టర్స్ తిమోతి, వైవై రత్నం, లూకా, బుచ్చయ్య, సుధాకర్, పాల్ రాజ్, జాషువా, సాల్మన్, ఇశ్రాయేలు, పాల్ డేవిడ్, డానియల్, రక్షణరాజు, యుసివైఎ ఫౌండర్ చీఫ్ జాన్, అధ్యక్ష కార్యదర్శులు సైమాన్, స్టీవెన్ శ్రీనివాస్, రవికుమార్, సత్యరావు, అరుణ్, సంజీవ్, చంటి ఆయా చర్చిల క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటి రూపాయలతో చౌడిపల్లి - కొత్తపాలం రహదారి నిర్మాణం

### శంకుస్థాపన చేసిన పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, ఏప్రిల్ 8,ప్రభాతవార్త

చౌడపల్లి నుంచి కొత్తపాలం రహదారి నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరయ్యాయని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఈ రహదారి నిర్మాణానికి శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చౌడపల్లి నుంచి కొత్తపాలం వయా ఒంటిపాక, జోడూరు, గొప్పూరు గ్రామాలను కలుపుకొని ఉండే ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలందరికీ ఈ ప్రభుత్వం నుంచి గొప్ప మేలు జరిగినట్టు అవుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగేళ్ల కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకపక్క సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూనే మరోపక్క అభివృద్ధికి కూడా ప్రాధాన్యమిస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అవసరాలకు అనుగుణంగా ఈ ప్రాధాన్యతలో ఉంటాయని భాగ్యలక్ష్మి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, స్థానిక సర్పంచ్ పాంగి రాంబాబు, వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ మినుముల సరస్వతి, ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, సర్పంచ్‌లు గెమ్మిలి అప్పలకొండ బాబు, కిల్లు పరమేశ్వరి గబ్బాడ చిట్టిబాబు, ఎంపీటీసీలు చిప్పాడ మీనా, గుంటూరు నరసింహమూర్తి, సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, వేమల గోపి, మినుముల కన్నాపాత్రుడు, మోద బాబురావు, పాంగి ఈశ్వరరావు దాసురు గంగరాజు, పామర్తి కొండమ్మ, కృష్ణ, పాంగి నవీన్, పాంగి చిట్టిబాబు మోదపల్లి సర్పంచ్ కొర్రా మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థికి జగనన్న విద్యా కానుక కిట్లు : విద్యా శాఖ అదనపు డైరెక్టర్ సుబ్బారెడ్డి



పాడేరు, ఏప్రిల్ 8,ప్రభాతవార్త

వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలల పునః ప్రారంభానికి ప్రతీ విద్యార్థికి జగనన్న విద్యా కానుక కిట్లను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ అదనపు డైరెక్టర్ (మధ్యాహ్న భోజన పథకం) ఎ.సుబ్బారెడ్డి చెప్పారు. శనివారం డుంబ్రిగుడ మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సందర్శించి, అనంతరం జగనన్న విద్యా కిట్ల నిలువ చేసే కేంద్రాలను తనిఖీ చేశారు. ఏడి మాట్లాడుతూ జెవికె-4 పంపిణికి ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ కిట్‌లో పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, డిక్షనరీ, బ్యాగ్, బెల్ట్, షూ, సాక్స్‌లను అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన రాగి జావను మధ్యాహ్న భోజన పథకం నిర్వాకులు రుచికరంగా సిద్ధం చేసి విద్యార్థులకు పెట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఆయనతో పాటు మండల విద్యా శాఖ అధికారి ఎస్. రామచంద్రరావు, జిల్లా సమగ్ర శిక్షా సి.ఎం.వో ఎం.జి. ప్రకాష్ ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్ నారాయణ, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## తాండవ జలాశయంలో లీకేజీలను పట్టించుకోరా..?

### జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో 52వేల ఎకరాలకు సాగు నీరు అందించే తాండవ రిజర్వాయర్ మెయిన్ గేట్ల ద్వారా లీకేజీల రూపంలో నీరు చాలా వరకు వృధాగా పోతుంటే పాలకులు గానీ, అధికారులు గానీ పట్టించుకోరా అని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ప్రశ్నించారు. శనివారం పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ లీకేజీలను అరికట్టే చర్యలు చేపట్టకుంటే రానున్న ఖరీఫ్ సీజన్లో ఇబ్బందులు తప్పవని ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. నీరు విడుదలను నిలిపివేసినప్పటికీ మెయిన్ గేట్ల ద్వారా నాటి నుంచి నీరు లీకేజీల రూపంలో కుడి, ఎడమ కాలువలకు పోతూనే ఉందన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి లీకేజీలు అరికట్టేలా చర్యలు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. అదే విధంగా ఏళ్ల తరబడి వేధిస్తున్న నాతవరం నుంచి తాండవ జలాశయం రోడ్డు వేయడంలో స్థానిక ఎమ్మెల్యే గణేష్ ఘోరంగా విఫలం చెందారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా ఈ రోడ్డును అభివృద్ధి చేయక పోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా పై సమస్యలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. లేకుంటే జనసేన ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, టౌన్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి శ్రీను, వాసం వెంకటేష్, గొలుగొండ మండల సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, నాతవరం మండల అధ్యక్షులు బైన మురళీ, మాకవర పాలెం మండల నాయకులు కర్రి సురేష్, ప్రోగాం కమిటీ మెంబర్ కొత్తకోట రామశేఖర్ పాల్గొన్నారు.

## నర్సీపట్నం గిరిజన ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నర్సీపట్నం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

నర్సీపట్నం రుత్తల ఫంక్షన్ హాలులో గిరిజన ఉద్యోగుల సంఘం నర్సీపట్నం రూరలకు సంబంధించి నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎస్.ధనార్జన్, ప్రధాన కార్యదర్శులుగా జె.సింహాచలం, ఎస్.ధర్మరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా జానకాని కృష్ణయ్య, కూడా లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పంతులు బాబు, ఎస్.కోటిబాబు, కోశాధికారిగా ఎస్.భరతకుమార్, వైస్ ప్రెసిడెంట్లుగా కె.నాగమణి, ఎస్.శ్రావణ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా అచ్చియమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికార్లుగా పోతు రాజు, నారాయణరావు, అప్పారావు, సోమయ్య, రామారావు, సత్యనారాయణలు వ్యవహరించారు. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగులు పాల్గొన్నారు.

## బలిఘట్టం 17వ వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం



నర్సీపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం 17వ వార్డులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మున్సిపల్ చైర్పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు హామీలు నిలబెట్టుకోలేకపోవడం ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంతో పాటు ఎన్నో అభి వృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. సంక్షేమ పథకాలను పొందుతున్న వారంతా సీఎం జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## దామనాపల్లి పంచాయితీలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

### సర్పంచ్ కన్వీనర్ గృహ సారథులు ఇంటింటికి సందర్శన



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండలంలో దామనాపల్లి పంచాయితీ దొడ్డికొండ 2 గ్రామంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. కన్వీనర్లు గృహ సారథులు ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ప్రభుత్వం పట్ల ప్రజలకు ఉన్న ఉద్దేశాన్ని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందిస్తున్న విధానం బాగుందా లేదా అని ఆరా తీసారు. ముఖ్యమంత్రి టోల్ ఫ్రీ నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇప్పించటం జరిగింది. కొన్ని గృహాలలో కన్వీనర్లకు గృహ సారథులకు పార్టీ కోసం అంకిత భావంతో పనిచేశాము.. మాకు ఇప్పటికీ గృహాలు మంజూరు చేయలేదని గృహాలు మంజూరైన వారికి కూడా సరైన బిల్లులు మంజూరు చేయలేదని డ్రైనేజీ, సిసి రోడ్లు వేస్తామని కూడా ఇప్పటికి వేయక పోవడం బాధాకరమని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి గృహంలో సర్పంచ్, కన్వీనర్లు, గృహ సారథులు కనీసం పావు గంట సేపు గడపటం జరిగింది. పంచాయితీలో ప్రతి గృహాన్ని సందర్శిస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ అరుకు ఇర్మియా, కన్వీనర్ సాగిన సత్తిబాబు, గృహ సారథులు వసుపరి చిరంజీవి, మాదిరి నిర్మల కుమారి గ్రామపెద్దలు సుబ్బారావు, లింగన్నదొర తదితరులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ప్రతి ఇంటిని సందర్శిస్తున్న గృహ సారథులు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా గృహసారథులుగా ఎన్నిక కాబడ్డవారు ఏడవ తేదీ నుండి ఈనెల 20వ తారీకు వరకు ప్రతి కుటుంబాన్ని సందర్శించి వారికి ప్రభుత్వం నుండి అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి, అందుతున్న విధానాన్ని గురించి, అడిగి తెలుసుకుంటున్నారు. ప్రభుత్వంలో ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని వాకబు చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం దొడ్డికొండ-2 గృహసారథులు వసుపరి చిరంజీవి, మాదిరి నిర్మలా కుమారి స్థానిక సర్పంచ్ రామకృష్ణతో పాటు ప్రతి గృహాన్ని సందర్శించారు. అందుబాటులో ఉన్న ఫోన్లతో ముఖ్యమంత్రి టోల్ ఫ్రీ నెంబర్ 82960 82960కు మిస్డ్ కాల్ ఇప్పించారు. గృహ యజమానుల అంగీకారంతో వారి ఫోన్లో వెనుక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్ అంటించడం జరిగింది. గృహాలలో కూడ గృహ సారథులు స్టిక్కర్లను అంటించారు.

## ఉత్సాహంగా ఉల్లాసంగా ఆడవాళ్లు మీకు జోహార్లు



మాడుగుల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

అంతర్జాతీయ స్థాయిలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన ఆడవాళ్లు మీకు జోహార్లు అనే వినూత్న కార్యక్రమం ఉత్సాహంగా ఉల్లాసంగా జరిగింది. 7వ తేదీన విజయవాడలో అంతర్జాతీయ వాసవి క్లబ్‌కు తొలి మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన పాలకుర్తి గాయత్రీ దేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి కూడా పెద్ద ఎత్తున మహిళ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి వెళ్లి ఉత్సాహంగా ఉల్లాసంగా గడపడంతో పాటు సమాజంలో మహిళలు చెప్పట్టవలసిన కార్యక్రమాల గురించి అనుసరించాల్సిన విధి విధానాల గురించి ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ వాసవి క్లబ్ డైరెక్టర్ ఎస్.శ్రీను, జిల్లా గవర్నర్ వీఎస్ వరహాలరావు శనివారం మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని అధ్యక్షురాలు గాయత్రి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన ఆడవాళ్లు మీకు జోహార్లు అనే కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించిందని చెప్పారు. దేశ నలుమూలల నుంచి వెయ్యి మందికి పైగా మహిళా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై తమ సంఘీభావం ప్రకటించి, రానున్న రోజుల్లో గాయత్రీ దేవి నాయకత్వంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారనీ చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన వనిత క్లబ్ ప్రతినిధులందరికీ విడివిడిగా సత్కారాలు చేసి పసుపు కుంకుమలు బహుమతులు చీరలు అందజేసి మరింత జోష్ నింపారని చెప్పారు. ఈ సందర్భంగా గుమ్మడి విశాఖ జిల్లా నుంచి ఈ మహాసభకు హాజరైన వనితలందరికీ వారు అభినందనలు తెలిపారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం.. ముగిసిన శ్రీరామ నవమి ఉత్సవాలు



మాడుగుల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మాడుగుల పార్థసారథ స్వామివారి ఆలయ ప్రాంగణంలో శనివారం రాత్రి సీతారాములు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. దీంతో గత నెల 30వ తేదీన ప్రారంభమైన శ్రీరామ నవమి ఉత్సవాలు శనివారం రాత్రితో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నున్న శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో ఈ పది రోజులు పాటు వివిధ కార్యక్రమాలు హోమాలు ఘనంగా నిర్వహించారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో ఈ ఉత్సవాలు నిర్వహించారు. శనివారం రాత్రి జరిగిన సీతారామ కళ్యాణ మహోత్సవం జల్లు కృష్ణ సోదరులు, కరణం వెంకటేష్ సోదరులు, భవిరిశెట్టి ఆనంద్ సహకారంతో నిర్వహించారు. ఎంపీపీ రామధర్మజ, సర్పంచ్ కళావతి ఉపసర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పీ విజయలక్ష్మి కే మహేశ్వరి తదితరులతోపాటు ప్రతినిధులు భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవాలు జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

## నక్కపల్లి ఆసుపత్రికి ఇరువురు వైద్యులు నియామకం



నక్కపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి 50 పడకల ఆస్పత్రికి ఇరువురు వైద్యులను డిసిహెచ్ శనివారం నియమించారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఈ ఆసుపత్రికి అన్ని విభాగాలకు సంబంధించి వైద్యుల అవసరాన్ని గుర్తించి నియమించారు. వారిలో గైనిక విభాగానికి సంబంధించి డాక్టర్ ప్రియాంకను చోడవరం నుంచి ఇక్కడికి రాగా విశాఖపట్నం నుంచి కంటి వైద్యులు ఇస్సాకు మహమ్మద్ ఎంపిక చేసి పంపించారు. ఈ మేరకు విధుల్లో చేరారు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని డా.ప్రియాంక, మహమ్మద్ తెలిపారు.

## వైకాపా నేత వైవి సుబ్బారెడ్డి కలసిన నక్కపల్లి వైకాపా నాయకులు



నక్కపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

టిటిడి బోర్డు చైర్మన్, ఉత్తరాంధ్ర రీజియన్ వైకాపా కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి నక్కపల్లి మండలానికి చెందిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో విశాఖలోని శుక్రవారం రాత్రి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కార్యకర్తలు అందర్నీ సమాయత్తం చేయాలని రామకృష్ణకు సూచించారు. గృహసారథులు సచివాలయ కన్వీనర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు తీసుకెళ్లాలని కోరారు. రామకృష్ణతోపాటు జిల్లా మండల పార్టీ నాయకులు ఏనుగుపల్లి రత్నం, గోసాల కాసులమ్మ, అయినంపూడి మని రాజు, వీసం నానాజీ, వెలగ ఈశ్వరరావు, పొడగట్ల వెంకటేశ్వరరావు, ఘంటా తిరుపతిరావు, తల్లా భార్గవ్, కొలనాటి బుజ్జి, కొప్పిశెట్టి హరిబాబు, వీసంరాజు, ఎల్లేటి సత్య నారా యణ, ముద్ద శ్రీనివాసరావు, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, మనబాల తాతారావు, కర్రి రాజబాబు, మైలపల్లి శ్రీనివాసరావు, కొలుకులూరి సురేష్ వర్మ, వెదుల పాపారావు, వెంకటరమణ, కల్లూరు మహేష్, యానాదుల శ్రీను, తంగేళ్ల కృష్ణ, దేశెట్టి గంగా నాగేశ్వరరావు, గంగిశెట్టి లోవరాజు ఉన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు శనివారం లంకెలపాలెం, నిమ్మదొడ్డి, పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి సమీక్ష చేశారు. లంకెలపాలెం, పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రారంభో త్సవం చేశారు. అనంతరం పాత అగనంపూడి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ఐఎఫ్ఎ, ఐరన్ ఫోలిక్ యాసిడ్ ట్యాబ్లెట్స్ స్టాక్‌ను తనిఖీ చేసి వైద్యులకు, ఎఎన్ఎంకు గర్భిణులకు సరిపడ ఐఎఫ్ఎ ట్యాబ్లెట్స్‌ను నిల్వఉంచుకోవాలని అనిమీయా కేసులు రాకుండా, హైరిస్క్ గర్భిణులను గుర్తించాలని, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డా.రమాదేవి, శశిభూషణ్, నాగభూషణం, స్థానిక వైద్యులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 6153, మృతి 9 మంది

## దేశంలో మొత్తం బాధితులు 4,47,51,259

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్8:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 6153 కేసులు నమోదయ్యాయి. మృతి 9 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,51,259 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,89,111 మంది కోలుకోగా 31,194 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనాకారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,954కు చేరినట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.74 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,48,599కి చేరగా,79,95,655 మంది వరకు కోలుకున్నారు.1,48,457మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,46,302కి చేరింది.అందులో 67,64,047మంది కోలుకున్నారు.71,646మందిమరణించారు. కర్ణాటకలో పాజిటీవ్ కేసులసంఖ్య40,79,258కిచేరింది.అందులో 40,37,332 మంది కోలుకున్నారు.40,330మంది మరణించారు. తమిళ నాడులో బాధితుల సంఖ్య35,98,320కి చేరగా అందులో 35, 58, 740 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.



## బిజెపిలో చేరిన రాజగోపాలచారి మునిమనవడు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** భారతదేశ తొలి గవర్నర్ జనరల్ సి.రాజగోపాలచారి మునిమనవడు, కాంగ్రెస్ మాజీనేత సిఆర్ కేశవన్ శనివారం బిజెపిలో చేరారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీలో తనకు చోటుకల్పించినందుకు బిజెపి పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని కేశవన్ ఈసందర్భంగా వ్యాఖ్యానించారు. తనను పార్టీలోకి తీసుకోవడం ద్వారా సి.రాజగోపాలచారితో సహా దేశ నిర్మాణంలో పాలుపంచుకున్న మహనీయులపట్ల బిజెపికి ఉన్న గౌరవానికి నిదర్శనమని కేశవన్ అన్నారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధానాలు, అవినీతిరహిత పాలన కోసం చేస్తున్న కృషి తనను ఆకర్షించాయని ఆయన తెలిపారు. బిజెపిలో చేరడానికి ముందు కేశవన్..కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తన రాజీనామాకు కారణాలను అందులో వివరించారు. రెండు దశాబ్దాలుగా పార్టీ కోసం పని చేయడానికి తనను ప్రోత్సహించిన విలువలు ప్రస్తుతం ఏమాత్రం కనిపించడం లేదన్నారు. పార్టీలో ఇప్పటివరకు వివిధ పదవులు ఇచ్చినందుకు సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని లేఖలో పేర్కొన్నారు.తానిపుడు తన నూతన పంథాను నిర్మించుకోవాల్సి ఉన్నదన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్‌దే హవా: శరద్ పవార్

**బెంగళూరు, ఏప్రిల్ 8:** కర్ణాటకలో వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీ అధినేత శరద్ పవార్ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే హవా అని ధీమాగా చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని నమ్మకంగా చెప్పారు. అయితే ఈ ఎన్నికలను వచ్చే ఏడాది జరగనున్న జాతీయ ఎన్నికల కోణంలో చూడలేం. కానీ బిజెపి మాత్రం ఎన్నికల ప్రచారంలో జాతీయ అంశాలను రాష్ట్ర సమస్యలతో ముడిపెట్టే యత్నం చేస్తోంది. నా అంచనా ప్రకారం కర్ణాటకలో రెండు రకాలు ఎన్నికలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం దృష్టిలో ఇవి జాతీయ ఎన్నికలు కానీ రాష్ట్రాలకు సాధారణ ఎన్నికలే. అయితే రాష్ట్ర ఎన్నికల్లో వేరే గేమ్ స్ట్రాటజీ ఉంటుంది. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో బిజెపి ప్రభుత్వాలు కావు, అందువల్ల కర్ణాటకలోఖచ్చితంగా కాంగ్రెస్ గెలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అలాగే రాష్ట్రాలలో బిజెపియేతర పార్టీలు అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా గెలుపొందాయో అందరికీ తెలుసు కాబట్టి రాష్ట్ర ఎన్నికల విషయానికి వస్తే వాస్తవ పరిస్థితులు విభిన్నంగా ఉంటాయి.మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఎమ్మెల్యేలు విడిపోయి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ రాజస్థాన్, ఢిల్లీ, పంజాబ్, పశ్చిమబెంగాల్ వంటి అనేక రాష్ట్రాల్లో బిజెపియేతర పార్టీలే అధికారంలో ఉన్నాయి. వచ్చే ఏడాది జరగనున్న జాతీయ ఎన్నికల గురించి ప్రతిపక్షాలు కలిసి ఏదో ఒకటి చేయాలని లేకుంటే బిజెపిని ఓడించడం కష్టం.అందరూ ఐక్యంగా ఉండిచేస్తే గానీ బిజెపిని మట్టికరిపించలేం అని పవార్ అన్నారు. కాగా, ప్రస్తుతం కర్ణాటకలో బిజెపి అధికారంలో ఉంది. 2008లో దేశంలో దక్షిణాది ప్రాంతంలో తొలిసారిగా అధికారంలోకి రావడంతో అదే రాష్ట్రంలో మరో దఫా విజయం సాధించాలని బిజెపి గట్టిగా యత్నిస్తోంది.

# 68.49 కోట్లకు పెరిగినకేసులు

## 68.37 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 8:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అటు ఇన్‌ఫ్లుయేంజా కేసులతోపాటు ఇపుడు వైరస్ ఉపవేరియంట్లు రాజ్యమేలుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా భారత్‌లో 68.49కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.37 లక్షలమందిచనిపోయారు. మరో 39,706మంది పరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 65.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 24.81కోట్ల మందికికరోనా సోకివారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6428 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 12.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 16.24 లక్షలమంది చనిపోయారు. మరో 6976 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.73 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.56 కోట్లకుపైగాకరోనా కేసులు రాగా 15.42 లక్షలమంది చనిపోయారు. మరో 15,510 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20లక్షలకుపైగానమోదుకాగా మరో 1.41 కోట్లకు పైగా ఇప్పటికీ బాధితులు వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో10,171 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,29,548 మందిపరిస్థితి విషమంగా ఉంది.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,672 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,707 మందిపరిస్థితి మరింత విషమంగా ఉన్నట్లుతేలింది.19 ద్వీప కల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 26,792 మందిచనిపోయారు.రికవరీలు1.38కోట్లకుపైగా నమోదుకాగా మరో1,50,277మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.

# అదానీ అంశంలో ప్రతిపక్షాలతో విభేదించిన శరద్‌పవార్

## జెపిసి డిమాండ్ అర్థరహితమన్న ఎన్‌సిపి నేత

## అదానీ, అంబానీ సంస్థలు దేశానికి చేసిన సేవల్ని కూడా గుర్తించాలని వ్యాఖ్య



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** అదానీ అంశంలో సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జెపిసి)తో దర్యాప్తు జరిపించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌తో తాను విభేదిస్తున్నానని ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో సంఖ్యాబలం ప్రాతిపదికన జెపిసి చైర్మన్‌గా నియమితులయ్యేది అధికార బిజెపి సభ్యుడే అయినందున దర్యాప్తునకు అర్థమే ఉండదని పవార్ అన్నారు. ఆరోపణలు వచ్చింది అధికార పార్టీపైనే అని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిటీ ఏర్పాటైనందున జెపిసి అవసరం లేదని పవార్ స్పష్టం చేశారు. మరో వైపు అదానీ గ్రూప్‌ను సమర్థించే వ్యాఖ్యలు కూడా పవార్ నుంచి రావడంతో ప్రతిపక్షాలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. అదానీ, అంబానీ అంటూ రాహుల్‌గాంధీ విమర్శించే తీరు సరైంది కాదని పవార్ అభిప్రాయపడ్డారు. తాను రాజకీయాల్లోకి ప్రవేశించిన కొత్తలో టాటా,బిర్లా అంటూ విమర్శించేవారిని చూశానని, ఆ తర్వాత ఆ సంస్థల వల్ల దేశానికి అందిన సేవలు చూసి ఆశ్చర్యపోయానని పవార్ అన్నారు. ఇప్పుడు ఆ సంస్థల స్థానంలో అంబానీ, అదానీ సంస్థలపై విమర్శలు సాగుతున్నట్లుగా అనిపిస్తోందని పవార్ అన్నారు. ఇప్పుడు ఈ రెండు సంస్థలు దేశ మౌలిక వసతుల కల్పనలో చేసిన కృషిని పరిగణనలోకి తీసుకోవాలని పవార్ అన్నారు. పెట్రో రసాయనాల విషయంలో అంబానీ కంపెనీలు, విద్యుత్ ఉత్పత్తి విషయంలో అదానీ కంపెనీలు కృషి చేశాయని పవార్ అన్నారు. ఎన్‌డిటివికి పవార్ ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన పలు వ్యాఖ్యలు ఇప్పుడు ప్రతిపక్షాల మధ్య సుదీర్ఘ చర్చకు దారితీసే అవకాశాలున్నాయి. ఎన్‌డిటివి యాజమాన్యం ప్రస్తుతం అదానీ గ్రూప్ చేతుల్లోకి వెళ్లిందన్నది తెలిసిందే. ఇటీవలి పార్లమెంట్ సమావేశాల్లో మిగతా ప్రతిపక్షాలతోపాటు తమ ఎన్‌సిపి కూడా జెపిసి డిమాండ్‌కు పట్టుబట్టిన విషయం వాస్తవమేనని పవార్ అంగీకరించారు. అయితే తన వైఖరి మారిందని పవార్ చెప్పుకొచ్చారు. ప్రతిపక్షాలు అధికార పార్టీపై పోరాడేందుకు నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు లాంటివి అనేక అంశాలున్నాయని పవార్ పేర్కొన్నారు. అదానీ గ్రూప్ కంపెనీలు 2014 తర్వాత(మోదీ అధికారం చేపట్టిన తర్వాత) స్టాక్ మార్కెట్‌లో అనూహ్యంగా తమ షేర్ విలువల్ని పెంచుకున్నాయని అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడైన తర్వాత జరిగిన పరిణామాలు తెలిసిందే.

# ప్రధాని మోడీ, సిఎం స్టాలిన్ భాయీభాయీ!



**చెన్నై, ఏప్రిల్ 8:** తెలంగాణ పర్యటనలో పరోక్షంగా కెసిఆర్‌పైనా, పాలనపైనా విమర్శలుచేసిన ప్రధానిమోడీ చెన్నైలో మాత్రం అందుకు విరుద్ధంగా కనిపించారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఆయన్ను కలిసి చర్చలు జరిపారు. ప్రధాని మోడీతో కరచాలనం చేసి చెన్నై ఎయిర్ పోర్టు టెర్మినల్‌లో ఉన్న ప్రదర్శనలను వీక్షిస్తూ కనిపించారు. తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రధాని పర్యటనకు హాజరుకాని విషయం తెలిసిందే. తెలంగాణ కార్యక్రమాల్లో ప్రధానిమోడీ రాష్ట్ర నాయకత్వాన్ని విమర్శించారు. కేంద్రం ప్రారంభించిన ప్రాజెక్టులను రాష్ట్రం అమలు చేయడంలేదని అడ్డుకుంటున్నదని నిప్పులు చెరిగారు. తెలంగాణ గవర్నర్ తమిలిసై సౌం దరరాజన్ ప్రధానితోపాటు పర్యటనలో పాల్గొన్నారు. రాష్ట్రనాయకత్వంపై ప్రధాని తీవ్రస్థాయిలో పరోక్ష విమర్శలుచేసారు. అదే తమిళనాడు పర్యటనలో భిన్నంగా కనిపించారు. తమిళనాడులో గవర్నర్ ఆర్‌ఎన్‌రవి ఇటీవలే రాజకీయ తుపానుకు తెరతీసారు. 2018నాటి యాంటి స్టెరిలైట్‌నిరసనలకు విదేశీ నిధులు అందాయని చెపుతున్నారు. ఇందుకుసంబంధించి డిఎంకె అప్పట్లోనే తీవ్రంగాప్రతిఘటించింది. కేంద్రంలో ఉన్న బిజెపి వల్ల రాష్ట్రాల సమాఖ్యతత్వానికి విఘాతం కలుగుతున్నదని డిఎంకె పదేపదే విమర్శలు కూడా చేసింది. ముఖ్యమంత్రి స్టాలిన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని విపక్ష ఐక్యతకు కృషిచేసారు. ఎన్‌డిఏ ప్రభుత్వానికి వ్యతి రేకంగా ఈ కూటమికి మద్దతు కూడా పలికారు. ముఖ్యమంత్రి లేఖరాసిన వెంటనే కావేరి డెల్టారీజియన్‌లోని మూడు బొగ్గు బ్లాక్‌లను జాతీయస్థాయి వేలం ప్రక్రియనుంచి కేంద్రం తొలగించింది. ఇలాంటి వాతావరణంలో కూడా ప్రధాని మోడీ చెన్నై పర్యటనకు వచ్చారు. పిఎం పర్యటించిన ప్రతిచోటా ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పాల్గొనడమే కాకుండా చెన్నై ఎయిర్‌పోర్టు కొత్తటెర్మినల్ ప్రారంభోత్సవంలో కూడా కీలకంగా వ్యవహరించారు. చెన్నై ఎయిర్‌పోర్టులో ప్రధాని మోడీకి స్టాలిన్ స్వాగతం పలికారు. గవర్నర్ ఆర్‌ఎన్‌రవితోపాటు పౌరవిమానయానమంత్రి జ్యోతిరాదిత్య సింధియాలతో కలిసి కొత్త టెర్మినల్‌చుట్టూ కొంతసేపు నడిచి పరిశీలనచేసారు. అలాగే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైలు ప్రారంభోత్సవంలో కూడా ప్రధానివెంటనే ఎంకె స్టాలిన్ కనిపించారు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ప్రధాని మోడీ రాష్ట్ర విశిష్ట అతిథిగా రావడంతో ఆయనకు స్వాగతం పలకడం మన బాధ్యత అని డిఎంకె వర్గాలు చెపుతూ అందుకే సిఎం స్టాలిన్ అన్నింటా ఆయన వెన్నంటే ఉన్నారని సమర్థించింది.

# ఐపిఎల్ బుకీ అనిల్‌జై సింఘానిని అరెస్టు చేసిన ఇడి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఐపిఎల్ బుకీ అనిల్‌జైసింఘానిని మనీలాండరింగ్‌కేసులో అరెస్టుచేసారు. బెట్టింగ్‌ర్యాకెట్‌కు సూత్రధారి అని అధికారులు శనివారం ప్రకటించారు. జైసింఘాని, ఆయన కుమార్తె అనిక్షలు ఇటీవలే ముంబయి పోలీసులు అరెస్టు చేసారు. మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృత ఫడ్నవిస్‌కు ప్రైవేటు సందేశాలు పంపించి ఆమెకు నగదు ఆఫర్‌చేసి జైసింఘానిని కేసునుంచి రక్షించాలని కోరిన అంశం తెలిసిందే. దీనితో అమృత ఫడ్నవిస్ ఇందుకు తిరస్కరించారు. ఇదేవిషయమై ఆమెపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. ఇపుడు అహ్మదాబాద్ ఇడి అధికారులు ముంబయికోర్టును ట్రాన్సిట్ వారంట్ దాఖలుచేసి ఆమె తండ్రి జైసింఘానియాను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అహ్మదాబాద్‌కోర్టు ఆతనిపై నాన్‌బెయిల్‌బుల్ వారంట్ జారీచేసింది. 2015 మనీలాండరింగ్‌కేసు ఒకటి ఆయనపై ఇప్పటికీ నమోదయింది. ఐపిఎల్ మ్యాచ్‌లపై బెట్టింగ్ ర్యాకెట్‌నిర్వహించినట్లు ఇడి అభియోగాలున్నాయి. మధ్యప్రదేశ్ పోలీసులు కూడా ఆయనపై కేసునమోదయి ఉండటంతో అదుపులోకి తీసుకున్నారు. తండ్రి కుమార్తెలిద్దరూ కూడా కుట్రలు చేయడంలో దిట్ట అని తెలుస్తోంది. అమృత ఫడ్నవిస్‌తో స్నేహపూర్వక సంబంధాలు నెరపుతూ అనిక్ష తన తండ్రిపై ఉన్న క్రిమినల్ కేసులనుంచి రక్షించాలని ఆమె భర్త దేవేంద్ర ఫడ్నవిస్‌కు చెప్పిన రక్షణ కల్పిస్తే కోటి రూపాయలు ఇస్తామని కూడా ఆఫర్‌చేసినట్లు తేలింది.దక్షిణ ముంబయిలోని మలబార్ హిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఈమెపైనా తండ్రిపైనా కేసులునమోదుచేసారు. అనిక్షను గతనెల 17వ తేదీ అరెస్టుచేసారు. ఈనెల 27వ తేదీ బెయిల్‌మంజూరు అయింది. అనిల్‌జై సింఘానిని ముంబయి పోలీసులు గుజరాత్‌లో అరెస్టు చేసారు. ప్రస్తుతం జ్యుడిషియల్‌కస్టడీలో ఉన్న ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు తిరస్కరించింది.

# 10,11 తేదీల్లో అరుణాచల్‌లో పర్యటించనున్న అమిత్‌షా

## సరిహద్దు గ్రామాల అభివృద్ధికి పలు ప్రాజెక్టులకు శ్రీకారం




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ నెల 10,11 తేదీల్లో అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటించనున్నారు. భారత, చైనా సరిహద్దులోని కిబితూ అనే గ్రామంలో వైబ్రాంట్ విలేజెస్ ప్రోగ్రామ్(వివిపి)ను అమిత్‌షా ప్రారంభిస్తారు. ప్రధాని మోడీ నేతృత్వంలో వివిపి కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2022 నుంచి 2026 వరకు మూడేళ్లపాటు ఈ కార్యక్రమం కింద దేశ ఉత్తర సరిహద్దులోని 2967 గ్రామాల్ని సమగ్రంగా అభివృద్ధి చేయనున్నారు. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, కేంద్రపాలితప్రాంతం లడఖ్‌లోని 19 జిల్లాల పరిధిలోని గ్రామాలను అందుకు ఎంచుకున్నారు. ఈ కార్యక్రమం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.4800 కోట్లు కేటాయించింది. అందులో రూ.2500 కోట్లు రోడ్ల నిర్మాణం కోసం ఖర్చు చేయనున్నారు.


ఈ పథకం అమలు ద్వారా సరిహద్దు గ్రామాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్తాయని కేంద్రం చెబుతోంది. మౌలిక సదుపాయాల్ని మెరుగుపరిచి, ఉపాధి అవకాశాలను పెంపొందించడం ద్వారా ఆ గ్రామాల నుంచి వలసల్ని అరికట్టవచ్చని కేంద్రం భావిస్తోంది. ఆ గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ పథకాల్ని 100 శాతంమేర అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. తాగునీరు, విద్యుత్, మొబైల్, ఇంటర్‌నెట్, ఆరోగ్యకేంద్రాలులాంటి కనీస వసతుల్ని ఆ గ్రామాల్లో కల్పించ నున్నారు. అమిత్‌షా తన పర్యటనలో మౌలిక వసతులకు సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు.

# బోనీకపూర్ కారులో వెండి వస్తువులు స్వాధీనం

## కారుడ్రైవర్, మరో వ్యక్తిపై పోలీసులు ఎఫ్ఐఆర్

**బెంగళూరు,ఏప్రిల్ 8:** కర్ణాటకలో బాలివుడ్‌నిర్మాత బోనికపూర్‌కుచెందిన కారులో లభించిన వెండి వస్తువులను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. కర్ణాటకలో జరిగే ఎన్నికల తరుణంలో ఈ వస్తువులను స్వాధీనంచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కర్ణాటకలో ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఈనేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సంఘం తనిఖీలుపెంచింది. ఈ తనిఖీల్లోనే బాలివుడ్‌నిర్మాత బోనికపూర్‌కు చెందిన కారులో వెండి వస్తువులను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. కర్ణాటకలోని ధావణగేరే శివారులో హెబ్బాళు టోల్‌సమీపంలో ఈసీ అధికారులు తనిఖీలుచేస్తుండగా బిఎండబ్ల్యుకారులో భారీగా వెండి వస్తువులను గుర్తించారు. ఐదు బాక్సుల్లో చెన్నైనుంచి ముంబయి తరలిస్తున్న ఈ వస్తువులకు సరైన పత్రాలుచూపించలేదుజ. దీనితో అధికారులు వాటిని స్వాధీనంచేసుకున్నారు. మొత్తం 66 కిలోల వెండిగిన్నెలు, స్పూన్లు, ప్లేట్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీటి విలువ 39 లక్షలరూపాయలుపైనే ఉంటుందని వెల్లడించారు. డ్రైవర్ సుల్తాన్‌ఖాన్, మరో వ్యక్తి హరిసింగ్‌పై పోలీసులు కేసునమోదుచేసారు. దర్యాప్తులో ఈకారు బాలివుడ్‌నిర్మాత బోనీకపూర్‌ది అని ఆయనకు చెందిన బేవ్యూ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థపై రిజిస్టరు అయి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ వస్తువులు బోనీ కపూర్‌కుటుంబానికి చెందినవేనని హరిసింగ్ వెల్లడించాడు. సరైన పత్రాలు లేకపోవడంవల్లనే సీజ్‌చేసామని అధికారులు తెలిపారు.





# జమ్ముశ్రీనగర్ హైవేపై కేంద్ర న్యాయశాఖ మంత్రికి తృటిలో తప్పిన ప్రమాదం

**శ్రీనగర్, ఏప్రిల్ 8:** కేంద్రన్యాయశాఖ మంత్రి కిరెన్‌రిజిజుప్రయాణిస్తున్న కాన్వాయ్‌లోని ఆయన వాహనాన్ని ఒక ట్రక్కు ఢీకొన్నది. జమ్ముకాశ్మీర్‌లోని ఉద్ధంపూర్‌లో న్యాయసేవా శిబిరంలో పాల్గొనేందుకు వెళుతున్న కిరెన్‌రిజిజు ప్రయాణిస్తున్న కారును ఒక ట్రక్కు వచ్చి అకస్మాత్తుగా ఢీకొట్టింది.దీనితో వెంటనే అప్రమత్తం అయిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే కారునుంచి కిరెన్‌రిజిజును కిందికి దించి వేరొక కారును ఏర్పాటుచేసారు. రాంబన్ ప్రాంతంలో జమ్ముశ్రీనగర్ హైవేపై ఈప్రమాదం జరిగింది.కేంద్రమంత్రి తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, దెబ్బతిన్న కారును కాన్వాయ్‌నుంచి వేరుచేసినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే సెక్యూరిటీ సిబ్బంది దెబ్బతిన్న వాహనంవద్దకు పరుగులు పెట్టి కారుడోర్లు ఓపెన్‌చేసి అందరినీ బయటకు రప్పించారు. భారీసంఖ్యలో సెక్యూరిటీ సిబ్బంది మొహరించి ఉండగా మంత్రి వాహనం నుంచి దిగి బయటికి వచ్చి ఊపిరిపీల్చుకున్నారు.

# ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక కులం కేటాయింపుపై దుమారం

## బీహార్ సాంఘికసంక్షేమ కులగణనపై సర్వత్రా విమర్శలు


**పాట్నా, ఏప్రిల్ 8:** బీహార్‌లోచేపట్టిన సామాజిక కులగణన ఇపుడు వివాదాలమయం అవుతోంది. ఈకులగణనలో ట్రాన్స్‌జెండర్లు లేదా హిజ్రాలుగా పేర్కొంటున్నవారికి ప్రత్యేకకులం కేటాయించడంపై దుమారం రేగుతోంది. ఆడ లేదా మగ అని లింగ పురుష తేడాలున్నవారిని ఒక ప్రత్యేక కులంగా ఎలా భావిస్తారని, ఇది వారిని అవమానించడమేనని హక్కుల సంఘాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. ఒక ప్రత్యేకకులంగా ట్రాన్స్‌జెండర్లనుపరిగణించి కోడ్‌ను కేటాయించారు. మొత్తం 215 కోడ్స్ నిర్ణయించగా ట్రాన్స్‌జెండర్లకు 22వ కోడ్ కేటాయించారు. ఏసామాజికవర్గంలో అయినా ట్రాన్స్‌జెండర్లు ఉంటారని, వారి విభాగాల్లో పొందుపరచకుండా ప్రత్యేక కులంగా ఎలా పరిగణిస్తారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మైథిల్, కన్యాకుబ్జ్, ఇతరబ్రాహ్మణ ఉపవర్గాలను బ్రాహ్మణులుగా ఒకే సామాజికవర్గంలో విలీనంచేసి 126 కోడ్‌ను కేటాయించారని, రాజ్‌పుతల్‌కు 169, భూమిహార్‌కు 142, కాయస్థ 21 కోడ్‌లను కేటాయించారు. ట్రాన్స్‌జెండర్లను వేరే కులంగా పేర్కొనడం ఇపుడు వివాదం అవుతోంది. వీరిని ప్రత్యేకకులంగా పేర్కొనడం క్రిమినల్‌చర్యలేనని బీహార్ దోస్తానాపార్ ఎన్జీవో వ్యవస్థాపకుడు రమేష్‌ప్రసాద్ అన్నారు.

# చిన్నారులపై ప్రభావం చూపుతున్న కొత్త వేరియంట్ ఎక్స్‌బిబి 1.16



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** దేశంలో తాజాగా కరోనా కేసులు పెరుగుదలకు ఎక్స్‌బిబి 1.16 లేదా ఆర్క్టురస్ అనే నూతన వేరియంట్ కారణమని గుర్తించారు. ఈ వేరియంట్ బారిన పడినవారిలో కొన్ని కొత్త లక్షణాల్ని కూడా వైద్య నిపుణులు గుర్తించారు. ఈ లక్షణాలు గత వేరియంట్ల వ్యాప్తిలో కనిపించలేదన్నారు. ఈ వేరియంట్ వల్ల అధికజ్వరం, దగ్గు, జలుబుతోపాటు కళ్లలో ఊసులు కట్టడం, దురదగా ఉండటం కొత్త లక్షణాలని ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ మాజీ కన్వీనర్ విపిన్‌ఎం వశిష్ట పేర్కొన్నారు. ఈ వైరస్ చిన్నారులపై ప్రభావం చూపుతోందన్నారు. ఈ ఏడాది జనవరిలో ఎక్స్‌బిబి 1.16 వేరియంట్ కేసులు రెండు నమోదు కాగా ఫిబ్రవరి, మార్చి నెలల్లో వాటి సంఖ్య వందల్లోకి చేరిందని ఇండియన్ సార్స్ కోవ్ 2 జీనోమిక్స్ కన్సార్టియం వెల్లడించింది. గత రెండునెలలుగా పలుచోట్ల ఎక్స్‌బిబి 1.16కి వేగంగా వ్యాప్తి చెందే లక్షణం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వారం రోజుల క్రితం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రతినిధి మరియా వాన్ ఖెర్ఖోవ్ మాట్లాడుతూ కొద్ది నెలలుగా కరోనా కొత్త వేరి యంట్ వ్యాప్తి చెందుతోంది. అది ప్రమాదకరంగా అనిపించనప్పటికీ రూపాంతరం చెంది బలపడేఅవకాశమున్నది, అందువల్ల మనం అప్రమత్తంగా ఉండాలి అన్నారు.

# నేటి నుంచి 4 రోజులు భారత్‌లో పర్యటించనున్న ఉక్రెయిన్ మంత్రి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ఉక్రెయిన్ విదేశాంగశాఖ డిప్యూటీమంత్రి ఎమైన్ జాపరోవా భారత్‌లో నాలుగురోజులపాటు పర్యటించనున్నారు. జాపరోవా ఏప్రిల్ 9 నుంచి 12వరకు మన దేశంలో పర్యటిస్తారని భారత విదేశాంగశాఖ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. గతేడాది ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ప్రారంభించిన తర్వాత ఉక్రెయిన్ నుంచి న్యూఢిల్లీకి అధికారిక ప్రతినిధులు రావడం ఇదే తొలిసారి అన్నది గమనార్హం. జాపరోవా తన పర్యటనలో భారత విదేశాంగశాఖ కార్య దర్శి(పశ్చిమ దేశాలు) సంజయ్‌వర్మతో సమావేశంకానున్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు,ఉక్రెయిన్‌తోపాటు ప్రపంచంలో నెలకొన్న తాజా పరిస్థితులపై వారి రువురూ చర్చించనున్నారు. విదేశాంగశాఖ సహాయమంత్రి మీనాక్షిలేఖి, డిప్యూటీ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ విక్రమ్ మిస్రీతోనూ జాపరోవా భేటీ కానున్నారు. ప్రధాని నరేంద్రమోడీని ఆమె ఉక్రెయిన్‌కు రావాలని ఆహ్వానించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం విషయంలో భారత్ తటస్థ వైఖరిని అవలంభిస్తోంది. దౌత్యపరమైన చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని ఇరుదేశాలకు సూచించింది. యుద్ధం మొదలైననాటి నుంచి ఇరు దేశాల అధ్యక్షులతో ప్రధాని మోడీ పలుమార్లు సంభాషించిన విషయం తెలిసిందే. యుద్ధానికి ఇది సమ యం కాదని, శాంతియుత పరిష్కారాలను అన్వేషించాలని మోడీ హితవు పలికారు.

# విదేశాల రాయబారుల సమావేశంలో పుతిన్ ప్రసంగానికి స్పందన కరవు

## సోషల్ మీడియాలో రష్యా అధ్యక్షుడిపై వ్యంగ్యాస్త్రాలు




**మాస్కో, ఏప్రిల్ 8:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇటీవల విదేశాల రాయ బారులతో నిర్వహించిన సమావేశంలో చేసిన ప్రసంగంపై విమర్శకులు వ్యంగ్యా స్త్రాలు సంధిస్తున్నారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఎవరూ చప్పట్లు కొట్టకపో వడాన్ని గుర్తు చేస్తూ హేళన చేస్తున్నారు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది.ఇటీవల రష్యాకు నూతనంగా నియమితులైన 17 దేశాల రాయబారులు బుధవారం పుతిన్‌ను అధికారికంగా కలిశారు. ఆ సందర్భంగా గ్రాండ్ క్రెమ్లిన్ ప్యాలెస్‌లో జరిగిన కార్యక్రమంలో విదేశీ రాయబారులనుద్దేశించి పుతిన్ కొద్దిసేపు ప్రసంగించారు. అమెరికా, యూరప్ దేశాల రాయబారులపై పుతిన్ విమర్శలు గుప్పించారు. ఉక్రెయిన్‌పై సైనిక చర్య ప్రారంభించిన తర్వాత రష్యాతో పాశ్చాత్య దేశాల సంబంధాలు దెబ్బతినడానికి ఆ దేశాల రాయబారులే కారణమని పుతిన్ ఆరోపించారు. రష్యాకు నూతనంగా నియమితులైన అమెరికా రాయబారి లైనీ ట్రేసీని ఉద్దేశిస్తూ 2014లో ఉక్రెయిన్ తీర్మానానికి అమెరికా మద్దతు ఇవ్వడమే ప్రస్తుత సంక్షోభానికి దారితీసింద్ని అని పుతిన్ వ్యాఖ్యానించారు. పుతిన్ ప్రసంగం ముగిసిన తర్వాత అక్కడ ఉన్నవారిలో ఎవ్వరూ చప్పట్లు కొట్టలేదు. పుతిన్ కాసేపు నవ్వుతూ ఎదురు చూసినప్పటికీ రాయబారుల నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. దాంతో, పుతిన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. రష్యా అధికారిక మీడియా ఈ వీడియోను కొంత ఎడిట్ చేసి విడుదల చేయగా..పుతిన్ విమర్శకులు దీనిపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. దాంతో, ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. రష్యా స్వతంత్ర మీడియా సంస్థ మెడుజా ఈ వీడియోను ప్రసారం చేసింది. దీనిని ఉక్రెయిన్ హోంశాఖ సలహాదారు ఆంటన్ గెరాషెంకో తన ట్విట్టర్ ఖాతాలో షేర్ చేస్తూ పుతిన్‌ని ఎద్దేవా చేశారు. మెడుజా ఎండి కూడా దీనిపై స్పందిస్తూ..గతేడాది జరిగిన విదేశీ రాయబారుల కార్యక్రమంలోనూ పుతిన్ ప్రసంగానికి ఎవరూ చప్పట్లు కొట్లలేదు. అప్పుడు కూడా క్రెమ్లిన్ ఆ వీడియోను ఎడిట్ చేసి బయటకు విడుదల చేసింది అని తెలిపారు.

# నాటు నాటు పాట, డ్యాన్స్‌కు కొరియా ఆర్థికమంత్రి ప్రశంసలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ఆస్కార్ అవార్డును అందుకున్న ట్రిపుల్ ఆర్ చిత్రంలోని నాటునాటు పాటను దక్షిణకొరియా ఆర్థిక మంత్రి ఎంతో మెచ్చుకున్నారు. జి20 సమావేశాల నేపథ్యంలో భారత్‌పర్యటనకు వచ్చిన ఆయన న్యూఢిల్లీలో భారత విదేశాంగమంత్రి జైశంకర్‌తోభేటీ అయ్యారు. ఆర్ఆర్ఆర్‌లోని నాటునాటు పాటతో భారత సంస్కృతి సాంప్రదాయాలుప్రపంచ వ్యాప్తం అయ్యాయని ఆయన అన్నారు. ఆ పాటకు ఇపుడు యావత్తుప్రపంచం ఊగిపోతోందని ప్రశంసించారు. అంతేకాకుండా మంత్రి స్వయంగా హిందీలో మాట్లాడారు. ఇటీవలి ఆస్కార్ పురస్కారంతో భారత్ తన సాంస్కృతిక పటిమను ప్రపంచానికి చాటిచెప్పిందని, అందులోభాగంగా నాటు నాటు పాట, ఆ పాటకు డాన్స్ ప్రపంచం మొత్తం ఆకట్టుకుందని పేర్కొన్నారు. దక్షిణకొరియా మంత్రి పార్క్‌జిన్ న్యూఢిల్లీలోజరిగిన సదస్సులో మాట్లాడుతూ మీ స్వాగతం నా హృదయాన్ని కదిలించింది. మీకు సదా ధన్యవాదాలు అని చెపుతూ భారత్ ఆర్థికవ్యవస్థ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశమని, దేశంలో యువజనాభా ప్రపంచంలోని అన్నిదేశాల్లో కంటే ఎక్కువ అని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ ఇపుడు కీలకపాత్రపోషిస్తోందని, జి20 అధ్యక్షస్థానంలో వ్యవహరిస్తున్న భారత్‌ప్రతిష్ట ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా మరింత ఇనుమడింపచేస్తుందన్నారు. దక్షిణకొరియా, భారత్‌లమధ్య ఒకేతరహా వ్యవస్థలు ఉన్నాయని, ప్రజాస్వామ్యం, ప్రకాశిస్తున్న ఆర్థికవ్యవస్థలతోపాటు సాంస్కృతిక శక్తిసామర్థ్యాలు వంటివి ఇండో పసిఫిక్‌ప్రాంతంలో శాంతి సామరస్య వాతావరణం ఏర్పడేందుకు దోహదం చేస్తున్నాయన్నారు.

# గంజాయిసాగును చట్టబద్ధం చేస్తున్న హిమాచల్




**సిమ్లా, ఏప్రిల్ 8:**హిమాచల్‌ప్రదేశ్‌ప్రభుత్వంగంజాయి సాగును చట్టబద్ధంచేసేందుకు ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. రాష్ట్రానికి ఈ గంజాయి సాగుద్వారా ఆదాయ వనరులు కూడా భారీగా పెరుగుతాయని, అంతేకాకుండా ఈ గంజాయివల్ల అనేక ఔషధ గుణాలున్నాయని, వీటినిసైతం ఔషధాల్లో వినియోగిస్తారన్నారు. ఇందుకోసం ఐదుగురు ఎమ్మెల్యేలతోకూడిన కమిటీని ఏర్పాటుచేసింది. అంతేకాకుండా రాష్ట్రంలో పెచ్చుమీరిన మత్తుఉత్పత్తుల వినియోగంపైనా ఆందోళన వ్యక్తంచేసింది. అయితే గంజాయిసాగుకు సంబంధించి సాధ్యాసాధ్యాలు, రాబడుల పెంపుపై నివేదిక నెలరోజుల్లో ఇవ్వాలని ముఖ్యమంత్రి సుఖు ఆదేశాలు జారీ చేసారు. దేశంలో గంజాయి సాగును చట్టబద్ధంచేస్తున్న మొట్టమొదటి రాష్ట్రం హిమాచల్‌ప్రదేశ్ అని చెప్పారు. గుజరాత్; మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలోని కొన్ని జిల్లాల్లో కూడా ఈ గంజాయిసాగు విస్తృతంగా చేపట్టారని హిమాచల్‌సిఎం వెల్లడించారు.

# ఫ్యాన్స్‌కు ఇంట్రెస్టింగ్ అప్‌డేట్

టాలీవుడ్ స్టార్ హీరోలు పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్, పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ హీరోలుగా ఇపుడు తమదైన సాలిడ్ లైనప్‌లో బిజీగా ఉన్న సంగతి విదితమే.. ఈ ఇద్దరూ ప్రస్తుతం ఒకే నిర్మాణ సంస్థతోకలిసి పనిచేస్తున్నారు..ఇది అభిమానులకు ఎంతగానో ట్రీట్ అవుతుంది..ఈ సినిమాల నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తాజాగా ఇద్దరు హీరోస్ సినిమాలపై





ఆసక్తికరమైన అప్‌డేట్ ఇచ్చారు. మొదటగా పవన్, సముద్రఖని ప్రాజెక్టుపై అతి త్వరలోనే అదిరేటి అప్‌డేట్ అందించబోతున్నామని కన్ఫర్మ్‌చేశారు. మరోవైపు ప్రభాస్ అభిమానులకు మారుతి తో తాము చేస్తున్న సినిమా ష్యూర్‌షాట్‌గా టార్గెట్ మిస్ అవ్వకుండా హిట్ అవుతుందని కాన్ఫిడెన్స్ వ్యక్తం చేశారు. దీంతో వీరి బ్యానర్ నుంచి ఈ రెండు సాలిడ్ అప్‌డేట్స్ ఫ్యాన్స్‌లో మంచి ఆసక్తిని రేకెత్తించాయి.

# రాఘవ లారెన్స్ 'రుద్రుడు' ట్రైలర్



యాక్టర్, కొరియోగ్రాఫర్, ఫిల్మ్‌మేకర్ రాఘవ లారెన్స్ హీరోగా కతిరేసన్ దర్శకత్వంలో రాబోతున్న యాక్షన్ థ్రిల్లర్ రుద్రుడు.. ఈనెల 14న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్‌కు సిద్ధమైంది.. ఈచిత్రం తెలుగు, తమిళ, భాషల్లో విడుదల కానుంది.. లారెన్స్ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయి న్‌గా నటిస్తుండగా, శరత్‌కుమార్ కీలక పాత్రలో కన్పించనున్నారు. ఫైవ్ స్టార్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. కతిరేశన్ సమర్పకులుగా వ్యవహరిస్తు న్నారు. పిక్సెల్ స్టూడియోస్ ప్రొడ్యూసర్ ఠాగూర్ మధు ఈ సినిమాను ఎపి, తెలంగాణ థియేట్రికల్ హక్కులను పొందారు.. ఈసినిమా ఆడియో ఆల్బమ్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది.. తాజాగా థియేట్రికల్ ట్రైలర్‌నువిడుదల చేశారు. రాఘవ లారెన్స్ కుటుంబంతో సంతోషకర మైన జీవితాన్ని గడుపుతుంటారు.. తనకి ఇష్టమైన అమ్మాయి ప్రియా భవానీ శంకర్‌ను పెళ్లిచేసు కుంటాడు.. అయితే శరత్‌కుమార్ తన జీవితంలోకి ఎంట్రీ ఇవ్వటంతో కష్టాలు మొదలవుతాయి.. అయినప్పటికీ, ధృడంగా నిలబడి, క్రిమినల్‌ను పట్టుకోవాలని నిర్ణయించు కుంటాడు.. సినిమాలో ఎంటర్‌టైన్‌మెంట్, రొమాన్స్, యాక్షన్, డ్రామా ఉండేలా చూసుకున్నారు కతిరేసన్.అన్నివర్గాలకు సంబంధించిన అంశాలతో కూడిన పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్ ఇది..రాఘవ లారెన్స్ సాలిడ్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు.. అతని డ్యాన్స్ ఎప్పటిలాగే సూపర్బ్‌గా ఉంది.. స్టంట్ సన్నివేశాలు అద్భుతంగా కొరియోగ్రఫీ చేశారు. ప్రియాభవానీ శంకర్ హీరోయిన్‌గా ఆకట్టుకుంది.. శరత్‌కుమార్ విలన్ పాత్రలో కన్పించారు. జివి ప్రకాష్‌కుమార్ బ్యాగ్రౌండ్ స్కోర్, ఆర్‌డి రాజశేఖర్ ఐఎస్‌సి సినిమాటోగ్రఫీ బిగ్ ఎసెట్‌గా నిలిచింది..



**న్యూ ఈవెంట్ పిక్:** హైదరాబాద్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో బాలీవుడ్ సీనియర్ భామ కరిష్మాకపూర్

# ఆసక్తికరంగా 'విడుదల1' ట్రైలర్



తాజాగా తమిళ సినిమా వద్ద వచ్చి సెన్సేషనల్ హిట్‌గా నిలిచిన అవైటెడ్ మూవీ 'విడుదలై పార్ట్ 1'.. ప్రముఖ దర్శకుడు వెట్రిమారనన తెరకెక్కించిన ఈచిత్రంలో నటుడు, కమెడియన్ సూరి మెయిన్‌లీడ్‌లో నటించారు. మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఓ కీలకపాత్రలో నటించారు. తమిళ నాట అద్భుత విజయం సాధించిన ఈ సినిమాను తెలుగులో దిగ్గజ నిర్మాత అల్లు అర వింద్ రిలీజ్ చేస్తుండగా, ఇపుడు ఈసినిమా తెలుగు వెర్షన్ టైటిల్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఎంతో ఆసక్తిగా వెట్రిమారన్ స్టైల్‌లో అత్యంత సహజంగా ఉంది.. తనని తాను నిరూ పించుకోవాలని చూసే చిన్నపాటి కానిస్టేబుల్‌గా సూరి ఇంటెన్స్ పెర్ఫామెన్స్‌ను కనబర్చారు. అంతేకాదు సమాన హక్కులు కోసం పోరాడే విప్లవ నాయకుడిగా విజయ్ సేతుపతి మరోసారి తనలోని విలక్షణతను చూపిం చారు. ట్రైలర్‌లో మ్యాస్ట్రో ఇళయరాజా మ్యూజిక్ వింటేజ్ మోడ్‌లోకి సినిమాకి తగ్గట్టుగా ఆసక్తిగా ఉంది.. ఓవరాల్‌గా అయితే ఈసినిమా ట్రైలర్ మంచి ప్రామిసింగ్‌గా ఉంది.

# గూగుల్‌ను రిపేర్ చేయాలన్నా గురువే కావాలి

## 'స్వాతంత్రోద్యమం-తెలుగు సినిమా- ప్రముఖులు' ఆవిష్కరణలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

సంజయ్ కిశోర్ సేకరించి, రచించి రూపకల్పన చేసిన 'స్వాతంత్రోద్యమం-తెలుగు సినిమా- ప్రముఖులు' పుస్తకావిష్కరణ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది.. శనివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఈపుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు.. అనంతరం మాట్లాడుతూ, తెలుగు సినిమా పరిశ్రమ స్వాతంత్ర్యం రాకముందు నుంచి ఉందన్నారు. అందుకే ఈ పుస్తక రచయిత సంజయ్ కిశోర్ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న తెలుగు సినిమా ప్రముఖులు, అప్పటి పరిస్థితులు, సినిమాల గురించిన చక్కటి విశ్లేషణ చేశార న్నారు. ఇలాంటి పుస్తకాలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరం అన్నారు.. ఒకపుడు ఒక సభ నిర్వహిస్తున్నామంటే ఎక్కడెక్కడి నుంచో ప్రజలు పాల్గొనేవారని, ఇపుడు ఏ సభ అయినా నిర్వహిస్తూ





మూడు బీలు సమకూర్చాలి అంటున్నారని అన్నారు. మూడు బిలు అంటే బస్సు, బిరియాని, బాటిల్ ఈ మూడు ఉంటేనే సమావేశాలకు హాజరవుతున్నారన్నారు. ఇవన్నీ వింటుంటే మన దేశం ఎక్కడికి పోతుంది అని బాధ కలుగుతోందన్నారు. గూగుల్‌ను రిపేర్ చేయాలన్నా గురువే కావాలన్నారు. అంటూ గురువు గొప్పతనాన్ని ముచ్చటించారు. ఇలాంటి పుస్తకాన్ని వీడియో రూపంలో తీసుకురావటానికి సంజ య్ కిశోర్‌ని ప్రయత్నించమని కోరుతున్నానని అన్నారు.. రచయిత సంజయ్ కిశోర్ మాట్లా డుతూ, ఒక సందర్భంలో కెవి రమణాచారిగారిని కలిసినపుడు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లుపూర్త యిన సందర్భంగా భారత ప్రభుత్వం అజాదికా అమృత్ మహోత్సవ్ అనే కార్యక్రమం చేస్తుందని, నువ్వుకూడ ఏదన్నా చెయ్యి అన్నారన్నారు.. నాకు సినిమాపై నాలెడ్జ్ ఉండటంతో ఆరునెల్లో స్వాతంత్ర్యంలో పాల్గొన్న మన సినిమా పెద్దల గురించి రాద్దామని అనుకుని ఈ పుస్తక ప్రయాణం మొదలుపెట్టా నన్నారు.. దాదాపు ఒకటిన్నర సంవత్సర కాలం పట్టిందన్నారు. నేను ఏ కార్యక్రమం చేసినా నన్ను నమ్మి ఆర్థికసాయం చేసే కిమ్స్ అధి నేత బొల్లినేని కృష్ణయ్యగారు, సదరన్ ఇంజనీరింగ్ కంపెనీ అధినేత రాజశేఖర్ గారు సాయం చేశారన్నారు. వెంకయ్యనాయుడు గారి చేతుల మీదుగా ఈ పుస్తకం ఆవిష్కరణ కావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.. కార్యక్రమంలో సభాధ్యక్షుడు కెవి రమణాచారి, దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, మండలి బుద్ధ ప్రసాద్ తదితరులు మాట్లాడారు. ప్రముఖ గాయనీమణులు, సినిమా పెద్దలతోపాటు జొన్నలగడ్డ రామకృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



న్యూ ఫొటో లుక్: జాన్వీకపూర్

# యుఎస్‌లో భారీ వసూళ్లు

నాచురల్ స్టార్ నాని హీరోగా కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటంచిన బ్లాక్‌బస్టర్ మూవీ దసరా.. ఈచిత్రానికి శ్రీకాంత్ ఓదెదల దర్శకత్వం వహించారు. తాజాగా భారీ హిట్ అందుకున్న ఈ చిత్రం పాన్‌ఇండియాస్థాయిలో విడుదలై నాని కెరీర్‌లో పెద్దహిట్‌గా నిలిచింది.. ఈ సాలిడ్ మూవీ



విజయం యుఎస్‌లో కూడ సూపర్‌స్ట్రాంగ్‌గా కంటిన్యూ అవటం విశేషం. యుఎస్‌లో డిఫిఎట్‌గా 2 మిలియన్ డాలర్స్ క్లబ్‌లో దసరా చేరుతుందని అందరూ అనుకోగా ఆ మార్క్‌కి అతిచేరువలో దసరా కన్పిస్తోంది. తాజాగా ఈసినిమా 1.9 మిలియన్ మార్క్‌కు వచ్చేసింది.. అంటే ఇక 2 మిలియన్‌కి ఎంతో దూరంలో లేదని చెప్పకనే చెబుతోంది.. ఆ సాలిడ్ ప్రాజెక్టుకి సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు. ఎస్ఎల్‌వి సినిమాస్ నిర్మించిన సంగతి విదితమే.

# డాక్టర్ నరేష్ 'మళ్లీ పెళ్లి' టీజర్

నవరసరాయ డాక్టర్ నరేష్ వికె పరిశ్రమలో 50 గోల్డెన్ ఇయర్స్‌ను పూర్తిచేసుకున్నారు. నరేష్, పవిత్రా లోకేష్ కలిసి నటిస్తున్న గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు మళ్లీ పెళ్లి.. విడుదలకు సిద్ధమవుతోంది. తెలుగు, కన్నడ భాషల్లో మెగా మేకర్ ఎంఎస్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇంతకుముందు విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్, గ్లింప్స్‌లో లీడ్‌పెయిర్ అందమైన కెమిస్ట్రీ ఆకట్టుకుంది.. తాజాగా ఈచిత్రం టీజర్ గురించి



అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. టీజర్‌ను ఏప్రిల్ 13న విడుదల చేయనున్నారు. నరేష్, పవిత్ర లోకేష్ అందమైన చిరునవ్వుతో లవ్ సింబర్ చూపిస్తూ కన్పించారు.. నరేష్ సూట్ వేసుకోగా, పవిత్ర లోకేష్ చీరలో ఆకట్టుకున్నారు. జయసుధ, శరత్‌బాబు కీలకపాత్రల్లో కన్పించనున్నారు. ఈచిత్రంలో వనిత విజయకుమార్, అనన్య నాగళ్ల, రోషన్, రవివర్మ, అన్నపూర్ణ, భద్రం, యుక్త, ప్రవీణ్ యండమూరి, మధు తదితరులు నటిస్తున్నారు. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నారు.. అరుల్‌దేవ్ బ్యాగ్రౌండన స్కోర్ అందిస్తున్నారు.. ఈచిత్రం ఈవేసవిలో విడుదల కానుంది..

# 'మిసెస్ ఇండియా గ్లోబల్' ఫైనల్‌కు అంకిత ఠాకూర్



పెగాసిస్ నిర్వహిస్తున్న మిసెస్ ఇండియా గ్లోబల్ ఫైనల్స్ దశకు చేరుకుంది.. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సినీతార అంకిత ఠాకూర్ ఫైనల్స్‌కు చేరుకుంది.. ఈనెల 11న కేరళలోని కొచ్చిలో ఫైనల్స్ జరగనున్నాయి.. ఈ సందర్భంగా అంకిత ఠాకూర్ హైదరాబాద్‌లోని ఫిలిం చాంబర్‌లో మీడియాతో మాట్లాడింది.. తెలంగాణ ఫిల్మ్‌ఛాంబర్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణగౌడ్‌తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అంకిత ఠాకూర్ మాట్లాడుతూ, ఫైనల్స్‌కు చేరుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు.. తెలంగాణ ప్రజలంతా ఓటింగ్ ద్వారా తనకు సపోర్ట్‌చేయాలని కోరారు.. కొచ్చిలో ఈనెల 11న ఫైనల్స్ జరగనున్నాయని తెలిపారు.. మిస్ ఏసియా తెలంగాణ మా అసోసియేషన్ అధ్యక్షుడు రష్మీ ఠాకూర్ మాట్లాడుతూ, పెగాసిస్ నిర్వహిస్తున్న మిసెస్ ఇండియా గ్లోబల్ ఫైనల్స్‌కు చేరుకున్న అంకిత ఠాకూర్‌కు తనకు కజిన్ అవతుం



దన్నారు. కొంతకాలంగా తనకు నేను ట్రైనీగా ఉన్నానని తెలిపారు. కచ్చితంగా ఆమె మిస్ ఇండియా గ్లోబల్ క్రౌన్ గెలుచుకుని వస్తుందన్న నమ్మకం ఉందన్నారు. తెలుగు ప్రజలంతా ఆమెకు సపోర్ట్‌చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రతాని మాట్లాడుతూ, అంకితా ఠాకూర్‌కు ముందుగా శుభాకాంక్షలు అని అన్నారు. కచ్చితంగా ఆమె టైటిల్ గెలుచుకు వస్తుందన్న నమ్మకం ఉందన్నారు. తెలుగువారందరూ ఆమెకు ఓట్లు వేసి మద్దతు తెలపాలన్నారు. ప్రస్తుతం రష్మీ ఠాకూర్, అంకిత



## పట్టణంలో గ్రావెల్ మాఫియా

ఆమదాలవలస, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

పట్టణంలో గ్రావెల్ మాఫియా ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అధికార పార్టీకి చెందిన చోటా నాయకులుఈ దందాను నిర్వహించడం పట్టణంలో చర్చనీయాంశంగా మారుతుంది. మున్సిపాలిటీ పరిధిలో గల పార్వతీశునిపేట రెవెన్యూ పరిధిలో ఉన్న ఎర్రయ్య చెరువు. బొబ్బిలిపేట గ్రామ రహదారిలో ఉన్న పెద్దచెరువును ఆనవాళ్ల లేకుండా మొత్తం ధ్వంసం చేసి రూపురేఖలు మార్చి పెద్ద గోతులు వేశారు. జేసీబీ, మినీ పొక్లెయిన్‌లతో కంకర తవ్వకాలు చేపట్టి ట్రాక్టర్లు ద్వారా పట్టణంలో,గ్రామాల్లో ఉన్న రియల్ ఎస్టేట్ సైట్‌లు వేస్తున్నారు. ఇన్నాళ్ల ఇసుక మాఫియాకు తెరలేపిన చోటా నాయకులు ఇప్పుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం వలన తాజాగా కంకర మాఫియాకు తెర లేపారు. పట్టణంలో ఎక్కడ చూసినా కంకర ట్రాక్టర్లే దర్శనమిస్తున్నాయి. చెరువుల్లో, కొండల్లోని కంకర తరలింపులు చేపట్టాలంటే ముందుగా రెవెన్యూ అనుమతులు తీసుకుని చలానాలు చెల్లించి వారు సూచించిన మేరకు తరలింపులు చేయాలి. అలా కాకుండా ఇష్టారాజ్యంగా చెరువుల్లో తవ్వకాలు చేపట్టి నిబంధనలను పట్టించుకోకుండా తరలింపులు చేస్తున్నారు. చెరువుల్లో పెద్ద గోతులు చేయడం వలన పలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల చెరువు గుంతల్లోపడి ముగ్గురు వ్యక్తులకు ప్రమాదం చోటు చేసుకోగా చాలా పశువులు మరణాలు పొందుతున్నాయి. వీటికి ప్రధాన కారణం కంకర మాఫియా అని ప్రజలు అంటున్నారు. ఈ దందాను పట్టణంలో గల చోటా నాయకులు, శ్రీకాకుళం పొన్నాంకు చెందిన ఓ వ్యక్తి కనుసైగల్లో సాగుతుంది. ఈబాగోతం ఇటీవలే బయటకు వచ్చింది. ఈ ఇద్దరు వ్యక్తుల మధ్య కంకర మాఫియా తగాదా రాగా ఒకరిపై ఒకరు కంకర అక్రమ రవాణా గురించి పోలీస్‌స్టేషన్‌లకు ఫిర్యాదు చేసుకున్నారు. కంకర తరలింపుల్లో వివాదాలు చోటు చేసుకోవడం వలన ఈ దందా బయట పడుతుంది. కంకర తరలింపునుఅడ్డుకోవల్సిన రెవెన్యూ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టించుకోవడం లేదు. వీరికి ఈమాఫియా అధిక మొత్తంలో మామూళ్లు ఇవ్వడం వలనే వారు అటువైపు కన్నెత్తిచూడడం లేదనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఈ అక్రమ తరలింపుపై కఠినచర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## జొన్నలపాడులో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే

సంతబొమ్మాళి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



మండలం గోవిందపురం సచివాలయం పరిధిలో గల జొన్నలపాడు గ్రామంలో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే శనివారం నిర్వహించారు. 6 విడతలుగా జరుగుతున్న ఈ కార్యక్రమం సిగ్మా సంస్థ మరియు ఐఐపిఎస్ వారి ఆధ్వర్యంలో యాళ్ల కిరణ్‌కుమార్ సారధ్యంలో ఉదయ్ కిరణ్, వంశీలుంటింటి సర్వే నిర్వహించారు. ఇందులో కుటుంబాల వారీగా మ్యాపింగ్, లిస్టింగ్ చేశారు. దీని ఆధారంగా తదుపరి మెయిన్ సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెయ్యి రామి రెడ్డి, ఎంపిటిసి ప్రతినిధి మెండ త్రినాధరావు, ఎంపిహెచ్ఈఓ ప్రసాదరావు, హెచ్ఎస్.గణేష్, పంచాయతీ కార్య దర్శి ఎస్.ఢిల్లేశ్వరరావు, ఆశ కార్యకర్తలు జయలక్ష్మి, వాలంటీర్లు సూర్యనారాయణ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామపట్టాభిషేకం

బూర్జ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



మండలంలోని టి.ఆర్.రాజుపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు,మాజీ జెడ్పీటిసి పీరుకట్ల సీతబాబు, మాజీ వైస్ ఎంపీపీ విశ్వప్రభాకరరావు, పీరుకట్ల ఉమామహేశ్వరరావు దంపతులచే శనివారం అత్యంత వైభవంగా శ్రీరాముని పట్టాభిషేకం నిర్వహించారు. వేద పండితులు అనిల్‌శర్మ, రమేష్‌శర్మ, చెరువుజగన్నాధం పంతులు మంత్రోశ్చరణలతో ఈ కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరిగింది. శ్రీరామనవమి నవరాత్రి ఉత్సవాలను పీరుకట్ల కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. దీంతో ఈ నవరాత్రి ఉత్సవాలు ముగిసాయి.

## కుమార్తె పుట్టినరోజు అభాగ్యుల ఆకలి తీర్చిన దాసురాజు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



మండలం, మరువాడ పంచాయతీ సర్పంచ్, సామాజికవేత్త సూరాడ ధనలక్ష్మి దాసురాజుల చిన్నకుమార్తె మోక్షశ్రీ పుట్టినరోజు సందర్భంగా శనివారం పేదలకు అన్నదానం చేశారు. నలుగురి ఆకలి తీర్చాలనే ఆలోచనతో టెక్కలిలో ఉన్న అభయం ఫుడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో సుమారు 60 మంది అన్నార్తుల ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా అభయం సేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామం నుంచి నలుగురి ఆకలి తీర్చడానికి వచ్చిన సూరాడదాసురాజును అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇలా సామాజిక స్పృహతో ముందుకువస్తే చాలా మంది అభాగ్యుల ఆకలి తీర్చవచ్చని తెలిపారు. తన కుమార్తె పుట్టినరోజున అన్నదానం చేయడానికి అవకాశం ఇచ్చిన అభయం ఫుడ్ బ్యాంక్ నిర్వాహకులకు దాసురాజు కృతజ్ఞతలు తెలిపారు.

## జగనన్నే మా భవిష్యత్తు

కంచిలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త




కంచిలి మెయిన్‌రోడ్డులో ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జరిపారు. కంచిలిలో వైఎస్సార్‌పార్టీ నాయకుడు పైడిశెట్టి బాలకృష్ణ ఇంటికి వెళ్లి జగనన్న కోసం అడిగి తెలుసుకున్నారు.అలాగే సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని జగనన్న పరిపాలన ఎలాగుందని అడిగారు. ఇంటింటికి వెళ్లి జగనన్న పరిపాలన కోసం అడిగిన వెంటనే గృహస్తులు స్పందించి అడిగిన విషయాలకు వెంటనే సమాధానాలు చెప్పడంతో సంతోషం వ్యక్తపరిచారు. 2024లో కూడా జగనన్నకు అధికారం అందించి సంపూర్ణ మద్దతు తెలపాలని ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుకు జగనన్న ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, ఆర్‌బికె అధ్యక్షులు లద్దుకేశ్వరపాత్రో, మండల పార్టీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయం, నల్లాన భగీరధి చౌదరి, సునీల్‌కుమార్, డొక్కరి బలరాం, పాలిన చిరంజీవులు, యారాద ఆనందరావు, లక్ష్మీనారాయణ, వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలు పట్ల యువకులు ఆసక్తి కలిగి ఉండాలి

కంచిలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



క్రికెట్‌పోటీల్లో యువకులు ఆసక్తి కనబర్చాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా పేర్కొన్నారు. శనివారం కంచిలి పంచాయతీ గొల్లకంచిలి కాలనీ వద్ద క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలకు గుమ్మడి రాందాసు 20వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు పోకుండా మంచి వైపు నడవాలని కోరారు.క్రీడల్లో రాణించాలంచమ్మ తల్లి క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న మండలస్థాయి క్రికెట్ పోటీల్లో యువకులు క్రీడల్లో రాణించాలని వైఎస్సార్ పార్టీనాయకుడు ఇప్పిలి కృష్ణారావు కోరారు. క్రీడాకారుల్లో పాల్గొన్న క్రీడాకారులను కలిసి 5వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఆయనతో పాటు కొల్లి ఈశ్వరరావు పాల్గొన్నారు.




## దయాగుణం కలిగి ఉండాలి

కంచిలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ దయాగుణం కలిగి ఉండాలని పూర్వ విద్యార్థులు అన్నారు. కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువు పూర్తి చేసిన 95-96 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు శ్రీరాంపురం గ్రామానికి చెందిన లండ భూషణం కుమారుడు లండ యోగేంద్ర కేన్సర్‌తో బాధ పడుతున్నాడని వైద్య ఖర్చుల కోసం భారీగా అవసరం అవ్వడంతో విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు చికిత్స నిమిత్తం లక్ష రూపాయలకు పైగా నగదును అందజేశారు. పూర్వ విద్యార్థులకు పలువురు అభినందనలు తెలిపారు.

## ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

గార, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:



మండలంలోని కొర్ని గ్రామంలో వెలసిన రామమందిరంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కీర్తిశేషులు ఆరంగి అప్పారావు రామన్న దంపతులు ప్రారంభించిన ఈ ఉత్సవాలు ప్రతి ఏటా శ్రీరామనవమి నుంచి తొమ్మిది రోజుల పాటు జరుపుట ఆచారం. ప్రతిరోజు ఉదయం శ్రీసత్యసాయి భజన మండలిచే నగర సంకీర్తన, స్వామివారి మేలుకొలుపులు, అలాగే సాయంత్రం భజన, శ్రీరాముని చరిత్ర పురాణ కాలక్షేపం జరుగును. ఈ కార్యక్రమంలో గ్రామ పురజనులు, భక్తులు పాల్గొంటున్నారు. 7వ తేదీ శుక్రవారం స్వామి వారి కళ్యాణం జరుగును. అదే రోజున స్వామివారి అన్నప్రసాద వితరణ జరిగింది.




## నమ్మకం నువ్వే జగనన్న

గార, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:

మండలంలో శనివారం నుంచి నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాలు చేపట్టారు. కొర్నిలో సర్పంచ్ పీసగోపి, కొర్లాంలో సర్పంచ్ పీస శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలు అమలు చేసి ప్రతి కుటుంబానికి పార్టీల కతీతంగా అమలు చేసిన ఘనత సిఎం జగన్‌దేనని వారు అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల గూర్చి తెలియజేశారు. కార్యక్రమంలో ఎం.వి.పాపాచారి, బావన కేశవరావు, కన్నబాబు, సనపల సంపత్రిరావులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

జలుమూరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



వ్యాధి నిరోధక టీకాల విషయంలో వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని శనివారం టెక్కలిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గొల్లపేటలో డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ లక్ష్మి తులసి తెలిపారు. అదే విధంగా సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలను చల్లవానిపేట సచివాలయ పరిధిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే వేసవి తీవ్రత దృష్ట్యా వ్యాధి నిరోధక వ్యాక్సిన్లు శీతలీకరణ సామర్థ్యము తగ్గకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ ఐరన్ అండ్‌పోలిక్ యాసిడ్ మాత్రలు నిల్వలు ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్, మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్ స్వాతి,హెల్త్ విజిటర్ లలితాంబ, ఎఎన్ఎంలు ఆదిలక్ష్మి, సంతోషి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెక్కలిపాడులో ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవల

జలుమూరు, ఏప్రిల్ 8 ప్రభాతవార



మండలంలోని టెక్కలిపాడు గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ అందించే వైద్యసేవలు దీర్ఘకాలిక వ్యాధులు సర్వే ఆధారంగా గుర్తించబడిన బిపి, షుగర్, గుండెజబ్బులు, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధిగ్రస్తులకు చిత్స తరచుగా పాలప్ చేసి నివారణకు గల చర్యలు తెలుపుతున్నట్లు వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల సందర్శన ద్వారా పౌష్టికాహారం లోపం ఉన్న చిన్నారులు, రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీలను బాలింతలను గుర్తించి వారికి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. స్కూలులో విద్యార్థులు ఆరోగ్య పర్యవేక్షణ, శానిటేషన్, ఆరోగ్యం మీద అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపడుతున్నట్లు వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ చిన్నరాజులు, ఎఎన్ఎంలు, స్టాఫ్ నర్సు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## మరలా సిఎం జగనే

హిరమండలం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

మరలా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డేనని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు రెడ్డిశాంతి అన్నారు. శనివారం సాయంత్రం 7 గంటలకు హిరమండలం మేజర్ పంచాయతీలోని మార్కెట్‌వీధిలో ఎమ్మెల్యే శాంతి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం గడపగడపకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి ఇంటింటికి వెళ్లి సిఎం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారికి అందిస్తున్నారని ఇలాంటి పాలన మళ్లీ మళ్లీ కావాలని పిలుపునిచ్చారు. సెల్‌ఫోన్‌లకు, ఇళ్లకు జగనన్న స్టిక్కర్‌లను అంటించి సిఎంకు ఫోన్ చేసి సందేశం విన్నారు. ఎమ్మెల్యే వెంట పిఎసిఎస్ అధ్యక్షులు ఎ.వి.సురేష్, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, సర్పంచ్ దేవుదల సుందరమ్మ, పోలయ్య, సచివాలయ కన్వీనర్‌లు, బూర శ్రీనివాస్, పుల్లా రమణ, వార్డు మెంబర్లు, గ్రామ వాలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రముక్కాంలో మా నమ్మకం నువ్వే జగన్

సోంపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



మండలంలో సిరిమామిడి పంచాయతీ పరిధిలో గల ఎర్రముక్కాం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని పంచాయతీ సర్పంచ్ బైపల్లి ఈశ్వరి మరియు మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు పుక్కళ్ల సరోజిని ప్రతి ఇంటికి వెళ్లి విజయవంతం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాటమీద నిలబడే వ్యక్తిగాఇప్పటికే జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98శాతం నెరవేర్చాడని సర్పంచ్ ఈశ్వరి తెలిపారు. ఎంపీటీసీ సరోజిని మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీ కులము, మతం, ప్రాంతం పార్టీ చూడకుండా జగనన్న విప్లవాత్మక గ్రామ మరియు వార్డుసచివాలయం, వాలంటీర్ వ్యవస్థను తెచ్చి లబ్ధిదారులకు లేదా వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదుబదిలీ చేస్తూ అవినీతికి తావు లేకుండా చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు ఎంపీటీసీ ప్రతినిధులు కామేశ్వరరావు, కూర్మారావు మాట్లాడుతూ జగనన్న కృషితో ఆర్థికాభివృద్ధిలో దేశంలోనే ఏపీ 22వ స్థానం నుంచి మొదటి స్థానానికి తలసరి ఆదాయంలో 11వ స్థానానికి మెరుగుపడినట్టు కేంద్రం వెల్లడించిందని గుర్తు చేశారు. నాడునేడుతో ఉన్నత పాఠశాల రూపురేఖలు మారాయని కామేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ సారథులతోపాటు వాలంటీర్లు హరికృష్ణ, మేనక, జ్యోత్స్న, కళ్యాణి, శాంతి, వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ అంటే జనానికి నమ్మకం

కోటబొమ్మాళి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్ అంటే జనానికి నమ్మకమని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావులు అన్నారు. శనివారం మండలంలోనియలమంచిలిలో నిర్వహించిన జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంలో వారుముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో అమలవుతున్న పలుసంక్షేమ పథకాలు గురించి ప్రతి గృహానికి తిరిగి వివరించారు. వైఎస్సార్ సీపీకి ప్రజలంతా అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కవిటి అమృతమ్మ అధ్యక్షత వహించారు. ఎంపీటిసి సభ్యులు హనుమంతు గోవిందరావు, సీనియర్ నాయకులు అన్నెపు రామారావు,డాడ వెంకటరావు, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, కవిటి రామరాజు, సింగుపురం వినోద్, తర్ర రమణ, పలు గ్రామాలనుంచి వచ్చిన సర్పంచ్‌లు ఎంపీటీసీలు, వాలంటీర్లు, గృహసారధులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నవారిలో ఉన్నారుపలు గ్రామాల్లోకురుడు పంచాయతీ పాకివలస గ్రామంలో నిర్వహించిన మానమ్మకం నీవే జగనన్న కార్యక్రమంలో ఎంపిటిసి చుక్క లోకనాథం, వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి తోట సింహాచలం, వార్డు మెంబరు దండాసి కృష్ణవేణి సింహాచలం, శ్రీరాం తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అలాగే రామేశ్వరం విశ్వనాధపురం, కిష్టుపురం, కొత్తపేట, సరియాపల్లి, తదితర గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రజల ఆరోగ్యానికే పెద్దపీట

కోటబొమ్మాళి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యానికే పెద్దపీట వేసినట్లు మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు అన్నారు. శనివారం సచివాలయం ఆవరణలో 104 సర్వీసు ద్వారా వైద్యసేవలను ప్రజలకు ఉచితంగా వైద్య సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇంటి వద్దనే నాణ్యమైన వైద్యం అందించడమే వైసిపి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు. పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే గ్రామంలోని ప్రధానవీధిలో హలో గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, విద్యుత్, తాగునీటి సమస్యలపైన ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఈయనతో పాటు ఉపసర్పంచ్ అనపాన బాలకృష్ణ, వైద్యులు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## విధ్యుత్ షాకుతో ఎనర్జీ అస్టెంట్ మృతి

### -కపాస్కుద్దిలో విషాదచాయలు-పెద్దకర్రివానిపాలెం సంఘటన

కవిటి,ఏప్రెల్8ప్రభాతవార్త:



మండలం బెజ్జిపుట్టుగ సచివాలయం(పంచాయితీలో) విధ్యుత్ ఎనర్జీ అస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శివంగి వాసు అనే సచివాలయ ఉద్యోగి శనివారంనాడు సాయంత్రం విధ్యుత్ షాకు గురై మృతి చెందాడు. బెజ్జిపుట్టుగ సచివాలయ పరిదిలో ఎనర్జీఅస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శివంగి వాసు శనివారంనాడు సాయంత్రం పెదకర్రివానిపాలెం గ్రామము సమీపంలో విధ్యుత్ పనులు చేపడుతున్న సమయంలో అకస్మాత్తుగా జరిగిన విధ్యుత్ ప్రమాదానికి గురయ్యాడు.పరిస్థితి తెలుసుకున్న పెద్దకర్రి వానిపాలెం గ్రామస్థులు కవిటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే వాసు మృతిచెందినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు.ఎనర్జీ అస్టెంట్ వాసు స్వగ్రామము కవిటిమండలం కపాస్కుద్ది గ్రామము.కాగా బెజ్జిపుట్టుగ పంచాయితీలో విధ్యుత్ సచివాలయ ఉద్యోగుల మరణం రెండవది.ఇందుకు సంబందించి మరిన్ని వివరాలు తెలియరావల్సి ఉంది.వాసు మరణంతో కుటుంబం బోరున విలపిస్తుంది.

## పాస్టర్ ఫెలోషిప్ ద్వారా రన్‌ఫర్ జీసస్ పునరుద్దాన కార్యక్రమం



ఆమదాలవలస, ఏప్రిల్ 8 ప్రభాతవార

ఆమదాలవలస మున్సిపాలిటీ మరియు మండల ఫాస్టర్ ఫెలోషిప్ ద్వారా రన్ ఫర్ జీసస్ పునరుద్దాన కార్యక్రమంలో సుమారు 200 మంది పాల్గొన్నారు. వైఎస్సార్ జంక్షన్ ఓవర్‌బ్రిడ్జి దగ్గర నుంచి కృష్ణాపురం జంక్షన్ వరకు అన్ని సంఘాల వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక వైసిపి నాయకులు జెకె వెంకిబాబు, ఉమామహేశ్వరరావు, స్థానిక ఎస్సై జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఇందులో మండలంలో ఉన్న అన్ని సంఘ కాపరులు మరియు సంఘ సభ్యులు పెద్దఎత్తున పాల్గొని క్రీస్తు పునరుద్దానాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ జి.కృపావరం, గౌరవ అధ్యక్షులు ఆర్.ఆనందరావు, నియోజకవర్గ ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు జార్జ్ మల్లాల్, సిజెఎసి అధ్యక్షులు రాడా విజయకుమార్, వైస్ ప్రెసిడెంట్ షద్రక్, సెక్రటరీ శ్యామ్, ట్రెజరరీ స్టీవెన్, సైమన్, పవిత్రకుమార్, దుర్గాప్రసాద్, శ్రీను, శేఖర్ పట్నాయక్, ఫిలిప్, నవీన్, ప్రేమ్‌కుమార్, డేవిడ్, శామ్యూల్, కాలేభు, ప్రసాద్, తిమోతి పాల్గొని పట్టణ ప్రజల క్షేమం కొరకు ప్రార్ధనలు చేసి సువార్తను ప్రకటించారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## బావితరాలకు ఎస్‌జిఎఫ్ దిక్సూచి కావాలి

కవిటి,ఏప్రెల్8ప్రభాతవార్త:



బావితరాలకు ఎస్‌జిఎఫ్ దిక్సూచి కావాలంటూ ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్ అన్నారు. ఈమేరకు శనివారంనాడు మండలం కవిటిపం చాయితీ రామయ్యపుట్టుగ గ్రామములో ఎస్‌జిఎఫ్ స్వచ్ఛంద సంస్థ గత కొన్నేళ్ళుగా వందలాదిమంది కుటుంబాలకు ఆర్ధికంగా వెన్నుదన్నుగా నిలుస్తుంది. అంతేకాక ఇటీవల కాలంలో ఎస్‌జిఎఫ్ సంస్థద్వారా ప్రత్యే ్యక సినిమాను నిర్మించి ప్రదర్శించడం జరిగింది.ఈ సినిమాకు దర్శకత్వం,స్కీన్‌ప్లే,ఎడిటింగ్‌తో పాటు ప్రత్యేక పాత్రలో నటించిన మజ్జి పురుషోత్తంకు శనివారంనాడు స్థానిక ఎమ్మెల్యే బెందాళం ఆశోక్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భముగా ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ముఖ్యంగా ఉద్ధానం ప్రాంతంలో నాడు-నేడు క్రీడలతోపాటు వివిద రంగాల్లో ఆణిముత్యాలాంటి ప్రతిబావంతులు ఉన్నారనడానికి ఎస్‌జిఎఫ్ అలానే నేటి సినిమాకు కర్మ,కర్మ,క్రియ అయినటువంటి పురుషోత్తం తార్కాణం అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమములో మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్,మాజీ ఎంపిపి దక్కత డిల్లీరావు,మాజీ ఎఎంసి చైర్మన్ సాడి సహదేవ్‌రెడ్డి,దేశంనేతలు బెందాళం సురేష్,ప్రగడ మణిబాబు,మాజీ మండలకోప్సన్ బాసుదేవ్‌ప్రదాన్‌లతోపాటు పలువురు ఎస్‌జిఎప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే మనందరి భవిష్యత్తు

కవిటి,ఏప్రెల్8ప్రభాతవార్త:



జగనన్నతోనే మనందరి భవిష్యత్తు అంటూ ఎంఎల్‌సి నర్తు రామారావుతోపాటు కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణ రావులు పిలుపునిచ్చారు.ఈమేరకు శనివారంనాడు మం దలం లండారిపుట్టుగ పంచాయితీ కొత్తపుట్టుగ అలానే కవిటిమండలకేంద్రంలోలో ఇంటింటి మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమము చేపట్టారు.ఈ సందర్భముగా పలుచోట్ల వైసిపి నేతలు ఎంఎల్‌సి నర్తు రామారావుకు అలానే కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావుకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు.భవిష్యత్తు అంతా జగనన్నదేనంటూ ఆయాయా ప్రజలు తెలిపారు.ఈ కార్యక్రమములో ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్,కంచిలి జెడ్‌పిటిసి ప్రతినిధి ఇప్పిలి క్రిష్ణారావు,ఎంపిటిసి పూడి నీలాచలం,మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్,నేతలు బెందాళం రమణమూర్తి,పిన్నింటి జైరా మ్,మెగులిపురి సీతారాం,జన్ని లోకనాధంలతోపాటు పలువురు వైసిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## డెంటల్ డాక్టర్‌ను మోసగించిన కేసులో ఒకరి అరెస్ట్

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార



స్థానిక బంగ్లారోడ్డుకు చెందిన మహిళా డెంటల్ డాక్టర్ తిప్పన సుజాతరెడ్డిని ఆన్‌లైన్ మ్యాట్రిమోనిలో పరిచయమై డబ్బులు కాజేసిన కేసులో ఒకరిని అరెస్ట్ చేసినట్లు సిఐ ఆర్.ఈశ్వర్‌ప్రసాద్ చెప్పారు. సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టులో మ్యాట్రిమోని ద్వారా విదేశీ వివాహ సంబంధాల కోసం నమోదు చేసుకోగా డాక్టర్ మనీష్ అనే పేరుతో నైగీరియా ముఠాకు చెందిన వ్యక్తులు ఫేక్ అకౌంట్ క్రియెట్ చేసి పరిచయం పెంచుకున్నాడు. దఫదఫాలుగా ఆన్‌లైన్‌ద్వారా ఇంటిలో వ్యక్తులకు ఆరోగ్య పరిస్థితులు చెప్పి కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే 22.50లక్షల రూపాయలు నగదు కాజేశారు. ఈ విషయమై కేసు నమోదు కావడంతో సిఐ ఈశ్వరప్రసాద్, కవిటి ఎస్సై రాము, ఇతర క్రైమ్ సిబ్బంది బృందంగా వెళ్లి న్యూఢిల్లీలో దర్యాప్తు ప్రారంభించారు. మొత్తం 8 అకౌంట్‌లలో డబ్బులు జమ కాగా చివరిసారిగా న్యూఢిల్లీ తిలక్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి కృష్ణాపార్క్‌కు చెందిన పులవన్‌సింగ్ (48) అనే వ్యక్తి అకౌంట్‌లో 10,500 రూపాయలు నగదు జమ అయినట్లు గుర్తించి సంబంధిత అకౌంట్ ద్వారా అతన్నిఅదుపులోకి తీసుకున్నారు. మిగిలిన వారి కోసం వెతుకుతున్నట్లు చెప్పారు. వీటి వెనుకపెద్ద నైగీరియా ముఠా హస్తం ఉందని చెప్పారు. పులవన్‌సింగ్‌ను అరెస్ట్ చేసి కోర్టులోహాజరు పర్చనున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్ మోసాలకు పాల్పడకూడదని ఎవరైనామోసానికి గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈసమావేశంలో టౌన్ ఎస్సై కె.గోవిందరావు, క్రైం కానిస్టేబుల్ బషీర్ తదితరులుపాల్గొన్నారు

## ప్రతి ఇంటికి బిజెపి-గ్రామగ్రామాన ఓబిసి


ఇచ్ఛాపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



క్షేత్రస్థాయిలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఇంటికి బిజెపి గ్రామ గ్రామాన ఓబిసి అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ ఓబిసి జిల్లా మోర్చ అధ్యక్షులు అట్టాడ రాజేష్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవం నుంచి 14 అంబేద్కర్ జయంతి వరకు 9 రోజుల పాటు 40 గ్రామాల్లో బిజెపి ప్రచారం నిర్వహించడం ధ్యేయమని చెప్పారు. ఓబిసిలకు ఇచ్చే పథకాలు, సేవలు గ్రామాలకు తీసుకెళ్లడంలక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నేతింటి రాజారావురెడ్డి,అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## వివిఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



స్థానిక దాసన్నపేటలో వివిఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త దివంగత వజ్రపునర్సింహమూర్తి 7వ వర్ధంతి సందర్భంగా రాగోలు జెమ్స్ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వివిఎం ఫౌండేషన్ చైర్మన్ వజ్రపు వెంకటేష్ సౌజన్యంతో నిర్వహించిన శిబిరంలో 370 మందికి వైద్యసేవలందించారు. ఆర్థోపెడిక్ వైద్యులు జిఎస్‌స్వరూప్, జనరల్ సర్జరీ బిఎల్ఎస్ ప్రణీత్, ఇఎన్‌టి ఎస్.బ్రమరాంబ, చిన్నపిల్లల వైద్యులు బి.శ్రావ్య, కంటివైద్య నిపుణులు ప్రసాద్, దేవిడ్‌నాయుడు, టెక్నీషియన్లు భరణి, దీప, మహాలక్ష్మి, పిఆర్ఓ సంతోష్‌కుమార్, మేనేజర్ శ్రీధర్‌లు వైద్యసేవలందించార

## చిరుధాన్యాల సాగుకు సహకరించండి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



చిరుధాన్యాల సాగుకు రైతులు మొగ్గుచూపి సహకరించాలని బిజెపి కిసాన్‌మోర్చ జిల్లాఉపాధ్యక్షులు జి.సాయికామేష్ చెప్పారు. ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పౌష్టికాహారం లోపం వల్ల ప్రజలు వ్యాధిబారిన పడుతున్నారని చిరుధాన్యాలువినియోగించాలని కోరారు. రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఈ మేరకు బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ధర్మరాజు, ఢిల్లీరావు, బెహరా, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు రాకను ప్రార్థిస్తూ రన్‌ఫర్ జీసస్



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

యేసుక్రీస్తు రాకను ప్రార్థిస్తూ ఇచ్ఛాపురం, కవిటి మండలాల ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సురంగిరాజా మైదానం నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు రన్‌ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బెల్లుపడ కాలనీ చర్చ్ నుంచి ఉపవాస కూటములు నిర్వహించారు. గుడ్‌ఫ్రైడే నాడు యేసుక్రీస్తు శిలువ వేసిన దినాన్ని పురస్కరించుకుని ఆయన రాకను కీర్తిస్తూ రన్‌ఫర్ జీసస్‌ను జిల్లా ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు డిఎస్‌వివిఎస్ కుమార్ సూచనల మేరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా బాపిస్ట్ చర్చ్ అధ్యక్షులు, కోఆప్షన్ మెంబర్ ప్రత్తి విజయ్‌కుమార్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా క్రిస్టియన్‌మైనార్టీ సంఘం అధ్యక్షులు ప్రత్తి అన్వేష్, ఫెలోషిప్ అధ్యక్షులు ఏలియా, కార్యదర్శి సుందరరాజు, డిమ్మో బెహరా, ప్రవీణ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ కేపిటల్స్‌పై రాజస్థాన్ రాయల్స్ గెలుపు



## హ్యాట్రిక్ ఓటమి మూటగట్టుకున్న ఢిల్లీజట్టు

**గువాహతి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ రాతమారలేదు. ఐపిఎల్ 2023లో మరో ఓటమి మూటగట్టుకుంది. రాజస్థాన్ రాయల్స్‌తోశనివారం జరిగిన పోరులో ఢిల్లీకేపిటల్స్ 57 పరుగుల తేడాతో ఓడిపోయింది. పరాజయాలతో హ్యాట్రిక్ పూర్తిచేసింది. 200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 142 పరుగులుచేసింది. డేవిడ్ వార్నర్ 55 బంతుల్లో 65 పరుగులుచేసాడు. ఏడుఫోర్లు కూడా రాబట్టి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రాజస్థాన్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ చాహల్‌లు చెరో మూడు వికెట్లుతో మెరుపులు మెరిపించారు. అశ్విన్‌కు రెండు వికెట్లు దక్కాయి. భారత లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకేపిటల్స్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. తొలి ఓవర్ వేసిన బౌల్ట్ పృథ్వీషా, మనీశ్‌పాండేలను వరుసబంతుల్లో ఔట్‌చేసాడు. రైలీ రోసో 14 పరుగులతో మరోసారి విఫలం అయ్యాడు. లలిత్‌యాదవ్ 24 బంతుల్లో 38 పరుగులుచేసి ఐదు బౌండరీలు సాధించాడు. మరో ఎండ్‌లో వార్నర్ నెమ్మదిగా ఆడాడు. దాంతో అవసరమైన రన్‌రేట్ ఓవర్‌ఓవర్‌కు పెరుగుతూ వచ్చింది.

నాలుగో వికెట్‌కు వార్నర్‌తోకలిసి 64 పరుగులు జోడించిన తర్వాత లలిత్‌యాదవ్ ఔట్ అయ్యాడు. కాసేపటికే అక్షర్‌పటేల్ రెండు, రోవహన్‌పావెల్ రెండు పరుగులతో వెంటవెంటనే ఔట్ అయ్యారు. వార్నర్ నిలబడ్డా మరీ నెమ్మదిగా ఆడటంతో అర్ధసెంచరీచేసాడే తప్ప జట్టును గెలిపించలేదు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 199 పరుగులుచేసింది. జోస్ బట్లర్ 51 బంతుల్లో 79 పరుగులుచేసాడు. 11 ఫోర్లు, ఒకసిక్స్‌కూడా సాధించాడు. మరో ఓపెనర్ యశస్విజైస్వాల్ 31 బంతుల్లోనే 60 పరుగులుచేసాడు. 11ఫోర్లు ఒకసిక్స్ సాధించాడు. ఢిల్లీ బౌలర్లపై బౌండరీల వర్షంకురిపించాడు. చివరిలో షిమ్రన్ హిట్‌మెయిర్ 21 బంతుల్లో 39 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు.

రాయల్స్‌లో ఓపెనర్లు జైస్వాల్‌శుభారంభంచేసాడు. ఖలీల్ అహ్మద్‌వేసిన తొలి ఓవర్‌లో జైస్వాల్ ఫోర్లు కుపి రించాడు. ఢిల్లీ కేపిటల్స్‌నుఉ ఓ ఆట ఆడుకున్నాడు. రాజస్థాన్ స్కోరు బోర్డు రాకెట్‌వేగంతో దూసుకు పోయింది. తొలి వికెట్‌కు 98 పరుగులుజోడించిన తర్వాత జైస్వాల్ ఔట్ అయ్యాడు. కాసేపటికే కెప్టెన్ సంజూ శాంసన్ డకౌట్‌కాగా రియాన్‌పరాగ్ ఏడుపరుగులతో నిరాశ పరిచారు. అప్పటివరకూ నెమ్మదిగా ఆడిన జోస్ బట్లర్ జోరుపెంచి ఫోర్ల వర్షం కురిపించాడు. హెట్‌మెయిర్ కూడా రెచ్చిపోవడంతో రాయల్స్ స్కోరు పరుగులుపెట్టింది. రాజస్థాన్‌కు భారీ స్కోరు వచ్చింది.



# ధోనీ కెప్టెన్సీపై నోడౌట్

## చికాకు రప్పించడంలో నంబర్ వన్: రాబిన్ ఊతప్ప

**చెన్నై:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఎంఎస్ ధోనీ నేతృత్వంలోని చెన్నై సూపర్‌కింగ్స్ ఈరోజు ముంబయి ఇండియన్స్‌తో తలపడుతోంది. గుజరాత్ టైటాన్స్‌చేతిలో ఓడిన చెన్నై లఖ్‌నవూమీద పోరాడి 12 పరుగుల తేడాతో విజయం సాధించింది తొలిమ్యాచ్‌లో విజయం అనంతరం ధోనీ కెప్టెన్సీపై టీమిండియా మాజీక్రికెటర్ వీరేంద్రసెహ్వాగ్ అసంతృప్తి వ్యక్తంచేసారు. ఇంతకుముందున్న పదునైన కెప్టెన్సీ పటిమలేదన్నాడు. అయితే సెహ్వాగ్ వ్యాఖ్యలకు విభిన్నంగా మాజీ ఆటగాడు రాబిన్ ఊతప్ప స్పందించాడు. ధోనీ కెప్టెన్సీ సామర్థ్యంపై ఎలాంటి అనుమానాలు అనవసరమన్నాడు. ధోనీ ప్రత్యర్థిగా ఆడాలంటే చాలా చికాకు వస్తుందని అన్నాడు. గతంలో సిఎస్కేకుప్రత్యర్థిగా చాలా మ్యాచ్‌లు ఆడానని, నాకు ఎప్పుడూ చికాకు వచ్చేదని, ధోనీ ఆడే సమయంలో తాను ఇరిటేట్ అయ్యేవాడినని ఒక మ్యాచ్‌లో హేజిల్‌వుడ్ బౌలింగ్‌చేస్తే ఫైన్‌లెగ్‌లో ఎవరినీ ఉంచేవాడుకాదని, ఒకే ఆఫ్‌సైడ్‌వేస్తాడు కాబటి బౌండరీ కొట్టాలని భావించేవాడినని కానీ అదే బంతికి పెవిలియన్‌కు చేరా. ఎక్కడికైతే కొట్టకూడదని బ్యాటర్లు భావిస్తారో ఆవైపే ఆడేలా చేయడం ధోనీ ప్రత్యేకత. బ్యాటర్‌మైండ్‌తో ఎంఎస్ ఆడతాడు. విభిన్నంగా ఆలోచించే అవకాశం బ్యాటర్లకు ఇవ్వడు. బౌలర్లకు ఎన్నో ఛాన్స్‌లిస్తాడని, ఎక్కడ వేయాలని వారు భావిస్తారో ముందే పసిగట్టేస్తాడని దేవదత్ పడిక్కల్ బంతిని పైకి లేపేస్తాడు. ఆతడు ఆలాంటి షాట్లు బాగా ఆడతాడు. ఇలాంటి షాట్లనే ఆడేలా ఆతడిపై ఒత్తిడితెచ్చి మరీధోనీ తన బౌలర్లతో వికెట్ తీయిస్తాడు. దీనితో ఫైన్‌లెగ్ స్థానంనుంచి ఫీల్డర్‌ను లెగ్‌గల్లీప్లేస్‌కు తెస్తాడని ఉతప్ప అన్నాడు. గతసీజన్‌లో చెన్నైకు ఆడిన ఊతప్ప అంతకుముందు రాజస్థాన్ రాయల్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్‌కు కూడా ఆడాడు.

## ఐకాన్‌స్టార్‌కు వార్నర్ వెరైటీ బర్త్‌డే విషెస్



**న్యూఢిల్లీ:** ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు సినిమాలంటే ఎంత ఇష్టమో వేరే చెప్పాల్సిన పనిలేదు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌నటించిన పుష్ప, అలవైకుంఠపురంలో సినిమాలను వార్నర్ బాగా ఫాలో అయ్యాడు. వైకుంఠపురం సినిమాలోని బుట్టబొమ్మ పాటకు మైదానంలో కాలుకదిపాడుకూడా. అలాగే క్రికెటర్లలో మొట్టమొదటిసారి పుష్పస్టైల్‌చూపించిందికూడా వార్నరే. వార్నర్ ఒక్కడే కాదు ఆతడి పిల్లలకు కూడా ఇష్టం. అందుకే అల్లు అర్జున్ బర్త్‌డే సందర్భంగా ఆతనికి వీడియోద్వారా ఆసీస్‌స్టార్ విషెస్ పంపాడు. హ్యాపి బర్త్‌డే టు అల్లు అర్జున్ అని వార్నర్ పేర్కొనట్లుగా వీడియో ఉంది. ఇక చివరిలో అయితే ఆతని చిన్నారి కూతురుకూడా హ్యాపిబర్త్‌డే టుయు పుష్ప అని విషెస్ చెప్పింది. తాముకూడా పుష్ప2 కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని వార్నర్ ఈవిడియోలో చెప్పాడు. ఈవిడియోను ఫ్యాన్స్ నెట్టింట వైరల్‌చేస్తున్నారు. అల్లు అర్జున్‌క్రేజ్ మామూలుగా లేదనిఈ విడియో సాక్ష్యం చాలని ఫ్యాన్స్ పోస్టులు వెల్లువెత్తించారు.

## ఐపిఎల్ సీజన్లలో వార్నర్ రికార్డ్‌బ్రేక్



**గువాహతి:** ఢిల్లీ కేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ ఐపిఎల్‌లో అరుదైన మైలురాయిని చేరాడు. రాజస్థాన్ రాయల్స్‌తోజరిగిన మ్యాచ్‌లో 33 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద వార్నర్ ఐపిఎల్‌లో ఆరువేల పరుగుల మార్క్ అందుకున్నాడు. 165 ఇన్నింగ్స్‌లోనే వార్నర్ ఈ ఫీట్ సాధించాడు. కోహ్లీ, ధావన్‌ల రికార్డును బ్రేక్ చేసి ఐపిఎల్‌లో అతితక్కువ ఇన్నింగ్స్‌లో ఆరువేల పరుగుల మార్క్ అందుకున్న తొలి విదేశీ ఆటగాడిగానిలిచాడు.

ఇదే ఆరువేల పరుగూల మార్క్ అందుకోడానికి కోహ్లీ 188 ఇన్నింగ్స్, శిఖర్‌ధావన్ 199 ఇన్నింగ్స్‌లు తీసుకున్నారు. కానీ వార్నర్‌కు మాత్రం 165 ఇన్నింగ్స్‌లోనే రికార్డు దక్కింది. ఇక ఐపిఎల్‌లో అత్యధికపరుగులచేసిన జాబితాలో వార్నర్‌మూడోస్థానంలో ఉన్నాడు. తొలిస్థానంలో కోహ్లీ 6727 పరుగులు, 225 మ్యాచ్‌లతో ఉంటే శిఖర్‌ధావన్ 6370 పరుగులు 208 మ్యాచ్‌లతో రెండోస్థానంలోనిలిచాడు. ఐపిఎల్‌లో నాలుగువేలకంటే ఎక్కువ పరుగులుచేసిన బ్యాటర్లలో వార్నర్ బ్యాటింగ్ యావరేజ్‌ది బెస్ట్ అని చెప్పాలి. వార్నర్ సగటు 42.28 కాగా, స్ట్రైక్‌రేట్ 140.08గా ఉంది. ఇకస్ట్రైక్‌రేట్ పరంగా ఎబి డివిలియర్స్ 151.68, క్రిస్‌గేల్ 148.906 తర్వాత వార్నర్‌కు మాత్రమే 140 స్ట్రైక్‌రేట్ కలిగి ఉన్నట్లు తేలింది.

## ఐపిఎల్ మ్యాచ్‌లో కావ్యమారన్ హిప్‌హిప్ హుర్రే



**ముంబయి:** ఐపిఎల్ 16వ సీజన్‌లో రెండో ఓటమిని సన్‌రైజర్స్ చవిచూసినా ఆ జట్టు ఫ్రాంచైజీ యజమాని కావ్యమారన్‌మాత్రం చిరునవ్వుతోనే కనిపిస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో లక్నో జట్టు విజయం సాధించింది. హైదరాబాద్ ఓడినా సన్‌రైజర్స్ యజమాని కావ్య మారన్‌మాత్రం నెట్టింట్లో వైరల్ అవుతోంది. హైదరాబాద్ నిర్దేశించిన 122 పరుగుల లక్ష్యఛేదనకు లక్నో బ్యాటర్లు బరిలోకి దిగారు. అయితే మంచి ఫామ్‌లో ఉన్న కైల్ మేయర్స్ రెండుఫోర్లు కొట్టి ఊపుమీదున్నాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లోను అర్థశతకాలు బాదిన మేయర్ మరోసారి భారీ స్కోరు చేస్తాడేమోనని అంతా భావించారు. ఇంపాక్ట్‌ప్లేయర్ ఫరూఖి వేసిన బంతికి భారీ షాట్‌కు యత్నించి మయాంక్ అగర్వాల్‌చేతికి చిక్కాడు. దీంతో 13 పరుగులకే మేయర్స్ పెవిలియన్‌కు చేరాడు. ఈ క్రమంలో కావ్య మారన్ ఆనందంతో చేసిన హంగామా సోషల్‌మీడియాలో వైరల్ అయింది. చివరికి మ్యాచ్ ఓడిపోవడంతో ఆమె సంతోషం అంతా ఆవిరైపోయింది. ప్రస్తుతం ఈ విడియోనెట్టింట వైరల్ అవుతోంది.

# వాణిజ్యం

## ముద్రా రుణాలు రూ.23.2 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ప్రధాన మంత్రి ముద్రా యోజన పథకం (పిఎంఎంవై) కింద 40.82 కోట్ల మంది లబ్ధిదారులకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు రూ.23.2 లక్షల కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 8, 2015న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన పిఎంఎంవై పథకం ద్వారా చిన్న, సూక్ష్మ పారిశ్రామికవేత్తలకు 10 లక్షల రూపాయల రుణాన్ని అందిస్తారు. దీని కింద బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు అర్హులైన లబ్ధిదారులకు రుణాన్ని అందచేస్తాయి.



పిఎంఎంవై 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి మార్చి 24, 2023 నాటికి 40.82 కోట్లమంది లబ్ధిదారులకు సుమారు రూ.23.2 లక్షల కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అలాగే మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి ఎంఎస్‌ఎంఇల వృద్ధి భారీగా దోహదపడింది. దేశీయ ఉత్పత్తులు భారీగా పెరిగాయని కూడా ఆమె అన్నారు. పిఎంఎంవై అట్టడుగు స్థాయిలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాల కల్పనలో సహాయపడింది. ముఖ్యంగా ఈ పథకం కింద 68శాతం ఖాతాలు మహిళా పారిశ్రామికవేత్తలకు చెందినవి కాగా, 51 శాతం ఖాతాలు ఎస్‌సి, ఎస్‌టి, ఎబిసి వర్గాలకు చెందినవి. భారత్‌లో తయారీకి ఎంఎస్‌ఎంఇలు ఊతమిస్తున్నాయని, వాటి ఏర్పాటుకు ముద్ర యోజన పథకం ఉపయోగపడుతోందని చెప్పారు. ఈ పథకం వల్ల క్షేత్ర స్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపడడంతో పాటు దేశం ఆర్థికంవృద్ధి చెందుతోందని చెప్పారు. ఈ పథకంలో మూడు రకాల రుణాలుఉంటాయి. శిశు రుణాల కింద రూ.50వేల వరకు, కిశోర రుణాల కింద రూ.50వేల నుంచి రూ.5లక్షల వరకు, తరుణ్‌రుణాల కింద రూ.5-10లక్షల మేర ఆర్థికతోడ్పాటు అందిస్తారు. లబ్ధిదారులు మూల ధనంలో పది శాతాన్ని సమకూర్చుకుం టే, మిగతా 90శాతాన్ని రుణంగా అందుకోవచ్చు. అయితే మొత్తంరుణాల్లో 83శాతం రుణాలు శిశు రుణాలు ఉండగా, 15శాతం కిశోర్ రుణాలు ఉన్నాయి. తరుణ్ రుణాలు రెండు శాతం మాత్రమే ఉండడం విశేషం. కొవిడ్ సమ యంలో అడ్డంకులు ఎదురైనప్పటికీ ఈ పథకానికి సంబంధించి అనుకున్న లక్ష్యాలు సాధించినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

## చందాకొచ్చర్ దంపతులపై సిబిఐ చార్జిషీట్

ముంబై, ఏప్రిల్ 8: ఐసిఐసిఐ బ్యాంకు మాజీఎండి, సిఇఒ చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్, విడియోకాన్ గ్రూప్ వ్యవస్థాపకుడు వేణుగోపాల్ ధూత్‌లపై సిబిఐ ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు అధికారులు శనివారం తెలిపారు. రూ.3,250 కోట్ల రుణం మోసం కేసులో భాగంగా భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్లు 120-బి నేరపూరిత కుట్ర, 409 నేరపూరిత విశ్వాస ఉల్లంఘన, అవినీతి నిరోధక చట్టం లోని నిబంధనల కింద ఛార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. విడియోకాన్ గ్రూపునకు అనుకూలంగా వ్యవహరిం చారనే ఆరోపణలతో ఐసిఐసిఐ బ్యాంకు సిఇఒగా 2018లో చందా కొచ్చర్ వైదొలిగారు. 2012లో బ్యాంకు సిఇఒ హోదాలో రూ.3,250 కోట్ల రుణం మంజూరు చేయడం, అది నిరర్ధక ఆస్తిగా మారడంతో తద్వారా ఆమె కుటుంబం లబ్ధి పొందినట్లు సిబిఐ ఆరోపించింది. ఈ కేసులో భాగంగానే తాజాగా వేణుగోపాల్ ధూత్, చందాకొచ్చర్‌తో పాటు ఆమె భర్తపై సిబిఐ అధికారులు ఛార్జిషీట్ దాఖలు చేశారు.



## మాంద్యంలోనూ భారత్ వెలుగులు: ఐఎంఎఫ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు రోజురోజుకూ దారుణంగా మారుతున్నాయి. దీనికి కరోనా నుంచి రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వరకు అనేక కీలక కారణాలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రపంచ ఆర్థిక వృద్ధి ఎలా ఉండనుందనే దానిపై ఐఎంఎఫ్ చీఫ్ సంచలన ప్రకటన చేశారు. 2023లో ప్రపంచ ఆర్థిక వృద్ధి 3శాతం కంటే తక్కువగా ఉండనుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా తెలిపారు. మరికొంత కాలం పాటు ఆర్థిక కార్యకలాపాలు మందంగానే కొనసాగుతాయని ఆమె తెలిపారు. రానున్న ఐదేళ్లలో 3శాతం కంటే తక్కువ వృద్ధి నమోదు కానుందని వెల్లడించారు. 1990 నుంచి ఇది అత్యల్పంగా ఉంది. గడచిన రెండు దశాబ్దాల సగటు 3.8శాతం కంటే తాజా అంచనాలు తక్కువగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ యేడాది ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్, చైనాల వాటా సగం ఉంటుందని ఐఎంఎఫ్ తాజా నివేదికలో వెల్లడించింది. అల్పాదాయ దేశాలకు వృద్ధి మందగమనం చాలా పెద్ద దెబ్బ అని ఆమె అన్నారు. దీని కారణంగా ఆయా దేశాల్లో పేదరికం, ఆకలి కేకలు మరింతగా పెరగవచ్చని తెలిపారు. ఇలాంటి సందర్భంలో వచ్చే వారు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని అత్యంత ముఖ్యమైన సమస్యలను విధాన రూపకర్తలు చర్చించనున్నారు. భారీగా వడ్డీరేట్ల పెంపులు జరుగుతున్న క్రమంలో ఈ సమావేశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందినదేశాల్లో 90శాతం తమ వృద్ధి రేటులో తగ్గుదలను అంచనా వేస్తున్నాయని ఐఎంఎఫ్ చీఫ్ పేర్కొన్నారు. చిన్న దేశాలకు ఎగుమతుల డిమాండ్ తగ్గుదల కారణంగా రుణ ఖర్చులు అధికమైతాయని ఐఎంఎఫ్ తెలిపింది. అయితే 2008 సంక్షోభం తర్వాత గ్లోబల్ బ్యాంకింగ్ వ్యవస్థలో తాజా సంక్షోభం చాలా దేశాల్లో ప్రకంపనలు సృష్టించడంపై చర్చ కొనసాగుతోంది.



## బంగారం ధరల్లో అనిశ్చితి..

ముంబై, ఏప్రిల్ 8: భారత దేశంలో బంగారం ధరలలో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటున్నాయి. విపరీతంగా బంగారం ధరలు పెరగడం, ఆపై కొద్దిగా బంగారం ధరలు తగ్గడం నిత్యకృత్యంగా మారింది. బంగారం ధరలు 60వేల రూపాయల మార్కును చేరుకుంటాయని గత కొంతకాలంగా చెబుతున్నదే నిజమైంది. ప్రస్తుతం 60వేలను దాటి కొనసాగుతున్న బంగారం ధరలు సామాన్యా, మధ్యతరగతి ప్రజలకు బంగారం కొనుగోలు చేయాలని పరిస్థితిని తీసుకువచ్చాయి. ఇదిలా ఉండగా, శనివారం బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. దీంతో హైదరాబాద్‌లో శనివారం బంగారం ధర 22 క్యారెట్లు రూ.55,800గా ఉండగా, 24క్యారెట్ల 10గ్రాముల బంగారానికి రూ.60,870గా ట్రేడవుతున్నాయి. విశాఖపట్నం, విజయవాడ, రాజమంత్రి, కాకినాడ తదితర ప్రధాన నగరాలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,800లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,870గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,950గా ఉండగా, 24 క్యారెట్లు 10గ్రాముల పసిడి ధర రూ.61,020గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,800గా ఉంది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 60,870గా కొనసాగుతోంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,850గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,920గా ఉంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి బంగారం ధరలలో తగ్గుదల పెద్దగా ఉంటుంది అన్న భావన నిపుణుల లోనూ వ్యక్తం కావడం లేదు. అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలలో గణనీయంగా మార్పులు జరుగుతాయని భావిస్తున్నారు. బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు. బంగారం ధర 70వేల రూపాయలకు చేరుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని చెబుతున్న పరిస్థితి ఉంది. అంతర్జాతీయంగా ఉన్న పరిస్థితులతో పాటు, గత కొంతకాలంగా బంగారం ధరల ట్రెండ్ ఈ అనుమానానికి కారణంగా మారింది.



## చాట్‌జిపిటి నుంచి శాంసంగ్ రహస్యాలు లీక్

సియోల్, ఏప్రిల్ 8: ప్రముఖ సౌత్ కొరియా ఎలక్ట్రానిక్ దిగ్గజం శాంసంగ్‌కు చెందిన రహస్య సమాచారం చాట్‌జిపిటి చేతికి చిక్కింది. కంపెనీకి చెందిన రహస్య సమాచారాన్ని తెలుసుకునేందుకు వీలుగా శాంసంగ్ ఉద్యోగులు చాట్‌జిపిటికి అనుమతి ఇచ్చారు. ఇలా 20 రోజుల్లో మూడుసార్లు కాన్ఫిడెన్షియల్ డేటా చాట్‌జిపిటికి యాక్సిస్ ఇవ్వడంతో తప్పిదానికి కారణమైన ఉద్యోగుల్ని సంస్థ తొలగించినట్లు తెలుస్తోంది. కానీ ఉద్యోగుల తొలగింపుపై శాంసంగ్ స్పందిం చలేదు. సెమీ కండక్టర్ విభాగానికి చెందిన ఉద్యోగులకు ఆఫీస్ వర్క్ విషయంలో ఏదైనా సమస్యలు తలెత్తి వాటిని పరిష్కరించేందుకు వీలుగా చాట్‌జిపిటిని వినియోగించేందుకు శాంసంగ్ అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో ఆ విభాగంలో పనిచేసే ఓ ఉద్యోగి కొత్త ప్రోగ్రామ్ గురించి సోర్స్‌కోడ్ కావాలని చాట్‌బాట్‌ను కోరాడు. అందుకు శాంసంగ్ సెమీకండక్టర్‌కు సంబంధించిన అత్యంత సున్నితమైన డేటాను చాట్‌జిపిటికి షేర్ చేశాడు. ఈ అంశంపై శాంసంగ్ సిఇఒ హాన్ జోంగ్ హీ ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారని ఒక నివేదిక వెల్లడించింది. చాట్‌జిపిటి వినియోగం విషయంలో సిబ్బంది అలసత్వం వహించరాదని వార్నింగ్ ఇచ్చినట్లు పేర్కొంది. అంతేకాకుండా చాట్‌జిపిటి లాంటి థర్డ్ పార్టీ చాట్‌బాట్‌ల అవసరం లేకుండా సొంత చాట్‌బాట్‌లను తయారుచేసే పనిలో శాంసంగ్ నిమగ్నమైందని రిపోర్ట్ తెలిపింది.




## వడ్డీరేట్లు పెంచిన కోటక్ మహీంద్రా

ముంబై, ఏప్రిల్ 8: ఇటీవల ఆర్‌బిఐ తీసుకున్న చర్యల కారణంగా ఎఫ్‌డిలపై వడ్డీని పెంచుతున్నట్లు కోటక్ మహీంద్రా బ్యాంకు వెల్ల డించింది. ఈ బ్యాంకు ఇప్పుడు 7 రోజుల నుంచి 10సంవత్సరాల్లో మెచ్యూర్‌అయ్యే డిపాజిట్లపై వడ్డీరేట్లను సాధారణ ప్రజలకు 2.75శాతం నుంచి 6.20 శాతానికి పెంచింది. అలాగే సీనియర్ సిటిజన్లకు 3.25శాతం నుంచి 6.70శాతం వరకు అందిస్తోంది. 390 రోజుల కంటే 12 నెలల 25 రోజుల నుంచి 2 సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు సాధారణ వ్యక్తులకు గరిష్టంగా 7.20శాతం వడ్డీ, సీనియర్ సిటి జన్లకు 7.70శాతం వడ్డీరేటు అందిస్తుంది. 91-120 రోజులమధ్య మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 4శాతం వడ్డీ లభిస్తుంది. అలాగే 180 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 6.50 శాతం అందిస్తుంది. అయితే 181రోజుల నుంచి 363 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 6శాతం వడ్డీరేటును అందిస్తుంది. 364 రోజుల్లో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు 6.25శాతం, 365 రోజుల నుంచి 389 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు 7శాతం వడ్డీ అందిస్తుంది. అలాగే 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై వడ్డీరేటు 7.00 శాతంగా ఉంది. మూడేళ్ల లేదా అంతకంటే ఎక్కువ కాలవ్యవధి ఉన్న డిపాజిట్లపై వడ్డీరేటు 6.50శాతం, కానీ నాలుగేళ్లలోపు ఉన్న డిపాజిట్లపై 6.25శాతం మాత్రమే వడ్డీ అందిస్తుంది. అయితే కోటక్ మహీంద్రా బ్యాంకు వద్ద ఫిక్స్‌డ్ డిపాజిట్ కనిష్టంగా రూ.5వేలతో ప్రారంభించ వచ్చు. అయితే దీనికి గరిష్ఠ పరిమితి లేదు. అలాగే ఖాతాదారులు నెట్ బ్యాంకింగ్ ద్వారా కూడా ఎఫ్‌డిల్లో పెట్టుబడి పెట్టవచ్చని బ్యాంకు తన వెబ్‌సైట్‌లో పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.